ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్ కార్యకలాపాలు

**ANDHRA PRADESH**
**LEGISLATIVE COUNCIL DEBATES**

అధికార నివేదిక

# OFFICIAL REPORT

మంగళవారం, డిసెంబరు 11, 2012

పద్దెనిమిదవ సమావేశము, సంపుటము I, నంబరు. 3

నందననామ సం. కార్తీక బ. 13

**FRIDAY, THE 30TH NOVEMBER, 2012**

**EIGHTEENTH SESSION, VOLUME I, NO.3**

**20TH AGRAHAYAN, 1933 S.E.**

*****

శాసన పరిషత్తు సచివాలయము,

పబ్లిక్ గార్డెన్స్,

హైదరాబాద్ – 500 004.

**LEGISLATURE SECRETARIAT,**
**PUBLIC GARDENS,**

## HYDERABAD - 500 004.

### ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

### ప్రధాన అధికారులు

| | | |
|---|---|---|
| **ఛైర్మన్** | : | డా. ఎ. చక్రపాణి |
| **డెప్యూటీ ఛైర్మన్** | : | శ్రీ నేతి విద్యాసాగర్ |
| **ఉపాధ్యక్షుల పేర్ల పట్టిక** | : | శ్రీ మహమ్మద్ జానీ |
| | | శ్రీ ఎస్. జగదీశ్వర్ రెడ్డి |
| | | శ్రీ బి. చెంగల్‌రాయుడు |
| | | శ్రీ బి. వెంకటేశ్వర్లు |
| **కార్యదర్శి** | : | డా. ఎస్. రాజ సదారామ్ |
| **ఉప కార్యదర్శులు** | : | శ్రీమతి వి. గిరిజాసుందరి |
| | | శ్రీ కె. సత్యనారాయణరావు |
| | | శ్రీ జి. వెంకటక్రిష్ణ |
| | | శ్రీ పి. బాలకృష్ణమాచార్యులు |
| **సహాయ కార్యదర్శులు** | : | శ్రీమతి వై. వెంకట రమణమ్మ |
| | | శ్రీ వి. నరసింహాచార్యులు |
| | | శ్రీమతి టి. సుశీల |
| | | శ్రీ జె. రామలింగేశ్వర్ రావు |
| | | శ్రీ ఎల్. తిరుమల రావు |
| | | శ్రీ హెచ్.ఎ. షఫీ |
| | | శ్రీ ఎమ్. విజయ రాజు |
| | | శ్రీ వి. రమేష్ కుమార్ |
| | | శ్రీ పి.వి. సుబ్బారెడ్డి |
| | | శ్రీ టి.బి. జయచందర్ |
| | | శ్రీ ఎస్. దుర్గాప్రసాద్ |
| | | శ్రీ సూరజ్ బహదూర్ |
| | | శ్రీ కె. రాజ్‌కుమార్ |
| | | శ్రీ సి.హెచ్. ఉపేందర్ రెడ్డి |
| | | శ్రీ ఎస్. రామనరసింహం |
| | | శ్రీ టి. సత్యవేదకుమారి |
| | | శ్రీ ఎ. చంద్రభాగ |

| | | |
|---|---|---|
| **మార్షల్** | ః | శ్రీ సి.హెచ్.వి. శెట్టి |
| **చీఫ్ రిపోర్టర్** | ః | శ్రీమతి పి. శివదీక్ష |

* * * * *

**ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు కార్యకలాపములు**

**మంగళవారం, డిసెంబరు 11, 2012**

**అధికార నివేదిక**

**విషయ సూచిక**


1. సభా కార్యక్రమం ః

    1. వాయిదా తీర్మానాల తిరస్కరణ
    2. ప్రకటన
    3. సభాసమక్షంలో ఉంచిన పత్రాలు.
    4. ప్రభుత్వ బిల్లు నెం. 15, 2012 ఎస్.సి ఎస్.టి సబ్‌ప్లాన్‌పై చర్చ.


* * * * *

## ఆంధ్రప్రదేశ్ శాసన పరిషత్తు

## 2012, డిసెంబర్ 11వ తేది, మంగళవారం

### పద్దెనిమిదవ సమావేశపు మూడవ రోజు

### (సభ ఉదయం 10.00 గంటలకు ప్రారంభమైనది. గౌరవ ఛైర్మన్ అధ్యక్ష స్థానంలో ఉన్నారు.)

– – –

MR.CHAIRMAN: No adjournment motion and special sitting. Yesterday only I have mentioned.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, వాయిదా తీర్మానంపై మాట్లాడడానికి రెండు నిమిషాలు సమయం ఇవ్వండి.

1. వాయిదా తీర్మానాల తిరస్కరణ

MR.CHAIRMAN: Today, I have received two adjournment motion notices.

The first adjournment motion notice given by Sri Cherupally Seetha Ramulu Garu, regarding need to discuss about the hike in power tariff, limitation of subsidy on gas cylinders, payment of minimum wages to workers and lathi charge by police on C.P.M activities on 10.12.2012 is disallowed.

The second adjournment motion notice given by Sri Chukka Ramaiah Garu and others regarding need to discuss about the arrest of Vimalakka, Non-withdrawal of cases booked against Telangana students even after assurance given by the Government and booking of false cases against professor Jadav and Sri Kapilavai Dileep Kumar, M.L.C. is also disallowed.

శ్రీ చుక్కా రామయ్య ః అధ్యక్షా, బ్రహ్మానందరెడ్డి గారి విగ్రహాన్ని పగలగొట్టారని ప్రభుత్వం ఇద్దరి మీద కేసులు పెట్టింది. వారిలో ఒకరు ప్రొఫెసర్ ఇంకొకరు ఎం.ఎల్.సీ.,

MR.CHAIRMAN: Chukka Ramaiah Garu. Don’t go into the details.

శ్రీ చుక్కా రామయ్య (వరంగల్, ఖమ్మం, నల్గొండ) : కేసు పెట్టేటప్పుడైనా ఎవరి మీద కేసు పెట్టాలనేది దయచేసి ఆలోచించాలి. ప్రొఫెసర్ జాదవ్ గారు 50 సంవత్సరాల నుండి ప్రజాసేవలో ఉన్నారు. ఆయన అలాంటి పని చేసే మనిషి కాదు. రెండవ అతను మన కౌన్సిల్ మెంబర్ దిలీప్ కుమార్. దిలీప్‌ను చూసిన వారెవరూ కూడా ఇలాంటి పని చేస్తారని అనుకోరు. కాబట్టి దయచేసి, వారిద్దరిపై పెట్టిన కేసులను ఎత్తి వేయవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ (వరంగల్, ఖమ్మం, నల్గొండ) ః అధ్యక్షా, తెలంగాణ ఉద్యమకారుల మీద పెట్టిన కేసులు ఎత్తి వేస్తామని ప్రభుత్వం పదే, పదే చెబుతూనే ఇప్పుడు విమలక్కమీద ఒక కేసు పెట్టారు. ఆ కేసు ఎందుకు పెట్టారనే పూర్వాపరాలకు నేను పోను. కాని, ఒక మహిళ కోర్టుకు వెళ్లి బెయిల్ తీసుకునే సమయంలో కేసు ఎప్పటిదో కామారెడ్డి కుట్ర కేసు అని పెట్టి ఒక బి.సీ మహిళను 50 రోజుల నుండి జైలులో పెట్టారు. విమలక్క తెలంగాణలో పేరు పొందిన గాయని. ఆమె మీద, నా మీద, ప్రొఫెసర్

జాదవ్ గారి మీద కేసులు పెట్టడాన్ని చూస్తే, ఒక రకంగా తెలంగాణ ఉద్యమకారులను అణచివేయడానికి పెట్టినట్లున్నది. రామయ్య గారు అన్నట్లు నేను పోతానా సార్? బ్రహ్మానందరెడ్డి గారి విగ్రహం ఎక్కడ ఉందో కూడా నేను చూడలేదు. నేను రంగారెడ్డి జిల్లా నాగోలులో ఉంటున్నాను. జూబ్లిహిల్స్‌లో నాకు ఇల్లు ఉంటే వాకింగ్‌కు వెళ్లినప్పుడన్నా ఆ విగ్రహాన్ని చూసే వాడిని. ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందనడానికి ఇంత కన్నా ఉదాహరణ ఏమీ అక్కర లేదు. ఇది చాలా అన్యాయం. ప్రొఫెసర్ల మీద, ఎం.ఎల్.సీల మీద కేసులు పెట్టే స్థితికి ప్రభుత్వం ఈరోజు దిగజారిందంటే ప్రభుత్వ ఉద్దేశ్యాన్ని అర్థం చేసుకోవచ్చు. మీరు ప్రభుత్వానికి డైరక్షన్ ఇవ్వాల్సిన అవసరం ఉంది.

శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు (అసెంబ్లీ ): అధ్యక్షా, ఇది చాలా అన్యాయం. మన ఎం.ఎల్.సీ దిలీప్ గారు 28 సంవత్సరాల పాటు హోం మంత్రి దగ్గర, అనేక మంది కేంద్ర మంత్రుల దగ్గర పనిచేసినటువంటి వ్యక్తి. గత ఐదు సంవత్సరాలుగా ఎం.ఎల్.సీగా ఆయనను మనం చూస్తూనే ఉన్నాం. అలాగే, ప్రొఫెసర్ జాదవ్ గారు చాలా మంచి వ్యక్తి. అతనిపై కూడా కేసు పెట్టారు. ఒక ప్రక్క తెలంగాణ ఉద్యమకారుల మీద పెట్టిన కేసులు ఎత్తి వేస్తున్నామని హోం మినిస్టర్ గారు చెప్పుకుంటూ, అదనంగా కేసులు పెడుతున్నారు. ఒక ఎం.ఎల్.సీ మీద కూడా కేసు పెట్టడం చాలా దారుణం. గతంలో ఒకసారి సభకు రాకుండా పోలీస్ స్టేషన్‌లో ఒక రోజుంతా ఉంచారు. సభ నడుస్తున్నప్పుడు దిలీప్ కుమార్ గారిని పోలీస్ స్టేషన్‌లో ఉంచారు. దీనిని బట్టి దిలీప్ కుమార్ గారి మీద కక్ష సాధింపు చర్యలు జరుగుతున్నాయని భావిస్తున్నాను. దయచేసి, తమరు కాపాడాలని కోరుతున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, ఒక్క నిమిషం..

MR.CHAIRMAN: No. No. I am not allowing. Please, take your seat. Nothing will go on record.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ : అధ్యక్షా, మీరు సమయాన్ని ఇచ్చినందుకు నాకు సంతోషంగా ఉంది. అక్రమ కేసులు పెడుతున్నారని మేము అంటున్నాం కాబట్టి పరిశీలించమని మీరు ఒకసారి ప్రభుత్వానికొ చెప్పండి. నేను ఎప్పుడైనా ఆ విగ్రహం వద్దకు వెళ్లానా? ప్రభుత్వం అక్రమ కేసులు పెడుతుందంటే అది నిజం కాదేమో అని అనుకునే వాడిని. కాని నా మీద కేసు పెట్టిన తరువాత అది నిజమని నాకు అర్థమైంది.

(సభలో నవ్వులు)

ఇంతవరకు వాస్తవం ఉంటేనే కేసులు పెడతారనుకునే వాడిని. నా మీద కేసు పెట్టడం ఏమిటి? బ్రహ్మానంద రెడ్డి గారి విగ్రహాన్ని ధ్వంసం చేశానని కేసు పెట్టడంలో ఏమైనా అర్థం ఉందా?

(తెలుగు దేశం సభ్యులు శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు, పట్నం నరేందర్ రెడ్డి, ఉపాధ్యాయ ప్రతినిధులు డా.కె. నాగేశ్వర్, చుక్కా రామయ్య తదితరుల నుండి అంతారాయం)

MR.CHAIRMAN: I am not allowing anybody. Then I will close the House. No discussion on Sub Plan, I am not allowing. Nothing will go on record.

డా. కె. నాగేశ్వర్ ః ఒక శాసన పరిషత్తు సభ్యుడు...

MR. CHAIRMAN: Please, take your seat. I am not allowing anybody. If you are wasting the time of this august House then I will adjourn the House for one hour.

(తీవ్ర అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః అధ్యక్షా, బషీర్‌బాగ్ కేసులో..... ఒక్క నిమిషం..

MR.CHAIRMAN: Ponguleti Sudhakar Reddy Garu. Please, take your seat. I am not allowing. Don't waste the precious time of this august House. I am very strict.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, ఒకే ఒక్క నిమిషం. ఇది అన్యాయం కాదా? ఒక చిన్న మాట చెప్పి కూర్చొంటాను. నన్ను కాపాడమని చిన్న మాట ప్రభుత్వానికి చెప్పండి.

MR. CHAIRMAN: Today, very important Government Bill is coming before this august House, Kapilavai Dileep Kumar Garu. I have given enough time to speak. I am not allowing because you came and asked me. I am not allowing. Don't direct me. I request the Government to go into the details of the case and to take a decision.

(Addressing Sri Cherupally Seetha Ramulu) you are asking discussion on various issue vis-à-vis limitation of subsidy on gas cylinders, payment of minimum wages to workers and lathi charge by police on CPM activists. What is this? You know the rules and regulations. You cannot raise more than one subject even for adjournment motion. Already, I have disallowed. You want subsidy on gas cylinder, payment of minimum wages to workers, lathi charge are there recent occurrences?

శ్రీ చేరుపల్లి సీతారాములు (అసెంబ్లీ ) ః అధ్యక్షా, నిన్న, ఈరోజు మా పార్టీ రాష్ట్రవ్యాప్తంగా ప్రజా సమస్యలను ఆధారంగా చేసుకొని పికెటింగ్‌లు చేస్తుంది. ఈ పికెటింగ్‌ల సందర్భంగా ప్రభుత్వం ప్రజా సమస్యలను వినాలి తప్ప లాఠీ ఛార్జి చేయడం మంచి పద్ధతి కాదు. మా నాయకులు రాఘవులు గారితో సహా 3000 మందిని రాష్ట్రంలో అరెస్ట్ చేశారు. కరీంనగర్ జిల్లాలో 10 మంది మీద లాఠీ ఛార్జి చేస్తే ఇద్దరి తలలు పగిలాయి. ఇద్దరి చేతులు విరిగాయి. వాళ్లు ఆసుపత్రిలో సీరియస్ కండిషన్‌లో ఉన్నారు.

విద్యుత్తు ఛార్జీలు పెంచారు. అదే విధంగా, ఎఫ్.ఎస్.ఏ పేరుతో విద్యుత్తు ఛార్జీలను పెంచి ప్రజల మీద బాదుడే బాదుడు అన్నట్లు చేస్తున్నారు. బిల్లులు కట్టలేక ప్రజలు చచ్చిపోతున్నారు. విద్యుత్తు కోతలు ఎక్కువైపోయాయి. గ్యాస్ సిలిండెర్ల సంఖ్యను తగ్గించారు. ఎఫ్.డి.ఐ పేరుతో మన రాష్ట్రానికి రాకుండా నిరోధించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరముంది. ప్రజలకు సంబంధించి అనేక సమస్యలపై ప్రభుత్వం స్పందించకపోవడం వల్ల మా పార్టీ రాష్ట్ర వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని తీసుకుంది.

నిన్న, ఈరోజు పికెటింగ్‌లు జరుగుతున్నాయి. కలెక్టర్ ఆఫీసుల వద్ద  పికెటింగ్‌లు జయప్రధంగా జరుగుతున్నాయి. మేము ఏమీ దౌర్జన్యం చేయడం లేదు. శాంతి, భద్రతల సమస్యను సృష్టించడం లేదు. శాంతియుతంగా ధర్నాలు, పికిటింగ్‌లు చేస్తుంటే పోలీసులు మాత్రం అక్రమంగా కేసులు పెడుతున్నారు.

## 2. ANNOUNCEMENT

MR.CHAIRMAN: I am to announce to the House that working lunch has been arranged at 1.00 P.M today for the Hon'ble Members in the Dining Hall of Jubilee Hall. All the Members are requested to participate in the working Lunch.

The Press is also invited for the Lunch.

Now, Item No. I of the Agenda.

## 3. PAPERS LAID

1. A copy of the 42nd Annual Report of the Andhra Pradesh State Agro Industries Development Corporation Limited for the year ended 31st March, 2011, as required under Section 619-A (2) of the Companies Act, 1956.

2. A copy in each of the 34th, 35th, 36th and 37th Annual Reports and Accounts of Leather Industries Development Corporation of Andhra Pradesh Limited for the years 2006-2007, 2007-2008, 2008-2009 and 2009-2010, as required under Section 619-A (3) of the Companies Act, 1956.

Now, Item No. II of the Agenda.

## 4. GOVERNMENT BILL

Now, the Government Bill No.15 of 2012 is under consideration and for discussion.

శ్రీ దాడి వీరభద్రరావు (స్థానిక సంస్థలు ) : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు చట్టబద్ధత తీసుకురావాలనే అభిప్రాయంతో ఈ బిల్లును చట్టసభల ముందుకు తీసుకువచ్చినందుకు రాష్ట్ర ప్రభుత్వానికి నా అభినందనలు తెలియపరుస్తున్నాను. ఇది ఆహ్వానించదగిన బిల్లు. గతంలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులు వారికే  దక్కాలనే ఉద్దేశ్యంతో ఐదవ పంచవర్ష ప్రణాళిక నుండి కూడా ప్లానింగ్ కమీషన్ దఫ, దఫాలుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు అనేక ఆదేశాలు ఇస్తూనే వస్తుంది. తరువాత, 11పంచవర్ష ప్రణాళిక వచ్చినప్పటికి  కూడా ఇంకా ఆ ఆదేశాలు అమలు జరపకపోవడమనేది భారత దేశంలో అన్ని రాష్ట్రాలలోనూ ఉంది.

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ.. మాట్లాడవలసిన వారు 22 మంది ఉన్నారు. దయచేసి టైం పొదుపును పాటించండి.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, దీని మీద 2006-07 సంవత్సరం వార్షిక ప్రణాళికలో ప్లానింగ్ కమీషన్ స్పెసిఫిక్ గైడ్‌లైన్స్‌ను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు ఇవ్వడం జరిగింది. జాతీయ సలహా మండలి కూడా దీని మీద చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. స్వర్గీయ ఇందిరా గాంధీ గారి నుండి ఈ రోజు

వరకున్న అందరు ప్రధానమంత్రులు కూడా ఈ సబ్-ప్లాన్‌ను స్ట్రిక్ట్‌గా అమలు జరపాలని ఎప్పటికప్పుడు ఆదేశాలు ఇస్తూనే ఉన్నారు. అంబేద్కర్ గారి డ్రాఫ్టింగ్‌తో ఏర్పడిన రాజ్యాంగంలో కూడా ఎప్పటికప్పుడు ఎస్సీ, ఎస్టీలకు, ఇతర బలహీన వర్గాలకు అనేక రక్షణలు కల్పించడం జరిగింది. ఆర్టికల్-14 ప్రకారం చట్టం ముందు అందరూ సమానులే అని చెప్పడం జరిగింది. ఆర్టికల్ 15(4) లో సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వారికి తగినన్ని అవకాశాలు కల్పించి వారి అభివృద్ధికి కృషి చేయాలని ఒక ప్రొవిజన్ పెట్టడం జరిగింది. ఆర్టికల్ 16(4) ప్రకారం.. రాష్ట్రాలు ఎస్సీ,ఎస్టీలకు రిజర్వేషన్లు పెట్టవచ్చని ఒక ఎంపవర్‌మెంట్ ఇవ్వడం జరిగింది. ఆర్టికల్ 46లో.. to promote economic interests of weaker sections particularly for SC's అని ఉంది. ఆ విధంగా ప్రత్యేకంగా ఎస్సీల అభివృద్ధికి ప్రాధాన్యత ఇవ్వడానికి శ్రద్ధ తీసుకోమని చెప్పడం జరిగింది. తరువాత, ఆర్టికల్ 330లో ప్రజాస్వామిక సంస్థలలో రిజర్వేషన్లను ఏర్పాటు చేసుకోవచ్చనే ఆదేశాలు ఇచ్చారు. ఆర్టికల్ 335లో ఉద్యోగాలలో రిజర్వేషన్లు ఇవ్వాలని చెప్పడం జరిగింది. ఇదంతా.. ఎక్కడ కూడా సమానత్వం అనేది రాకుండా పోతున్న పరిస్థితులలో, కొంతమంది మాత్రమే స్వాతంత్ర్య ఫలితాలను అనుభవిస్తున్న పరిస్థితులలో ప్రత్యేకంగా అట్టగున ఉన్నవారికి రాజ్యాధికారం రావాలనే భావనతో రాజ్యాంగంలో అనేక రకాలైన ప్రొవిజన్స్‌ను మనకు పెద్దలు కల్పించి ఈ దేశ ప్రజలకు అందించడం జరిగింది. ఈరోజు ఆర్టికల్ 46 ప్రకారం "Promotion of educational and economic interests on Schedule Castes and Schedule Tribes and other weaker sections, the State shall promote with special care, the education and economic interest of the welfare, Weaker Sections of the people and in particular of the Schedule Castes and Schedule Tribes and shall protect them from social injustice and all forms of exploitation". ఈరోజు దానినే రాష్ట్ర ప్రభుత్వం బేస్‌గా తీసుకొని ఆర్టికల్ 45 ప్రకారం.. బలహీన వర్గాల వారికి అంటే ఎస్సీ, ఎస్టీలకు రక్షణ కల్పించే ఉద్దేశ్యంతో..

మిస్టర్ ఛైర్మన్ : వీరభద్రరావు గారూ.. మీరు రాజ్యాంగం గురించి ఎక్కువగా చెబుతున్నారు. Directive Principles to the state….

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, అవును. ఈరోజు ఇక్కడ దీనికి చట్టబద్దత కల్పించాలనే ఉద్దేశ్యంతో ఒక సబ్-కమిటీని రాష్ట్ర ప్రభుత్వం వేయడం అభినందనీయం. వివిధ ప్రజా సంఘాలతో చర్చించి అన్ని విధాలా కూడా చట్టబద్దత కల్పించే విధానం గురించి ఏమి చేయాలనే దాని మీద రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజనరిసింహ గారి అధ్యక్షతన కృషిచేయడం జరిగింది.

సర్, సబ్-ప్లాన్ నిధుల ఖర్చును గత ఐదు సంవత్సరాలలో వివిధ రాష్ట్రాలతో పోల్చి చూసినట్లయితే.. మహారాష్ట్రలో 105 శాతం, గుజరాత్‌లో 100 శాతం, తమిళనాడులో 95 శాతం, ఛత్తీస్‌ఘడ్‌లో 94 శాతం, కేరళలో 93 శాతం, ఒరిస్సాలో 92 శాతం , కర్ణాటకలో 89 శాతం ఖర్చు పెట్టడం జరిగింది. కాని, దురదృష్టవశాత్తు, ఆంధ్రప్రదేశ్‌లో 65 శాతం మాత్రమే నిధులు ఖర్చు పెట్టడం జరిగింది. ఫలానా ప్రభుత్వం అని మేము పాయింటవుట్ చేయాల్సిన అవసరం లేదు. ఈ విధంగా ఎప్పటికప్పుడు యంత్రాంగంలో ఈ రకమైన లోపాలు జరుగుతూనే వస్తున్నాయి. అందుచేత దీనిని సరిదిద్దాల్సిన అవసరం ఉందనే భావనతో ఈ బిల్లును తీసుకువచ్చారని భావిస్తున్నాను. తరువాత, 2001

జనాభా లెక్కల ప్రకారం ఎస్సీలు 16.2 శాతం, ఎస్టీలు 6.6 శాతం మొత్తం 22.8 శాతం ఉన్నారు. వారి జనాభా ప్రాతిపదికన నిధులు ఖర్చు పెట్టాలనే రాజ్యాంగం తాలూకు స్ఫూర్తితో ప్లానింగ్ కమీషన్, కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన ఆదేశాలు సక్రమంగా ఇక్కడ అమలు జరగడం లేదు. కేవలం 8 శాతం మాత్రమే ఇక్కడ ఖర్చు అవడం జరుగుతోంది. అంతకు మించి ఖర్చు పెట్టే పరిస్థితి మన రాష్ట్రంలో కనపడడం లేదు. 2011 వ సంవత్సరం జనాభా లెక్కల సేకరణ ఇప్పటికే పూర్తి అయింది.

10.20 a.m.

2011 ఎన్యూమరేషన్ ప్రకారంగా ఈ జనాభా పెరిగే అవకాశం ఉంటుంది కాబట్టి ఆవిధంగా కూడా ఫండ్స్‌ను అదనంగా ఖర్చు పెట్టవలసిన అవసరం ఏర్పడుతుంది. ఎలాట్‌మెంట్ అయితే జరుగుతోంది తప్ప వాటిని ఖర్చు చేయడం లేదు, లోపాలు జరుగుతున్నాయి, నిధులు డైవర్ట్ అయిపోవడం జరుగు తోంది. ఇతర శాఖలకు వాటిని డైవర్ట్ చేసే పరిస్థితి ఏర్పడుతోంది. యస్సీ కాంపోనెంట్ నుండి డైవర్ట్ అయిన ఫండ్స్ వివరాలు చూస్తే 2007-08లో రూ.2114కోట్లు, 2008-09లో రూ.1252కోట్లు, 2009-10లో రూ. 1873కోట్లు డైవర్ట్ అయ్యాయి. 2010-11 లో రూ.1133కోట్లు, 2011-12 లో రూ.519కోట్లు, మొత్తం రూ. 6890కోట్లు యస్సీ కాంపోనెంట్ నుండి ఇతర జనరల్ పర్పసెస్ కోసం డైవర్ట్ చేయడం జరిగింది. అదే విధంగా యస్టీ కాంపోనెంట్ నుండి డైవర్ట్ అయిన ఫండ్స్ వివరాలు చూస్తే రూ.2007-08లో రూ.1134కోట్లు, 2008-09లో రూ.413కోట్లు, 2009-10లో రూ.414కోట్లు, 2010-11లో రూ.405కోట్లు, 2011-12లో రూ.31కోట్లు, మొత్తం ఈ ఐదు సంవత్సరాలలో రూ.2337కోట్లు డైవర్ట్ అయ్యాయి. ఈ రెండూ కలిపి మొత్తం రూ.9227కోట్లు డైవర్ట్ అయినట్లుగా స్పష్టంగా కనిపిస్తోంది. ఖర్చు చేయవలసింది చూస్తే యస్సీ కాంపోనెంట్ క్రింద 16.2శాతం ఖర్చు చేయాలి, ఆ ప్రకారంగా రూ.27590కోట్లు ఖర్చు చేయవలసి వుంటే రూ.20700కోట్లు మాత్రమే ఖర్చ యింది. యస్టీ కాంపోనెంట్ క్రింద 6.6శాతం ప్రకారంగా రూ.11240కోట్లు ఖర్చు చేయవలసి వుంటే కేవలం రూ.8903కోట్లు మాత్రమే ఖర్చు చేయడం జరిగింది. ఈ విధంగా రమారమి పది సంవత్సరాలలో రూ.21వేల కోట్లు డైవర్ట్ అయినట్లు కనిపిస్తోంది. ఇంతకు ముందు వివరాలను చూడాల్సి వస్తే , అంచ నాల ప్రకారం స్పష్టమైన ఫిగర్స్‌ను ప్రభుత్వం తెలియపరచాలి. రమారమి గత 30 సంవత్సరాలలో రూ.25వేల కోట్ల వరకు నిధులు డైవర్ట్ అయినట్లు తెలుస్తోంది. చాలా విచిత్రమైన డైవర్షన్స్ జరిగాయి. లెక్కలు ఏవిధంగా వేస్తున్నారంటే - రోడ్డు మీద నడుస్తున్నపుడు, ఈ రోడ్డు మీద యస్సీలు కూడా నడు స్తున్నారు కాబట్టి ఆ యస్సీ కాంపోనెంట్‌తో రోడ్లు వేద్దామని, ఫలానా గెస్ట్ హౌస్‌కు అప్పుడప్పుడు యస్సీ, యస్టీలు కూడా వచ్చి ఉంటారు కాబట్టి ఈ గెస్ట్ హౌస్ తాలూకు ఖర్చును దీన్లోనే కలిపేద్దామని వీటన్నింటికీ ఈ నిధులను ఖర్చు చేసినట్లుగా కనబడుతోంది.

నిధుల మళ్లింపు చూసినట్లయితే - హుస్సేన్‌సాగర్ మురికినీటి శుద్ధికి రూ.28కోట్లు ఖర్చు పెట్టారు. పబ్లిక్ గార్డెన్స్‌కు ఖర్చు పెట్టారు, కొల్లేరు ఆధునీకరణకు ఖర్చు పెట్టారు. ఏనుగుల ప్రాజె క్టుకు ఖర్చు పెట్టారు, అభయారణ్య రక్షణ కోసం ఖర్చు పెట్టారు. కృష్ణపట్నం విద్యుత్ ప్రాజెక్టు కోసం ఖర్చు చేశారు. హై ఓల్టేజీ పవర్ సప్లై కోసం ఖర్చు పెట్టారు. ఆర్ అండ్ బి లో రూ.325కోట్లు ఖర్చు

పెట్టారు. పట్టణ మురికి వాడల అభివృద్ధి కోసం, మున్సిపాలిటీలలో పార్కులు, ఆట స్థలాలు, ప్రహరీ గోడల నిర్మాణం చేయడానికి, ఇంటర్నల్ రోడ్ల నిర్మాణం చేయడానికి, యూనివర్శిటీల నిర్వహణకు, పరిశోధనలకు, వాళ్ల కాన్ఫరెన్స్‌లు, ఎగ్జిబిషన్స్‌కు, మొక్కజొన్న, జనపనార పరిశోధనలకు, ఐఐటి, విత్తన శుద్ధి కోసం, కొబ్బరి బోర్డు, పులివెందుల అండర్ గ్రౌండ్ డ్రెయినేజీ కోసం రూ.5వేల కోట్లు, జలయజ్ఞం కోసం, అవుటర్ రింగ్‌రోడ్డుకు రూ.80కోట్లు, నెక్లెస్ రోడ్డు కోసం, కామన్ వెల్త్ గేమ్స్ కోసం కేంద్ర ప్రభుత్వం అక్కడ ఖర్చు చేయడం జరిగింది. మెట్రో రైలు ప్రాజెక్టుకు రూ.450కోట్లు, అండర్ గ్రౌండ్ ట్రాన్స్‌కో కేబుల్‌కు రూ.30కోట్లు, చివరికి ఎమ్మార్వో ఆఫీసుల నిర్మాణానికి రూ.5కోట్లు ఖర్చు పెట్టినట్లుగా సమాచారం వచ్చింది. ఈ విధంగా జరగడం ఒక అలవాటై పోయింది. అలవాటై పోయి అలా నడుచుకుంటూ వెళ్లి పోయింది. ఇప్పటికైనా దీనికి ఒక ఫుల్‌స్టాప్ పెట్టాలనే భావన ఈరోజు రావడం జరిగింది. ఇది జరగడానికి ప్రజా సంఘాలు ముందుకు రావడం జరిగింది. ప్రజా సంఘాల వాళ్లు ముందుకు వచ్చి దీని మీద తగు చర్యలు తీసుకోవాలని కోరడం, అదే విధంగా మాధవరావు గారి సారథ్యంలో కానివ్వండి, లేదా గోపాల్‌రావు గారి సారథ్యంలో గానివ్వండి, వాళ్లందరూ 72 గంటల పాటు నిరాహార దీక్షలు చేయడం, ఇక్కడ మనమందరమూ కూడా చర్చించడం, జూపూడి ప్రభాకరరావు గారి సారథ్యంలో ఎమ్మెల్సీలందరమూ సంతకాలు చేసి తమరికి ఇచ్చాం . లాస్ట్ టైమ్ సెషన్‌లో తమరు కూడా ప్రత్యేకంగా యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్‌కు రెండు రోజుల పాటు చర్చకు అనుమతించారు, చర్చ టేకప్ చేశారు. దీని మీద మనమే ముందు కౌన్సిల్‌లో రియాక్ట్ కావడం జరిగింది. కౌన్సిల్‌లో దీని మీద చర్చించి, యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత తీసుకురావాలనే నిర్ణయం మీ సారథ్యంలో చేయడం జరిగింది. సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్, ఇతర రాజకీయ పార్టీలు గానీ, అందరూ కలిసి దీన్ని ఒక కొలిక్కి తీసుకురావాలనే ఉద్దేశ్యంతో పోరాటం చేసిన ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం దానికి అంగీకరించి, రాష్ట్ర ప్రభుత్వం కూడా శ్రద్ధ తీసుకుని, దీన్ని చేయాలనే ఉద్దేశ్యంతో ముందుకు రావడం అభినందనీయం . మంచి కమిట్‌మెంట్ ఉన్న నాయకుడు డెప్యూటీ చీఫ్ మినిస్టర్ దామోదర రాజనర్సింహ గారు, వారి సారథ్యంలో ఒక కమిటీ వేశారు. వారు నిరంతరంగా కృషి చేసి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఒక మంచి రిపోర్టు ఇవ్వడం జరిగింది. ఏదేమైనప్పటికీ కూడా ఈ రకమైన చట్టాన్ని తీసుకొచ్చినప్పుడు, ప్రతి వారు కూడా ఇది నావల్ల వచ్చిందంటే నా వల్ల వచ్చిందని చెబుతూ ముందుకు రావడం జరుగుతోంది. ఒక్కొరొక్కరు ఒక్కొక్క రకంగా మాట్లాడడం జరుగుతోంది. పిసిసి అధ్యక్షులైతే – సోనియా గాంధీ లేదా జాతీయ సలహా మండలి చెప్పిన ప్రకారం చేశాం, ఇందులో వ్యక్తుల తాలూకు సంబంధం ఏమీ లేదు, ఇదంతా మా పార్టీ ఘనతేనని అన్నారు. మంత్రి రవీంద్రరెడ్డి గారైతే – నేను ఉత్తరం రాశాను, నా ఉత్తరం ఫలితంగా ఇదంతా జరిగిందని వారన్నారు. అది కూడా సంతోషమే. కేంద్ర మంత్రిగా వున్న చిరంజీవి గారు ఏమన్నారంటే – పార్టీని విలీనం చేసేటప్పుడే ఒక షరతు పెట్టాను అంటూ మళ్లీ కరెక్ట్ చేసుకుని, సలహా ఇచ్చానులే అని వారు చెప్పారు. Everybody is owning, I welcome it, కాదనడం లేదు.

మిస్టర్ ఛైర్మన్ః వీరభద్రరావు గారూ, దేవుని పెళ్లికి అందరూ పెద్దలే.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ః సార్, ఇదెలా వుందంటే.. Success has many fathers and failure is an orphan లా వుంది.

శ్రీ కె. జానారెడ్డి (నాగార్జునసాగ్) ః ఎవరెవరు ఏదేదో చెప్పినా ఇది కాంగ్రెస్ పార్టీ పాలసీ, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయమని గౌరవ సభ్యులందరూ అర్థం చేసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

శ్రీ సింగం బసవపున్నయ్యః సార్, వీరభద్రరావు గారి ఆసక్తి, నాలెడ్జ్ చూస్తుంటే, తెలుగుదేశం పార్టీకి అధ్యక్షులుగా వీరభద్రరావు గారు వుంటే బాగుండేదని నా సజెషన్.

శ్రీ దాడి వీరభద్రరావుః సార్, వారు నా ఉద్యోగం తీయించే సేలా వున్నారు.

శ్రీ రుద్రరాజు పద్మరాజుః సార్, ఈ రోజుకు కూడా ప్రొటోకాల్‌లో చంద్రబాబు నాయుడు గారు వీరభద్రరావు గారికి ప్రాధాన్యత ఇస్తారు.

శ్రీ దాడి వీరభద్రరావుః ఏదేమైనా ముఖ్యమంత్రి గారు ముందుకు రాకుండా కమిటీల పేరుతో కాలయాపన చేసి వున్నట్లయితే ఈ బిల్లు వచ్చేది కాదు, ఈ చట్టం అయ్యేది కాదు. వారు ముందుకు వచ్చి చొరవ తీసుకుని చేసినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అందరూ కృషి చేస్తే తప్ప ఇటు వంటిది జరగదు. చీఫ్ మినిష్టర్‌గారు కొంచెం గట్టిగా చెప్పలేకపోతున్నారు, ఇదంతా నా వల్లే జరి గిందని చెప్పడం లేదు. అందులో ఏమి లోపాలున్నాయో గానీ నాకు తెలియదు, ఎవరు భయపడుతు న్నారో తెలియదు. ఏ పార్టీ వారైనా యస్సీ, యస్టీలను ఇగ్నోర్ చేయరు. వీలైనంత వరకు కూడా యస్సీ, యస్టీలకు తగినంత ప్రాతినిథ్యం కల్పించాలని, అట్టడుగు వర్గంలో ఉన్న వారికి న్యాయం చేయాలనే భావన, అంకితభావం భారతీయుల్లో ఉంటుంది. ఇందులో ఏమాత్రం సందేహం లేదు. అయితే అక్కడ క్కడ ల్యాప్సెస్ జరుగుతుండడం వల్ల వాళ్లు నష్టపోవడం జరిగింది. తెలుగుదేశం పార్టీ హయాంలో కూడా మేము అనేక రకాలుగా యస్సీ వెల్ఫేర్ కోసం కృషి చేయడం జరిగింది. హౌసింగ్ స్కీము పెట్టిన పుడు యస్సీలకు 50 శాతం, యస్టీలకు 10శాతం, బిసి లకు 20శాతం పెట్టడం జరిగింది. ఓసి లకు 10శాతం మాత్రమే పెట్టడం జరిగింది. మైనారిటీస్‌కు 10 శాతం పెట్టడం జరిగింది.

10.30am

కొన్ని ప్రాంతాలలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన హౌసింగ్ స్కీము పూర్తయిన తరువాత కూడా దానిని కన్వర్ట్ చేయడానికి చాలా తాపత్రయపడే పరిస్థితి కలిగింది. అంత జాగ్రత్తగా పూర్తి స్థాయిలో ఎస్సీ, ఎస్టీలు లబ్ధి పొందాలి, బ్యాక్‌లాగ్స్ అనేవి ఉండకూడదని మేము ప్రయత్నం చేయడం జరిగింది. కాంగ్రెస్ ప్రభుత్వ వచ్చిన తరువాత డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు శాచ్యురేషన్ అనే పద్ధతిని ప్రవేశపెట్టడం జరిగింది. ఆ విధంగా జరిగిన తరువాత ఎస్సీ, ఎస్టీలకు రక్షణ లేకుండా పోయింది. వారికి ఖచ్చితంగా ఇంత ఇవ్వాలనేది పెట్టలేదు. అంద రికీ ఇవ్వమన్నాము కదా అన్నారు గానీ, వారికి ప్రయారిటీ ఇవ్వమని చెప్పలేదు. అటువంటి ఇన్‌స్ట్రక్షన్స్ ఇవ్వడంలో ఫెయిల్ అయ్యారు. కావాలంటే ఆంధ్రరాష్ట్రంలో ఉన్న ఎస్సీ,

ఎస్టీ కాలనీలను పరిశీలించండి. చాలాచోట్ల అర్హులైన ఎస్సీ, ఎస్టీలను పక్కన పెట్టారు. శాచ్యురేషన్ సిద్ధాంతంలో వారు విస్మరింపబడ్డారు. వారికి తగిన న్యాయం జరగలేదని నేను ఖచ్చితంగా చెప్పగలుగుతున్నాను. ప్రమోషన్లలో వారికి రిజర్వేషన్ కల్పించిన ఘనత కూడా తెలుగుదేశం పార్టీదేనని నేను చెప్పగలుగుతున్నాను. ఇతర రాష్ట్రాలలో ఎక్కడా లేదు. గ్రామాలలో జన్మభూమి కార్యక్రమాలలో తగినటువంటి మౌలిక సదుపాయాలు కల్పించిన ఘనత కూడా తెలుగుదేశం ప్రభుత్వానిదే. వ్యవసాయానికి సంబంధించి, ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు ఇచ్చి వారిని ఆదుకోవడం జరిగింది. 12.5.1986 లో స్వర్గీయ శ్రీ ఎన్.టి. రామారావుగారి హయాంలో నెం.570 ద్వారా ఒక మెమొ జారీ చేయడం జరిగింది. దానివల్ల సబ్‌ప్లాన్ నిధులను మళ్లించడానికి వీలులేదని ఆనాడే తగిన చర్యలు తీసుకోవడం జరిగింది. 1987-88 ప్రాంతంలో జి.వో. నెం.26 ను విడుదల చేయడం జరిగింది. గిరిజన నిధులను గిరిజన కమీషన్ పరిధిలోనే వినియోగించాలి. నోడల్ ఏజెన్సీ కింద కమీషనర్‌ను అపాయింట్ చేస్తూ ఒక జి.వో.ని విడుదల చేయడం జరిగింది. ఈ రోజుకి అదే కంటిన్యూ అవుతోంది. మన రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ 14.11.2003వ సంవత్సరంలో జస్టిస్ పున్నయ్య గారు ఛైర్మన్‌గా ఎస్సీ ఎస్టీ కమీషన్‌ను ఏర్పాటు చేయడం జరిగింది. ఇవాళ మేము డిమాండ్ చేసేదేమిటంటే ఎస్టీ జనాభా బాగా పెరిగింది కాబట్టి ఎస్సీ కమీషన్ వేరేగా, ఎస్టీ కమిషన్ వేరేగా ఏర్పాటు చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. రెండు ప్రత్యేక కమీషన్లు ఉన్నట్లయితే రెండు వర్గాలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నట్లవుతుంది. ఎస్సీ కమీషన్‌లో ఛైర్మన్ పదని ఖాళీ అయి మూడు సంవత్సరాలైంది, ఇంతవరకూ ఎవరినీ నియామకం చేయలేదు. కాబట్టి హైకోర్టు చీఫ్ జస్టిస్ వంటి హోదా కలిగిన వారిని నియామకం చేయవలసిన అవసరం ఉన్నది. అప్పుడే ఈ కమీషన్‌కు శాంక్టిటీ ఉంటుంది. తెలుగుదేశం పార్టీ హయాంలో 28 మొబైల్ కోర్టులను పెట్టడం జరిగింది. 23 స్పెషల్ సెషన్స్ కోర్టులను కూడా అపాయింట్ చేయడం జరిగింది. ఈ విధంగా మేము ఆనాడు ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం ప్రయత్నం చేయడం జరిగింది. చరిత్ర చూసినట్లయితే, ఎస్సీ ఎస్టీల తాలూకు ఎసైన్డ్ భూములకు రక్షణ లేకుండా పోయింది. వాటికి తగిన రక్షణ కల్పించవలసిన అవసరం ఉన్నది. ఎస్ఈజడ్‌ల పేరుతో పరిశ్రమల పేరుతో ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చిన ఎసైన్డ్ భూములను ప్రభుత్వం లాక్కోవడం జరిగింది. కాంపన్సేషన్ ఇస్తే ఇచ్చి ఉండవచ్చు. కానీ అది క్రైటీరియా కాదు. జీవనాధారానికి పనికివచ్చే కాపిటల్ ఇన్వెస్ట్‌మెంట్ కాదు అది. కాబట్టి వారికిచ్చే భూములకు రక్షణ కల్పించవలసిన అవసరమున్నది. అందుకు తగిన విధానాలను సరిచేయాలి. అంతేకాకుండా, ఇళ్లకోసం దరఖాస్తులు చేసుకున్న ఎస్సీ, ఎస్టీలు ఇంకా చాలామంది ఉన్నారు. వారికోసం చర్యలు తీసుకోవాలి. లిడ్‌క్యాప్ సంస్థ కూడా క్రియాశూన్యం ఐపోయి మూలబడింది. దానిని పునరుద్ధరించినట్లయితే చాలామంది లబ్ధి పొందుతారు. దాదాపు 70వేల ఎస్సీ కాలనీలు, 25వేల ఎస్టీ తండాలు ఉన్నాయి. వీటన్నింటికి తగినటువంటి ప్రాధాన్యతనిచ్చి మౌలిక సదుపాయాలు కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. 85 శాతం మంది ఎస్సీలకు మరుగుదొడ్లు లేవు. అందుకు ప్రభుత్వం ఇచ్చే సొమ్ము సరిపోక వారు ఆ పనికి వినియోగించుకోలేకపోతున్నారు. ఇంతచేసినా ఉన్నత విద్య లేని ఎస్సీలు 22 శాతం, ఎస్టీలు 33శాతం ఉన్నారు. నేటికీ వారు ఉన్నతవిద్యను పొందలేని పరిస్థితిలో ఉన్నారు. వారికి ప్రేరణ కల్పించవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఇప్పటికీ ఇంకా 8 లక్షలమంది ఎస్సీ ఎస్టీ నిరుద్యోగులు ఎంప్లాయిమెంట్

ఎక్స్ఛేంజ్‌లో రిజిస్ట్రేషన్ చేసుకుని ఉద్యోగాలకోసం ఎదురుచూస్తున్నారు. కాబట్టి బ్యాక్‌ల్యాగ్ పోస్టులు భర్తీ చేసి గానీ, కొత్తగా పోస్టులు ఏర్పాటు చేసిగానీ వారికి ఉపాధిని కల్పించవలసిన అవసరం ఉన్నది. మాకు ఉన్న సమాచారం ప్రకారం ఇంకా 12 వేల బ్యాక్‌లాగ్ పోస్టులు ఖాళీగా ఉన్నాయి. వాటిని వెంటనే భర్తీ చేయాలని కోరుతున్నాము. నేడు అనేక పరిశ్రమలు వస్తున్నప్పటికీ ఎస్సీ, ఎస్టీ పారిశ్రామిక వేత్తలు రెండు శాతం కూడా లేరు. ప్రతి సంవత్సరం రెండువేలమంది పారిశ్రామిక ప్రోత్సాహకాలు ఇచ్చారు తప్ప అంతకుమించి ఇచ్చిన దాఖలాలు లేవు. రూ. 10 లక్షలు పూచీకత్తు లేకుండా వారికి రుణాలు ఇవ్వడం లేదు. ఎస్సీలకు కూడా అదనపు హామీ అడుగుతున్నారు. కాబట్టి ఇటువంటి అదనపు సెక్యూరిటీ లేకుండా వారికి రుణాలు ఇచ్చేవిధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నాళ్లయినా ఇంకా 7 వేల గిరిజన తండాలకు విద్యుత్తు లేదు. ఇంకా విద్యుత్తు లేని గ్రామాలు అనేకం ఉన్నాయి.

డా. జె. గీతారెడ్డి (జహీరాబాద్) ః అధ్యక్షా, గౌరవ ప్రధాన ప్రతిపక్ష నాయకులు మాట్లాడుతూ, పది లక్షల పూచీకత్తు లేకుండా రుణాలు ఇవ్వడం లేదని అన్నారు, దానిని సరి చేయదల్చుకున్నాను. రూ. 50 లక్షల వరకు రుణాలు ఇవ్వడం జరుగుతోంది. మా ప్రభుత్వం ఒక కోటి వరకూ ఇవ్వాలని అనుకున్నాము గానీ, ప్రస్తుతం రూ.50 లక్షలవరకూ రుణాలు ఇవ్వడం జరుగుతోంది.

శ్రీ దాడి వీరభద్రరావుః మంత్రిగారు చెప్పిన విషయాలు కాగితాలలో ఉన్నాయి గానీ, అమలులోకి రావడం లేదు. బ్యాంకుల వారు ఎట్టి పరిస్థితులలోను ఇచ్చేది లేదని అంటున్నారు. కాబట్టి దానిని మానిటర్ చేయవలసిందిగా కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు బ్యాంకర్స్ మీటింగ్‌లో పాల్గొంటారు కాబట్టి అప్పుడు తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరుతున్నాను. ఇప్పటివరకూ 21వేల నివాసాలలో త్రాగునీటి సమస్య ఇంకా ఉన్నది. మాతాశిశు మరణాలు 43 శాతం వరకూ దళిత గిరిజనులలో ఉన్నాయి. డెంగ్యూ, మలేరియా వ్యాధుల వల్ల అనేక ఎస్సీ, ఎస్టీలు ఇబ్బంది పడుతున్నారు. వారి ఆరోగ్యం కోసం, సంక్షేమం కోసం తెలుగుదేశం పార్టీ అనేక రకాలుగా కృషి చేయడం జరిగింది. 2003 వ సంవత్సరం నుండి ఎస్సీ కమీషన్‌లో దాదాపు 23వేల కేసులు నమోదయ్యాయి. అందులో 4,300 కేసులు మాత్రమే పరిష్కారమయ్యాయి. కాబట్టి మిగతా వాటిని వెంటనే పరిష్కరించవలసిందిగా కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీలమీద జరిగిన అట్రాసిటీలపై ప్రభుత్వం తక్షణం స్పందించవలసిన అవసరం ఉన్నదని నేను తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఉ. 10.40

శ్రీమతి జె. గీతారెడ్డిగారు ఎప్పుడూ చాలా హుందాగా ప్రవర్తించే మంత్రిగారు. ఏవో భావాలను మనసులో పెట్టుకుని వారికి కర్రు కాల్చి వాతలు పెట్టాలి, వాతలు పెట్టకపోతే లాభం లేదు అనేటటువంటి పరిస్థితిలో శ్రీ కోదండరామ్‌గారు వ్యాఖ్యలు చేశారంటే ఈ రాష్ట్ర ప్రభుత్వం ఏమి చేస్తుంది? ఎందుకు

ఆయనను అరెస్ట్ చేయలేదు? ఉద్యమాన్ని చూస్తే అన్నింటికీ భయమేనా? వారు ఎవరిని ఏమన్నా అది చెల్లిపోతుందా? అటువంటి వారిపై చట్టం చర్యలు తీసుకోదా? మాట్లాడే ముందు సంస్కారం, సభ్యత అవసరంలేదా?

శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్ : (మైకు లేకుండా) అధ్యక్షా, ఆయన మాట్లాడిన ఆ మాటలను విత్‌డ్రా చేసుకున్నారు, క్షమాపణ కూడా చెప్పారు.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ఆ రకంగా అయితే క్షమాపణలు చెప్పినవారందరిపై కేసులు తీసేయండి. ఈ రకంగా 23 కేసులు నమోదయ్యాయి. ఆ కేసులన్నింటినీ తీసిపారేయండి. మంత్రి శ్రీ డి.శ్రీధరబాబు గారిపై కూడా వారు ఏ విధంగా మాట్లాడారు? మేమంతా ఎంతో గౌరవించే మంత్రిగారి తండ్రి మరియు మాజీ స్పీకర్‌గారిపై కూడా ఏ రకంగా మాట్లాడారు ? దీనికి అంతూ, పొంతూ లేదా ? మేము ఏమయినా మాట్లాడవచ్చు, ఏమి మాట్లాడినా ఫర్వాలేదనేటటువంటి సిద్ధాంతం సరైనటువంటిదా ? ప్రభుత్వం ఇటువంటి విషయాలలో కఠినంగా వ్యవహరిస్తూ బాధ్యులపై కఠిన చర్యలను తీసుకోవాలని రాష్ట్ర ప్రజలందరూ కోరుకుంటున్నారు. తెలంగాణ, రాయలసీమ, ఆంధ్రప్రాంతం అని కాదు. Government should be stubborn. ఇటువంటి విషయాలలో చాలా కఠినంగా వ్యవహరించాలని నేను తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

ఇంకనూ 50 లక్షల ఎకరాల వరకూ ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన వారికి భూములను యివ్వడానికి అవకాశముందని శ్రీ కోనేరు రంగారావుగారు తమ నివేదికలో పొందుపరచడం జరిగింది. భూములను పంపిణీ చేసే అవకాశం ఉన్నది కాబట్టి దానిని పరిశీలించవలసిందిగా నేను కోరుతున్నాను. ఎస్.సి., ఎస్.టి.ల కోసం భూములను కొనుగోలు చేసి పంపిణీ చేయడానికి కూడా ప్రభుత్వం నిధులను కేటాయించడం జరుగుతున్నా, సంబంధిత జిల్లా కలెక్టర్లు దానిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదు. ఆ కేటాయింపు నిధులలో ఐదు శాతం కూడా ఖర్చవడం లేదు. ఆ నిధులన్నీ అన్‌స్పెంట్ బ్యాలెన్సెస్‌గా మిగిలిపోతున్నాయి. ఎక్కడైతే ప్రభుత్వ భూములు అందుబాటులో లేవో, ప్రయివేటు భూములైనా కొనుగోలు చేసి ఎస్.సి., ఎస్.టి.లకు ప్రయోజనం చేకూరేలా తగిన చర్యలు తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

అసైన్‌మెంట్ యాక్ట్‌ను కూడా మార్పులు చేసి ఎస్.సి., ఎస్.టి.లకు చెందిన భూములకు రక్షణ కల్పించండి. ప్రభుత్వం ఎస్.సి. లకు భూమిని కేటాయిస్తున్నా వారు ఆ భూమిని ఎంజాయ్ చేయడం లేదు. రూ. 50 వేలు లేదా లక్ష రూపాయలతో ఆ భూములను కొనుక్కుని వేరొకరు ఎంజాయ్ చేస్తోన్న పరిస్థితి ఉన్నది. ఎస్.సి.లకు చెందిన భూములను దున్నుకుంటున్న ఒ.సి.లపై కఠిన చర్యలు తీసుకోవలసిన అవసరముంది. అటువంటి వారిపై క్రిమినల్ యాక్షన్ కూడా పటిష్టంగా తీసుకోవలసిన అవసరముంది.

నాన్ షెడ్యూల్డ్ ఏరియాలో ఉన్న గ్రామాలు ఏవైతే ఉన్నాయో వాటిని షెడ్యూల్డ్ ఏరియాలుగా కన్వర్ట్ చేయడానికి గతంలో అధికారంలో ఉన్న ప్రభుత్వాలు కేంద్రప్రభుత్వానికి ప్రతిపాదనను పంపడం జరిగింది. ఆ ప్రతిపాదనను ఎవరూ ఫాలోఅప్ చేయడంలేదు. దానిని ఫాలోఅప్ చేసి షెడ్యూల్డ్ ఏరియాగా చేయడానికి ప్రభుత్వం తగిన చర్యలను తీసుకోవాలి. గిరిజన తండాలను, పంచాయితీలుగా కన్వర్ట్ చేయడానికి కూడా ప్రతిపాదనలున్నాయి. వాటికోసం కూడా ప్రభుత్వం తగిన తక్షణ చర్యలను తీసుకోవాలి.

షెడ్యూల్డ్ ఏరియాలను జాతీయ రహదారులతో అనుసంధానం చేయాలి. ఆ ఏరియాలలో జాతీయ రహదారులు లేకపోవడం వల్ల మావోయిస్టు ఉద్యమాలు ఎక్కువగా జరుగుతున్నాయి. ఉదాహరణకు, విశాఖ జిల్లా అరకు, పాడేరు ప్రాంతం నుంచి భద్రాచలం వరకూ రూట్‌ను వేయాలని విశాఖ జిల్లా ప్రజాప్రతినిధులందరూ కలిసి ఒక ప్రతిపాదనను ప్రభుత్వానికి యివ్వడం జరిగింది. షెడ్యూల్డ్ ఏరియాలనుంచి జాతీయ రహదారుల వరకూ రూట్లను వేసేలా చర్యలు తీసుకున్నట్లయితే, యాక్సెస్ పెరిగి ఈ మావోయిస్ట్ యాక్టివిటీస్ తగ్గడానికి అవకాశం ఉంటుంది.

ఐ.టి.డి.ఏ. లు కూడా పూర్తిగా డిఫంక్ట్ అయ్యే పరిస్థితి నెలకొని ఉంది. ఐ.టి.డి.ఏ.లకు నిధులను ఎక్కువగా కేటాయించి బాగా పనిచేయడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి. నేను కొన్ని గిరిజన రెసిడెన్షియల్ పాఠశాలలను సందర్శించడం జరిగింది. ఆ పాఠశాలలోని క్లాస్‌రూమ్‌లో పిల్లలకు చెందిన బట్టలు, పుస్తకాలన్నీ కూడా అక్కడే పడి ఉన్నాయి. అదే రూమ్‌లో విద్యార్థులకు టీచరు పాఠాలను బోధించడం జరుగుతోంది. ఆ పరిస్థితి గురించి టీచరును అడిగితే ఆ క్లాస్‌రూమ్‌లో పగలు విద్యార్థులకు పాఠాలను బోధించడం, రాత్రి వారు రెస్ట్ తీసుకోవడం జరుగుతోందని సమాధానమిచ్చారు.

శ్రీ ఎన్.కిరణ్‌కుమార్‌రెడ్డి (పీలేరు) : తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ప్రత్యేక క్లాస్‌రూమ్‌లు ఉండి, అధికారంలోకి వచ్చాక మేము ఏమైనా వాటిని తీసేశామా! అప్పుడు ఏ విధంగా ఉందో ఇప్పుడు కూడా అదే విధంగా ఉంది. అందుచేతనే మార్పు రావాలని ఫోకస్డ్‌గా నిధులను ఖర్చు చేయడం జరుగుతోంది. శ్రీ దాడి వీరభద్రరావుగారు చాలా సీనియర్ లెజిస్లేటర్, మాజీ సీనియర్ మంత్రి. ఆయన గతంలో పాఠశాలలను సందర్శించినట్టు లేరు. ఈ మధ్యనే ఆయన హాస్టళ్లకు వెళ్లినట్టున్నారు. ఎందుకంటే, ప్రారంభం నుంచి కూడా చాలా హాస్టళ్లలో క్లాస్‌రూమ్, డాజుర్మెటరీ ఒకేచోట ఉన్న పరిస్థితి ఉంది. మనం ఫోకస్ చేసే ప్రధాన మార్పులలో ఇది కూడా ఒకటి. నిద్రించే చోటనే పాఠాలు బోధిస్తుంటే అక్కడే వారి వస్తువులన్నీ ఉంటాయి. ఆ పరిస్థితిని మార్చాలని మేము ప్రయత్నం చేస్తున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు : గతంలో ఆర్థిక స్థోమత లేనటువంటి పరిస్థితులలో ఏదో ఒక పాఠశాల నిర్మించాలి, పిల్లలు చదువుకుని అక్కడే విశ్రాంతి తీసుకుంటారని భావించారు. ఆ తరువాత, ఆర్థిక స్థోమత

పెరిగిన తరువాత మీరు చేయాలి కదా! మేము ఏదో పునాదులు వేశాము, దానిని మీరు పూర్తిచేయాలి కదా!

గిరిజన ప్రాంత ప్రజలకు ఇళ్ల పట్టాలు యింకనూ చాలామందికి యివ్వవలసి ఉంది. గిరిజనులకు పట్టాలిచ్చే కార్యక్రమాన్ని ప్రభుత్వం పూర్తి చేయాలి. వాటిని పూర్తి చేస్తే తప్ప అధికారికత వచ్చే పరిస్థితి లేదు. గిరిజనులయొక్క ఖనిజ సంపద నేడు దోచుకుపోయే పరిస్థితి రాష్ట్రంలో నెలకొని ఉంది. ముందుగా, వారియొక్క ఖనిజ సంపదకు రక్షణ కల్పించవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. రాజ్యాంగం మరియు సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం గిరిజన ప్రాంతాలలోని ఖనిజ సంపదపై గిరిజనులకు హక్కు ఉంది. గిరిజనుల పేరుమీదనో, మినరల్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ పేరుమీదనో, గిరిజనుల ఖనిజ సంపదను ప్రయివేటు వ్యక్తులు దోచుకునే విధానానికి నాంది పలకడం జరిగింది. దానికి మీరు ఎప్పుడు అడ్డుకట్ట వేస్తారు?

ఎవరిమీదా పన్నులు వేయకుండా, ఖనిజ సంపదనంతటినీ రాష్ట్రప్రభుత్వ ఖజానాకు వచ్చే చర్యలు ప్రభుత్వం తీసుకున్నట్లయితే ట్యాక్సులు వసూలు చేయని ప్రభుత్వాన్ని మీరు నడపవచ్చు. అంత ఖనిజ సంపద ఈ రాష్ట్రంలో ఉంది.

రెండు రోజుల క్రితం నేను అండమాన్ వెళ్లినపుడు చూడడం జరిగింది. రోడ్లు వేయడానికి ఉపయోగపడే కంకరరాయికోసం అక్కడ ఉన్న ఫారెస్ట్‌ను తొలిసారిగా ఆ ప్రభుత్వం ఆక్షన్ వేయడం జరిగింది. యావరేజ్‌గా కనీస ధరను రూ. 4 లక్షలుగా ఆ ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మొత్తాన్ని రూ. 80 లక్షలు వరకూ పాడడం జరిగింది. ఈ పరిస్థితిని ఆ ప్రభుత్వమేమీ ముందుగా ఊహించలేదు. నెలరోజుల క్రితం మొదటిసారి అండమాన్‌లో ఆక్షన్ వేస్తే రూ. 47 కోట్లు ఆదాయం ఆ ప్రభుత్వానికి వచ్చింది.

ఉ.10.50

మన సంపదని మన రాష్ట్రానికి చెందేలా చేసినట్లైయితే బాగుంటుంది. బాక్సైట్ గని ఉంది, దానిలో 10వేల ఎకరాలు ధారాదత్తం చేశారు. వాటిని ఎప్పుడు రద్దు చేస్తారు? బాక్సైట్ గనులను రద్దు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది, దానివల్ల అనేక ఇబ్బందులున్నాయి. వాంతాడు గనులను కూడా రద్దు చేయాల్సిన అవసరం ఉంది. సున్నపురాయి గనులు అనేక రకాలుగా ఇవ్వడమనేది జరిగింది. బయ్యారం గనులు రద్దు చేశారు, సంతోషం. దానికి ప్రభుత్వానికి అభినందనలు తెలియపరుస్తున్నాం. అక్రమంగా ఇచ్చినటువంటి మిగతా గనులు ఏవైతే ఉన్నాయో, వాటన్నింటిని స్వాధీనం చేసుకొని రాష్ట్ర ప్రభుత్వానికి ఆ సంపద చెందేలాగా చర్యలు తీసుకోలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందులో భాగంగా, ఆ లాభాలలో గిరిజనులకు వాటా ఇవ్వండి, వారు కూడా సంతోషపడతారు. గిరిజనులు బాగుపడే విధానానికి ఒక పద్ధతిని తయారు చేస్తే బాగుంటుందని కోరుతున్నాను. గిరిజనుల

ప్రాంతాలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు అంతగా లేవు, ఇంకా కావాలి. గతంలో ప్రాంతాలను బట్టి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను మంజూరు చేయడమనేది జరిగింది. అలా కాకుండా ఇప్పుడు వారంతా చాలా దూరం వెళ్లాల్సి వస్తుంది కాబట్టి అదనంగా గ్రామాలను బట్టి కాకుండా ఏరియాను బట్టి నూతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలను ఏర్పాటు చేయాల్సిందిగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. PESA నిబంధనలు సరిగా అమలు జరగడం లేదు. గ్రామ సభలు అమలు జరగడం లేదు. పంచాయతీలు లేకపోయినప్పటికి అధికారులు కూడా గ్రామ సభలు నడపవచ్చు. గతంలో పంచాయతీ రాజ్ మంత్రి గారికి సభలోనే చెప్పడం జరిగింది, అయినప్పటికి ఫలితాలు మాత్రం కనబడటం లేదు. ఏదేమైనప్పటికీ తప్పనిసరిగా PESA నిబంధనల్ని వర్తించేలా చేసి గ్రామ సభలు జరిపేలా చేయాలని కోరుతున్నాను. ఈ బిల్లులో కొన్ని లోపాలున్నాయి. శ్రీ దామోదర రాజ నరసింహ గారు మరియు క్యాబినెట్ కూడా మంచి కసరత్తు చేశారు. శాసన సభ మరియు శాసన పరిషత్తును కలిపి జాయింట్ కమిటీని ఏర్పాటు చేసి, ఆ కమిటీకి రెఫర్ చేస్తే, దీనిమీద మా సలహాలు కూడా ఇచ్చి దీనిని బలోపేతం చేయడానికి అవకాశం ఉండేది. ఎలాగు స్టాండింగ్ కమిటీలు వస్తున్నాయి కాబట్టి, దీనికి కేవలం నిధులే కాకుండా కొంత ఎలాబరేట్‌గా ఇంప్రూవ్‌మెంట్లైనా చేయడానికి వాటికి ఈ బిల్లును రెఫర్ చేయండి. దీనిమీద ఏమైనా ఇంప్రూవ్‌మెంట్స్ ఉన్నట్టయితే మరింత చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. స్టేట్ కౌన్సిల్ ఫామ్ చేశారు. అందులో స్టేట్ కౌన్సిల్ స్ట్రక్చర్ కూడా ఫుల్ షేప్‌లో ఉండాలి. ఆ స్ట్రక్చర్ లేదు. ముఖ్యమంత్రి గారు అధ్యక్షులుగా ఫామ్ చేస్తున్నామనేది చెప్పడం జరిగింది.

శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి ః అధ్యక్షా, దీనిలో కేవలం లెజిస్లేషన్ పోర్షన్ మాత్రమే వచ్చింది. చట్టం తెచ్చింది మాత్రమే ఉంది. దీనిలో కొన్ని ఎక్జిక్యూటీవ్ ఆర్డర్స్, కొన్ని నిబంధనలు ఉంటాయి. ఇవన్నీ కలిస్తేనే చట్టం అమలులోకి వస్తుంది. అన్నీ కూడా లెజిస్లెషన్‌లో పెట్టలేము. కొన్ని ఎక్జిక్యూట్ ఆర్డర్స్‌లో ఉంటాయి. కొన్ని నిబంధనలలో ఉంటాయి. మీకు ఏమేమి అనుమానాలున్నాయో తెలియజేస్తే, in the process we can explain as to how it is going to come.

శ్రీ దాడి వీరభద్ర రావు ః నా అభిప్రాయం ఏమిటంటే, కొన్ని విధానాలను చట్టంలోనే పొందుపరిస్తే దానికి sanctity, binding ఉంటుంది. లేకపోతే వాటిని జీ.ఓ. క్రింద, ఎక్జిక్యూటీవ్ ఆర్డర్స్ క్రింద పెడితే, వాటి అమలులో కొన్ని సమస్యలు వచ్చే ప్రమాదం ఉంటుంది. It will be going on altered. ఎప్పటికప్పుడు మార్చుకొనే పరిస్థితి వస్తుంది. కొన్ని విషయాలనోనైనా చట్టబద్దత తీసుకొని వస్తే, స్టాట్యుటరీ కమిటీ ఉంది కాబట్టి, You make it statutory. ఇందులో ఎవరెవరు ఉండాలనేది చట్టంలోనే పొందుపరచండి. మళ్లీ దానికి option ఇవ్వద్దు. option ఇస్తే, political influence తో నా పేరు ఎందుకు పెట్టలేదు, నా పేరు ఎందుకు పెట్టలేదని రక, రకాలుగా మారిపోతూ ఉంటుంది. అందుగురించి దానిమీద చర్యలు తీసుకోవాలి.

దీనికి 10 సంవత్సరాల వరకు కూడా provision ఇవ్వడం జరిగింది. అందుచేత 10 సంవత్సరాలతో అయిపోతుందనే భావన ప్రజల్లో రావడమనేటువంటిది జరుగుతుంది. అలా కాకుండా

10 సంవత్సరాల తరువాత దీనిని examine చేసి, దాని ఫలితాలను బట్టి మళ్ళీ దీనిని extend చేయడానికి ఒక అవకాశం ఉందనే ఒక provision పెడితే ప్రజల్లో ఉండే సందేహం నివృత్తి అయ్యే అవకాశం ఉంటుంది. ఇంతమంది మనము మాట్లాడుకున్నా అందులో ప్రత్యేకంగా నిధుల మళ్లింపును బ్యాన్ చేస్తూ ఒక క్లాజ్ లేదు. స్పష్టంగా నిధులు మళ్లింపు చేయడానికి వీలు లేదు అనేటువంటి ఒక క్లాజ్‌ను అందులో పొందుపరచవలసిన అవసరం ఉంది. ఇంత కసరత్తు దాని కోసమే కదా మనము చేసింది. అది చట్టంలో పొందుపరచకుండా executive orders పెడితే దానివల్ల ప్రయోజనం ఏమి ఉంటుంది. ఇతర శాఖల నుండి వచ్చే నిధులు కొన్ని ఉన్నాయి, కొన్ని నిధులు మళ్లించ కుండా మురిగిపోతున్నాయి. మురిగిపోతున్నవి ఏమౌతున్నాయనే సందేహం వస్తుంది. మురిగి పోతున్న నిధులు ఎంతో కొంత ఉండి ఉండాలి అవి ఎంత అనేది ప్రభుత్వం చెప్పాల్సిన అవసరం ఉంది. నిధులు మురిగిపోకుండా ప్రస్తుత సంవత్సరానికి కేటాయించినవి ఏవైతే ఉన్నాయో అవి ఖర్చు చేయబడకుండా ఉండిపోయినట్టయితే తరువాతి సంవత్సరానికి తరలింపు చేయడం జరుగుతుందనేటువంటి clarity Act లోనే ఉండాల్సిందిగా కోరుతున్నాను. ఈ రెండు చాలా ముఖ్యమైన అంశాలు, ఈ రెండింటికి కూడా ప్రభుత్వం జవాబు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉంది. నోడల్ ఏజెన్సీస్ హెడ్స్ రెండు పెట్టారు. సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి గారిని మరియు గిరిజన శాఖ మంత్రి గారిని ఇద్దరిని ఆ రెండు నోడల్ ఏజెన్సీస్ హెడ్స్ క్రింద పెట్టారు. ఒకవేళ ఒక డిపార్ట్‌మెంట్ నిధులను ఖర్చు చేయలేనటువంటి పరిస్థితి ఉంటే వేరే డిపార్ట్‌మెంట్‌కి ట్రాన్స్‌ఫర్ చేయచ్చు. ట్రాన్స్‌ఫర్ చేయడానికి Act లో ఏమి చేశారంటే, దీనిని రికమెండేటరీ సంస్థ క్రింద చేశారు. "Nodal agencies shall recommend to the State Council.." అని ఇచ్చారు. "Shall recommend to reallocate..." అన్నారు. ఆ "Recommend" అనేటువంటిది తీసేసి, "shall reallocate" అనండి. Reallocation అనేటువంటిది రాష్ట్ర కమిటీ వరకు రావాల్సిన అవసరం ఏముంది. ఆ శాఖలో ఉన్నంత వరకు వారికే అధికారం ఇచ్చి department to department transfer చేసేటువంటి అధికారం వారికే ఇచ్చినట్లైయితే, అక్కడికి, అక్కడే అయిపోతుంది. మళ్లీ red tapism అనేది రావడానికి అవకాశం ఉండదు. ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌లో ప్రత్యేకంగా, exclusive గా సబ్ ప్లాన్‌ను డీల్ చేయడానికి ఒక ముఖ్య కార్యదర్శి క్యాడర్ అధికారిని పెట్టి, ఆయన ఇవన్నీ నడిపేటువంటి విధానానికి చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. జిల్లా లెవల్‌లో ప్లానింగ్ కమిటీలు రెవ్యూ చేస్తాయని ఇచ్చారు. ప్లానింగ్ కమిటీలు మూడు నెలలకు, ఆరు నెలలకు కూడా జరగడం లేదు. మా జిల్లాలో అయితే ప్లానింగ్ కమీషన్ లేనే లేదు. కాబట్టి దానికి అప్పజెప్పడం వల్ల ప్రయోజనం ఉండదు. ఒక వేళ ప్లానింగ్ కమిటీలు ఉన్నా కూడా ఉదయం మంత్రులు 11.00 గంటలకు వస్తున్నారు, 4 గంటల లోపు తొందరగా వెళ్లి పోదామని చూస్తున్నారు.

ఉ.11.00

నా ఉద్దేశ్యం ఏమిటంటే ప్లానింగ్ బోర్డు ఇచ్చేటటువంటి చర్యలే కాకుండా ''డిస్ట్రిక్ట్ లెవెల్ రెవ్యూ కమిటీ ఆఫ్ ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్'' అనే ప్రత్యేక కమిటీని నియమిస్తే బాగుంటుంది. అందులో ఇతర

అంశాలేమీ చర్చకు రాకూడదు. అలా వస్తే ఇది పక్కకు వెళ్ళిపోతుంది. అందుచేత దీనిమీద ఒక కమిటీ వేసి ఆ జిల్లాలో ఉన్న సీనియర్ మంత్రిని దానికి అధ్యక్షులుగాను, ఆ జిల్లాలో ఉన్న యం.పిలు, యం.ఎల్.సిలు, యం.ఎల్.ఏలు, జిల్లా పరిషత్ ఛైర్మన్‌లను సభ్యులుగాచేసి పీరియాడికల్ రెవ్యూ చేయమనండి. దీని ప్రాధాన్యత పెరగడానికి ఎక్కువ అవకాశం ఉంటుంది.

అదేవిధంగా పనిచేయని వారికి పనిష్‌మెంట్స్, పనిచేసిన వారికి రివార్డ్స్ అన్నారు. నా ఉద్దేశ్యంలో పనిచేసే వాళ్ళకు రివార్డ్స్ అనేదానిని మేము వ్యతిరేకిస్తున్నాము. పనిచేయడమనేది ప్రభుత్వ తాలూకు విధి. అన్ని డిపార్టుమెంట్‌లలోనూ ఇస్తారా? మా డిపార్టుమెంట్‌లో ఇవ్వండని ప్రతి ఒక్కరూ అంటారు. గతంలో కూడా శ్రీ ఎన్.టి.రామారావుగారు ముఖ్యమంత్రిగా ఉన్నపుడు మెరిట్ ప్రమోషన్స్ ఇవ్వడం జరిగింది. దానిని కోర్టువారు కొట్టేసిన తరువాత ప్రభుత్వం తీసేయడం జరిగింది. ఏ విధమైన పనిష్‌మెంట్ ఉంటుందనేది తెలియజేయాలి.

శాసనసభకు నివేదిక సమర్పించాలన్నారు. ఆర్థిక సంవత్సరం అయిపోయిన తరువాత వచ్చే మొదటి సభా సమావేశాలలోనే ఆ నివేదికలను అందజేయాలి. మూడు సంవత్సరాల తరువాత వస్తున్నాయి. దానివల్ల ప్రయోజనం లేకుండా పోతోంది. కనుక వెంటనే నివేదికలు అందజేయాల్సిన అవసరం ఉంది.

అంబుడ్స్‌మెన్ వ్యవస్థను సబ్ కమిటీ రెకమెండ్ చేసింది. అంబుడ్స్‌మెన్ వ్యవస్థ ఉండాలని మేము కూడా భావిస్తున్నాము. ఒక పదవీ విరమణ చేసిన హైకోర్టు జడ్జితోగానీ, ఒక ప్రధాన కార్యదర్శి స్థాయి అధికారితోగానీ ఐదు సంవత్సరాలు టర్మ్‌తో, పూర్తి అధికారాలతో అంబుడ్స్‌మెన్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లయితే బాగుంటుంది. డ్యూటీలో నిర్లక్ష్యం వహించిన వారికి పనిష్‌మెంట్ చేసే అధికారాలు అంబుడ్స్‌మెన్ వ్యవస్థకు ఇవ్వాలి. అలాగే మొత్తం అందర్నీ రివ్యూ చేసుకొని దాని తాలూకు ఇంప్లిమెంటేషన్ మీద సీరియస్‌గా 24 గంటలు ఆలోచించి పనిచేసేవిధంగా చేయాలన్నా, ఈ చట్టం సక్రమంగా అమలుజరగాలన్నా, దీనిని పక్కన పెట్టే పరిస్థితి రాకుండా ఉండాలంటే ఈ అంబుడ్స్‌మెన్ వ్యవస్థ అవసరం ఉందని ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. వీటన్నింటికీ కూడా నేను సూచించిన అమెండ్‌మెంట్స్‌ను మీరు ఆమోదించినా సరే, లేకపోతే అధికారికంగా అమెండ్‌మెంట్‌ను మూవ్ చేసినా బాగానే ఉంటుందని మా అభిప్రాయం. ఏది ఏమైనా దీనికి చట్టబద్ధత కల్పించేలా చేసి, ఎస్.సి, ఎస్.టికి కేటాయించిన నిధులు సక్రమంగా వారికి అందేవిధంగా తగిన చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని నేను మరొకసారి కోరుతున్నాను.

మేము ఇంకొక అమెండ్‌మెంట్ ఇవ్వడం జరిగింది. గిరిజనులలోనూ, ఎస్.సిలలోనూ అనేక రకాలైన ఉప కులాలు ఉన్నాయి. గతంలోని వర్గీకరణ జోలికి నేను వెళ్ళడం లేదు. దీని ఫలితాలు కొంతమంది మాత్రమే అనుభవించే విధంగా కాకుండా ఆ ఉపకులాలన్నింటినీ జనాభాను దృ

ష్టిలోపెట్టుకొని కొన్ని, కొన్ని గ్రూపులుగా ఏర్పాటుచేసి, ఈ నిధులను వారికి అందేవిధంగా చర్యలు తీసుకోవాలి. ప్రభుత్వం తాలూకు నిధులు నాకు అందాయి అనే ఆలోచన అట్టడుగున ఉన్న ప్రతి ఉప కులాలల వారికి కూడా కలిగించాలంటే ఈ గ్రూపులను ఏర్పాటు చేయాల్సిందిగా కోరుతున్నాను. ఇంత సేపు అవకాశం ఇచ్చినందుకు మీకు నా ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

(ప్రతిపక్ష సభ్యుల చప్పట్లు)

శ్రీ ఎం.యస్.ప్రభాకర్ రావు (స్థానిక సంస్థలు) : ఈ అవకాశం ఇచ్చినందుకు ముందుగా నా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఎస్.సి, ఎస్.టి. ఉప ప్రణాళిక ఏ ఉద్దేశ్యంతో రావడం జరిగింది, ఎందుకోసం పెట్టడం జరిగిందో ఒకసారి మనం ఆలోచన చేస్తే స్వాతంత్ర్యం వచ్చిన తరువాత మన దేశంలో భాషల పరంగా, కులాల పరంగా రాష్ట్రాలను విభజించడం జరిగింది. కానీ ఆరోజు అంటరానితనంతో బడికి కానీ, గుడికి కానీ పోని పరిస్థితులలో ముఖ్యంగా పశువులు తాగే నీరు వారు తాగే విధంగా దళిత వాడలన్నీ కూడా గ్రామలనుండి దూరంగా పెట్టడం జరిగింది. దానివల్ల ఈ ఎస్.సి, ఎస్.టిలందరికీ సమాన అవకాశాలు కలగలేదు. ఇదంతా ఆలోచించి ఆనాడు శ్రీమతి ఇందిరాగాంధిగారు పెద్ద మనసుతో ఐదవ పంచవర్ష ప్రణాళిక, ఆరవ పంచవర్ష ప్రణాళిక, ఎస్.సి, ఎస్.టిలకు ఏదైనా చేయాలనే ఉద్దేశ్యంతో ఈ ప్రణాళిక పెట్టడం జరిగింది. అయితే దురదృష్ట వశాత్తూ ఇన్ని సంవత్సరాలు అయినప్పటికీ ప్రణాళికా సంఘంవారు ఎన్ని మార్గదర్శకాలు, జీ.ఓలు ఇచ్చినా అనుకున్న ఫలితాలు రాలేకపోయింది. దీనిని పర్యవేక్షించడానికి ఎఫెక్ట్స్ కమిటీ, హై లెవల్ పవర్ కమిటీ, నోడల్ ఏజెన్సీ, మానిటరింగ్ అని నాలుగు కమిటీలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. ఎఫెక్ట్స్ కమిటీకి ముఖ్యమంత్రిగారు ఛైర్మన్‌గాను, హైలెవల్ కమిటీకి ప్రధాన కార్యదర్శిగారు హెడ్‌గాను ఉన్నారు. నోడెల్ ఏజెన్సీకి సంబంధించిన మంత్రి ఉంటారు. మానిటరింగ్ కమిటీకి జిల్లా అధ్యక్షులు ఉంటారు. ఎన్ని సమావేశాలు జరిగినా, జీ.ఓలు విడుదల చేసినా ప్రణాళికా సంఘం ఎన్ని మార్గదర్శకాలు ఇచ్చినా వాటికి చట్టబద్ధతగానీ, న్యాయపరమైన మద్దతుగానీ లేకపోవడం వల్ల అమలుజరగలేదు. కేవలం మన రాష్ట్రమే కాదు. దేశంలో ఉన్న అన్ని రాష్ట్రాలలో కూడా ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళికపై ఎవరూ సరియైన శ్రద్ధ చూపించలేదు. ఎన్ని మార్గదర్శకాలు, జీ.ఓలు, సూచనలు చేసినా కానీ రావలసిన లాభాలు రాలేదు. దానివల్లనే ఈ ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళికకు చట్టబద్ధత కల్పించాలని సంకల్పించింది మన దేశంలోనే మొట్టమొదటి రాష్ట్రం ఆంధ్రప్రదేశ్. కిరణ్‌కుమార్ రెడ్డిగారు తీసుకున్న నిర్ణయం గురించి ఈ రోజు దళితులందరూ కూడా హర్షం వ్యక్తం చేస్తున్నారు.

(ట్రెజరీ బెంచెస్ సభ్యుల చప్పట్లు)

అన్ని పార్టీల వారు ఎన్నెన్నో మాటలు చెప్పారు. వాళ్ళ ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టారు. కానీ చిత్తశుద్ధితో మాత్రం ఎవరూ చేయలేదు. కానీ ఇక్కడ చిత్తశుద్ధి, చేయాలనే సంకల్పం కనబడుతోంది. ఉప ప్రణాళిక కోసం కమిటీ ఏర్పాటు చేసిన తరువాత ముఖ్యమంత్రిగారు చాలా తెలివిగా ఇంజనీరింగ్

పట్టభద్రులు, మేధావులు అయిన శ్రీ దామోదర్ రాజనర్సింహగారిని కమిటీ ఛైర్మన్‌గా చేశారు. అలాగే సభ్యులుగా డాక్టర్ గీతారెడ్డిగారు, డాక్టర్ శైలజానాథ్‌గారు, ఆర్థికశాఖామంత్రిగారు ఉన్నారు. వీళ్ళందరూ కూడా మేధావులే. చాలా తెలివిగా అనుభవజ్ఞులను కమిటీలో నియమించారు కాబట్టి ఇది సాధ్యమైంది. ఈ కమిటీ కేవలం చూపించడానికి మాత్రమే ఏర్పాటు చేశారని అందరూ అనుకున్నారు. గతంలో కూడా ఎన్నో కమిటీలను చూశాము. కానీ రికార్డు స్థాయిలో మూడు నెలలలోనే కమిటీ సభ్యులు ప్రతి జిల్లాలోనూ పర్యటించారు. కుల సంఘాలు, శాసనసభ్యులు, మేధావులతో సమావేశాలు ఏర్పాటు చేశారు. గంటల తరబడి దీనిమీద కసరత్తు చేశారు.

ఉ.11.10

వీటికి సంబంధించి ఒక చక్కటి ఆలోచన చేసి, ఒక బిల్లును తీసుకురావలనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకువచ్చారు. భవిష్యత్తులో దీనివల్ల ఎన్నో లాభాలు జరుగుతాయి. గతంలో దళిత వాడల్లో ఎక్కడో ఒక చోట ఒక ఇంజనీరు, ఒక డాక్టరు మాత్రమే ఉండేవారు. కానీ, ఈ రోజు, ఈ చట్టం ద్వారా ప్రతి పైసా పైసా దళితులకు అందుతుంది కాబట్టి, ఆ ఇళ్ళల్లోని ప్రతి వ్యక్తి ఒక డాక్టరు, ఒక ఇంజనీరు, ఒక ఐఎఎస్ అధికారి, ఉన్నతాధికారులు అవడానికి ఎంతో అవకాశం ఉంటుంది. ఇంతకుముందు ఇటువంటి అవకాశాలు లేవు. దళితులు పేదవారే కావచ్చు, ఆర్థికంగా వెనుకబడినవారే కావచ్చు, కానీ, వారికీ తెలివి ఉన్నది. గతంలో వారికి ఇటువంటి అవకాశాలు, సదుపాయాలు లేవు. ప్రస్తుతం ఈ చట్టం ద్వారా వారికి అవకాశం కలిగింది. ఆ అవకాశం వల్ల ఈ రోజు దళితులు మరింతగా విద్యారంగంలోనూ, ఆర్థికంగా కూడా వారు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంది. ఏ ఉద్దేశ్యంతో ఈ బిల్లును పెడుతున్నారో, రాబోయే పది సంవత్సరాలలో దళిత వర్గాలలో, దళిత కుటుంబాలలో ఒక సుహృద్భావ వాతావరణం, మంచి పరిణామాలు కనిపిస్తాయి. వారికి సమాజంలో మంచి గౌరవం లభిస్తుందని నేను గట్టిగా నమ్ముతున్నాను. ఇదంతా కూడా కాంగ్రెస్ ప్రభుత్వం వల్లే జరిగింది. ఏ ఉద్దేశ్యంతో అయితే ఈ బిల్లును పెడుతున్నారో, తప్పకుండా వచ్చే 5, 10 సంవత్సరాలలో ప్రతి దళితవాడలలో కూడా అందరూ విద్యావంతులై మంచి సమసమాజ స్థాపన జరగడానికి ఈ చట్టం వల్లే మార్గం సుగమం అయిందని గట్టిగా నమ్ముతున్నాను. ఇవన్నీ కూడా కాంగ్రెస్ పార్టీ చిత్తశుద్ధి కనిపిస్తోంది. ఈ రోజు కాదు, దాదాపు 40, 50 సంవత్సరాల నుంచి కూడా దళితులకు ఇళ్లు కట్టించడం, తిండి పెట్టడం, పిల్లలకు ఉచితంగా చదువు చెప్పడమే కాకుండా, వారికి పాఠ్యపుస్తకాలు, దుస్తులు, స్కాలర్ షిప్పులు అనేక రకాల సదుపాయాలను ఈ కాంగ్రెస్ ప్రభుత్వం వారికి కల్పించింది. అంతేగాకుండా, వీరికి స్కాలర్ షిప్పులు కూడా గతంలోకంటే, ఇప్పుడు దాదాపు వంద శాతం వరకూ పెంచారు. ఎప్పుడూ కూడా రెండు, మూడు, నాలుగు శాతం వరకే స్కాలర్ షిప్పులు పెరిగేవి. This is for the first time, under the leadership of Hon'ble Chief Minister of Sri N. Kiran Kumar Reddy, it has increased to 100%. ఇవే కాకుండా, రెసిడెన్షియల్ డైట్ ఛార్జెస్ కూడా పెరిగాయి. ప్రజాప్రతినిధులు ఏ జిల్లాలకు వెళ్ళినా కూడా మొదటి ప్రాతినిధ్యం క్రింద సోషల్ వెల్ఫేర్ హాస్టల్సునే తనిఖీ చేస్తున్నానని అన్నారు. ఇందువల్ల హాస్టల్సులోనూ, అధికారులలోనూ చాలా మార్పులు జరుగుతున్నాయి.

వీటన్నింటికి కారణాలు చూస్తు ఉంటే, రాజకీయ నాయకులను మనం బ్లేమ్ చేయవలసిన అవసరం లేదు. దీనికంతా నూటికి నూరు శాతం అధికారులు బాధ్యత వహించాలి. ఎందుకంటే, వారు గతంలో చాలా నిర్లక్ష్యం చేశారు. నిధులన్నీ ప్రక్కదారి పట్టే విధంగా ఉండేవి. వీటికి సంబంధించి ఎవరైనా వివరాలు అడిగినా ఎవరో ఒకరిమీద తోసివేసి ఏదో ఒక మాటలు చెప్పేవారు. కానీ, ఇప్పుడు పరిస్థితి మారింది. ఈ చట్టం వలన ప్రతి పైసా, కూడా ప్రతి దళిత వాడకు, ప్రతి దళితుడికి అందుతుంది. ముఖ్యంగా అధికారులు మాత్రం ఖబడ్దారుగా జాగ్రత్తగా ఉండాలి. ఇప్పుడు ఎవరైనా అధికారులు తప్పు చేస్తే, వారికి తప్పకుండా శిక్ష ఉంటుంది. అంతేగాకుండా, ఈ బిల్లుకు ఒక అకౌంటబులిటీ, చట్టబద్ధత, ట్రాన్స్‌పరెన్సీ కూడా ఉంది. ఈ రోజున మనం ఎక్కడైనా కంప్యూటర్ వద్ద కూర్చుని ఒక బటన్ నొక్కితే, ఎస్.సి., ఎస్.టి. నిధులు ఏ విధంగా అమలు జరుగుతున్నాయి, ఏ జిల్లాలో ఎంత ఎంత ఖర్చు పెడుతున్నారు, అవి సక్రమంగా అందుతున్నాయా, లేదా అనే వివరాలను అన్నింటిని కూడా తెలుసుకోవచ్చు. ఈ బిల్లులో దళితుల గురించి, పేదలు, వారి సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ యొక్క గొప్పదనం, చట్టబద్ధత, చిత్తశుద్ధి, కమిట్‌మెంట్ కనపడుతున్నది. అంతేగాకుండా, డిశంబరు రెండవ తారీఖు ఒక చారిత్రాత్మకమైన రోజు. ప్రతి సంవత్సరం డిశంబరు రెండవ తారీఖును దళితుల పునరంకిత దినోత్సవం లేక ప్రభుత్వం ఏ పేరు పెట్టినా సరే. ఎందుకంటే, ఆల్‌రెడీ కాంగ్రెస్ ప్రభుత్వం దళితుల గురించి ఎప్పటినుంచో పాటుపడుతూ వారికి అంకితమవుతోంది. దీనిని అధికారికంగా మీరు ప్రకటించండి. ఈ డబ్బులను ఏ విధంగా ఖర్చుపెడుతున్నారో, చెప్పడానికి అవకాశం ఉంటుంది కావున మీరు ప్రతి జిల్లా కలెక్టరుతోనూ, సంబంధిత అధికారులు, మంత్రులతో కూడా రెవ్యూ చేయవలసిన అవసరం ఉంది. అంతేగాకుండా, రాబోయే తరాలలోని విద్యార్థులకు బోధనా పరంగా పాఠశాలలో రాజ్యాంగపరమైన అంశాలు ఉంటాయి. అందులోనే ఈ బిల్లుకు సంబంధించిన అంశాన్ని ఒక పాఠ్యాంశంగా చేర్చడం ద్వారా ఆయా తరాలకు ఈ సబ్‌ప్లాన్ గురించి ప్రస్తావించడం వలన వారికి ఆ ప్రణాళిక వలన ఏఏ లాభాలు కలుగుతాయనే విషయాలు తెలుస్తాయి. ఈ అంశాన్ని విద్యాశాఖాధికారులకు చెప్పడం వలన రాబోయే విద్యాసంవత్సరం నుంచి అయినా ఒక లెసన్‌గా విద్యార్థులకు తెలుస్తుంది. కాబట్టి ఈ దిశగా అధికారులు, ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను. ఇందులో రిజర్వేషన్లు, ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాను వలన వచ్చే లాభాలు, అవి ఏ విధంగా ఉపయోగపడతాయి మొదలైన విషయాలు అన్నీ రాబోయే తరాల విద్యార్థులకు అవగతం అవుతాయి.

Sir, if you kindly recall our discussions during the last budget Session, there was glaring call from this august House and more than 50 Members had endorsed and demanded for discussions. You were kind enough to allow the discussions for two days and during that period, we have discussed at length, taking into consideration several advises and issues across the State. There was glaring call from this House, which went directly to the Hon'ble Chief Minister, who has reacted immediately and today, the Sub-Plan has been brought in.

Sir, we kindly request the Government through you, this is regarding reservation in promotion in favour of SC/ST employees in all categories. In the year 2009, one clause was amended in G.O. Ms. No. 26 (Social Welfare) Department which has not been incorporated. The clause reads – "*The Government have already issued amendment to G.O. Ms. No. 5, dated 14.02.2003 for providing consequent seniority in all*

*promotions for SC/ST Employees." "The reservation shall be implemented with consequential seniority in favour of SC/STs for promotion in all categories of posts in all the State Government jobs with immediate effect."*

This clause was not incorporated in that particular G.O. Just because of this particular amendment, lot of SC Officers have lost their opportunity. Therefore, I request the Government through you Sir, to kindly implement this clause.

ఇందులో మీరు చేసిన అమెండ్‌మెంటునే, మీరు చేసిన జీవోనే తక్షణమే ఇంప్లిమెంటేషన్ చేయవలసిన అవసరం ఉంది. ఈ అవకాశాన్ని నాకు ఇచ్చినందుకు పెద్దలందరికీ, మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

శ్రీ జల్లీ విల్సన్ (అసెంబ్లీ) : అధ్యక్షా, మొట్టమొదటగా ఎస్.సి., ఎస్.టి.లకు ఆశాజనకంగా ఉన్నటువంటి ఈ బిల్లును తెస్తున్నందుకు ప్రభుత్వానికి మా సిపిఐ పార్టీ తరఫున అభినందనలు తెలియజేస్తున్నాము. అలాగే ఎస్.సి., ఎస్.టి.లకు కేటాయించిన నిధులు ప్రక్కదారి పట్టకుండా వారి అభివృద్ధి సంక్షేమానికే ఖర్చుపెట్టాలనే పూచీకత్తుతో ఈ బిల్లును చట్టంగా రూపొందించుకోవాలని అన్ని పక్షాల నేతలకు విజ్ఞప్తి చేస్తున్నాను. ముఖ్యంగా ఈ బిల్లు రావడానికి పూర్వరంగాన్ని కూడా మనం ఆలోచించవలసిన అవసరం ఉంది. ప్రధానంగా ఎస్.సి., ఎస్.టి.లకు రాష్ట్ర బడ్జెట్‌లో నిధులు కేటాయించాలని, ఆ అన్యాయాన్ని నివారించాలని, వాటిని అమలుజరిపేందుకు అధికారాలు కలిగిన ఒక నోడల్ ఏజన్సీ ఉండాలని, వాటి ద్వారా దళితులు, గిరిజనులకోసం వామపక్ష పార్టీలు, గిరిజన సంఘాలు, ఇతర రాజకీయపార్టీలు, స్వచ్ఛంద సంస్థలు కూడా పెద్దఎత్తున ఉద్యమాలు నిర్వహించిన పూర్వ రంగంలో అలాగే మన శాసన మండలిలోనూ, చట్ట సభల్లో జరిగిన చర్చల పర్యవసానంగా, దీక్షా, దక్షత కలిగిన ఉప ముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజనర్శింహం గారితో ఒక సబ్‌కమిటీగా వేయడం జరిగింది. నేను ఆ ఉపసంఘాన్ని అభినందించాలి. రాష్ట్రంలో ఉన్న అన్ని జిల్లాలను వారు పర్యటించారు. అందులో ఒక జిల్లాలో నేను కూడా పాల్గొనడం జరిగింది. రాజకీయాలకు, కులాలకు, ప్రాంతాలకు అతీతంగా విజయవాడ నగరంలో జరిగిన సభలో అందరూ పాల్గొని ఆ ఉపసంఘం దృష్టిలోకి ఈ సమస్యలను అన్నింటినీ తీసుకురావడం జరిగింది. ఈ సందర్భంగానే ఇవన్నీ రూపొందించడం జరిగింది. అందుకనే ఈ బిల్లు ఇంత ఆదర్శంగా వచ్చింది. అంతేగాకుండా, ఈ బిల్లును ఒకసారి మననం చేసుకోవలసిన అవసరం ఉంది. కీర్తిశేషులు శ్రీ కె.ఆర్. నారాయణన్ రాష్ట్రపతిగా చేశారు. ఆయన 2000 సంవత్సరం, జూలై మాసంలో గవర్నర్లతో ఒక సదస్సును ఏర్పాటు చేశారు. దేశంలో దళితులకు, గిరిజనులకు అన్యాయం జరుగుతోందని, వారియొక్క అభివృద్ధికి, సంక్షేమానికి నిర్లక్ష్యం చేయబడుతున్నారని అన్నారు. కాబట్టి, గవర్నర్లు అందరూ కూడా వీటిపై సమీక్ష చేసి, ఒక నివేదికను తయారుచేయమన్నారు.

***ఉ.11.20***

దానికనుగుణంగానే వారు ఆనాటి రాష్ట్రపతి కె.ఆర్.నారాయణ్ గారికి రిపోర్టును సమర్పించారు. ఆనాడు ఉన్నటువంటి ప్రభుత్వం దానిని ఆమోదించలేదు. తరువాత ఢిల్లీ డిక్లరేషన్, భోపాల్ డిక్లరేషన్,

హైదరాబాద్ డిక్లరేషన్‌లతో సహా అన్నీ జరిగాయి. ఇన్ని సంవత్సరాల కాలంలో 1975వ సంవత్సరంలో వచ్చినటువంటి ఎస్.సి సబ్‌ప్లాన్ కానీ, 1980వ సంవత్సరంలో వచ్చినటువంటి ఎస్.టి సబ్‌ప్లాన్ కానీ ప్రభుత్వాలు అమలు జరపనందువల్లనే నిధులన్నీ కూడా ప్రక్కదారి పట్టాయి. కేటాయింపులు జరగలేదు. కొంత మంది రూ.20,000 కోట్లు అంటున్నారు, కొంతమంది రూ.24,000 కోట్లు అంటున్నారు. మేము మాత్రం దాదాపు రూ.32,000కోట్ల రూపాయలు ప్రక్కదారి పట్టాయని అంచనా. దీనిని సరిచేయడానికి రాబోయే బడ్జెట్‌లో సంవత్సరాల వారీగా నిధులను కలుపుకొని, ఆ లోటును భర్తీ చేసే పద్ధతిలో చేయాలని, ఈ బిల్లు ద్వారా చేస్తారని ఆశిస్తున్నాను. ఇందులో ముఖ్యంగా పేద ప్రజలకు, దళితులకు అస్సైన్ చేసిన భూములు లక్షలాది ఎకరాలు ఇచ్చాము. కుడి చేత్తో ఇచ్చి, ఎడమ చేత్తో లాక్కొన్నట్లు, పరిశ్రమలు, ప్రాజెక్టులు, ఎస్.ఇ.జెడ్‌లు పెడుతున్నామని చెప్పి ప్రభుత్వమే, వారికి ఇచ్చిన భూములను లాగేసుకుంటుంది. వాటికి నష్టపరిహారంగా డబ్బులు ఇస్తున్నామన్నారు. కానీ ఇచ్చిన మరుక్షణమే ప్రక్కనే ఉన్న వైన్ షాపులకు వెళ్ళి ఆ డబ్బులు ఖర్చు పెడుతున్నారు. సామాజిక అవసరాలకోసమని, అభివృద్ధి కోసమని ఆ అస్సైన్డ్ భూమిని తీసుకున్నారు. తీసుకున్నటువంటి భూమికి, భూములకు భూములే ఇవ్వాలని ఈ సందర్భంగా మీకు తెలియజేస్తున్నాను. అదే సందర్భంగా ఈ రోజు జలయజ్ఞం అని ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు ఖర్చు పెడుతున్నారు. ఈ ప్రాజెక్టుల వల్లనే ఎస్.సి., ఎస్.టి భూములన్నీ పోతున్నాయి. దానికి కూడా నష్ట పరిహారం ఇస్తామన్నారు. కానీ అది సరైన ఆలోచన కాదు. పాజెక్టులో వచ్చినటువంటి లబ్దిలో, ఆయకట్టులో దళితులకు, గిరిజనులకు వాటా ఉండాలనే విషయాన్ని నేను ప్రభుత్వం ముందు ఉంచుతున్నాను. ప్రభుత్వం సావధానంగా ఆలోచించాలి. ప్రాజెక్టు, ఆయకట్టు ప్రయోజనాలు పేద ప్రజలకు చెందాలి కాబట్టి, వీరి జనాభా ప్రాతిపదికన, లేకపోతే ప్రభుత్వం కేటాయించిన బడ్జెట్‌లో దళితులకు 17 శాతము, గిరిజనులకు ఏడు శాతము భూములను ఆ ఆయుకట్టు ప్రాంతంలో ఇవ్వాలని ప్రభుత్వానికి తెలియజేస్తున్నాను. అలానే, సాంఘిక సంక్షేమ మెస్ చార్జీలు పెంచినందుకు, ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేస్తున్నాము. కానీ అక్కడ మౌలిక సౌకర్యాలు లేవు. వసతి సదుపాయాలు, మరుగుదొడ్లు లేవు. కృష్ణా జిల్లా నూజివీడు పట్టణంలో సాంఘిక సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాల ఉంది. 460మంది విద్యార్థులు అక్కడ ఉన్నారు. అక్కడే తినడం, పడుకోవడం. మరుగుదొడ్లు కూడా అక్కడే వున్నాయి. అన్నీ అక్కడే ఉన్నాయి. ఇలాంటి దుర్భరమైన పరిస్థితి ఉంది. దానిని నివారించడానికి చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. రక్షిత త్రాగునీటి అవసరాలు లేకుండా పోతున్నాయి. శ్మశాన వాటికలు లేని గ్రామాలు చాలా ఉన్నాయి. శ్మశాన వాటికలకు నిధుల కొరత ఉంది. దాన్ని పరిపూర్తి చేయాల్సిన అవసరం వుంది. ఎం.ఎల్.ఏలు ఎం.ఎల్.సిలు గ్రాంట్లు ఇస్తామన్నా కూడా, గ్రాంట్లు ఇవ్వడానికి మార్గదర్శక సూత్రాలు అంగీకరించడం లేదు. కాబట్టి కనీసం శ్మశాన వాటికలు ఏర్పాటు చేయడానికైనా ప్రభుత్వం శ్రద్ధ తీసుకోవాలని, దానికి రహదారులు, శ్మశాన వాటికలకు రక్షణ సౌకర్యం, లైట్లు ఏర్పాటు చేయాలని తెలియజేస్తున్నాను.

ఎస్.సి., ఎస్.టిల అట్రాసిటీ కేసు అమలు జరిగే సందర్భంలో క్యాస్ట్ సర్టిఫికెట్ ఇబ్బందికరంగా తయారయింది. పోలీసులు, ఇతను దళితుడు అని సర్టిఫికెట్టు తెచ్చుకోమంటున్నారు. తహసీల్దారు

కార్యాలయానికి వెళితే, ఇతడు దళితుడు కాదు, దళిత క్రైస్తవుడు అని ఇస్తారు. అందువల్ల అతనికి ఈ కేసు వర్తించకుండా పోతుంది. ఇలాంటి ఇబ్బందులు రాకుండా నివారణ చర్యలు తీసుకోవలసిన అవసరం ఉంది. ఈ బిల్లును ఏర్పాటు చేసే క్రమంలో నోడల్ ఏజెన్సీని ఏర్పాటు చేశారు. అలాగే జిల్లా స్థాయిలో ఎస్.సి., ఎస్.టిల అత్యాచారాలకు సంబంధించి విజిలెన్సు మరియు మానిటరింగ్ కమిటీ అని ఒకటి ఉంది. అది కొన్ని జిల్లాలలో బాగా పనిచేస్తుంది. కృష్ణా జిల్లాలో కూడా బాగా పనిచేస్తుంది. విజిలెన్సు మరియు మానిటరింగ్ కమిటీకి ఈ నిధులు సద్వినియోగం అవుతున్నాయా? లేదా. అభివృద్ధి జరుగుతుందా లేదా, పేదలకు సంక్షేమం అందుతుందా?లేదా అని ఆలోచించాలని నేను ఈ సందర్భంగా కోరుతున్నాను. అధిక కోరలు కలిగిన చట్టంగా దీనిని చేయాలి. గతంలో భూసంస్కరణ చట్టాలు వచ్చాయి. కానీ రకరకాల కోర్టు కేసుల్లో పడి నీరు గారి చప్పబడిపోయింది. మనం కోనేరు రంగారావు గారి భూ కమిటీలను సిఫార్సు చేసుకున్నాము. అది సరిగా అమలు జరుగుతుందో లేదో, దానిపైన సరియైన అవగాహన లేదు. కాబట్టి ఆ చట్టాలలాగా, ఆ సిఫార్సుల లాగా కాకుండా పవర్స్ కలిగిన చట్టంగా ఇది రూపొందేలా అమలు చేయాలని చెప్పి, నా యొక్క పూర్తి ఆమోదాన్ని తెలియజేస్తున్నాను. ఎస్.సి., ఎస్.టిల అభివృద్ధికి, సంక్షేమానికి ఉపయోగపడే పద్ధతిలో దానిని అమలు చేసే క్రమంలో ప్రభుత్వం చిత్తశుద్ధిని కలిగి ఉండాలని కోరుతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా! ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్ బిల్లును మేము ఆహ్వానిస్తున్నాము. ఈ బిల్లు రావడం అనేది చాలా సమంజసం. అయితే ఈ బిల్లు మరింత సమర్థవంతంగా ఉండాలని నేను కోరుకుంటూ, కొన్ని సవరణలు కూడా మా పార్టీ తరపున మేము ప్రభుత్వానికి వినిపించడం జరిగింది. ముఖ్యంగా 1974-1980-1999 సంవత్సరాల నుంచి ప్రణాళికల నిధులు కేటాయించమని ముఖ్యమంత్రిగారు ఇప్పటికిప్పుడు ఆదేశించారని చెప్పారు. అంటే దాదాపు 32 సంవత్సరాలు. ఈ 32 సంవత్సరాలు మనం పరిశీలిస్తే, సుమారు రూ.50,000 నుంచి రూ.60,000 కోట్ల నిధులను ఎస్.సి., ఎస్.సిలకు కేటాయించకుండా ప్రక్కదారి పట్టించిన పరిస్థితి ఉంది.

11.30 a.m.

నిజంగా చిత్తశుద్ధితో అమలు చేసి ఉన్నట్లయితే దళితులు, గిరిజనులకు సంబంధించిన విషయాలు, వాళ్లు పడుతున్న బాధలు, కష్టాలను మనం ఈనాడు ఏకరువు పెట్టవలసిన పరిస్థితి వచ్చేది కాదు. ప్రతి సంవత్సరమూ, ప్రతి సందర్భంలో దళితుల పరిస్థితులను, గిరిజన పరిస్థితులను మనం బాగా చర్చిస్తున్నాం . కానీ నాకున్నటువంటి అభిప్రాయం ఏమంటే - 1980 నుంచి ఇప్పటి వరకు ఇవ్వవలసిన నిధులు వారికి ఇచ్చి, సక్రమంగా ఖర్చు పెడితే ఈ సమాజంలో అందరితోబాటు వాళ్లు కూడా సమాన స్థాయిలో, యావరేజ్‌గా డెవలప్‌మెంటులోకి వచ్చేవాళ్లు . కానీ ప్రభుత్వాలు ఏవిధమైన చర్యలు తీసుకోకపోవడం చాలా బాధాకరమైన విషయం . ఈ 32 సంవత్సరాల లెక్కలు తీస్తే, కాంగ్రెస్ పార్టీ 15 సంవత్సరాలు, తెలుగు దేశం పార్టీ 17 సంవత్సరాలు, రెండు పార్టీలు కలిపి 32సంవత్సరాలు అధికారంలో వున్నాయి. ఈ 32 ఏళ్ల

కాలంలో ఇది అమలు చేయకపోవడమన్నది చాలా బాధాకరమైన విషయమని నేను ప్రభుత్వ దృష్టికి తీసుకొస్తున్నాను. బడ్జెటులో కేటాయింపుల విషయానికి వచ్చినపుడు – యస్సీలకు 16.6శాతం, యస్టీలకు 6.6శాతం నిధులు కేటాయించవలసి వుండగా, కేవలం 14.14శాతం మాత్రమే కేటాయించడం, ఖర్చు కూడా అందులో సగానికి సగం తగ్గించి 5.59శాతం మాత్రమే ఖర్చు పెట్టడం జరిగింది. అంటే నిధులు కేటాయించడమూ తక్కువే, కేటాయించినటువంటి నిధుల్లో ఖర్చు పెట్టడం కూడా మరీ తక్కువగా ఉండడం జరుగుతోంది, నిధులను డైవర్ట్ చేయడం జరుగుతోంది. దాని వల్ల దళితులు, గిరిజనుల పరిస్థితి ఎక్కడి వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారైంది. పెద్దలు వీరభద్రరావుగారు ఇంతకు ముందు వివరాలన్నీ చెప్పారు, ఆ నిధులను ఎక్కడెక్కడ, ఎప్పుడు డైవర్ట్ చేశారో వారు చెప్పారు, మళ్లీ నేను ఆ వివరాల్లోకి వెళ్లదలుచుకోలేదు. ఆ విధమైన డైవర్షన్ లేకపోయినట్లయితే న్యాయం జరిగేది. కానీ ఆవిధంగా న్యాయం చేయకుండా, కేవలం ఎన్నికల సందర్భం వచ్చినపుడు, దళితులకు గిరిజనులకు కొన్ని ముష్టి పథకాలు లేకపోతే కోళ్లకు దాణా వేసినట్లుగా వేసి, ఇదిగో మేము గిరిజనులకు, దళితులకు ఇది చేశాం, అది చేశాం, ఇందిరమ్మ ఇళ్లు కట్టించాం, మురికి కాలువలు కట్టించామని అర్థంపర్థం లేని విషయాలను, లేదు వారికి రావలసిన వాటాలో కేవలం 5.59శాతం మాత్రమే ఖర్చు పెడుతూ , ఇచ్చిన కొద్ది నిధులను చూపిస్తూ మేము గిరిజన దళిత ఉద్ధారకులం, మా వల్లే ఇది జరిగింది, మావల్లే వీళ్ల అభివృద్ధి అని చెప్పి ఓట్లు దండుకోవడానికి, అధికారంలోకి రావడానికి ప్రయత్నం చేసిన పరిస్థితులు ఈ కాలమంతా చూస్తే మనకు అర్థమవుతుంది. ఈరోజు సబ్‌ప్లానుకు చట్టబద్ధత కల్పించడంపై ఎవరికి వాళ్లు గొప్పలు చెప్పుకోవడం కాదు. ఆ వర్గానికి సంబంధించిన ప్రజలు, మేధావులు, సామాజికవేత్తలు, రాజకీయ పార్టీలు అనేక సంవత్సరాల నుంచి ఆందోళన చేసిన ఫలితంగానే ఈ చట్ట రూపకల్పనకు అవకాశం కలిగింది. అంతే తప్ప ఇది దళిత గిరిజన ప్రజల మీద ప్రేమతో, దయాదాక్షిణ్యాలతో చేసినటువంటి చట్టమని నేను అనుకోవడం లేదు. ఎందుకంటే అనేక సంవత్సరాల అనుభవాలు మాకున్నాయి, ముఖ్యంగా మాపార్టీ నాయకత్వంలో ...

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావుః మీరు కూడా ఉద్యమాలు చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దళితులకు న్యాయం జరిగింది.

శ్రీ చేరుపల్లి సీతారాములుః కాంగ్రెస్ పార్టీ హయాంలోనే దళితులకు, గిరిజనులకు అన్యాయం జరిగింది. అనేక పోరాటాలు జరిగాయి, ఆ పోరాటాల ఫలితంగా ఈ చట్టం వచ్చింది.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డిః పచ్చ కామెర్ల వ్యక్తికి లోకమంతా పచ్చగా కనబడుతుంది, ఈ ఎర్ర చొక్కాల వాళ్లకు అంతా ఎర్రగా కనబడుతుంది. కమ్యూనిస్టుల హయాంలో వెస్ట్ బెంగాల్‌లో అడుక్కు తినే పరిస్థితి ఉండేది. ప్రజా పంపిణీ వ్యవస్థ మొత్తం పోయింది. ఇంత మంచి కార్యక్రమం జరుగుతుంటే ఒక మంచి మాట చెప్పడానికి మనసు రాకపోతే ఎలా? మరీ ఇంత అన్యాయంగా మాట్లాడడం తగదు.

శ్రీ డి. మాణిక్యవరప్రసాద రావు (తాడికొండ) ః సీతారాములు గారు మంచి పోరాట యోధుడు, కమ్యూనిస్టు యోధుడు, కమ్యూనిస్టు పార్టీల తరపున చాలా ఉద్యమాలు చేశారు. రాఘవులుగారు కూడా చేశారు. వాళ్లు కూడా ఈ సబ్‌ప్లాన్ కావాలని ఉద్యమాలు చేశారు, మేము అభినందిస్తున్నాం . చాలా రాజకీయ పార్టీలు దీన్ని సపోర్టు చేశాయి. ఇంతకు ముందు పెద్దలు దాడి వీరభద్రరావుగారు మాట్లా డుతూ, ఇది మంచి కార్యక్రమం, మేము సపోర్టు చేస్తున్నామని చక్కగా చెప్పారు. మొత్తం హిస్టరీలో ఇందిరాగాంధీగారు, అంతకు ముందు నెహ్రూ గారు, అంబేద్కర్ గారు, తర్వాత రాజీవ్‌గాంధీ గారు, సోనియా గాంధీ గారు, రాహుల్‌గాంధీ, ఎవరినీ తీసుకున్నా కాంగ్రెస్ పార్టీ హయాంలో మాత్రమే దళితు లకు న్యాయం జరిగింది. ఈ సబ్‌ప్లాన్ ఎవరు తెచ్చారు? శ్రీమతి ఇందిరాగాంధీ గారు తెచ్చారు. కాంగ్రెస్ పార్టీ తెచ్చింది. ప్రమోషన్స్‌లో రిజర్వేషన్లు తేవడానికి ఈరోజు పార్లమెంటులో ఎవరు ప్రయత్నం చేస్తు న్నారు? కాంగ్రెస్ పార్టీ ప్రయత్నం చేస్తోంది. రాజ్యాంగ స్ఫూర్తితో రిజర్వేషన్లు తెచ్చిందెవరు? అంబేద్కర్, నెహ్రూ గారు. రిజర్వేషన్స్ వుండాలి, ఈ జాతి బాగుపడుతుందని, ఈ ప్రజానీకం ముందుకు వస్తుందని చెప్పారు. ఆ క్రెడిట్ కాంగ్రెస్ పార్టీకే దక్కుతుంది. ల్యాండ్ రీఫార్మ్స్ తీసుకొచ్చారు, యస్సీ యస్టీ యాక్ట్ తెచ్చారు. ఉద్యోగాలలో రిజర్వేషన్స్ తీసుకొచ్చారు, అనేకమైన కార్యక్రమాలు చేస్తున్నారు. సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించాలని ఈరోజు సోనియాగాంధీగారు ముఖ్యమంత్రి గారిని ఆదేశించారు. మేము గర్వంగా చెప్పుకుంటున్నాం కాంగ్రెస్ పార్టీ మాత్రమే దళితుల కోసం పని చేస్తోందని. అన్ని రాజకీయ పార్టీ లకు ఒక విజ్ఞప్తి చేస్తున్నాను, యస్సీ యస్టీ బిసి మరియు మైనారిటీలు కాంగ్రెస్ పార్టీ సొత్తు. కాంగ్రెస్ ప్రభుత్వాలు మాత్రమే వారికి మేలు చేస్తాయి . మీరు కూడా సలహాలు ఇవ్వండి, వాటిని గౌరవిస్తాం . అది కాంగ్రెస్ పార్టీ కల్చర్.

శ్రీ కొండ్రు మురళీ మోహన్ (రాజాం) ః వెస్ట్ బెంగాల్‌లో కమ్యూనిస్టు ప్రభుత్వాలున్నపుడు 9వ పంచవర్ష ప్రణాళికలో యస్సీ యస్టీలకు కేవలం 2.5శాతం మాత్రమే ఖర్చు పెట్టారు. అదొక ఉదాహరణ . కమ్యూనిస్టు ప్రభుత్వాలున్న చోట సలహాలు ఇవ్వండి, యస్సీ యస్టీలకు కేటాయించిన నిధులను వారికే ఖర్చు పెట్టమని సలహాలు ఇవ్వండి.

శ్రీ చెరుపల్లి సీతారాములుః స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచీ ఎక్కువ భాగం అటు కేంద్రంలో, ఇటు రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీయే అధికారంలో వుంది. అటువంటప్పుడు ఈ దుస్థితి వచ్చినందుకు కార కులు మీరు కాదా? అది కూడా మీరు చెప్పుకోవాలి కదా! ఇలాంటి దీనావస్థలో ప్రజలు ఉండడానికి మా పరిపాలనా విధానాలే కారణమని, అందులో మా పాపం కూడా వుందని, అయితే మీరు ఉద్యమాలు చేయడం ద్వారా మా పాపాలను కడిగేసుకోవడానికి ఈ చట్టాన్ని తెస్తున్నామని చెప్పండి, అర్థం ఉంటుంది. మీరు ఆవిధంగా చెప్పకుండా, చట్టాలు తెచ్చిన గొప్పతనం మాది, ఇప్పటి వరకు వాళ్ల బతు కులకు, పరిస్థితులకు కారణం మేమా? ప్రతిపక్షాలా? ఇదెక్కడి అన్యాయం? రాజ్యం మీది, కేంద్రంలో రాష్ట్రంలో పరిపాలన మీది . మీ పరిపాలన, మీ ప్రభుత్వాల వల్ల ఈ దుస్థితి వచ్చిందన్నది నా పాయింట్.

శ్రీ డి. మాణిక్యవరప్రసాదరావుః నేను మిమ్ములను ఏమీ అనడం లేదు. నేను ఏమంటున్నా నంటే, కాంగ్రెస్ పార్టీ 55 సంవత్సరాల నుంచీ దళితుల కోసం అనేక కార్యక్రమాలు చేపట్టింది. ఉద్యోగా లలో రిజర్వేషన్ కల్పించింది కాంగ్రెస్ పార్టీ. బ్యాంకుల జాతీయికరణ చేసింది కాంగ్రెస్ పార్టీ . భూసంస్క రణల చట్టం తీసుకొచ్చింది కాంగ్రెస్ పార్టీ . యస్సీ యస్టీ సబ్‌ప్లాన్ తెచ్చింది కాంగ్రెస్ పార్టీ. ఈరోజు సబ్ ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తున్నది కూడా కాంగ్రెస్ పార్టీయే. దళితులు, గిరిజనులకు సంబంధించి ఇంకా అభివృద్ధి జరగ వలసి వుంది. ఆ వర్గాలకు ఇంకా మేలు జరగాలి కాబట్టి సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పి స్తున్నాం . వారికి కాలమాన పరిస్థితుల్లో ఇంకా ఏమి చేయాలో కాంగ్రెస్ పార్టీ ఆలోచిస్తోంది. మీరు కూడా సహకరిస్తున్నారు. ఆ స్ఫూర్తితో ముందుకు పోతున్నాం . మిమ్ములను డినై చేయడం లేదు. ఆ వర్గాల కోసం పని చేసే కాంగ్రెస్ పార్టీ వుంది కాబట్టే మీ ఉద్యమాలను గుర్తిస్తున్నారు. కానీ డైరెక్టుగా మీకు యస్సీ, యస్టీల మీద ప్రేమ లేదు. కాంగ్రెస్ పార్టీకి ఆ ప్రేమ వుంది.

11.40am

శ్రీ చేరుపల్లి సీతారాములుః మీ ప్రభుత్వానికి వారిపై ప్రేమ ఉందా లేదా అనేది కాదు. ప్రస్తుతం వారు అనుభవిస్తున్నారు. మీలో చిత్తశుద్ధి ఉంటే మీరు ఇచ్చిన కారణాలలోనే ఉన్నది. "అనుసూచిత జనజాతులు సామాజిక ఆర్థిక పరిస్థితులను వేగవంతం చేయడానికి ప్రతి వార్షిక ప్రణాళికలో నిధులను కేటాయించాలని ఎప్పటికప్పుడు ఆదేశించింది'' అని రాశారు. అంటే అర్థమేమిటి? నిధులను కేటాయించాలని చెప్పారు గానీ, ఖర్చుపెట్టమని చెప్పలేదు. అందుకని నిధులను కేటాయించింది తక్కువ, ఖర్చు పెట్టేది తక్కువ. అందుకని దానిని పరిశీలించి ....

శ్రీ పి. బాలరాజు ః అధ్యక్షా, వారు అన్న మాటలు ....

శ్రీ ఎమ్.వి.ఎస్. శర్మ ః మంత్రులైనంత మాత్రాన ఈ విధంగా మాట మాటకి లేచి సమాధానం చెప్పడం భావ్యం కాదు. వారు అంతరాయం కలిగిస్తున్నారు.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ః సీతారాములు గారూ! మాట్లాడండి.

డా. కె. నాగేశ్వర్ (మహబూబ్‌నగర్, రంగారెడ్డి, హైదరాబాద్) ః ఎస్సీ, ఎస్టీలకు ఏమీ చేయని రాహుల్ గాంధీగారి పేరు వాడారు. దానిని రికార్డుల నుండి తొలగించండి.

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి (అసెంబ్లీ) ః రాహుల్ గాంధీ గారు కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు. ఆయన పేరు రికార్డుల నుండి తొలగించాలని ఎందుకంటున్నారు. వారు పార్లమెంట్ సభ్యులు. గాంధీ కుటుంబ వారసులు. కాబోయే ప్రధానమంత్రి ఆయన. కూర్చోండి.

డా. కె. నాగేశ్వర్ ః మీరెవరు నన్ను కూర్చోమని చెప్పడానికి? ఈ విధంగా మాట్లాడితే ఊరుకునేది లేదు. ఛైర్ నుండి డైరెక్షన్ వస్తే కూర్చుంటాము అంతేగానీ మీకు ఆ విధంగా అనే హక్కు లేదు.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ః నాగేశ్వర్ గారూ! దయచేసి కూర్చోండి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ః ఇది చాలా సీరియస్ ఇష్యూ. సబ్జెక్ట్ పైన కేంద్రీకరించి విశ్లేషిస్తే బాగుంటుంది. లెజిస్లేషన్‌లో ఏమైనా పొరపాట్లు ఉంటే వాటిని చెప్పండి గానీ దయచేసి ఈ విధమైన విమర్శల వల్ల రెండో పక్క రియాక్షన్స్ ఉంటాయి. కాబట్టి ఈ సబ్జెక్ట్‌కు ఉన్న సీరియస్‌నెస్‌ను దృష్టిలో పెట్టుకోవాలని గౌరవ సభ్యులను మనవి చేస్తున్నాను.

డా. కె. నాగేశ్వర్ ః నేనేమీ విమర్శించలేదు. పొంగులేటి సుధాకర రెడ్డిగారు అన్న మాటలను ఉపసంహరించుకోవలసిందిగా కోరుతున్నాను.

(అంతరాయం)

శ్రీ పొంగులేటి సుధాకర రెడ్డి ః నాగేశ్వర్ గారికి నాకు ఉన్న చనువుతో కూర్చోమని చెప్పాను గానీ వేరే రకంగా భావించవద్దని నేను కోరుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ ఛైర్మన్ ః నాగేశ్వర్ గారూ! దయచేసి కూర్చోండి.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ప్రతివాళ్లు ఎవరికి వాళ్లు గొప్పలు చెబుతున్నారనే సందర్భంలో నేను చెప్పేదేమంటే పది సంవత్సరాలనుండి అనేక రాజకీయ పార్టీలు, సామాజిక వేత్తలు అనేక ఉద్యమాలు చేశారని చెబుతున్నాను. సుమారు 2004వ సంవత్సరంలో డా. వై.యస్. రాజశేఖర రెడ్డి గారు సబ్‌ప్లాన్ అమలు చేస్తామని వాగ్దానం చేసి కూడా అమలు చేయలేదు. అంతకుపూర్వం మా పార్టీ కార్యదర్శి శ్రీ బి.వి.రాఘవులు గారు 2007 నాడు నిరాహార దీక్ష చేశారు. 2011లో సైకిల్ యాత్ర చేశాము. శ్రీ కె. ఆర్. వేణుగోపాల్ తదితర మేధావులతో కమిటీ వేసి దళిత వాడ నిర్వహిస్తామని అన్నారు. కానీ చేయలేదు. మళ్లీ 72 గంటలు నిరాహార దీక్ష చేయవలసినటువంటి పరిస్థితులు వచ్చినప్పుడు ప్రభుత్వం స్పందించి శ్రీ కాకి మాధవరావు వంటి మేధావులు కలిసినప్పుడు ప్రభుత్వం మీద వత్తిడి పెరిగి ఇటువంటి ఆలోచనకు కారణమైనదానికి అభినందనలు తెలియచేస్తున్నాను. ఎమ్ఎల్‌సీలము అందరం దాదాపు 60,70మంది సంతకాలు పెట్టి ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ మీద చర్చించాలని కోరడం జరిగింది. అనేక ఉద్యమాల ఫలితంగా అనేకమంది మేధావుల సూచనల ఫలితంగా 32 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో నేడు ఈ చట్టం

తీసుకురావడానికి అవకాశం కలిగింది. ఆ అవకాశం మీకు వచ్చింది చాలా సంతోషం. కానీ, ఆ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోమని మా అభిప్రాయం. ఆ విషయంలో మేము ప్రభుత్వానికి కొన్ని సవరణలు చేశాము. వాటిని మేము అందించడం కూడా జరిగింది. 2001 జనాభా లెక్కల ప్రకారం 16.6 శాతం ఎస్సీలు, 6.6 శాతం ఎస్టీలు ఉన్నారని ఆప్రకారమే నిధులు కేటాయిస్తూ రావడం జరిగింది. మాకున్న అభిప్రాయమేమంటే ప్రస్తుత జనాభా నిష్పత్తి ప్రకారం 2011 ప్రకారం నిధులు కేటాయించాలి.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి : జనాభా లెక్కలు ఇంకా నోటిఫై చేయలేదు. నోటిఫై అయిన తరువాత జనాభాను బట్టి తీసుకోవడం జరుగుతుంది.

శ్రీ చేరుపల్లి సీతారాములుః ఆ పదమైనా ఉండాలి సార్. జనాభా నిష్పత్తి ప్రకారం ఉండాలనేది మా ఉద్దేశం. ఎప్పటికప్పుడు జనాభా ప్రాతిపదికగా తీసుకుని నిధులను మంజూరు చేయవలసిందిగా మరియు ఖర్చుపెట్టవలసిందిగా కోరుతున్నాను. మరో విషయమేమంటే పది సంవత్సరాల తరువాత ఈ బిల్లు ముగించబడుతుంది అన్నారు. కానీ, పది సంవత్సరాల తరువాత అనకుండా జనాభా ప్రాతిపదికన గిరిజనులు అభివృద్ధి చెందిన నాడు ఉపసంహరించుకునేటట్లు ఉండాలి కానీ, పది సంవత్సరాల కాలపరిమితి పెట్టి తరువాత మరో పది సంవత్సరాలు అని పెంచుకుంటూ పోతే మళ్లీ ఉద్యమాలు చేయవలసి వస్తుంది. ఆ విధంగా లేకుండా బిల్లులో సవరణ చేయాలని కోరుతున్నాను.

ఉపసంఘం కూడా 33 సవరణలు చేసిందని చెప్పారు. వారు ఇచ్చిన సిఫార్సులు కూడా ఈ బిల్లులో లేవు. కాబట్టి అసంపూర్తిగా ఉందని నా అభిప్రాయం. ఇంతవరకూ ఖర్చు పెట్టని డబ్బు ఎంత ఉందో లెక్క తేల్చి ఈ ప్రణాళికలో చేర్చి ఖర్చుపెట్టవలసిందిగా కోరుతున్నాను. లేదంటే ఇంతవరకూ ఖర్చుపెట్టిన సొమ్ము వృథా అవుతుందని నా అభిప్రాయం. 6 వ క్లాజులో దళిత,గిరిజన వాడలలో ఖర్చుపెట్టాలని ఉన్నది. షెడ్యూల్డ్ ఏరియాలలో కొన్ని కొన్ని ఆవాస ప్రాంతాలలో 30, 40, 35 శాతం జనాభా నిష్పత్తికలిగిన ఊళ్లు ఉన్నాయి. మాకున్న అభిప్రాయమేమంటే 30 శాతం ఆవాసాలు ఉన్న ప్రాంతాలను పరిగణనలోకి తీసుకుని గిరిజనులకు చెందిన నిధులను ఖర్చుపెట్టాలని కోరుతున్నాను. 14వ క్లాజులో ఆర్థిక శాఖకు చెందిన ఒక కార్యదర్శి ఉంటారని చెప్పారు.

ఉ. 11.50

ఒక సెక్రటరీ ఉండడం వల్ల ఉపయోగం లేదు. విశిష్టమైన అధికారాలతో ఒక ప్రత్యేకమైన సెక్రటరీని నియమిస్తే తగినన్ని చర్యలు తీసుకోవడానికి అవకాశం ఉంటుంది. ఆ సవాలును కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. 15 వ క్లాజులో బడ్జెటు పాసయిన తరువాత శాఖల వారీగా పంపిణీ చేయాలని ఉన్నది. మా సవరణ ఏమిటంటే, బడ్జెటు పాసవగానే ఎస్.సి., ఎస్.టి. నోడల్ ఏజన్సీకి నిధులను జమచేసి, ఆ నోడల్ ఏజెన్సీ ద్వారానే నిధులను

ఖర్చుచేయాలి. ఉపసంఘం కూడా ఈ విధంగా సూచన చేసినట్లుగా వార్తాపత్రికలలో వచ్చింది. ఆ విషయాన్ని కూడా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలనేది నాకున్నటువంటి అభిప్రాయం. ఖర్చుకాని నిధులు ల్యాప్స్ అవకుండా చూడడంతోపాటు, ఒక వేళ కొన్ని నిధులు ల్యాప్స్ అయినట్లయితే ఆ నిధులను వచ్చే సంవత్సరం ఖాతాకు జమచేసి ఖర్చు పెట్టవలసిన అవసరముంది.

ముఖ్యమంత్రిగారి నాయకత్వంలో ఒక కౌన్సిల్‌ను చట్టం అమలు కోసం ఏర్పాటు చేయాలని బిల్లులోని 16వ క్లాజులో ఉన్నది. ఆ కౌన్సిలో సభ్యులు ఎవరు ఉండాలనే విషయాన్ని పేర్కొనలేదు. ముఖ్యమంత్రిగారితోపాటు వివిధ సంక్షేమశాఖ మంత్రులు, ఉభయ సభలలోని ఫ్లోర్ లీడర్లు కూడా ఆ కౌన్సిల్‌లో ఉంటే రెగ్యులర్‌గా చెకప్ చేయడానికి అవకాశముంటుందని తమరి ద్వారా ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను.

19 వ క్లాజులో అంబుడ్స్‌మన్ చట్టం ప్రస్తావన ఉన్నది. ఈ అంబుడ్స్‌మన్ వ్యవస్థను ఏర్పాటు చేయవలసిన అవసరం ఉన్నది. ఈ అంబుడ్స్‌మన్ కమిటీకి సర్వాధికారాలు ఉంటేనే ఈ సబ్‌ప్లాన్ సక్రమంగా అమలు జరగడానికి అవకాశముంటుంది. లేనట్లయితే ఈ చట్టం కోరలు లేని పాములాగా, గుండె లేని శరీరంలాగా ఉండేటటువంటి ప్రమాదముంది. ఈ చట్టంలో ఉన్న లొసుగులన్నీ సవరించి, సమగ్రమైన చట్టంగా తీసుకువస్తే, దళితులు, గిరిజనులు ఈ రాష్ట్రంలో బాగుపడడానికి అవకాశముంది. అటువంటి చట్టాన్ని తీసుకువచ్చిన ఈ ప్రభుత్వానికి కూడా ఆ గౌరవం దక్కుతుంది. ఈ చట్టం తీసుకురావడంలో ముఖ్యమంత్రిగారు, ఉపముఖ్యమంత్రిగారు, ఇతర సభ్యులందరూ చేసిన కృషి అభినందనీయం. కానీ ఈ చట్టంలో ఉన్న లోపాలను సవరించకపోతే మాత్రం మళ్లీ ఉద్యమాలు చేయవలసిన పరిస్థితి వస్తుంది. ఆ విధంగా కాకుండా మేము సూచించిన సవరణలను ఆమోదించాలని ప్రభుత్వాన్ని కోరుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

SRI R. REDDAPPA REDDY (Nominated) : Sir, I congratulate the Government, Congress Party and the Hon'ble Chief Minister for bringing this Legislation. He has taken the responsibility on his shoulder to overcome all the deficiencies existing for several decades in respect of the Financial resources allocated to the SC/STs. Several Members have claimed that it has come because of them and the Hon'ble Chief Minister and the Congress Party has also reacting to that effect. But, in my opinion if we have such a Hon'ble Chief Minister for the poor people down trodden irrespective of community we can bring such a Legislation. If the Hon'ble Chief Minister is not having thought for another 20 years, whatever be our agitations and reactions would not have come. Sir, it has come after 60 years of independence. I congratulate the Hon'ble Chief Minister for this. Sir, this is a model Legislation. There may be several deficiencies in this Bill. But, it is a strong foundation which will be evaluated in the due course of time and in several other States it would also be introduced in the Country. As on today, no State has such a Legislation. Therefore, not only I congratulate the Hon'ble Chief Minister and other parties in State of Andhra Pradesh can also take credit for this. Because, all of us extended support though you have criticized. You have admitted full support for the measures taken by the Hon'ble Chief Minister. Now, you see the minute details incorporated in the Act is another aspect which shows the good intentions of the Government. According to Section 3 of the Act, the planning process for the Scheduled Castes and Scheduled Tribes starts six months before the actual Budget presented in

the House i.e. some where in the month of September, the planning process for the Scheduled Castes and Scheduled Tribes. What does it mean Sir? It means you are giving six months time. It also means every aspect will be detailed, minutely scrutinized and over come the deficiencies, planning and can also be incorporated in the Budget. Therefore, in Section 3 of the Act, it is very clearly mentioned that when the planning should be allocated. The most important issue is Section 4 & 5 are bridging the gaps and equity. Nobody has gone into the deep. Bridging the gap means as far as my knowledge goes, bridging the gap means the State developing parameters and the SC/ST house holds or individuals. Suppose, there is a difference of 30 points. Then the plan will target more then the individual by giving more money. If that is 10 points then there is a lesser target then the man having 30 points in the State developing parameters. So, that takes care the equalities in the Society among the scheduled Castes. Equity among the social groups has been included in Section 4 & 5. So, no group should feel bad. The poorest among the poor will be addressed by this plan only because of these two Sections. The bridging the gaps in equity no schedule caste development it has ever been there. In this the said clause has been included. Definitely, the down trodden among these groups will be evaluated and their concerns would also be addressed properly in this. In Section 10 of the Act, there is a rigorous procedure for appraisal of the plan submitted. There is a screening process of those plans, deletions, and additions thorough exercise scope is also there. So, there is nothing superficial and there is a transparency in the Bill. Whatever the Hon'ble Members have pointed out right now, for that the foundation has come up and only we have to make a construction on the structure. Therefore, it is a historical measure taken by the Government. The words lapse of funds and the diversion of funds will only be a part of mystery immediately after passing of this Legislation. The National Development Council and various other Planning Commissions have been shouting from Delhi that the funds for the Scheduled Castes and Tribes are being diverted or being lapsed. The Legislation in Andhra Pradesh with regard to those two words will become a part of the history only. Therefore, I once again congratulate the Government and the Hon'ble Chief Minister for bringing this Legislation and we are very proud that during our tenure such a Legislation has come for the SC/ST down trodden community.

MR. DEPUTY CHAIRMAN: Now, the House is adjourned for 10 minutes Tea Break.

( Then the House adjourned at 12-00 p.m.)

మ.12.20

**(AFTER TEA BREAK, THE HOUSE REASSEMBLED AT 12.24 P.M.)**
**(HON'BLE DEPUTY CHAIRMAN IN THE CHAIR)**

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః మనకు తెలుసు ఎస్సీ/ఎస్టీలకు సంబంధించిన ఉప ప్రణాళికలనేవి ప్లానింగ్ కమీషన్ ద్వారా ద్వారా 1979-80లోనే ఏర్పాటు చేయబడ్డాయి. అసలు సబ్ ప్లాన్‌ల కొరకు నిధులు కేటాయించడమనేది నిజానికి దాదాపు 15 సంవత్సరాల వరకు అవి అమలుకు కూడా నోచుకోలేదు. ఇన్ని దశాబ్దాలుగా ఈ రెండు వర్గాలకు పూర్తి అన్యాయం జరిగింది. ప్రణాళికలో కేటాయించబడినటువంటి నిధులు కూడా మళ్లించబడ్డాయి. ఈ మధ్య కాలంలో జల యజ్ఞం అనే కార్యక్రమంలో వివిధ రకాలైన ప్రాజెక్టులకు ఖర్చు పెట్టేటువంటి నిధుల్లోకి దాదాపుగా రూ.21,000.00

కోట్లు మళ్లించబడ్డాయి. అంతకంటే దారుణమైన విషయం మరొకటి లేదు. Non divisible funds అనే పేరు మీద ఈ సెక్షన్స్‌కి ఇచ్చినటువంటి నిధుల్ని ఆ ప్రాంతాల్లో ఖర్చు పెట్టే వాటి కోటాలో తీసుకొని ఆ రూ.21,000.00 కోట్లని జల యజ్ఞంలో ఖర్చు పెట్టడమనేది చూశాం. అది, over a period of time, ప్రభుత్వాలు ఏమైనా కావచ్చు, successive governments లోపల జరగడం మనం చూశాం. దానిని రెక్టిఫై చేయడానికి చట్టం తీసుకువచ్చినందుకు రూలింగ్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని నేను అభినందిస్తున్నాను. It is a historic day and a historic measure. చారిత్రాత్మకమైనటువంటి గొప్ప చట్టం. మొత్తం దేశంలో ఈ విధమైనటువంటి మార్గనిర్దేశకాలు ఉన్నా కూడా ఎక్కడ కూడా ఇవి అమలుకు నోచుకోలేదు. మనదగ్గరికి వచ్చినప్పుడు మాత్రం, దీనిని మనము నెరవేర్చుకున్నాము. సుదీర్ఘ కాలంగా వివిధ ప్రజా సంఘాలు, పార్టీలు, మన సమావేశాల్లోనే రక, రకాలైన నాయకులు, ఎస్సీ/ఎస్టీ లకు సంబంధించిన నాయకులు వారి, వారి విజ్ఞాపన పత్రాలు మనకు ఇవ్వడం, సభలో ఉన్నటువంటి శ్రీ జూపూడి ప్రభాకర రావు గారు ఇది వరకటి సమావేశాలలో దాదాపుగా 60 మంది శాసన మండలి సభ్యుల సంతకాలు సేకరించి మీకు ఇవ్వడం, మీరు దయతో రెండు రోజులు ప్రత్యేకంగా ఇదే సభలో చర్చించడం జరిగింది. ఈ రోజు దానికి ఒక చట్ట రూపం రావడమన్నది నిజంగా హర్షనీయం. ఈ సాహసం చేసినందుకు ప్రభుత్వాన్ని నేను ప్రశంసిస్తున్నాను. ఇంతకుముందు శ్రీ రెడ్డివారి రెడ్డప్ప రెడ్డి అన్నట్టు ఒక చట్టం చేయాలని చాలామంది అనుకొంటారు. కానీ దానికి ఒక స్పష్టమైన రూపం తీసుకురావడానికి చాలా ధైర్యం కావాలి. ఆ విషయంలో గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజ నర్సింహ గారు వివిధ జల్లాలు తిరిగి, వివిధ సంఘాలతో మాట్లాడి, ఒక పెద్ద శ్రమచేశారు. నల్గొండ జిల్లాలో సమావేశం ఏర్పాటు చేసినప్పుడు నేను కూడా వెళ్లడం జరిగింది. అప్పుడు అన్ని వర్గాలతో సమగ్రంగా చర్చించి, అందులోని సాధ్యా-సాధ్యాలను కూలంకషంగా పరిశీలించి ఒక సమగ్రమైనటువంటి బిల్లును తీసుకువచ్చారనే విషయం మాత్రం నేను చెప్పగలుగుతున్నాను. I have gone through the Bill. దీనిలోని స్పిరిట్‌ను, వర్డింగ్‌ను కూడా ప్రశంసించాలి. చిన్న, చిన్న తప్పులు తప్పనిసరిగా ఉంటాయి. నేను కూడా అందులో ఒక సవరణని ప్రతిపాదించాను. మిగతా వారైన ప్రధాన ప్రతిపక్ష నాయకులు, సీతా రాములు గారు, మిగిలిన వారు కూడా సవరణలను ప్రతిపాదించారు. ఇవన్నీ కూడా సరి చేసుకోడానికి ఆస్కారం ఉంది. అందులో ఒక సెక్షన్ సవరణని ప్రతిపాదించాను. గౌరవ ముఖ్యమంత్రి స్థాయి లోపల కమిటీని ప్లాన్ చేశారో, జిల్లా స్థాయికి వచ్చే సరికి, జిల్లా కలెక్టర్ అన్నారు. ఇంతకుముందు శ్రీ దాడి వీరభద్ర రావు గారు అన్నట్టు రెగ్యులర్‌గా ప్లానింగ్ బోర్డ్ సమావేశాలే జరగడం లేదు, కాబట్టి జిల్లా కలెక్టర్ అధ్వర్యంలో దానిని జరిపే బదులు సంబంధిత జిల్లాకు చెందిన ఎం.పి.ని గాని, ఎమ్మెల్యేను గాని ఎమ్మెల్సీని గాని కనీసం ఆ జిల్లాకు చెందిన మంత్రి వర్యులను గాని వారిలో సాధ్యమైనంత వరకు ఎస్సీ/ఎస్టీలను గాని ఛైర్మన్‌షిప్‌లో పెట్టుకున్నట్లైతే ఇది ఇంకా అర్థవంతంగా ఉంటుంది. తప్పనిసరిగా వారు పర్యవేక్షించ (మానిటర్) గలుగుతారు. ఈ మధ్య కాలంలో ఎంపీలను ఛైర్మన్‌గా పెడుతూ, District Review Boards లో Vigilance and Monitoring Cellలో రెవ్యూ జరుగుతున్నప్పుడు ఏ పద్ధతిలో చర్చలు జరుగుతున్నాయో, ఆ విధంగా చర్చిస్తూ, ఈవెన్ రూలింగ్ పార్టీ వారు కూడా ఎటువంటి అర్థవంతమైన చర్చలు చేపడుతున్నారో మనం చూస్తున్నాం కాబట్టి, ఇది కూడా effective implementation

జరగాలంటే ఖచ్చితంగా జిల్లాకు చెందిన అలాంటి సీనియర్ మంత్రినో లేదా ఎస్సీ/ఎస్టీలకు సంబంధించిన ఎంపీనో, ఎమ్మెల్యేనో, ఎమ్మెల్సీనో ఛైర్మన్‌గా పెడితే పర్యవేక్షణ అనేది సరిగా జరుగుతుంది తప్ప, లేకపోతే ఈ ప్రాజెక్టును కూడా గతంలో మనం చేసినటువంటి చట్టాల లాగానే అటకెక్కే ప్రమాదముందని మీకు గుర్తు చేస్తున్నాను. మీ అందరికి ఒకటి గుర్తు చేయాలి, మనందరం అరకు వెళ్లినప్పుడు ఎస్టీలు మా ఊరికి రోడ్డు, మాకున్న ఆసుపత్రిలో డాక్టర్‌లు, అదేవిధంగా మాకున్న పాఠశాలల్లో ఉపాధ్యాయులు లేరన్నారు. 60 సంవత్సరాల తరువాత ఆ ప్రాంతంలో ఉన్నటువంటి గిరిజనులు మన దగ్గరకు వచ్చి ఏవైతే వారికి ప్రాథమిక అవసరాలైన రోడ్డు, వైద్యుడు, పాఠశాల అనేటువంటి ఈ మూడు సదుపాయాలు లేవనేటువంటిది చెప్పినప్పుడు చూస్తే, ఏవిధంగా ఆ రెండు వర్గాలు ఉపేక్షకు గురైనాయో మనకు చెప్పకనే చెబుతున్నాయి.

మ.12.30

ఇప్పటికి కూడా మా ఖమ్మం జిల్లాలో ముఖ్య పట్టణాలుగా అభివృద్ధి చెందుతున్న భద్రాచలం, మణుగూరు, కొత్తగూడెంలలోని ఆస్తులన్నీ గిరిజనేతరుల ఆధీనంలో ఉన్నాయి. వాళ్ళని మనం ఖాళీ చేయాలనుకున్నామా? అసలు గిరిజనులు ఎక్కడున్నారు? అధికారులు, ప్రభుత్వం ఎంతో చిత్తశుద్ధితో పనిచేస్తేనే ఈ రోజు మీరు ఇస్తున్న డబ్బులు కూడా దళితులకు వెళుతుంది. అడవులలో వ్యవసాయం చేసుకునే వాళ్ళ దగ్గర నుంచి గనుల పేరుతో భూములు తీసుకున్నారు. ఈరోజు వాళ్ళకి నష్టపరిహారం ఇవ్వలేని పరిస్థితి. ఎన్ని చట్టాలు చేసినా వారిని మీరు టార్గెట్ చేయకపోయినా, సరియైన పద్ధతిలో బడ్జెట్ చేయకపోయినా ఆ ఫలితాలు దళితులకు చేరవు. ఈ చట్టానికి కోరలనేది ఉండాలి. కోరలనేది లేకపోయినా, ఏ రకమైన పనిష్మెంట్ ఇస్తారనేది చెప్పకపోయినా ఆ వర్గాలకు ఇస్తున్న ప్రయోజనాలు వారికి అందకుండాపోయే ప్రమాదం ఉంది. గతంలో కంటే మన రాష్ట్ర బడ్జెట్ బాగా పెరిగింది. ఆ బడ్జెట్‌లో ఒక సంవత్సరానికి ఎస్.సి, ఎస్.టిలకు ఎంత ఖర్చు పెట్టాలనేది నిర్ధారించాలి.

హైదరాబాద్ నగరంలో కేవలం ఒక్క రోజు వ్యాపారంలోనే ఒక లక్ష కోట్ల రూపాయల టర్నోవర్ ఉంటుంది. ఈ వ్యాపారంలో ఎస్.సి. ఎస్.టి, బి.సిలకు ఉన్న వాటా ఎంత? ఈ డబ్బులు చివరికి ఎక్కడికి పోతోంది? ఈ రోజు ప్రభుత్వ రంగంలో ఎట్లాగూ ఉద్యోగాలు లేవు. ప్రైవేటు రంగంలో కూడా ఎస్.సి, ఎస్.టిలకు అవసరమైనటువంటి ఏదో ఒక చట్టాన్ని తీసుకురాకపోతే వాళ్ళకి ఎన్ని ప్రయోజనాలు కల్పించినా అవి వృధాగా పోతాయి. పరిశ్రమలు ఏర్పాటుచేస్తున్నచోట కూడా ఎస్.సి, ఎస్.టిలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే పదునైన చట్టం తీసుకురాకపోతే వాళ్ళకి ప్రయోజనాలు అందవు.

ప్రస్తుతం హైదరాబాద్‌లో ప్రతిరోజూ జరుగుతున్న లక్షకోట్ల రూపాయల వ్యాపారం కొంత మంది వ్యాపారుల చేతులలోకే పోతున్నాయి. బీద, ధనిక అనే రెండువర్గాలలో 5 శాతంగా ఉన్న ధనిక జనాభా దగ్గరకు ఈ డబ్బుపోతుంటే 95 శాతంగా ఉన్న బీద వర్గానికి పోవడం లేదు. దీని గురించి కూడా

చట్టంలో ఆలోచించాల్సిన అవసరం ఉంది. అందులో ముఖ్యంగా అడవులలో ఉండే గిరిజనులకు హైదరాబాద్‌లో జరిగే విషయాలు ఏవీ తెలియవు. వారికి అసలు ఆ డబ్బు రానేరావు. ఒక్క వ్యక్తి దగ్గరకే లక్ష కోట్ల రూపాయలు పోతే ఈ రాష్ట్ర రాజకీయాలు ఏ విధంగా ప్రభావితం అయ్యాయో మీరు చూశారు. అదేవిధంగా వ్యాపార రంగంలో లక్షలాది రూపాయలు పోగేసుకున్న వాళ్ళు కూడా రేపు రాజకీయాలలోకి రావాలనుకుంటే మొత్తం రాష్ట్ర రాజకీయాలలో వాళ్ళే యం.పిలు, యం.ఎల్.ఏలు, యం.ఎల్.సిలుగా ఉంటారు. ఎస్.సి, ఎస్.టిలు రాజకీయాలలోకి రానేరారు. కాబట్టి వ్యాపార రంగంలో కూడా ఏ విధమైన ప్రోత్సాహకాలు ఇస్తే ఎస్.సి, ఎస్.టిలకు ఉద్యోగాలు ఇస్తారు, అలాగే ఎస్.సి, ఎస్.టిలు ముందుకువచ్చి వ్యాపారాలు పెట్టుకోగలుగుతారనే విషయాన్ని మీరు ఆలోచించాల్సిన అవసరం ఉంది.

ఇంతకుముందు గనుల పాలసీల గురించి శ్రీ దాడి వీరభద్రరావుగారు చెప్పారు. ఆయన అండమాన్, నికోబార్‌లకు వెళితే ఒక్క సింగిల్ యూనిట్ ఆక్షన్ వేస్తే నలభై ఏడు కోట్ల రూపాయల వరకు ఆదాయం లభించిందని తెలిపారు. ఇక్కడి గనుల పాలసీ లోపభూయిష్టమైనది. 'ఫస్ట్ కం ఫస్ట్ సర్వ్'' అనే ప్రాతిపదికన వేలాదిగా ఉన్న ఇనుప ఖనిజం కానీ, ఇతర ఖనిజాలు కానీ కొందరు వ్యక్తుల చేతికే చేరుతోంది తప్ప ప్రభుత్వానికి రావడంలేదు. కనుక గనుల పాలసీని మార్చండి. ఆ పాలసీ కేంద్ర పరిధిలో చట్టమైనా సరే మన దగ్గర ఇక్కడ మార్పుకు శ్రీకారం చుడదాం. ఎస్.సి, ఎస్.టిల చట్టాలను మీరు ఏ విధంగా సమగ్రంగా మార్చుకోవాడానికి ప్రయత్నం చేశారో అదేవిధంగా ఈ చట్టాలను కూడా మార్చాలి.

గిరిజన ప్రాంతాలలో డెవలప్‌మెంట్ కార్పొరేషన్‌పెట్టి వేరేవాళ్ళకి అప్పచెప్తున్నారు. ఓపెన్‌కాస్ట్ మైనింగ్‌లో ఖనిజం తీసే కాంట్రాక్టర్లలో ఒక్క తెలంగాణా వాడు కానీ, ఎస్.సి, ఎస్.టి కానీ లేడు. మొత్తం కోట్లాదిరూపాయలు రాష్ట్రేతరులు తీసుకుపోతున్నారు. అట్లాంటి కోట్లాది రూపాయలు పరిశీలించాల్సిన అవసరం ఉంది. ఓపెన్‌కాస్ట్ మైనింగ్ వల్ల వచ్చే అపారమైన నిధులు గనుక ప్రభుత్వానికి, ఎస్.సి, ఎస్.టి వర్గాలకు కనుక అందజేస్తే ఇంతకు ముందు గౌరవ సభ్యులు తెలియజేసినట్లు ''ట్యాక్స్ ఫ్రీ'' ప్రభుత్వాన్నే నడపవచ్చు. అలాంటి అవకాశం ఉండి కూడా ప్రభుత్వ సొమ్ము, ప్రజల సొమ్ము నీటిపాలవుతుంటే మనం కళ్లు మూసుకొని ఉన్నాము. అలా కాకుండా గనుల పాలసీ సవరణ గురించి ఆలోచించండి. గిరిజన భూములలో ఉన్న గనులు వాళ్ళకే వచ్చే విధంగా చేయండి.

మా ఖమ్మం జిల్లాలో 48 శాతం అడవులు ఉన్నాయి. ఆదిలాబాద్, వరంగల్‌లో మాకన్నా తక్కువగా అడవులు ఉన్నాయి. అయినా ఆ అడవులలో హక్కులు కలిగిన గిరిజనుల నుండి ఒక్క గనుల లీజు అప్లికేషన్ కానీ, మైనింగ్ లీజు కానీ లేదు. కాబట్టి ఎన్ని చట్టాలు చేసినా వీళ్ళకు చెందిన సంపద వీళ్ళకే చెందాలనే చట్టం చేయకపోతే రాబోయే రోజులలో ధనిక, పేద వర్గాల అంతరం ఎక్కువ ఉంటుంది. చివరికి ఆ డబ్బులన్నీ వీళ్ళకి చేరవు. వర్గీకరణకు అనుగుణంగా ఆ సెక్షన్స్‌కు మీరు డబ్బులు పంపిస్తామని రాశారు. కానీ ఊరికే అంటే సరిపోదు. ఎస్.సి, ఎస్.టి రిజర్వేషన్స్ మంచిదే. కానీ

భద్రాచలం, ఆదిలాబాద్‌కు చెందిన కోయజాతికి వారికి ఈ రోజు వరకు కూడా ఒక్క రూపాయి రాలేదు. ఒక్కరికి ఉద్యోగం రాలేదు. ఆఖరుకు వాళ్ళు మమ్మల్ని గుర్తించమనీ, చివరికీ ఆ ప్రాంతమంతా మన్యసీమను గుర్తించమనే ఆందోళన మొదలైంది. కాబట్టి వర్గీకరణకు, జనాభాకు అనుగుణంగా ఈ రోజు మీరిచ్చే నిధులు సబ్ కేటగరైజేషన్ చేసి ప్రతి సెక్షన్‌కు ఇవి చెందేలా చేయకపోతే తిరిగి మరొక పది సంవత్సరాల తరువాత ఈ చట్టంలో సవరణచేసే పరిస్థితి వస్తుంది. అలాగే పది సంవత్సరాలు అని మీరు పెట్టినటువంటి క్లాజు కూడా ఎత్తివేయండి. ఎస్.సి, ఎస్.టిలు మెయిన్ స్ట్రీమ్‌లోకి వచ్చేంతవరకు కూడా ఈ ఫలితాలు వారికి చెందాలనీ, నేను చేసిన సూచనలు కూడా పరిశీలించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ బి.చెంగల్‌రాయుడు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళికమీద మాట్లాడే అవకాశం కల్పించినందుకు మొట్టమొదటిసారిగా మీకు ధన్యవాదాలు. మన శాసనమండలిలో 2012 సంవత్సరం మార్చి 12వ తేదీనాడే క్లుప్త చర్చ జరిగిందనే విషయం అందరికీ తెలిసినదే. 26, 27వ తేదీలలో కూడా చర్చించాము. కానీ శాసన సభలో ఈ విషయంపై చర్చ జరగలేదు. ఇక్కడ బాగా చర్చ జరిగిందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మన సభకు ఆ ఘనత దక్కుతుందని అనుకుంటున్నాను. ఈ రోజుతో ఇక్కడ మనం ఆమోదింపచేసి గవర్నర్‌గారికి పంపితే 12.12.2012 చరిత్ర పుటలలో నిలిచిపోయే విధంగా, ప్రతి సంవత్సరం ఆ రోజున 'ఎస్.సి, ఎస్.టి సబ్ ప్లాన్ డే' జరుపుకోవడానికి మంచి అవకాశం కల్పించవలసిందిగా, అలాగే ఈ ఘనత ఈ ముఖ్యమంత్రికి, ఈ ప్రభుత్వానికి, ఈ సభకు, ఈ ఛైర్‌కే దక్కవలసిన ఆవశ్యకత ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

(ట్రెజరీ బెంచెస్ సభ్యుల చప్పట్లు)

ఇది ఒక్క పార్టీకే అని కాదు పాలక, ప్రతిపక్ష సభ్యులందరికీ ఈ ఘనత దక్కాలని నేను కోరుతున్నాను. ఈ దేశాన్ని ఏ విధంగా అభివృద్ధి చేయాలనే ఆలోచనతో పంచవర్ష ప్రణాళికలు తీసుకువచ్చిన ఘనత పండిట్ నెహ్రూగారిదయితే, పంచవర్ష ప్రణాళికలలో కూడా ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళిక ద్వారా సామాన్య ప్రజానీకానికి ఏ విధంగా ఉపయోగపడాలో ఆనాటి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ గారి సూచనలు అమలుజరిగినటువంటి విషయం మనకందరికీ తెలిసినదే. ఎస్.సి, ఎస్.టిలకు ఏ మేలు జరిగినా అది ఈ కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరిగిందనే విషయాన్ని గుర్తు చేసినందుకు శ్రీ మాణిక్యవరప్రసాద్‌గారికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నాను.

మ. 12.40

అధ్యక్షా, 2011 డిశంబరు ఒక చారిత్రాత్మకమైన సంఘటన. ఆ రోజు సోనియా గాంధీగారు నేషనల్ డెవలప్‌మెంట్ కౌన్సిల్‌కు సూచన ఇవ్వడం జరిగింది. ఒక్క సంవత్సరంలోనే ఇది బిల్లుగా వచ్చి,

చట్టంగా మారబోతోంది. చట్టరూపంలోకి తీసుకువచ్చిన మొట్టమొదటి రాష్ట్రప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కావడం గర్వించదగిన విషయం అని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఆల్ఫాబెటికల్‌గానే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ఎస్.సి., ఎస్.టి యాక్షన్ ప్లాన్‌ను ముందుకు తీసుకువచ్చి మొట్టమొదటిసారిగా అమలు చేస్తున్న ఘనత మన ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి గారికే దక్కుతుంది. ఇందులో అత్యధికంగా కృషిచేసిన డెప్యూటీ సియం శ్రీ దామోదర రాజనర్సింహ గారు, ఆయనతో పనిచేసిన వివిధ మంత్రులు ప్రముఖ పాత్ర వహించారు. ఆర్థిక శాఖా మంత్రి, వ్యవసాయ శాఖ మంత్రి, సర్వశ్రీ ఆనం రామనారాయణ రెడ్డి, కన్నా లక్ష్మీనారాయణ, శైలజా నాథ్ గారు, బాలరాజు గారు, మాణిక్య వరప్రసాద్ గారు, గీతారెడ్డి గారు అందరూ కూర్చుని, జిల్లాలు అన్ని పర్యటించి, అందరు జిల్లా కలెక్టర్లతోనూ, అధికారులతోనూ విస్తృతస్థాయి సమావేశాలు నిర్వహించి, ఈ బిల్లును చట్ట రూపంలోకి తీసుకువచ్చారు. ఈ బిల్లును ఎంతో కష్టపడి కృషి చేసిన అధికారులకు, కాంగ్రెస్ పార్టీకి, ముఖ్యమంత్రి శ్రీ ఎన్.కిరణ్‌కుమార్ రెడ్డికి, మంత్రులు అందరికీ ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ముఖ్యంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఈ బిల్లును చట్టరూపంలోకి రావడం ముదావహం. ప్రధాన ప్రతిపక్ష పార్టీనేత శ్రీ దాడి వీరభద్రరావు చాలా సూచనలు చేస్తూ, ఎంత లాప్స్ అయిపోయిందనే విషయం కూడా చెప్పారు. ఆ లాప్స్ అయిపోయింది కూడా ఈ రాష్ట్రానికే ఖర్చుపెట్టిన విషయాన్ని వారు గుర్తుచేసుకుంటే బావుండేది. ఇందులో కొన్ని జరిగిన సంఘటనలు మీ దృష్టికి తీసుకువస్తాను. టిడిపి-1 రాష్ట్ర బడ్జెట్‌లో సుమారు 11.8 శాతం మాత్రమే ఖర్చు పెట్టింది. టిడిపి-2 రాష్ట్ర బడ్జెట్ ప్రణాళికలో ఎంత ఖర్చుపెట్టింది అంటే సుమారు 12.19 ఖర్చు పెట్టింది. అంటే రాష్ట్ర ఆదాయంలో కేవలం ఇంత శాతమే ఖర్చుపెట్టింది.

శ్రీ వెంకట సతీష్ కుమార్ రెడ్డి సింగారెడ్డి : టి.డి.పి. 1, 2 ఏమీ లేవు. అంతా ఒకటే.

శ్రీ బి. చంగల్‌రాయుడు : టిడిపి-1, టిడిపి-2కు ఎంత వ్యత్యాసమో చెబుతున్నాను. టిడిపి-1 అంటే 1994-95 సంవత్సరం నుండి ప్రారంభం అయ్యి, 1998-99 వరకూ...

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : (మైకు లేకుండా) మేము మాట్లాడితే విమర్శ అన్నారు, కానీ మీరు మాట్లాడేది ఏమిటి? ఇంతకు ముందు సీతారాములు గారు ఇదే విషయం చెప్పారు.

(అంతరాయం)

శ్రీ బి. చంగల్‌రాయుడు : అధ్యక్షా, జరిగిన విషయాలకు సంబంధించి చెప్పవలసిన బాధ్యత మా మీద ఉంది. కాంగ్రెస్-1లో 19.40 శాతం మేర ఖర్చుపెట్టిన విషయాన్ని నేను గుర్తుచేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు : అన్నీ మీరే చేశారు కదా! మరి ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది? ఆ విషయం కూడా చెప్పండి.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః ఇందులో అబద్ధం ఏం ఉంది ? ఏ పరిస్థితులు వచ్చాయని. అంతా బాగానే ఉంది. ఏం జరిగిందని. పరిస్థితి బావుండలేదనే కదా, కాళ్ళకు చెప్పులు వేసుకుని వెయ్యి కిలోమీటర్లు దాటామని తిరుగుతున్నారు. వాటి కోసమే. కాంగ్రెస్-2లో ఈ మూడున్నర సంవత్సరాల కాలంలో సుమారు 17.48 శాతం ఖర్చుపెట్టిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మీ ద్వారా తెలియజేస్తున్నాను.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః శ్రీ చేరుపల్లి సీతారాములు చెప్పింది కూడా నిజమే. దానిని మీరు విన్నారా! వినలేదు.

శ్రీ బి. చెంగల్ రాయుడు ః నేను నిజాలు చెబుతున్నప్పుడు దానిని వారు జీర్ణించుకునే ప్రయత్నం కూడా చెయ్యాలి. సీతారాములు గారే పెద్ద వకీలు. He is an advocate for poor people. There is no doubt about this. ఇందులో వేరే మార్గాలు అన్వేషించవలసిన పని ఏమి ఉంది? జరిగిన విషయాలు అన్నీ మీ ముందుకు తీసుకురావాలనే ఉద్దేశ్యంతోనే ఇంకొక రెండు నిముషాల సమయం కావాలని కోరుతున్నాను. మనకు ఈ రాష్ట్రంలో కొన్ని కొన్ని పథకాలు వస్తున్నాయి. జన్మభూమి, ప్రజాపథం, ప్రజల వద్దకు పాలన, రచ్చబండ పేరుతో రకరకాల పథకాలు వచ్చాయి. అయినా కూడా ఎస్.సి., ఎస్.టి.లకు, సామాన్యులకు అంగవికలురకు అందవలసిన మేరలో నిధులు అందలేదని ఒక సంఘటన ద్వారా మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మా మండలంలోని ఒక ప్రాంతంలో ఆరుగురు అంగవైకల్యం కలవారికి ఇంతవరకూ పెన్షన్ అందలేదు. ఇన్ని జరిగినా, ఇంత స్టాట్యురేషన్ పాయింట్లు ఉన్నా, దీనికొక మెషినరీ, ఒక మెకానిజం అభివృద్ధి చెందవలసిన అవసరం ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. మిత్రులు శ్రీ కపిలవాయి దిలీప్ కుమారు చెప్పినట్లుగా వీటన్నింటిని ఒక హెడ్ క్రిందకు తీసుకువచ్చి, అవి జిల్లాలో ఏ విధంగా తమ కార్యక్రమాలను నిర్వహిస్తాయనే వాటిపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణలు జరిపించాలని అన్నారు. అంతేగాకుండా ఈ పర్యవేక్షణకు జిల్లాలలో ఒక సీనియర్ కౌన్సిల్ సభ్యులను అక్కడ అధ్యక్ష స్థానంలో పెట్టి, ఈ అంశాలన్నీ మానిటరింగ్ చేసే పద్ధతిని తీసుకురావాలి. Because, this is permanent body. ఈ విషయం ఎందుకు చెబుతున్నానంటే, కౌన్సిల్ సభ్యులకు కాన్‌స్టిట్యూషన్ ఇంట్రెస్టు అంటూ ఏమీ ఉండదు. ఫలానా నియోజక వర్గంలో నా పనులు జరగాలనే అవసరం లేదు. జిల్లా హెడ్‌గా ఆ జిల్లాను అంతటికి సమపాళ్లలో న్యాయం చేసే విధంగానూ, పనిచేసే విధంగానూ ఉంటుంది కాబట్టి, రాష్ట్రంలో ముఖ్యమంత్రి ఏ విధంగా ఉంటారో, అదేవిధంగా జిల్లాలకు కూడా నాన్ అఫీషియల్‌గా సీనియర్ మోస్ట్ ఎం.ఎల్.సి.ని లేకపోతే ప్రభుత్వానికి అంగీకారమైతే ఎస్.సి., ఎస్.టి. ఎం.ఎల్.సి.ని అక్కడ పెట్టి, ఆ జిల్లాలలో కార్యక్రమాలను చేపట్టేవిధంగా వారిని నియోగిస్తే, మంచి ఫలితాలు రావడానికి అవకాశం ఉంటుందని, తద్వారా అభివృద్ధి జరుగుతుందని ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వానికి మనవిచేస్తున్నాను. అదేవిధంగా, ఎస్.టి. హాస్టల్సులో ముఖ్యంగా మినీ గురుకుల పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు కేవలం రూ.4,000ల మాత్రమే జీతం ఇస్తున్నారు.

గురుకులాలలోనూ, మిగిలిన పాఠశాలల్లోనూ రూ.25,000 ల నుండి రూ.30,000ల వరకూ జీతాలు తీసుకుంటుంటే, మినీ గురుకులంలోని వారు రూ.4,000లకే పనిచేయవలసిన పరిస్థితి ఏర్పడుతోంది కాబట్టి, మంచి ఉపాధ్యాయులను తీసుకురావాలి. ముఖ్యంగా బాలికలకు సంబంధించి, వారు విద్యావంతులు అయితేనే కానీ, భవిష్యత్తు తరాలు మంచి విద్యాభివృద్ధి కలిగి ఉండడానికి అవకాశం ఉంటుందని, ఆ దిశగా ప్రభుత్వం తగిన చర్యలను వెంటనే తీసుకోవాలని మీ ద్వారా కోరుతున్నాను.

అదేవిధంగా, ఇండివిడ్యువల్ డెవలప్‌మెంట్సుకు సంబంధించి ముఖ్యంగా మైన్స్, లాండు, శాండు, వైన్, మైన్ మొదలైన వాటికి వచ్చే ఆదాయం ఎంత? వీటిని రిజర్వు చేయవలసిన అవసరం ఉంది. అందులో సుమారు 16.2 శాతం రిజర్వు ఫారెస్టులో మైనింగ్ కూడా ఉంది. అంతేగాకుండా, ఎక్కడెక్కడ అయితే ఇండివిడ్యువల్ బెనిఫిట్సు వస్తాయని అనుకుంటారో, అక్కడ రిజర్వేషన్ వసతులు కల్పించాలి. అదేవిధంగా, గ్రామపంచాయతీ ఎలక్షన్లలో రిజర్వేషన్ల వారు పోటీ చేస్తే, వారి స్వంత డబ్బులతోనే వాళ్లు పోటీ చేసుకునే పరిస్థితి వస్తోంది. అలాగే మండల పరిషత్‌లో మండల ప్రెసిడెంటు ఎన్నికల సమయంలో కూడా అభ్యర్థులు వారి స్వంత డబ్బులతోనే పోటీలో పాల్గొనవలసి వస్తోంది. ఈ ప్లాన్‌లో నుంచే ఎన్నికల ఖర్చుని కూడా భరించి ఒక క్రొత్త చరిత్రను కూడా క్రియేట్ చేయవలసిన అగత్యం ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

అధ్యక్షా, మరొక సంఘటన ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు ఇందిరా జల ప్రభ అనే ఒక కార్యక్రమాన్ని తీసుకువచ్చారు. అందులో 10 లక్షల హెక్టార్లలో సుమారు లక్ష బోర్లను వేసి, 10 లక్షల ఎకరాలను అభివృద్ధి చేయడానికి ఎన్ఆర్ఇజిఎస్‌తో ఒక టై అప్ చేసుకుని, తీసుకువచ్చారు. డైరెక్టుగా ఒక్కొక్క ఎకరం మీద సుమారు రూ.40,000లు ఖర్చు పెడుతున్నారు. కానీ, అక్కడ భూగర్భ జలాలు ఏ మేరకు ఉన్నాయో, సమగ్ర సమాచారాన్ని సేకరించి, సరైన వసతులు సేకరించి, అందరికీ సంబంధించి ఒక ప్రోగ్రాం కల్పించవలసిన అవసరం ఉంది. అంతేగాకుండా, కొన్ని కార్యక్రమాలలో అవార్డులు రివార్డులు కూడా పెట్టారు. వాటితోపాటు పనిష్‌మెంటు/పెనాల్టీ అవార్డులను కూడా పెట్టండి. కష్టపడే వారికి అవార్డులు ఇస్తున్నారు. కానీ, కష్టపడని వాళ్ళకు ఒక చాప, దిండు ఇచ్చి వారిని ఎక్కడైనా పడుకోబెట్టే విధంగా చూడవలసిందిగా కోరుకుంటున్నాను. నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేసుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

*మ.12.50*

اس میں بتایا جانا چاہئے کہ آپ نے پچھلے اڑتیس سال میں کیا کارکردگی کی کہ آج یہ نوبت آ گئی کہ آپ کو legislation کے ذریعہ ان کی بہبود کے لئے کام کرنا پڑ رہا ہے۔ اگر گورنمنٹ سنجیدہ ہے تو اس کو یہ بتانا ہوگا کہ جو کمیٹیز پہلے سے موجود ہیں، وہ کیوں اپنا کام برابر نہیں کر رہی ہیں؟ آج آپ کے سامنے میں یہ بات بھی رکھتا چلوں کہ آج بہت ضروری ہے کہ بی سیز اور اقلیتوں کے لئے بھی legislation لایا جائے، کیونکہ یہاں بہت بدعنوانیاں ہو رہی ہیں۔ جہاں پر بی سیز اور اقلیتوں کی بات آتی ہے، وہاں پر میں ایک reference دیتا چلوں کہ Prime Minister کا جو 15 Points Programme ہے، اس پر آج عمل آوری نہیں ہوتی۔ اس میں۔۔۔

According to my figures, from the financial years 2006-07 to 2012-13, a sum of Rs. 35000 Crores has been allotted by the Union Government under various schemes and out of this, 15% i.e. Rs.5250 Crores ought to have been utilized for the welfare of Minorities in the State.

آپ نے اس میں ایک جی او بھی جاری نہیں کیا۔ اس سے اس بات کا پتہ چلتا ہے کہ آپ اقلیتوں کے سلسلہ میں کتنے سنجیدہ ہیں۔ آج ریاست میں Prime Minister کے 15 Points Programme پر عمل نہیں کیا جاتا۔ صاحب! میں آپ کے ذریعہ حکومت سے یہ بھی کہنا چاہتا ہوں کہ بی سیز اور اقلیتوں کے لئے ایک clear cut programme کا اس ہاؤز میں اعلان کریں۔ آپ نے آج سب پلان کے سلسلہ میں سب کمیٹی قائم کرنے کا اعلان کیا، ہم کو پتہ چلے کہ گورنمنٹ بی سیز اور اقلیتوں کے لئے بھی سنجیدہ ہے۔ میں ساتھ میں یہ بھی کہنا چاہتا ہوں کہ بی سیز اور اقلیتوں کا جو بجٹ آج دیا جا رہا ہے، اقلیتوں کا بجٹ 489 crores

I am telling the Government that they can come out and say that they are serious about the Minorities also. What is wrong in that?

ایس سیز اور ایس ٹیز کا جہاں تک تعلق ہے، اس سب پلان میں میں یہ کہنا چاہ رہا ہوں کہ جو amendment دیا گیا ہے، ہم اس میں ایک clarity چاہ رہے ہیں کہ جو کونسل constitute کرنے کی بات ہے، آج آپ یہ legislation لا رہے ہیں، تو پوری clarity کے ساتھ لائیے۔ اس میں ہمارا یہ مطالبہ ہے کہ اس میں آپ political parties جو اسمبلی اور کونسل میں نمائندگی کر رہی ہیں، ان کے فلور لیڈرس کو بھی اس میں شامل کریں، اور آپ سنجیدگی سے ہماری سفارشات پر غور کریں۔ جتنے stake holders کام کر رہے ہیں، مختلف تنظیمیں، سیاسی جماعتیں، قائدین وغیرہ ہیں، ان کے آپ suggestions لیجئے تا کہ بہتر عمل آوری کی جا سکے۔ صاحب! ساتھ میں میں یہ بھی کہنا چاہوں گا کہ آپ نے حال ہی میں یہ اعلان کیا کہ اقلیتوں کے لئے ایک کمشنر یٹ بنایا جائے گا۔ صاحب! کمیشنریٹ کئی سال سے موجود ہے، لیکن وہ صرف paper کی حد تک محدود ہے۔ اب 69 employees پر مشتمل جو کمیشنریٹ بنایا جا رہا ہے، تو ہم اس سے کیا توقع رکھ سکتے ہیں؟ میں نے Prime Minister کے 15 Points Programme کے بارے میں جو بات کی مختلف اسکیموں سے اس کا تعلق ہے۔ اگر آپ آج کوئی کمیشنریٹ بناتے ہیں، تو آپ فوکس اس بات پر رکھئے کہ جو فنڈس آ رہے ہیں، ان کو منڈل لیول تک implement کرنے کے لئے جس طرح کا mechanism ہونا چاہئے، اس انداز سے اس پر عمل آوری کریں۔ کمیشنریٹ کے سلسلہ میں جتنے ملازمین کی ضرورت ہے، جیسا structure بنانا ہے، ہم نے صاف طور پر ریاستی حکومت سے نمائندگی کی کہ کس طریقہ کا کمیشنریٹ ہونا چاہئے اور وہ کس طرح کام کرنا چاہئے۔ اس میں cadre strength کتنی ہونی چاہئے اور منڈل لیول تک کتنے آفسرس ہونے چاہئے، کس طریقہ سے اسکیموں پر عمل آوری ہونی چاہئے، ہم نے ایک extensive programme بنا کر حکومت کو دیا ہے۔

At the end, I would like to say that the Cabinet Sub-Committee, Legislation Report and recommendations should be placed on the table of the House, so that people can know, how the Ministers have worked.

Cabinet Sub Committe نے اس سلسلہ میں جو recommendations دئے ہیں، اس کی ایک تفصیلی رپورٹ ہے۔ اس کو ہاؤز کے سامنے لایا جانا چاہئے تا کہ سب کو پتہ چلے کہ اس کے پیچھے ہمارے منسٹرس نے کتنی محنت کی ہے۔ آپ نے اس کو legislate کر کے ایک بل کی شکل دی ہے۔ اس میں کئی ایسے recommendations ہیں جو ایس سیز اور ایس ٹیز کے لئے کارآمد ثابت ہوں گے اور اس سے ان کا بھلا ہوگا اور ان کا مستقبل روشن ہوگا۔ تو آپ اس رپورٹ کو بھی table کیجئے۔ ہم نے جو amendment دیا ہے، اگر آپ اس کو قبول کرتے ہوئے اس بل کو پاس کریں تو بہت اچھا ہوگا۔ شکریہ۔

1.00pm

శ్రీ కచ్చా జార్జ్ విక్టర్ (తూర్పు, పశ్చిమ గోదావరి) ః అధ్యక్షా, ధన్యవాదాలు . 64 సంవత్సరాల స్వతంత్ర భారత దేశంలో యస్సీ, యస్టీలకు సంబంధించిన నిధులు, వాటి సాధనకు చట్టం తెస్తామని ప్రకటించి మా జిల్లాకు వచ్చిన ఉప ముఖ్యమంత్రి గౌరవనీయులు శ్రీ దామోదర రాజనర్సింహ గారికి ముందుగా మేము ధన్యవాదాలు చెప్పాలి. ఎందుకంటే మా సమావేశానికి మంత్రులందరూ వస్తున్నారు, ఇన్‌క్లూడింగ్ గీతారెడ్డి గారు, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు వస్తున్నారంటే, ఆరోజు వచ్చింది మాత్రం దామోదర రాజనర్సింహ గారు. మేము సాయంత్రం రెవ్యూ చేసుకున్నపుడు, ప్రభుత్వానికి ఎంత శ్రద్ధ వుందో మాకు అర్థమైంది.

(ఈ సందర్భంగా మేము కూడా వచ్చామని మంత్రులు శ్రీ పితాని సత్యనారాయణ, శ్రీ పి. బాలరాజు గార్లు అన్నారు.)

మా సమావేశానికి గిరిజన శాఖా మంత్రి బాలరాజు గారు, సాంఘిక సంక్షేమ శాఖా మంత్రి గారు వచ్చారు. మా జిల్లా మంత్రులు కూడా వున్నారు, మా మీటింగులకు వస్తారు. ఆరోజు మాత్రం మాకు దామోదర రాజ నర్సింహ గారు మాట ఇచ్చారు అక్కడ . ఖచ్చితంగా చట్టం తెస్తాం, చట్టం తెచ్చిన తర్వాత మళ్లీ మీ జిల్లాకు వస్తానని మాట ఇచ్చారు. ఆయనకు అభినందనలు, ధన్యవాదాలు తెలియజే సుకుంటున్నాను. ఆయన రావడం కాదు, మేమే మా జిల్లాకు వారిని ఆహ్వానిస్తున్నాం . ఏదేమైనా చట్టం చేయడంలో ఒక అడుగు ముందుకు వేసి చేసినందుకు చాలా సంతోషిస్తున్నాం ఎందుకంటే నేను యస్సీలకు చెందిన వాణ్ణి. యస్సీలు ఎంత అన్యాయం అనుభవించారో, తరతరాలుగా ఎంత వివక్షతను అనుభవించారో తెలిసిన వాణ్ణి నేను. అధ్యక్షా, మా అమ్మగారు టీచర్. ఆవిడ స్కూలుకు వెళ్లాలంటే ఎదర ఒక తాటాకు కట్టాలి, వెనకాల ఒక తాటాకు కట్టాలి, మెడకు ఒక ముంత కట్టాలి. What for all this? ఈవిడ వేసిన అడుగులు మళ్లీ భూమి మీద నిలబడకూడదు. పొరపాటున ఉమ్మి వస్తే బయట పడేయకూడదు. ఆ ముంతలో వేసుకుని వెళ్లే దాన్ని నేను నాయనా అని నా తల్లి చెబితే, ఆ పరిస్థితికి రెండు రోజులు ఏడ్చాను అధ్యక్షా . వాళ్లు అంత కష్టపడి చదివించారు కాబట్టే నేను ఈరోజు ఈ స్థితిలో వున్నాను. ఆ స్థితి కంటే దారుణమైన స్థితిని నేను చూశాను. ఈరోజు వచ్చిన చట్టాన్ని మేము తీసుకొచ్చాం, మేము తీసుకొచ్చామని చాలా మంది అంటున్నారు, అందరికీ ధన్యవాదాలు తెలుపు తున్నాను. అందరూ శాఖాహారులే, కానీ బుట్టలోని రొయ్యలు ఏమైపోయాయో మాకు అర్థం కావడం లేదు. 1980 నుంచి సబ్‌ప్లాన్ అమలులోకి వచ్చినా, యస్సీలకు సంబంధించిన దాదాపు రూ.30వేల కోట్లు ఎక్క డెక్కడో తిరుగుతూ మాకు అందకుండా పోతున్నాయి. ఎంత దారుణమైన విషయం అధ్యక్షా? ఇప్పటికైనా ప్రభుత్వం ముందుకు వచ్చి ఒక చట్టం తీసుకరావాలని భావించి తీసుకొచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను. మా భయం ఏమంటే, అల్‌రెడీ యస్సీ, యస్టీ యాట్రోసిటీస్ యాక్ట్ ఒకటి వుంది, కానీ దాన్ని సక్రమంగా అమలు జరపడం లేదని చెప్పడానికి నేను బాధపడుతున్నాను. కేసు రిజిస్టర్ చేస్తున్నారు, ప్రతి మూడు నెలలకు ఒకసారి కేంద్ర మంత్రి అధ్యక్షతన రెవ్యూ జరుగుతోంది కానీ రెవ్యూలో ఫాల్స్, ఫాల్స్ అని వస్తోంది. నిజంగా జరిగిన కేసులను కూడా కూడా ఫాల్స్ చేస్తున్నారు. కాబట్టి ఇంత

జాగ్రత్తగా తీసుకొచ్చిన చట్టం పరిస్థితి కూడా ఏమవుతుందోననే భయం మాకుంది. 32 సంవత్సరాల తర్వాత మంచి చట్టం తీసుకొచ్చారు. అఫ్‌కోర్స్, కొన్ని లోపాలున్నాయి, లేవని నేను చెప్పడం లేదు. కానీ మంచి చట్టం తీసుకొచ్చారు. ఈ చట్టాన్ని తీసుకొచ్చిన సందర్భంలో దాని అమలును మనం ప్రత్యక్షంగా చూడాలి. అమలు చేసినప్పుడే ఈ చట్టం యొక్క గొప్పతనం ఏమిటో అర్థమవుతుంది. At the outset, 10 సంవత్సరాలని అన్నారు. పది సంవత్సరాలంటే ఏరోజు నుంచి ప్రారంభం అవుతుందో ఇక్కడ లేదు. గజిట్‌లో ఎప్పుడు ప్రకటన చేస్తే ఆరోజు నుంచి పది సంవత్సరాలు . తరతరాలుగా అన్యాయానికి గుర వుతున్న గిరిజనులు, దళితులు పది సంవత్సరాలలో అభివృద్ధి చెందాలంటే ఎంత డబ్బు ఖర్చు పెట్టవలసి ఉంటుంది? దీంట్లో ఏమి రాసుకున్నాం? మూడవ అధ్యాయంలో – కనీస నిష్పత్తి కంటే తక్కువ ఉండరా దని రాసుకున్నారు. మేము ఏమంటున్నామంటే, దాని కంటే మించి ఇవ్వాలి మాకు అని అడుగుతున్నాం . ఎందుకంటే తరాల నుంచి అట్టడుగున పడిపోయిన వ్యక్తులం మేము. ఊరికి దూరంగా వున్న వ్యక్తులం మేము. నిజంగా చెప్పాలంటే, మేము లేకపోతే ఊరిలో ఏ కార్యక్రమం జరగదు. కానీ మేము మాత్రం ఊరికి దూరంగా ఉండాలి. మాకు ఇచ్చే ఇళ్లు కూడా అక్కడే ఇస్తారు. ఊరికి సంబంధం లేకుండా ఇస్తారు. ఇది మా పరిస్థితి. ఇలాంటి వారిని పది సంవత్సరాలలో మీరెలా అభివృద్ధిలోకి తీసుకొస్తారు on par with other communities? సాధ్యమవుతుందా? కాబట్టి పది సంవత్సరాలు అన్న పదాన్ని దయ చేసి మార్చవలసిందిగా కోరుతున్నాను.

అధ్యక్షా, మేము తూర్పు గోదావరి జిల్లాలో 40 మండలాలలో 1150 కిలోమీటర్లు సైకిల్ యాత్ర చేశాం. దళిత వాడలలో చేశాం, ఊరంతా తిరగలేదు. మా పరిస్థితులు ఏమిటి, ఏ స్థితిలో వున్నామో తెలుసుకోవడానికి వెళ్లాం . మాకు తెలిసిందేమంటే – దళితులు ఏమాత్రం అభివృద్ధి చెందలేదు, పైపెచ్చు దిగజారిపోయారనే వాస్తవం మాకు తెలిసింది. తూర్పు గోదావరి జిల్లాలో 70 శాతం దళిత వాడల్లో చనిపోయిన తర్వాత వ్యక్తులను పూడ్చి పెట్టడానికి స్థలాలు లేవు. రాజశేఖర్‌రెడ్డి గారు ముఖ్య మంత్రిగా ఉండగా జీ.ఓ.నెం . 1251 జారీ చేశారు. మీరందరూ మా జిల్లాను forward, forward అంటు న్నారు. వాస్తవాలు తెలుసుకుంటే forward అవునో కాదో మీకే తెలుస్తుంది. ప్రతి గ్రామంలో రెండు ఎక రాలు దళితులకు శ్మశాన భూమిగా ఇవ్వాలని ఆనాడు జీ.ఓ. నెం.1251 ను జారీ చేశారు. కానీ ఇప్పటి వరకు ఏ గ్రామంలో కూడా సెంటు భూమి ఇవ్వలేదు. మరి శవాలను ఎక్కడ పూడ్చిపెడుతున్నారంటే, ఏటి గట్టున, కాలువల గట్టున పూడ్చి పెడుతున్నాం. తల కప్పిపెడితే కాళ్లు బయటకు కనబడుతు న్నాయి, కాళ్లు కప్పిపెడితే తల బయటకు కనబడుతోంది. ఎంత వుంటాయి అధ్యక్షా కాల్వ గట్లు, ఏటి గట్లు? అక్కడక్కడ వున్న 30 శాతం శ్మశాన భూముల పరిస్థితి ఏమంటే అవి ఆక్రమణలకు గురయ్యాయి. ఒక్క ఉదాహరణ చెబుతాను. సఖినేటిపల్లి అనే గ్రామంలో రెండు ఎకరాల ముప్పై సెంట్ల శ్మశాన భూమి ఉండేది. ఈరోజు దాని పరిస్థితి ఏమంటే, 30 సెంట్లు మాత్రమే మిగిలింది, రెండెకరాలు పోయింది. మూడు సంవత్సరాల నుంచి ఎమ్మార్వోతో దెబ్బలాడుతున్నాం, దాన్ని విడగొట్టండి, దాన్ని విడగొట్టండని దెబ్బలాడుతున్నాం . ఇప్పటి వరకూ దాని మీద యాక్షన్ తీసుకోవడం లేదు. శ్మశానాల దగ్గర పరిస్థితి ఈవిధంగా వుంటే, కొన్ని గ్రామాలలో శ్మశానాలకు వెళ్లే రోడ్లను ఆక్రమించుకున్నారు. జిల్లా హెడ్

క్వార్టర్స్ కాకినాడ దగ్గర ఇది జరిగింది. ఏమీ చేయలేకపోతున్నాం, చూసి కన్నీళ్లు పెట్టుకున్నాం తప్ప ఏమీ సాధ్యం కాలేదు. ఎన్నోసార్లు దీని మీద అధికారులకు మొరపెట్టుకున్నా, యాక్షన్ తీసుకుంటాం, విడగొట్టిస్తామని చెబుతున్నారే తప్ప యాక్షన్ మాత్రం లేదు. ఆ చట్టానికి పట్టిన గతే ఈ చట్టానికి కూడా వస్తుందేమోననే భయం మాకుంది. అంతకంటే ఏమీ లేదు. ఇదైనా సమర్థవంతంగా అమలుపరచబడా లన్నదే మా కోరిక .

1.10 & 1.20 pm

అధ్యక్షా, జనాభా నిష్పత్తి ప్రకారం తక్కువ కాకుండా నిధులు కేటాయిస్తామన్నారు. చాలా సంతోషం. కాని మేము చాలా నష్టపోయాం. ఒక రకంగా చెప్పాలంటే ఈ ఆర్థిక వ్యవస్థకు మూల స్థంబాలు ఎస్సీ, ఎస్టీలే. దానిని మాకు మేము అట్రిబ్యూట్ చేసుకుంటున్నాము. మేము పొలాలోకి వెళ్లి పని చేయకపోతే పంట పండదు. ఆ పని చేసే వాళ్లం మేమే. కాని మీరు ఇస్తున్నది మాకు సరిపోదు. రూ.30,000కోట్లు ఇంతవరకు మా సొమ్ము బయటకు పోయింది. ఎవరు పట్టుకుపోయారని నేను అడగడం లేదు. ఇప్పుడైనా దానిని కాంపెన్సేట్ చేయమని అడుగుతున్నాము. మీరు పెడుతున్న దామాషా కంటే అధికంగా నిధులు మాకు ఇవ్వండి. 10 సంవత్సరాలలో అభివృద్ధి చెందాలని పరిమితి పెడితే అది మాకు సాధ్యమయ్యే పని కాదు. ఈ సమయంలో అమలు చేయలేరు. రాజశేఖర రెడ్డి గారు ఏ విధంగా అయితే జీవోలు ఇచ్చి డబ్బులు ఇవ్వడం మర్చి పోయారో ఆ విధంగా మీరు కూడా బడ్జెట్‌లో ఈ నిధులు వెంటనే విడుదల చేయకపోతే మాకు అందేది ఉత్త కాగితాలే తప్ప ఏమి ఉండదు. దీనిని దృష్టిలో పెట్టుకోవాల్సిందిగా తమను కోరుతున్నాను.

బడ్జెట్‌లో కేటాయించిన నిధులను పూర్తిగా ఖర్చు పెట్టడం లేదు. చాలా మంది జిల్లా అధికారులకే సబ్-ప్లాన్ అంటే ఏమిటో తెలియని పరిస్థితి ఈరోజుకు కూడా ఉందని నేను తెలియజేస్తున్నాను. నేను ఒక కార్పోరేషన్ అధికారి దగ్గరకు వెళ్లి ఈ సంవత్సరం సబ్-ప్లాన్ క్రింద ఎంత కేటాయించారని అడిగితే సబ్-ప్లానా? అదేమిటి? అది ఎక్కడ నుండి వచ్చిందని అని ఆయన నన్ను ప్రశ్నించడం జరిగింది. గంటన్నర కూర్చోబెట్టి సబ్-ప్లాన్ గురించి చెప్పిన తరువాత తప్పైపోయింది, ఏమీ అనుకోవద్దు, ఈ సారి బడ్జెట్‌లో పెడతామని చెప్పడం జరిగింది. దీని గురించి అప్పుడు కలెక్టర్‌గా ఉన్న రవిచంద్ర గారి దగ్గరకు వెళ్లి ఇదీ పరిస్థితి అని చెబితే, వాళ్లకు ఏమైనా క్లాసులు పెట్టి చెప్పించమంటావా అని ఆయన నన్ను అడిగారు. ఇంప్లిమెంటేషన్ సక్రమంగా జరగకపోతే ఎన్ని చట్టాలు వచ్చినా ఇలాంటి వాళ్లను మనం ఏమీ చేయలేము. నేను ఒకరి గురించే చెప్పాను. అనేక మంది రాష్ట్రంలో ఇలాంటి వారున్నారు. వీరందరికి ఎలాంటి శిక్షలు వేస్తారు? చట్టాన్ని అమలు జరపని వారి మీద ప్రభుత్వం తీసుకునే చర్యలు ఏమిటి? సర్వీసు రూల్సు ఏమి చెపుతాయో వాటి ప్రకారం శిక్ష ఉంటుందని సింపుల్‌గా వ్రాశారు. అణగారిన వర్గాల వారమైన మేము దానిని ఒప్పుకోవడం లేదు. కచ్చితంగా ఖర్చు అయ్యేటట్లు చేయించాలి. ఒకవేళ ఏమైనా మిగిలిపోయి ఉంటే మార్చి,31వ తేదీ తరువాత అవి ఎగ్జాస్ట్ అయిపోతాయి కాబట్టి ఆ విధంగా కాకుండా మిగిల్చిన సొమ్మును తరువాత సంవత్సరం బడ్జెట్‌లో కలపాలి. మిగిల్చిన వారి మీద చర్య తీసుకోవాలి. ఏ

సంవత్సరంలో కేటాయించిన బడ్జెట్‌ను ఆ సంవత్సరంలోనే కచ్చితంగా ఖర్చు పెట్టాలని కోరుతున్నాము. చట్టం చేస్తున్నందుకు చాలా సంతోషం. కాని, అంబుడ్స్‌మన్‌ను దీనిలో పెట్టాలని సూచిస్తున్నాము. చాలా మంది మిత్రులు మాట్లాడుతూ, దీని పర్యవేక్షణకు ప్రత్యేక కార్యదర్శిని ఆర్థిక శాఖలో నియమించాలని సూచించడం జరిగింది. కాని, అది సరిపోదు. ఎందుకంటే.. తరతరాలుగా అణచబడిన వర్గాలకు న్యాయం జరగాలంటే కచ్చితంగా ఒక అంబుడ్స్‌మన్‌ను పెట్టాలి. ఆయన ద్వారానే దీని అమలుకు  కృషి చేయాలి. ఆ ప్రయత్నం జరగాలని నేను కోరుతున్నాను. ఏమైనా, ఇది ఒక ముందడుగుగా భావిస్తూ, అభినందనలు తెలియజేస్తూ, ముగిస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి (ఆదిలాబాద్, నిజామాబాద్, కరీంనగర్, మెదక్) : అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు అంకురార్పణ చేసినటువంటి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారికి ముందుగా అభినందనలు తెలియజేస్తున్నాను. అదే విధంగా, సబ్ కమిటీకి అధ్యక్షత వహించిన ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనరసింహ గారికి, ఆ కమిటీలో ఉన్న ఇతర సభ్యులకు పేరు, పేరున అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ చట్టం తీసుకురావడానికి ముఖ్యంగా రాజకీయమైన విల్ కావాలి. దానిని అమలు చేయడానికి రాజకీయ పరమైన బలం, దీక్ష, పట్టుదల, అంకిత భావం కావాలి. అప్పుడే ఇది అమలై ఎస్సీ, ఎస్టీలు ఇతర వర్గాల వారితో సమానంగా సమాజంలో అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. ముఖ్యంగా, బడ్జెట్‌లో వీరికి కేటాయిస్తున్న నిధులు పూర్తిగా ఖర్చు పెట్టడం లేదని, అవి ఇతర రంగాలకు తరలి పోతున్నాయనే ఉద్దేశ్యంతో, ఈ వర్గాలకు న్యాయం జరగాలంటే వీరికి కేటాయించిన డబ్బులు వీళ్ల కొరకే కచ్చితంగా ఖర్చు పెడితే న్యాయం జరుగుతుందనే ఉద్దేశ్యంతో ఈ బిల్లును తీసుకువచ్చారని నేను భావిస్తున్నాను.

ముఖ్యంగా, చదువు ఉంటే ఎస్సీ, ఎస్టీ వర్గాలు ముందుకు పోవడానికి, అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు తండాలలో ఎక్కడ కూడా ఉన్నత పాఠశాలలు కనపడవు. కనబడితే అక్కడక్కడ ప్రైమరీ స్కూళ్లు మాత్రమే కనపడతాయి. చాలా తండాలలో అవి కూడా కనపడవు. ఇప్పుడిప్పుడే అక్కడ ప్రైమరీ స్కూళ్లు వస్తున్నాయి. వాళ్లు అభివృద్ధి చెందలేకపోవడానికి ముఖ్యమైన కారణం చదువు లేకపోవడమే. చదువు రాకపోతే ఎస్సీ, ఎస్టీలు ఏ విధంగా అభివృద్ధి చెందుతారు? కచ్చితంగా ఇంతమంది పిల్లలుండాలనే నిబంధనను తొలగించి, 5గురు ఉన్నా, 10 మంది ఉన్నా, 20 మంది పిల్లలున్నా తండాకు ఒక పాఠశాలను ఏర్పాటు చేసి ఒక టీచర్‌ను పెడితే కచ్చితంగా మార్పు వస్తుంది. ఈ నిధుల నుండి చదువు కోసం పెద్ద పీట వేయాలని కోరుతున్నాను. అంతేకాదు, దీనికి 10 సంవత్సరాల కాల పరిమితి పెట్టడం జరిగింది. అన్ని రంగాలలో వీరు అభివృద్ధి చెందేటట్లు చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ముఖ్యంగా, వారు సాగు చేసుకుంటున్న భూములకు పట్టాలు ఇచ్చినా కూడా, తెలియక ఉన్నత వర్గాల వారి దగ్గర కొంత డబ్బు తీసుకొని అమ్మడం, వాటిని వీరే సాగుచేసుకోవడం మనం చూస్తూనే ఉన్నాం. అది జరగకుండా చేయవలసిన అవసరం ఉంది. ఎస్సీ,

ఎస్టీలు వారి భూములు వారే సాగుచేసుకునేటట్లు, వారే అభివృద్ధి చేసుకునేటట్లుగా చూడవలసిన బాధ్యత ఈ బిల్లుపై ఉంటుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

లోపాలు జరగకుండా అధికారుల మీద చర్య తీసుకుంటేనే ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరగడానికి అవకాశం ఉంటుంది. లోపాలు లేకుండా ప్రణాళికను తయారుచేయవలసిన అవసరం ఉందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ముఖ్యంగా గిరిజన ప్రాంతాలలో రవాణా సౌకర్యాలు లేకపోవడం వల్ల చదువుకు చాలా ఆటంకాలు ఏర్పడుతున్నాయి. రోడ్లు వేస్తేనే లింక్స్ ఏర్పడి ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది. మేము ఆ ప్రాంతాలలో ఉన్న స్కూళ్లను సందర్శించినప్పుడు అక్కడ రోడ్లు సరిగా లేకపోవడమనేది గమనించాము. అక్కడ సరిపడా ఉపాధ్యాయుల పోస్టుల మంజూరీ లేకపోవడమనేది చాలా బాధాకరం. దీనిలో బాగా పని చేసే వారికి అవార్డులు ఇవ్వడమనేది, పని చేయని వాళ్లకు శిక్ష వేయాలని కూడా ఉంది. అలాంటి సందర్భంలో ఈ చట్టాన్ని పురస్కరించుకొని ప్రత్యేకంగా కొన్ని సవరణలు తీసుకురావడం ద్వారా, గిరిజన ప్రాంతాలలో పని చేసే ఉపాధ్యాయులకు కనీసం రెండు ఇంక్రిమెంట్లు అవార్డుగా ఇచ్చే విధంగా సవరణ చేయాలని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. టీచర్లకు ఏదో లాభం చేయాలని చెప్పడం కాదు. అక్కడ పరిస్థితిని చూస్తే ఇవ్వాలనిపిస్తుంది. అక్కడ రోడ్లు సరిగా ఉండవు. టాయలెట్స్ ఉండవు. రూములు సరిగా ఉండవు. ఆ పాఠశాలలోకి వెళ్లాలంటే మెట్లు సరిగ్గా ఉండవు. చాలా ఇబ్బంది కరమైన పరిస్థితులలో అక్కడ టీచర్లు పనిచేస్తున్నారంటే వారిని నిజంగా అభినందించాల్సిన అవసరం ఉంది. వాళ్లకు రెండు నోషనల్ ఇంక్రిమెంట్లను ఈ చట్టం వచ్చిన తేదీ నుండైనా ఇస్తే బాగుంటుందని మీ ద్వారా ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకువస్తున్నాను.

అదే విధంగా, ప్రైమరీ స్కూలు చదువు అయిపోగానే, హైస్కూల్‌కు వెళ్లకుండా, హైస్కూల్ చదువు అయిపోగానే ఉన్నత చదువులకు వెళ్లకుండా చాలామంది విద్యార్థులు మధ్యలోనే మాని వేస్తున్నారు. ఒకటి నుండి ఐదవ తరగతి పూర్తి కాగానే మరల ఆరు నుండి 10 వ తరగతి వరకు చదవాలని, 10 వ తరగతి అయిపోగానే ఇంటర్మీడియట్‌కు పోవాలని, ఇంటర్మీడియట్ అయిపోగానే ఉన్నత చదువులకు వెళ్లాలని తెలియజేసేందుకు ప్రత్యేకంగా కొన్ని ఏజెన్సీలు పని చేస్తున్నప్పటికి అవి సరిపోవడం లేదు కాబట్టి ఇంకా కొన్ని ప్రత్యేక కేంద్రాలను ఏర్పాటు చేసి పై చదువుల గురించి వారికి తెలియజేయాల్సిన అవసరం ఉంది. ఇప్పుడు చాలా మంది మధ్యలోనే చదువును ఆపేస్తున్నారు. ప్రాధమిక పాఠశాలలో వంద మంది విద్యార్థులుంటే 10 వ తరగతికి వచ్చేటప్పటికి 30 మంది విద్యార్థులు మాత్రమే మిగులుతున్నారు. 70 మంది మధ్యలోనే మాని వేస్తున్నారు కాబట్టి ఈ విధంగా జరగకుండా తగిన చర్యలు తీసుకోవాలని తెలియజేస్తున్నాను.

అదే విధంగా, ఎస్సీ, ఎస్టీలను రాజకీయాలలోకి రావడానికి ప్రోత్సహించాలి. వాళ్లకు రిజర్వేషన్లు కల్పించారు కాని, భార్య అధికారంలో ఉంటే భర్త కాని, భర్త ప్రక్కన ఉన్నటువంటి ఉన్నత వర్గాల వారు కాని వారిని చేతిలో పెట్టుకొని అధికారాలను చలాయించడం మనం చాలా వరకు చూస్తున్నాం. ఆ

విధంగా కాకుండా జిల్లా పరిషత్తు అధ్యక్షునిగా కాని, మండల పరిషత్తు అధ్యక్షుడుగా కాని , జడ్పిటిసిగా కాని వీరు ఆ పదవిలో ఉన్నప్పుడు వారికున్న అధికారాలు ఏమిటి, ఏ విధంగా ఎక్సర్‌సైజ్ చేయాలనే దాని మీద రాజకీయంగా వారికి లీడ్ ఇస్తే ఎస్సీ, ఎస్టీలు ఇతర వర్గాల వారితో సమానంగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుంది.

ఉద్యోగాలలో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన ఉద్యోగాలు వీరికే వచ్చేటట్లు ప్లాన్ చేయాలి. ఉపాధ్యాయుల పోస్టులలో ఎస్సీ, ఎస్టీ మహిళలు అందుబాటులో లేకపోవడం వల్ల బ్లాక్ చేస్తున్నారు. రెండు, మూడు డిఎస్సీలు అయిపోగానే అవి జనరల్ అయిపోతాయి. అలా కాకుండా, ఎస్సీ, ఎస్టీలకు చెందిన మహిళలకే శిక్షణ ఇప్పించి తయారుచేస్తే, వాళ్ల ఉద్యోగాలు వాళ్లకే వచ్చి కచ్చితంగా వాళ్ల జీవితాలలో వెలుగు రావడానికి అవకాశం ఉంటుందనే విషయాన్ని మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

ఇంతకు ముందు మిత్రులు చెప్పినట్లుగా.. వాళ్ల కాలనీలే పట్టణాలకు, గ్రామాలకు దూరంగా నిర్మించడం వల్ల వేరు అనే ఒక భావన ఏర్పడుతుంది. అలా కాకుండా, అటాచ్‌మెంట్‌తో అందరూ కలిసి, మెలిసి ఉండేటట్లు నిర్మాణం చేస్తే ఉపయోగం ఉంటుంది. దూరంగా అది ఒక తండా లాగా, అది ఒక ఎస్సీ ఏరియా లాగా, ఒక ఎస్టీ ఏరియా లాగా ఉండే విధంగా కాకుండా ప్రణాళిక చేసేటప్పుడే అందరూ అక్కడ కలిసి మెలిసి ఉండేటట్లు ప్లాన్ చేస్తే ఆ భావన ఉండదని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. వాళ్లు నివసించే దగ్గర నీటి వసతి సరిగా ఉండదు. చాలా దూరం వెళ్లి మంచినీరు తెచ్చుకోవాలి. ఆరోగ్య కేంద్రాలుండవు. ఏమైనా ఇబ్బంది వచ్చినప్పుడు చాలా దూరంలో ఉన్న ఆరోగ్య కేంద్రాలకు వెళ్లి చెకప్ చేయించుకోవడం మేము అక్కడకు వెళ్లినప్పుడు ప్రత్యక్షంగా చూశాం. కాబట్టి వీటన్నింటికి సబ్-ప్లాన్ ద్వారా నిధులను కేటాయించి నీటి వసతి, ఆరోగ్య కేంద్రాలు ఎక్కడికక్కడ ఏర్పాటు చేస్తే వాళ్లలో కొంత అవేర్‌నెస్ వచ్చి మా కొరకు కాంగ్రెస్ ప్రభుత్వం చట్టం చేసిందని సంతోషపడి అన్ని వర్గాలతో ముందుకు వెళతారనే విషయాన్ని తెలియచేస్తున్నాను.

అదే విధంగా, ఎస్సీ, ఎస్టీలు నివసించే ప్రాంతాలలో చాలా విలువైన ఖనిజ సంపద ఉంది. దానిని బయటకు తీసి వాళ్ల కోసం ఖర్చు పెడితే వారి జీవితాలను బంగారు జీవితాలుగా తీర్చి దిద్దడానికి అవకాశం ఉంటుంది.

వసతి గృహాల పరిస్థితులను చక్కపరచడంలో భాగంగా స్కాలర్‌షిప్‌లు పెంచడం, డైట్ ఛార్జీలు కూడా పెంచడం విషయంలో ముఖ్యమంత్రి గారిని నిజంగా అభినందించవలసిన విషయం. హాస్టళ్లకు వెళ్లినప్పుడు ప్రభుత్వం మాకు ఇచ్చే డబ్బులు సరిపోవడం లేదని అంటున్నారు. ఏదేమైనా, డైట్ ఛార్జీలను ప్రభుత్వం పెంచినందున పిల్లలకు మంచి ఆహారం ఇవ్వడానికి అవకాశం ఉంటుందని మీ దృష్టికి తీసుకువస్తున్నాను. ఎస్సీ, ఎస్టీలకు కమీషనరేట్లు వేరు, వేరుగా ఏర్పాటు చేస్తే చాలా పగడ్బందీగా ప్లాన్ చేయడానికి , వారి అభివృద్ధికి ప్రణాళికలు తయారు చేయడానికి, వాళ్ల నిధులు వారికే ఖర్చు పెట్టడానకి,

వాళ్లు త్వరగా అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలుపుకుంటూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి. రాజేశ్వర రావు (నామినేటెడ్) ః అధ్యక్షా, మొట్టమొదటి సారిగా నాకు ఈ అవకాశం కలిగించిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ విషయంలో చట్టం తీసుకురావడానికి దేశంలోనే మొట్టమొదటి సారిగా నిర్ణయం తీసుకున్న ఈ రాష్ట్ర ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికి ముందుగా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆ రోజు స్వర్గీయ ఇందిరా గాంధీ గారు సబ్-ప్లాన్ విషయంలో ప్రతి రాష్ట్రం చేయవలసిన అవసరం ఉందని అనడంతో ప్రతి రాష్ట్రం సబ్-ప్లాన్ చేయాలనే ఆలోచన ఆరోజే వచ్చింది. ఆరోజులలోనే బ్యాంకులను జాతీయంలో చేయడం కాని, గరీబ్ హఠావో కాని, భూమి లేని వారికి భూములు ఇవ్వడంలో కాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారు నిర్ణయం తీసుకొని ఎంతోమంది ఎస్సీ, ఎస్టీల ఆర్థిక పరిస్థితిని మెరుగు పరచడానికి నిర్ణయం తీసుకున్నారు. దానిలో భాగంగానే ఈరోజు శ్రీమతి సోనియా గాంధీ గారు ప్రధానమంత్రి గారిని అడగడం, దానిని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు తెలియజేయడం, వెంటనే మన ముఖ్యమంత్రి గారు కూడా స్పందించి ఒక సబ్-కమిటీ వేసి, ఆ కమిటీకి అధ్యక్షునిగా శ్రీ దామోదర రాజనరసింహ గారిని, సభ్యులుగా శ్రీమతి గీతారెడ్డి గారిని, శ్రీ బాలరాజు గారిని, ఇంకా ఇతర మంత్రులను నియమించడం జరిగింది. ఇంత త్వరగా రిపోర్టు వస్తుందని మేము అనుకోలేదు. సబ్-కమిటీ మెంబర్లు ప్రతి జిల్లాను సందర్శించి అక్కడున్న ఇంటలెక్చ్యువల్స్‌తోనూ, అడ్వకేట్స్‌తోను, అక్కడున్న పేద ప్రజానీకాన్ని, స్థానిక జిల్లా అధికారులతోనూ కలిసి వారి సలహాలను, సూచనలను సేకరించి, ఎం.ఎల్.ఏలను, ఎం.పీలందరినీ ఇన్‌వాల్వ్ చేసి ఒక మంచి నివేదికను తయారు చేయడం చాలా సంతోషకరం. అందుకు కమిటీకి కూడా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. దేశంలోను, రాష్ట్రంలోను ఉన్న ఎస్సీ, ఎస్టీలు బాగుపడాలంటే ఈ చట్టాన్ని కచ్చితంగా అమలుపరచాలి. అందుకు కొన్ని రూల్సును మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎందుకంటే.. ప్రతి స్కీంలో ఎంతో కొంత డబ్బులు మిగిలిపోతున్నాయని, ప్రభుత్వం సరిగా చేయడం లేదని చెబుతున్నారు కాబట్టి ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాల విషయంలో సరిగా పని చేయని అధికారుల మీద కచ్చితంగా చర్యలు తీసుకోవాలి. ఎవరైతే బాగా పని చేస్తూ ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం పాటుపడతారో వారికి ప్రశంశా పత్రాలు ఇవ్వవలసిన అవసరం ఎంతైనా ఉందని మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నారు. సబ్ కమిటీలో ఉన్న వారు ఎంతో తెలివిగా ప్రతి అంశాన్ని చేర్చడం జరిగింది. విద్యా పరంగా కాని, భూమి విషయంలో కాని, న్యాయం విషయంలో కాని అన్ని విషయాలను మంచి అవగాహనతో పొందుపరచారు కాబట్టి దీనికి ఛైర్మన్‌గా ముఖ్యమంత్రి ఉంటూ, రాష్ట్ర స్థాయిలో మంత్రులు మోనిటరింగ్ చేయాలి. మూడు నెలలకు ఒకసారి కూర్చొని జిల్లా వారీగా రెవ్యూ చేయాలి.

1.30pm

జిల్లా పరిధిలో ఒక కమిటీని ఏర్పాటు చేయాలి. అందుకు ఇన్‌ఛార్జ్ మంత్రులు ఎవరైతే ఉంటారో వారిని ఛైర్మన్‌గా పెట్టి మానిటరింగ్ చేస్తే ఎస్సీ ఎస్టీలు లబ్ధి పొందుతారని తెలియచేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీ

కమీషనన్‌ను వేరువేరుగా ఏర్పాటు చేయవలసిన అవసరమున్నది. గతంలో ఉన్న పరిస్థితి వేరు. ప్రస్తుత పరిస్థితులలో ప్రజలలో అవగాహన పెరిగింది కాబట్టి కేసుల సంఖ్య పెరిగింది. కాబట్టి రెండు వేరు వేరు కమీషన్లు పెట్టి మానిటర్ చేస్తే బాగుంటుంది. ప్రస్తుతం పెరిగిన ధరల నేపథ్యంలో వసతి గృహాల ఛార్జీలను పెంచి విద్యార్థులను ఆదుకున్నందుకు ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. అంతేకాకుండా, హౌసింగ్ స్కీముల విషయంలో వివిధ పథకాల ద్వారా రోడ్లు, వాటర్ ట్యాంకులను నిర్మించడం జరుగుతోంది. విద్యుత్తు, రోడ్లు తదితర మౌలిక సదుపాయాలను పొందుపరచినప్పుడే ఆయా కాలనీలకు గుర్తింపు వస్తుంది కాబట్టి ఈ విషయాన్ని కూడా కమిటీలో పొందుపరచాలని నేను తమద్వారా కోరుతున్నాను. ఎంతోమంది చదువుకున్న ఎస్సీ,ఎస్టీ పారిశ్రామికవేత్తల కొరకు రూ.5కోట్లవరకూ లోన్ ఇవ్వాలని ఈ రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నది. దానికి సెక్యూరిటీ లేకుండా వారికి లోన్లు మంజూరు చేసినట్లయితే ఎక్కువ మంది ఎస్సీ, ఎస్టీలు లబ్ధి పొందుతారని మనవి చేస్తున్నాను. అంతేకాకుండా అధ్యక్షా, ప్రభుత్వంలో జరుగుతున్న వాటర్‌వర్క్స్, ఇరిగేషన్ వర్క్సులో 15 శాతం, 7 శాతం ఏదైతే ఉందో ఆ ప్రకారమే పనులను కల్పించవలసిందిగా మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఎస్టీలకు భూముల పట్టాలు ఇవ్వడం జరిగింది. పట్టాలు ఉన్నాయి గానీ, అటవీ శాఖ వారు అనేక ఇబ్బందులు పెడుతున్నారు. పట్టా సర్టిఫికేట్ ఉంది, స్థలం ఇచ్చారు కాబట్టి అక్కడి ప్రజలను ఇబ్బంది పెట్టకుండా గిరిజనులుపై కేసులు నమోదు చేయకుండా తగిన చర్యలు తీసుకోవాలి. ఇంతకు ముందు గౌరవ సభ్యులు మోహన్ రెడ్డిగారు చెప్పినట్లు ఈ రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ ఉద్యోగులకు వివిధ తండాలలో పోస్టింగ్స్ ఇస్తున్నారు. లేదా ఎమ్ఆర్‌వో, ఎమ్‌డివో లాంటి పోస్టులైతే బోర్డర్‌లలో రోడ్డు సౌకర్యం, త్రాగునీటి సౌకర్యం లేని ప్రాంతాలకు పోస్టింగ్స్ ఇస్తున్నారు. కాబట్టి, గ్రామీణ ప్రాంతంలో పనిచేసే ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు ప్రత్యేకంగా రెండు ఇంక్రిమెంట్స్ ఇవ్వవలసిన అవసరం ఉన్నది. కాస్ట్ సర్టిఫికేట్లకు సంబంధించి ఎమ్ఆర్‌వోలు తదితర అధికారులు నోటరీ చేయించుకురమ్మని ఇతరత్రా పత్రాలు కావాలని పలు రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారు. ప్రస్తుతం నోటరీ చేయించాలంటే రెండు,మూడువందల రూపాయలు ఖర్చవుతున్నాయి. వాళ్లు ఎక్కడనుండి తెస్తారు. కాబట్టి కులధృవీకరణ పత్రాలకు నోటరీ లేకుండా చేయాలని కోరుతున్నాను. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎన్నో స్కీముల ద్వారా డ్రైవింగ్, వెల్డింగ్, ఆటోమొబైల్ రిపేర్స్ తదితర రంగాలలో శిక్షణలు ఇచ్చేవారు. కాబట్టి ఎస్సీ కార్పొరేషన్‌ను బలోపేతం చేయాలని కోరుతున్నాను. ముఖ్యమైన విషయమేమంటే ఐఏఎస్, ఐపిఎస్ వంటి ఉన్నత ఉద్యోగాల శిక్షణ కోసం ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్‌లో ఒక స్టడీ సర్కిల్‌ను ఏర్పాటు చేసి విద్యార్థులకు తర్ఫీదునిచ్చి వారిని ప్రోత్సహించాలని కోరుతున్నాను. ఐఏఎస్, ఐపిఎస్, ఎమ్ఎల్‌ఏలు, ఎమ్ఎల్‌సీలు, ఎమ్‌పిలు రిజర్వేషన్ పొందకుండా అట్టడుగున ఉన్నవారికోసం అవకాశం కలిగించాలని కోరుతున్నాను. మన ముఖ్యమంత్రిగారు ఎంతో ఉదార స్వభావంతో ఈ చట్టాన్ని తీసుకురావడంపై వారికి మా కృతజ్ఞతలు తెలియచేస్తున్నాము. నిధులు ఎక్కడా దుర్వినియోగం కాకుండా సమగ్రంగా చట్టంలో పొందుపరచాలని కోరుతూ నాకు ఇచ్చిన అవకాశానికి ధన్యవాదాలు తెలియచేస్తున్నాను.

SRI JUPUDI PRABHAKARA RAO (Nominated) : Sir, thank you very much for giving me this opportunity to speak a few words on L.A. Bill No.15 of 2012 as passed by

the Andhra Pradesh Legislative Assembly. అధ్యక్షా, మూలాలను బయటకు తీసి చరిత్రను అందించగలిగితే అదే నిజమైనటువంటి శాసనం అవుతుంది. అలాంటి శాసనం ఈ రోజు మీ ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో చారిత్రాత్మక ఘట్టానికి నాంది పలుకుతున్న సందర్భంగా ముందుగా మన రాజ్యాంగం ఏమి చెప్పింది అనేటటువంటిది, గతంలో ఉన్న సంఘటనలు ఎలా ఉన్నాయనే వివరాలను మీ ముందు ఉంచగలుగుతాను. The Constitution of India written by Sri P.M. Bakshi "The preamble and the basic structure of the Constitution, Article 14 & 16(4) of the Constitution intends to remove the Social and Economical Inequalities, make equal opportunities available in reality, the right to social and economic justice envisaged in the preamble and elongated in the fundamental rights and directive principles of the Constitution. The particular Articles like 14, 15, 16, 21, 38, 39 and 46 are to make the equality, the life of the poor, the disadvantage and disabled citizens of the society and many." This is the crux of the pillar.

మ. 1.40

With your permission, I am going to quote, the Scheduled Caste Sub-Plan Guidelines for the implementation by the Planning Commission, New Delhi. These are the guidelines for which the Planning Commission, Advisory Body of the Central Government, formulated.

No.3, A book on Planning Commission's guidelines published by the Social Welfare Department, Government of Andhra Pradesh. ఈ దేశంలో అంతరాలను తొలగించడం కోసం 12.3.1980 వ తేదీన అప్పటి ప్రధానమంత్రి స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారు కేంద్ర మంత్రులకు లెటర్ వ్రాయడం జరిగింది. I am trying to bring to your notice the sequences which had taken place in the history of all the 65 years. ఆ తరువాత, ఇదే అంశంపై అప్పటి రాష్ట్రపతి, శ్రీ కె.ఆర్.నారాయణన్‌గారు 25.3.1985 వ తేదీన కేంద్రమంత్రులకు ఒక లెటర్‌ను వ్రాయడం జరిగింది. On 12.1.1990, the then Prime Minister Sri V.P.Singh has addressed all the Central Ministers in the Parliament. And then thereafter, very recently, Madam Sonia Gandhi wrote a letter to the Prime Minister of India on 20.12.2011. In the Preamble of the Constitution, it is envisaged that 'bridge the gap of SC, STs when compared with the rest of the society'. This is the crux of the Planning Commission Guidelines. 1980 వ సంవత్సరంలో శ్రీమతి ఇందిరాగాంధీగారు ఇచ్చిన సూచనలను భారతదేశంలోని రాష్ట్రప్రభుత్వాలన్నీ కూడా పాటించాలని కేంద్రప్రభుత్వం చెప్పిన నేపథ్యంలో కొన్నిచోట్ల పాటించి, మరికొన్ని చోట్ల పాటించకుండా వదలివేసినటువంటి అంశాలలో పుట్టినటువంటివే, సమాజం నుంచి ఉద్భవించినటువంటివే అనేకమైనటువంటి ఈ ఉద్యమాలు. ఈ కాగితాలన్నీ మీవద్దకు పంపిస్తున్నాను, మీరు దయచేసి చూడండి అధ్యక్షా.

గత పదిహేను సంవత్సరాలలో ఆంధ్రప్రదేశ్‌లో వచ్చిన ఉద్యమాలన్నింటి నేపథ్యంలో ఈ అంశంపై అనేక సార్లు సభలో చర్చ జరగాలని కోరడం జరిగింది. నేను శాసనపరిషత్తు సభ్యుడిగా వచ్చిన తరువాత, బాధ్యతాయుతంగా ఉండాలనే ఉద్దేశ్యంతో ఈ ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ నిధులు చట్టం

కాకపోవచ్చేమో గానీ, మేండేటరీ కాకపోవచ్చేమో గానీ ఈ దేశంలో ఉన్న బడ్జెటు మాట్లాడుతున్నది, ఈ దేశంలో ఉన్న ప్రధానమంత్రులు మాట్లాడుతున్నారు, కొత్తగా వచ్చిన మన రాష్ట్రపతిగారు మాట్లాడుతున్నారు. దానికి ఒక స్కేలింగ్ ఉండవలసిన అవసరం ఉంది. It cannot escape just like that.

అధ్యక్షా, ఈ సబ్‌ప్లాన్‌ని ప్రోత్సహించిన ఈ సభలోని సభ్యులందరికీ నేను ధన్యవాదాలు చెప్పకపోతే నేను చరిత్రను వక్రీకరించినవాడినవుతాను. నేను ఈ అంశంపై తేది. 21.2.2012 న మీకు ఒక రిక్వెస్టింగ్ లెటర్‌ను వ్రాసిన విషయం అందరికీ తెలుసు. "ఎస్.సి., ఎస్.టి.ల అభివృద్ధి కోసం కేంద్ర ప్రణాళికా సంఘం ఆదేశాలమేరకు అమలుపరచవలసిన ఎస్.సి., ఎస్.టి. ఉపప్రణాళిక నిధులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం గతంలో శ్రీ వై.యస్. రాజశేఖరరెడ్డిగారు అధికారంలో ఉన్నపుడు నియమించిన నోడల్ ఏజెన్సీకి చట్టబద్ధత కల్పించి, అన్ని ప్రభుత్వ శాఖల నుంచి ఎస్.సి.లకు 16.2 శాతం, ఎస్.టి.లకు 6.6 శాతం మొత్తం కలిపి 28.8 శాతం నిధులను ఆ వర్గాలకే ఖర్చు చేసే విధంగా చర్యలను తీసుకోవలసిన అవసరం ఉంది. కాబట్టి ఆ అంశాన్ని చర్చకు పెట్టమని" మీ ద్వారా నేను ఆరోజు అడగడం జరిగింది. ఆరోజు నేను అడిగిన వెంటనే నేను యిచ్చిన రిప్రజెంటేషన్‌పై సంతకం చేసిన వారిలో తమరు, ఎస్.సి.లు కాని సభ్యులు, ఎస్.టి. సభ్యులు మరియు ఇతర అన్ని వర్గాలకు చెందిన సభ్యులు ఉన్నారు. వారికందరికీ నేను పేరుపేరునా హృదయపూర్వకంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. సర్వశ్రీ గుండుమల తిప్పే స్వామి, జల్లి విల్సన్, బోడకుంటి వెంకటేశ్వర్లు, గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ల, ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి, చేరుపల్లి సీతారాములు, బి. మోహన్‌రెడ్డి, కె.వి.వి.సత్యనారాయణ రాజు, కాటేపల్లి జనార్ధన్ రెడ్డి, ఎం.ఎస్. ప్రభాకర్ రావు, శ్రీమతి అంగూరి లక్ష్మీ శివకుమారి, మేక శేషుబాబు, కపిలవాయి దిలీప్ కుమార్, సయ్యద్ అల్తాఫ్ హైదర్ రజ్వీ, లక్ష్మి దుర్గేష్ ప్రసాద్ కందుల, టి.జి.వి.కృష్ణారెడ్డి, కనుకుల జనార్ధన్ రెడ్డి, కె.ఆర్.ఆమోస్, కె.ఎస్. లక్ష్మణ రావు, పీర్ షబ్బీర్ అహ్మద్, నాగపురి రాజలింగం, డా. దేశాయ్ తిప్పారెడ్డి, ఎస్.వి. చంద్రమోహన్ రెడ్డి, పి.రామారావు, ఎల్లారెడ్డిగారి శివరామి రెడ్డి, డా. కె.నాగేశ్వర్, డా. ఎం. గేయానంద్, బచల పుల్లయ్యతో కలిపి మొత్తం 50 మంది సభ్యులు ఉన్నారు. I would like to appreciate all you people who have cooperated in fact. Let me read out the events which had taken place. It is not just like that. First of all, the credit should go to this House.

(సభలో కరతాళ ధ్వనులు)

అధ్యక్షా, దాని తరువాత నేను ఒక లెటర్ ఏమి వ్రాశానంటే, ఈ ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌పై గత పదిహేను సంవత్సరాలనుంచి మనమంతా సభ లోపల, బయట మాట్లాడుతూనే ఉన్నాము. అసలు దళిత వర్గాల నుంచి వచ్చినటువంటి శాసనసభ్యులు, శాసనపరిషత్తు సభ్యులు, పార్లమెంటు సభ్యులు గానీ చట్టసభలలో ఎందుకు మాట్లాడలేకపోతున్నారు? "That was the duty assigned to you in the House where the policies are taking place. Why you have neglected at those places?" "మన జాతి జనుల గుండె గొంతుక అవుదాము, మనమంతా ఐక్యంగా పోరాడుదామని నా లెటర్‌లో వ్రాస్తూ, ఎస్.సి., ఎస్.టి. ప్రజాప్రతినిధులకు జూపూడి అనే టైటిల్‌తో ఒక లెటర్‌ను నేను వ్రాశాను. నాడు

డా. బాబాసాహెబ్ అంబేద్కర్ పెట్టిన భిక్ష కారణంగా, నేడు అసెంబ్లీలో 48 మంది ఎస్.సి. శాసనసభ్యులు, 19 మంది ఎస్.టి.శాసనసభ్యులు, 8 మంది ఎస్.సి. మరియు ఒక ఎస్.టి. శాసనపరిషత్తు సభ్యులు ఈ సభలో ఉన్నారు. అంతేగాక, పార్లమెంటులో 8 మంది లోక్‌సభ సభ్యులు, ఇరువురు రాజ్యసభ సభ్యులు కలిపి మొత్తం పదిమంది ఉన్నారు. వీరందరితో కలిపి చట్టపరంగా చట్టసభలలోకి వచ్చిన మొత్తం 87 మంది సభ్యులం, మన జాతి ప్రజల తరపున మాట్లాడడానికి వచ్చినటువంటివాళ్లం. మనం మాట్లాడకపోతే మిగిలినవారు ఏ విధంగా మాట్లాడతారు? వారు మాట్లాడకపోతే వాళ్లను తిట్టే అధికారం మనకు ఏ రకంగా ఉంటుంది ? మన గళం ఎందుకు విప్పకూడదనే ఉద్దేశ్యంతో నేను గతంలో ఈ లెటర్ వ్రాశాను. దయచేసి తమరు ఈ ఉత్తరాన్ని కూడా చూడవలసిందిగా నేను కోరుతున్నాను.

మ.1.50

క్రిందటి సారి దళిత సమస్యలపై నేను ఇచ్చినటువంటి విజ్ఞాపన పత్రంపై మార్చి 26, 27 తేదీలలో జరిగిన బి.ఏ.సి. సమావేశంలో స్పందించి, ఆంధ్రప్రదేశ్ చరిత్రలో దళిత సమస్యలపై చర్చించిన ఘనత ఈ సభకు మాత్రమే దక్కింది. ఆనాడు ముఖ్యమంత్రి గారు కూడా ఇక్కడ ఉన్నారు. He was there. దాని తరువాత 26, 27 తేదిన మనము చర్చిస్తే, ముఖ్యమంత్రి గారు శాసన సభకు వెళ్లి వెంటనే 'I am constituting a Group of Ministers Committee on this subject' అని ప్రకటించారు. తరువాతి రోజు ముఖ్యమంత్రి గారు అదే ప్రకటన (అనౌన్స్‌మెంట్)ని శాసన పరిషత్తులో చర్చ జరిగింది కాబట్టి ఇక్కడ కూడా ప్రకటిస్తున్నానని చెప్పి Group of Ministersతో ఒక కమిటీని వేయడం జరిగింది. ఈ Group of Ministers కమిటీ 13-4-2012 నుండి ఆగష్టు 2012 వరకు నాలుగు మాసాలు పని చేయడం జరిగింది. దీనికి అధ్యక్షత వహించినటువంటి గౌరవ ఉప ముఖ్యమంత్రి గారైన శ్రీ దామోదర రాజనర్సింహ గారు మరియు కమిటీ సభ్యులైన 9 మంది గౌరవ మంత్రి వర్యులందరూ నాలుగు మాసాలు 11 జిల్లాలు తిరిగి అనేకమైనటువంటి వర్గాలను కలిసి సమర్పించినటువంటి ఈ రిపోర్టును గురించి, ఈరోజు మనము శాసనసభ నుండి వచ్చిన బిల్లును గురించి మాట్లాడుతున్నాం. This is the draft submitted to the Cabinet. ఈ డ్రాఫ్టు తరువాత దాని నుంచి వచ్చిందే ఈ బిల్లు. మనము చర్చిస్తున్నటువంటి ఈ సమావేశం భారతదేశ పార్లమెంటరీ వ్యవస్థలో, సాంప్రదాయంలో particularly in Andhra Pradesh ప్రత్యేకమైన సమావేశాలు ఎస్సీ/ఎస్టీల కోసం నిర్వహించి, ఎస్సీ/ఎస్టీల సమస్యల మీద వాళ్ల కోసం ఈ సబ్ ప్లాన్ అనే చట్టాన్ని తీసుకువచ్చినందుకు I appreciate the present Chief Minister from my bottom of the Heart and I think this is the Bill which is going to help these people. ఈ బిల్లుపై శాసన సభలో మూడు రోజులు, ఇక్కడ ఒక రోజు అయినప్పటికి కూడా చర్చిస్తున్నటువంటి క్రమంలో, ఈ బిల్లులో ఉన్నటువంటి లోపాలు లేదా ఈ బిల్లులో ఉన్నటువంటి positive pointsని కొంచెం సమయంవెచ్చించైనాసరే చాలా జాగ్రత్తగా చర్చించాలి. ఈ బిల్లును తీసుకువచ్చినటువంటి విధానం కానీ, నేను ఇంతకుముందు పేర్కొన్న Guidelines of the Planning Commission and Preamble and Basic Structure of the Constitution మొదలైనవాటిని ఉల్లంఘించకుండా, ఎక్కడైనా చట్టం నిలబడే విధంగా, చట్టం

చేయడమంటే మామూలు విషయం కాదు. మనకు కోర్టులు చెబుతున్నాయి. 85 per cent of the GOs which you pass are struck down by the courts because they were contradicting with the Basic Structure of the Constitution. అందుకనే నేను ఇక్కడ Basic Structure ను కోట్ చేయడం జరిగింది. ఈ Basic Structure కు వ్యతిరేకంగా మనమేదైనా చట్టం చేస్తే రేపు ఏమైనా జరిగితే ఇబ్బంది పడేది పేద వర్గాలే. కాబట్టి ఇక్కడ కొన్ని జాగ్రత్తలు తీసుకోవలసిన అవసరం ఉంది. కొన్ని అంశాలను మనం చర్చించాల్సిన అవసరం ఉంది. ఆ క్రమంలో ఈ నోడల్ ఏజెన్సీ అనేది డా. వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు తీసుకున్న అంశాన్ని ప్రస్తుత ముఖ్యమంత్రి గారు తీసుకొని వస్తున్న నేపథ్యంగా చూడమని కోరుతున్నాను. ముఖ్యమంత్రి గారు ధైర్య సాహసాలతోటి come what may అన్నట్టుగా ప్రత్యేకమైన సదస్సులు పెట్టి రాష్ట్రంలో మూడు రోజులు చర్చించి తీసుకున్నటువంటి ఈ చట్టం ఏదైతే ఉందో దానిని శాసన సభలో నెగ్గించి పంపించారు కాని పెద్దల సభలో కూడా లోపాల్ని మనం చూడకపోతే we may not deserve to be called as elders. మనం ఇక్కడ బాడీ, కండలు కాదు బుర్ర ఉపయోగించాలి. బుర్ర ఉపయోగించి దీని లోపాలను చూడడం కోసమే ఒక ప్రయత్నం చేయాలని మీ అనుమతి తీసుకున్నాను. ఒక దళితుడిగా, ఒక అంబేద్కర్ వాదిగ, వసతి గృహాలలో చదువుకొని వచ్చిన ఒక వ్యక్తిగా, రాబోయే తరాలకి ఉద్యమానికి నాయకత్వం వహిస్తున్నటువంటి బాధ్యతాయుతమైన పౌరుడిగా పది అంశాలు మాత్రమే మీ దృష్టికి తీసుకురావడం జరుగుతోంది. నిన్న కూడా నా అమెండ్‌మెంట్స్ ఇవ్వడం జరిగింది. I am not going to read out everything. ఇక్కడ ఉన్నటువంటి 1, 2, 3 అంశాలు చర్చించకపోతే, దీనిని తరువాత ఏమి చేస్తారనేది ప్రక్కకు పెట్టండి గాని ఇబ్బందులను అధిగమించడం కోసమే Elder Body ఉంటుంది. ప్రధానంగా ఈ బిల్లులో ఉన్నటువంటిది Clause I, Section 4, 65 సంవత్సరాలుగా అంతరాలు తొలగించడంలో పాలక వర్గాలుగా వచ్చినటువంటి రాజకీయ పార్టీలు గాని, పేదల పక్షాన మాట్లాడినటువంటి ప్రతిపక్షంలో ఉన్న రాజకీయ పార్టీలు గాని విఫలమైన సందర్భాన్ని ఒకసారి గుర్తు చేసుకుంటూ పది సంవత్సరాలలో అంతరాన్ని ఎలా తొలగిస్తామో అక్కడ దానిని delete చేసి 'as long as reservations are available' అన్న పదాన్ని చేర్చమని కోరుతున్నాను. అది మనం చేర్చకపోతే ఈ పది సంవత్సరాలలో ప్రాక్టికల్‌గా ఏమి జరిగిందో మనం చూడవలసిన అవసరం ఉంది. రెండవది, which is very dangerous to this Bill is Clause 11(d). ఇది సర్వాధికారాల్ని ఇస్తున్నట్టుగా కనపడుతోంది. దీనిని అలా ఇవ్వడానికి ఏ మాత్రం అవకాశం లేదు. ఈ చట్టం చేయకముందు ఏవిధంగా ఉన్నామో, చట్టం చేసిన తరువాత చట్టపరంగా దోచుకోవడం కోసం, చట్ట పరంగా మళ్లించడం కోసం చేస్తున్న క్రమం కనపడుతోంది. దయచేసి దానిని తీసేయమని నేను కోరుతున్నాను. Clause 11(d) says, "in respect of non-divisible infrastructure works a portion of the scheme cost as may be determined by the Government shall be deemed to have been attributed for Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan respectively." ఈ అధికరణం మీకు ఇష్టం వచ్చిన విధంగా అవుటౌంట్ రింగు రోడ్లకో, లేక ఫ్లై ఓవర్లకో, లేకపోతే which is not connected to the SCs and STs కు ఉపయోగించుకునే విధంగావుంది. It should not be here. దయచేసి ఇది మార్చమని కోరుతున్నాను. చట్టం చేసినప్పుడు మీ శాసన సభలో గాని శాసన మండలిలో గాని ఆ చట్టం మీద

ఎవరూ మాట్లాడలేదనే ప్రమాదముంది. In Clause 16(2), it is provided that "The State council shall meet at least twice in a year." సంవత్సరానికి రెండుసార్లు అనివుంది. అది సరి కాదు. డా.వై.ఎస్. రాజశేఖర రెడ్డి గారు ఉన్నప్పుడు These Apex Bodies or Nodal Agencies should sit for every months and discuss అని చెప్పడం జరిగింది. దయచేసి దానిని కొనసాగించమని కోరుతున్నాను. ఇక హెడ్డింగ్ విషయానికి వస్తే, మనం ఏం చెబుతున్నామంటే, "Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilisation of Financial Resources) Bill, 2012". ఇది Financial resources కాదు. ఇది బడ్జెట్ నుండి తీసుకున్నటువంటి planned budget అధ్యక్షా. దయచేసి ఇక్కడ planned budget అని పెట్టాల్సిన అవసరం కూడా దీనిలో కనపడుతోంది. Similarly, the Nodal Agency should have been given the equal power when compared with the Finance Department. నోడల్ ఏజెన్సీకి ఫైనాన్స్ శాఖకు ఉండే అధికారాలు ఇవ్వకుండా, దీనిని మరొక ఒక అడ్వయిజరీ బాడీగా పెట్టేసి, ఎవరో చెప్పినట్టు చేయమంటే ఉపయోగం లేదు. ప్లానింగ్ కమీషన్ గైడ్ లైన్స్ ఏమి చెబుతున్నాయంటే చాలా విషయాలలో ఈ శాఖలకు మనీ మీద పవర్ లేకపోతే ఇదంతా కూడా వృధా అవుతుంది. మనీ మీద పవర్ ఇవ్వడం కోసం ఈ బిల్లులో పొందుపరిచినటువంటి నోడల్ ఏజెన్సీని ఆ మనీ మీద పవర్ ఇవ్వడం కోసం వాడమని మీ ద్వారా చెబుతున్నాను. Last but not the least, this Bill should speak about 'non lapsable' and 'non divertible' nature of the funds allocated. ఒకవేళ అది మనం మాట్లాడకపోతే, ఇం దాక మీకు చూపించినటువంటి ప్లానింగ్ కమీషన్ గైడ్ లైన్స్‌కి మనం contradict గా, Basic Structure of the Constitution కి contradiction గా తయారు చేసిన వాళ్లం అవుతాం. అప్రాప్రియేషన్ చే సే అధికారం మనకు లేదు.

మ.2.00

అధ్యక్షా, ఈ బిల్ ల్యాప్స్ అయినా, డైవర్ట్ అయినా అడిగే అధికారం కోల్పోతున్నాము. కనుక ఇది ల్యాప్స్ అయ్యి క్లోజ్ కాకుండా ఉండాలనే ఉద్దేశ్యంతో మనం చట్టం తీసుకువస్తున్నాము. ఈ చట్టంలో ఆ పదాన్ని పెట్టకుండా కన్‌వెన్షనల్‌గా ఎలా తీసుకుంటాము? కాబట్టి కన్‌వెన్షనల్ కాదు. చట్టంలో You need to specify, when somebody can go to the Court or whatever it may be, there should not be any lacunae. We have very right and authority to speak and to recommend in the matter.

ఇందాకటినుంచి సోషల్ ఆడిట్ కోసం అంబుడ్స్‌మెన్ వ్యవస్థను అడుగుతున్నాను. If Ombudsman is not OK for you, why don't you suggest Social Auditor? మనం సోషల్ ఆడిట్ పెట్టుకుందాము. రు.16000 కోట్ల రూపాయలు దళితులకు ఇస్తున్నాము. దీనిని సోషల్ ఆడిట్‌లో చేర్చమని కోరుతున్నాను.

Delete the words in the pre-amble *"accelerated development of Scheduled Castes and Scheduled Tribes with emphasis on achieving equality in the next ten years focusing on economic, educational and human development along with ensuring the security and social dignity and promoting equity among Scheduled Castes and*

*Scheduled Tribes….”* ఇది కాదు అధ్యక్షా, పంచవర్ష ప్రణాళిక మార్యదర్శకాలు ఏమి చెప్తున్నాయంటే, Bridge a gap when you condemn with rest of the Society. Why don't you use the direct roadways, who is objecting you for that? Why don't you come openly? మన సమాజాన్ని వదిలేసి వారు ఊరికి దూరంగా గుడిసెలు వేసుకోవడం ఇప్పటికీ ఉంది. కనుక పరోక్షంగా ఎక్కడో దీనిని చెప్పామని కాకుండా, ఊరికి, సమాజానికి దూరంగా ఉన్న దళితవర్గాల సమాజ సంక్షేమం కోసం చేస్తున్నామని మీరు ఈ బిల్లులో పెడితే బాగుంటుంది. దయచేసి ఇవన్నీ తీసుకువస్తే ఏ చరిత్రపుటల్ని తిరగరాయడం కోసం ఈ మూడు రోజుల సమావేశాల్ని పెట్టుకొని ధైర్య సాహసాలతో ముఖ్యమంత్రిగారుఈ బిల్లును తీసుకువచ్చారో, appreciating the Hon'ble Chief Minister Sri N. Kiran Kumar Reddy, the Bill can be passed along with the amendments suggested.

శ్రీ నారదాసు లక్ష్మణరావు (మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్) : అధ్యక్షా, ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళిక మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు నా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, ఎస్.సి, ఎస్.టిల అభివృద్ధి, వారి యొక్క సంక్షేమం గురించి చట్ట సభలలో మాట్లాడే అవకాశం వచ్చినందుకు నా అదృష్టంగా భావిస్తున్నాను. ఆ వర్గాల గురించి మాట్లాడడం నేను అదృ ష్టంగా ఎందుకు భావిస్తున్నానంటే, గతంలో 1973 నుండి 1983వ సంవత్సరం వరకు పది సంవత్సరాలపాటు పీపుల్స్‌వార్ నక్సలైట్ పార్టీలో నేను పనిచేస్తున్న సందర్భంలో కరీంనగర్ జిల్లాలో 21 గ్రామాలను పర్యటించడం జరిగింది.

ఈ సభ్య సమాజానికి, ఈ నాగరిక ప్రపంచానికి దూరంగా విసిరిపారేసినటువంటి ఈ దళితవాడలకు, దళిత సోదరుల వద్దకు వెళ్ళి మేము వారి పరిస్థితిని చూడడం జరిగింది. దుర్భరమైన జీవితం, దీనమైన చూపులు, మురుగు కాలువలు, వానపడితే మోకాలులోతు బురద, అక్కడే మల మూత్రాలు, తడిసిపోయిన వస్త్రాలు, కారుతున్న గుడిసెలు, తెగిపోతున్నటువంటి నులక మంచాలు ఉన్న పరిస్థితి చూశాను. అసలు వీళ్ళు మనుష్యులేనా? దేవుడు వీళ్ళని ఈ రకంగా ఎందుకు పుట్టించాడు? వీళ్ళ బ్రతుకులు మార్చకపోతే, అసలు మానవ జన్మకే, మానవీయతకే అర్థం లేదనే భావన కలిగింది. ఆ సందర్భంలో దళితులను ఐక్యపరిచి పోరాటాలు చేయించడానికి, వారి యొక్క సమస్యలు పరిష్కరించడానికి, వారిని ఉత్తేజపరచడానికి ఆ రోజులలో నేను పాడిన పాట ఇప్పుడు గుర్తుకు వస్తుంది. ఒక్కనిమిషం నాకు అనుమతిస్తే ఆ పాట పాడి వినిపిస్తాను. అది గద్దర్ గారు రాసిన పాట.

‘‘ యాలరో ఈ మాదిగ బతుకు, ఎంత మొత్తుకున్న దొరకదురా మెతుకు
యాలరో ఈ మాదిగ బతుకు, ఎంత మొత్తుకున్న దొరకదురా మెతుకు

మాలన్న, మాదిగన్న, నేరడన్న, మేదరన్న, పోచన్న, మేకరన్న, లంబడన్న, చెంచన్న,
కులం, కులం కులమంటూ కుమిలిపోయే కూలన్నా

గొంతు విప్పి పాడుతున్నా, మనసు విప్పి వినవన్నా

యాలరో ఈ మాదిగ బతుకు, ఎంత మొత్తుకున్న దొరకదురా మెతుకు

బంగారు భూములున్న భరతగడ్డరా మనది
దిండల్లే ప్రవహించే పుణ్యభూమిరా మనది

గంగ, యమున, బ్రహ్మపుత్ర, కృష్ణ, పెన్న, కావేరీ
ఎన్నెన్నో జీవనదులు ప్రవహించే జీవగడ్డ.
మాల మాదిగన్నలకే రాజ్యమేల పుట్టదురా

యాలరో ఈ మాదిగ బతుకు, ఎంత మొత్తుకున్న దొరకదురా మెతుకు

(అధికార, ప్రతిపక్ష సభ్యుల చప్పట్లు)

అని ఈ విధంగా వారిని ఉద్దేశించి చైతన్యపరిచేటటువంటి పాట నాకు ఇప్పుడు గుర్తుకు వచ్చింది. అందుకే ఆనాడు గ్రామాలలో తిరుగుతూ వారిని తీర్చిదిద్దడానికి ............

శ్రీ డి.శ్రీధర్ బాబు : చాలా బాగా పాడారు. టీనేజిలో ఉన్నపుడు ఈ పాట ఎప్పుడూ చూడలేదు, వినలేదు. ఇంత మంచి గొంతు ఉండి, ఇంత మంచి అర్థం వచ్చే పాటని నేను చూడకపోవడం చాలా దురదృష్టకరం.

శ్రీ నారదాసు లక్ష్మణరావు : మా జిల్లా మంత్రిగారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. అందుకే ఈ రోజు గ్రామాలలో వారి పరిస్థితులు మార్చాలి. మార్చకపోతే మన బ్రతుకుకు అర్థమే లేదు. ఎందుకంటే దళితులు కూడా ఈ సమాజ ఆర్థిక వ్యవస్థ నిర్మాణంలో భాగస్తులు. ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి వారు పాత్రధారులు. ఈ సమాజం అసహ్యించుకునేలాగా ఆ రోజు చేస్తున్నటువంటి వర్గం వీరిని ఇతర సమాజంలోని వర్గాలకు అనుగుణంగా అభివృద్ధిచేయకపోతే మానవ జన్మకు అర్థం లేదనే భావన ఆ రోజు కలిగింది.
మ.2.10

మరొక అంశం ఏమిటంటే, వేదాలలో పేర్కొన్న ప్రకారం మనది చాతుర్వర్ణ వ్యవస్థ. అంటే, బ్రాహ్మణులు, క్షత్రియులు, వైశ్యులు, శూద్రులు ఈ వ్యవస్థలో ఉంటారు. బ్రహ్మముఖం నుండి పుట్టిన వారు బ్రాహ్మణులు. బ్రహ్మ బాహువుల నుండి పుట్టిన వారు క్షత్రియులు. బ్రహ్మ యొక్క నాభిలో నుండి

పుట్టినారు వైశ్యులు. బ్రహ్మ పాదాల నుండి పుట్టినవారు శూద్రులు. మనమంతా శూద్రులం. కానీ, ఈ పంచములను సృష్టించినవారు ఎవరు? అంతేగాకుండా, హరిజనులని చెప్పి ఎస్.సి., ఎస్.టి.లను శూద్రుల నుండి వేరు చేసి, పంచములని సృష్టించిన ఆ దోషి ఎవరు? వీరికి అప్పచెప్పిన పనులన్నీ కూడా అలాంటి సమాజం అసహ్యించుకునే పనులే వీరు నిర్వర్తించే విధంగా కట్టుబాట్లు రూపొందించి ఆ నాటి నుంచీ ఈ నాటివరకూ కూడా అణచివేతలకు గురిచేస్తూనే ఉన్నారు. అంతేగాకుండా, మానవ సమాజ పరిణామ క్రమంలో స్వంత ఆస్తుల వ్యవస్థ ఏర్పడిన నాటి నుండీ కూడా ఇప్పటివరకూ ఆస్తులకు, ఐశ్వర్యాలకూ, సంపదలకూ, అధికారానికి, సుఖభోగాలకు దూరంగా ఉంచబడిన వర్గం ఈ దళితులు, ఎస్.సి., ఎస్.టి.లు., వెనుకబడిన వర్గాలే. సమాజపు అట్టడుగు పొరలలో ఉన్నటువంటి దళితులను అభివృద్ధి పరచకుండా ఈ సమాజం అభివృద్ధి చెందినట్లు కాదని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఈ సమాజంలో నూటికి 25 శాతంగా ఉన్నటువంటి ఈ వర్గం వారి బాధలను మనం పట్టించుకోకపోతే, మనకు వచ్చిన స్వాతంత్ర్యానికే అవమానం అని చెప్పి ఆ నాడే, అంటే, 1980వ సంవత్సరంలోనే స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారు సబ్‌ప్లాన్‌ను నిర్ణయించి, వారికి ప్రత్యేక కేటాయింపులు చేయడం జరిగింది. అప్పటి నుండీ ఇప్పటి వరకూ సుమారు రూ.25,000 కోట్ల రూపాయలను కేటాయించారు. అయితే, ఆ నిధులను ఇతర పనులకు దారి మళ్ళించినట్లు మనమే చెబుతున్నాము. దారి మళ్ళించిన నిధులను తిరిగి రాబట్టే అవకాశం మనకు ఉందా, లేదా? ఒక వేళ ఉంటే, దీనిని ఏ విధంగా రాబట్టాలి అనే ఆలోచన చేయాలి. అంతేగాకుండా, ఇప్పుడు చేయబోయే చట్టంలో కూడా ఈ విషయమ్మై సరైన స్పష్టత ఇవ్వాలని ఈ సందర్భంగా తమ ద్వారా ఈ ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదేవిధంగా, అందరితో ఒక విషయాన్ని తమ ద్వారా మనవిచేద్దామనుకుంటున్నాను. మనిషి శరీరంలో అనారోగ్య కారణంగా ఏదైనా అవయవం పాడైతే, ఆ మనిషి అంగవికలురుగా నడవవలసి వస్తుంది, మరి ఆ రకంగా దేశంలో సుమారు నూటికి 25 శాతంగా ఉన్నటువంటి ఇటువంటి ప్రజలు అభివృద్ధి చెందకుండా ఉంటే, ఆ దేశ పరిస్థితి కూడా ఆ విధంగానే ఉంటుందని చెప్పడం జరిగింది. అధ్యక్షా, దేశాన్ని అభివృద్ధి చేయడానికి సబ్‌ప్లాన్ నిధులను కేటాయించిందీ కాంగ్రెస్ ప్రభుత్వమే. వాటిని పతనం పట్టించి, ఇతర అభివృద్ధి పథకాలకు దారి మళ్ళించిందీ కాంగ్రెస్ ప్రభుత్వమే. మళ్ళీ చిట్టచివరికి వాటికి చట్టబద్ధత కల్పించాలని, ఆ నిధులను దారిమళ్ళించకుండా చూడాలని చెప్పి ఒక చట్టాన్ని తీసుకువచ్చినటువంటి ఘనత కూడా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వానేదని తమ ద్వారా మనవిచేస్తున్నాను. ఎట్టకేలకు ఈ ప్రభుత్వం కొన్ని లొసుగులతోనూ, సమగ్రంగా లేకపోయినప్పటికీ ఇప్పటికైనా ఈ చట్టాన్ని తీసుకువచ్చినందుకు తెలంగాణా రాష్ట్ర సమితి తరపున కొన్ని సవరణలు, సూచనలను ప్రభుత్వానికి సూచిస్తూ, సాదరంగా ఈ చట్టానికి స్వాగతం పలుకుతున్నాను. ఈచట్టంలో కొన్ని అంశాలు ముఖ్యమైనవి. అంతేగాకుండా, సభ్యులు శ్రీ ఎం.ఎస్. ప్రభాకరు కొన్ని సూచనలు కూడా చేయడం జరిగింది. అదేవిధంగా మనిషికి తల, గుండె, లివర్, కిడ్నీ అవయవాలు ఎంత ముఖ్యమో, అదేవిధంగా ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ నిధులు సక్రమంగా అమలు కావడానికి నాలుగు ముఖ్యమైన సూచనలను నేను మీ ముందు ఉంచుతున్నాను. వాటిని కూడా ఈ చట్టంలో చేర్చి ఈ బిల్లులో సవరణ చేయాలని ఈ సభ ద్వారా మీ దృష్టికి తెస్తున్నాను. అందులో proportionate to population ఒకటి. రెండవది – నోడల్ ఏజన్సీకి పూర్తి

అధికారాలు ఉండాలి. మరొకటి నాన్ డైవర్టబులిటీకి కూడా గ్యారంటీ ఇవ్వాలి. మూడవది – ఇదివరకు ఈ నిధులన్నీ దారిమళ్ళినట్లుగా కాకుండా, భవిష్యత్తులో అయినా మళ్ళీ ఆ నిధులు దారిమళ్ళకుండా పటిష్టంగా అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలి. నాలుగవ అంశం నాన్ లాప్సబుల్. అంటే, కొన్ని నిధులు ఖర్చుకాకపోతే, వాటిని లాప్స్ చేయకుండా, మళ్ళీ వాటికే కేటాయించే విధంగా చూడాలి. ఈ నాలుగు అంశాలను ఈ చట్టంలో పొందుపరచాలని మీ ద్వారా ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నాను. "ఇల్లు అలకగానే పండగ కాదు " అన్నట్లుగా బిల్లును చట్టంగా తీసుకువస్తే సరిపోదు, ఆ చట్టాన్ని సక్రమంగా అమలు జరిగేలా ప్రయత్నం చేయాలి. గతంలో చాలా చట్టాలు తీసుకురావడం జరిగింది. కానీ, వాటి అమలులో చాలా వైఫల్యాలు పొందిన సందర్భాలను మనం చూస్తున్నాము. ఎస్.సి., ఎస్.టి.ల అభివృద్ధి పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే, ఈ చట్టాన్ని సక్రమంగా అమలుపరచాలని అదేవిధంగా మేము సూచించిన సూచనలను చట్టంలో పొందుపరచాలని తెలియజేస్తున్నాను. లేకపోతే, ఈ స్వాతంత్ర్య ఫలితాలు అందరికీ సమానంగా అందకపోతే, తిరుగుబాట్లు, విప్లవాలు రావడానికి అవకాశం ఉంది. అందుకే, ఈ చట్టాన్ని మీరు సమగ్రంగా అమలుపరిచి ఎస్.సి., ఎస్.టి.ల అభివృద్ధికి తోడ్పడాలని చెప్పి, ఈ సందర్భంగా మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతూ, నాకు ఈ అవకాశం ఇచ్చినటువంటి మీకు ధన్యవాదాలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జై తెలంగాణా.

శ్రీ చుక్కారామయ్య : అధ్యక్షా, ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బిల్లును నేను క్షుణ్ణంగా చదివాను. నేను దానివరకే పరిమితం అవుతానని చెప్పదలచాను. మీ అందరికీ తెలుసు. స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొనే అవకాశం నాకు దొరికింది. ఆ ఉద్యమంలో ముఖ్యంగా హైదరాబాదు రాష్ట్రంలో ప్రతి రాజకీయ పార్టీ కూడా ఆ నాడు హరిజనులు అనేవారు, ఈ నాడు ఎస్.సి.,లు అంటున్న వారియొక్క జీవన విధానం మార్చడం కోసమని, అన్ని రాజకీయ పార్టీలు వారి ప్రణాళికలలో పెట్టుకున్నారు. అంతేగాకుండా, అన్ని రాజకీయ పార్టీలు కూడా కలసికట్టుగా హరిజనోద్ధరణ కోసం నిర్మాణాత్మకమైన కార్యక్రమాలను ఆనాడు తీసుకున్నారు. ఆ నాటి కార్యక్రమంలో పాల్గొన్న మనిషిని కాబట్టి, ఈ నాడు నేను మీ ద్వారా ఒక రిక్వెస్టు చేస్తున్నాను. ఈ బిల్లును ప్రవేశపెడుతున్నప్పుడు, చివరకు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌ను అభివృద్ధి చేయడం కోసమై 'ఛాప్టర్ నెం.3లో' 'డి' అనే సెక్షన్‌ను మీరు ఉదహరించారు. ఆ సెక్షన్‌లో "In respect of non-divisible infrastructure works a portion of the scheme cost as may be determined by the Government shall be deemed to have been attributed for Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan respectively. అని అంటున్నారు. అంటే, సమాజం కోసమై ఏ కార్యక్రమాలను తీసుకుంటున్నారో, ఆ ఖర్చులోపల కొంత భాగాన్ని మళ్ళా సబ్ ప్లాన్ కాస్ట్ నుంచి మీరు తీసుకుందామని చెబుతున్నారు. అంటే, ప్రభుత్వం సుమారు 200 సంవత్సరాలు, 300ల సంవత్సరాల నుండి వారికి చేసినటువంటి పాపాన్ని ప్రక్షాళన చేసుకునే దానికి బదులుగా ఈ రోజున ఏమంటున్నారంటే, ప్రజలకోసం మేము ఏదైతే చేస్తున్నామో, దానికోసం చేసే పనిలోపల షెడ్యూల్డు కాస్ట్ యొక్క పనులకు సంబంధించి సబ్‌ప్లాన్ నుంచి తీసుకుంటున్నామని అంటున్నారు. ఇది చాలా అన్యాయం. ప్రజలకోసం చేసే పనులలో వారి భాగస్వామ్యం కోసం ప్రజలందరూ కలిసి వారికి అన్యాయం చేశారు

కాబట్టి, మనం ప్రజలకోసం చేసే పనులలో షెడ్యూల్డు కాస్ట్ వారి నిధులను తీసుకోవడం మాత్రం అన్యాయం అని మీ ద్వారా తెలియజేస్తున్నాను. కాబట్టి, ఆ సెక్షన్‌ను ఈ బిల్లు నుండి డిలీట్ చేయాలని మిమ్మల్ని అడుగుతున్నాను.

*మ.2.20*

రెండవది, ఈ చట్టాన్ని తీసుకురావడానికి గత 60 సంవత్సరాలుగా పోరాటం జరుగుతోంది. ముఖ్యంగా గత 20 సంవత్సరాలుగా ఎస్.సి., ఎస్.టి సంఘాలు తీవ్రమైన కృషి చేశాయి. ఎన్నో లాఠీ దెబ్బలు తిన్నాయి. వాటన్నిటి కృషి ఫలితంగా ప్రభుత్వం కదిలింది. కదిలిన తరువాత ఆ కార్యక్రమాన్ని శ్రీ దామోదర రాజనర్సింహ గారు టేకప్ చేశారు. ఇంత మహత్తరమైన కార్యక్రమాన్ని చేసినందుకు నేను వారికి అభినందనలు తెలుపుతున్నాను. ఆయన ఒక్కొక్క వూరు తిరిగారు. దీనికి కావలసిన భూమికను తయారు చేశారు. ప్రజల అభిప్రాయాన్ని సేకరించారు. ప్రజలతో దీనిని స్వాగతించేందుకు భూమికను తయారు చేశారు. ఈ యొక్క చట్టం వచ్చినందుకు శాసనమండలి సభ్యులే కాకుండా మొత్తం ప్రజానీకం ఎంతో అభినందిస్తున్నారు. ఇది మనం ఒప్పుకోవాల్సిన విషయం. దీనిని ఎందుకు స్వాగతించడానికి కారణం అంబేద్కర్. ఆనాడు ఉండే పరిస్థితులతో కాంప్రమైజ్ అయ్యి, డైరెక్టివ్ ప్రిన్సిపల్స్‌లో ఆర్టికల్ 46 పెట్టారు. ఈ రోజు ఈ చట్టం ద్వారా ఎస్.సి.,లకు ప్రభుత్వం నుంచి డబ్బును అడిగే హక్కును కల్పిస్తున్నారు. అందుకు మాకు చాలా గొప్ప విషయం. ఈ రోజు దళితులు మన యొక్క దయాదాక్షిణ్యాల మీద బ్రతకడం కాదు, వారి హక్కుతో బ్రతికే అవకాశాన్ని కల్పిస్తున్నారు. నేను ఈ చట్టాన్ని అభినందిస్తున్నాను. ప్రభుత్వం వారికి నిధులను కేటాయించకపోతే కోర్టుకు వెళ్ళి ఛాలెంజ్ చేసే అవకాశం ఉంటుంది. అంతే ఒక మనిషి బ్రతకడానికి కావలసిన విశ్వాసాన్ని కలిగిస్తున్నారు. ఒక దళితునికి చెందిన డబ్బును ఇవ్వకపోతే ఏ కోర్టుకు వెళ్ళయినా తెచ్చుకోగలిగిన హక్కు ఈనాడు అతనికి ఉంది. కాబట్టి వారికి అభినందనలు తెలుపుతున్నాను. ఈ చట్టాన్ని పది సంవత్సరాలకని పెట్టారు. పది సంవత్సరాలకనే సంకల్పాన్ని అభినందిస్తున్నాను. దీనిని పది సంవత్సరాలలో పూర్తి చేస్తామనే విశ్వాసం వారికి ఉండవచ్చు. ఈ పది సంవత్సరాలలో, దళితులకు వంద సంవత్సరాలుగా జరిగిన అన్యాయం తొలగించగలుగుతారా అనే అనుమానం ఉందని స్పష్టంగా చెపుతున్నాను. కాబట్టి పది సంవత్సరాలు పెట్టడం సమంజసం కాదు. మీకు ఎంత విశ్వాసం ఉన్నా కానీ యంత్రాంగం మాత్రం దీనిని చేస్తుందనే నమ్మకం నాకు లేదు. కాబట్టి పది సంవత్సరాలు అనే దానిని తొలగించవలసిన అవసరం ఉందని నేనంటున్నాను. దళితులు మాకు అన్నీ సమకూరాయి అనే వరకూ ఈ చట్టాన్ని కొనసాగించాలని నేను చెప్పగలుగుతున్నాను. అది మా డిమాండు. ఈ విషయం శాసన సభలో వచ్చినపుడు పొడిగిస్తాము అన్నారు. కానీ ఇది రిజర్వేషను కాదు పొడిగించడానికి. పది సంవత్సరాల గడువును తొలగించాలి. తరువాత మీరు categorization అన్నారు. నేను నిన్ననే వరంగల్ వెళ్ళాను. అక్కడ రోడ్డు మీదనే ఒక వూరు ఉన్నది. అక్కడ డక్కలి వారనే జాతి ఉన్నది. వారికి తిండి, ఇళ్ళు లేవు. అది కలెక్టరుగారికి చూపించాను. వారు చాలా సహృదయులు కాబట్టి నా వెంటనే వచ్చి వారి స్థితిగతులను స్వయంగా చూశారు. తరువాత ఈ విషయాన్ని మంత్రిగారి దృష్టికి

తీసుకువెళ్ళాను. ఈ విధమైన సబ్ క్యాస్ట్‌లు చాలా ఉన్నాయి. సబ్‌క్యాస్ట్‌ల గురించి గతంలో శ్రీ ఛాయారతన్‌గారు చాలా ప్రయత్నం చేశారు. నేను ట్రైబల్ మినిస్టర్‌గా వున్నప్పుడు, ట్రైబల్ బెనిఫిట్లు ఒక వర్గానికే వెళుతున్నాయని, వారిలో ఒక వర్గం మాత్రమే లాభం పొందుతున్నది. కోయ వాళ్ళకు బెనిఫిట్లు రావడం లేదనే విషయాన్ని గ్రహించాము. ఇవన్నీ చూసి ఛాయా రతన్ గారు, వారికి కేటాయించిన సీట్లలో కొన్ని సీట్లు కోయ వారికి, కోయరెడ్డి వారికి కేటాయిస్తామని ఒక ప్రకటన చేస్తే, దానిని కోర్టు వారు కొట్టివేశారు. కేటగిరీలకు అవకాశం లేకుండా పోతుంది. ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్‌లో కేటగిరీలను పెడితే ప్రభుత్వం కొట్టివేస్తుందేమోనని మీరు పెట్టలేదేమో, అందుకు కూడా మేము మిమ్మల్ని అభినందిస్తున్నాను. ఈ చట్టం అమలు కావాలని నేను కోరుతున్నాను. కానీ రూల్సు చేసేటప్పుడు అన్ని కేటగిరీలను లాభపడేట్లు ఏదైనా ఉపాయం ఆలోచించాలి. కొంతమంది మాట్లాడుతూ, అధికారులలో నిజాయితీ ఉండటంలేదు అన్నారు. కానీ నేను పది సంవత్సరాలనుంచి ట్రైబల్ ఏరియా అధికారులతో తిరుగుతున్నాను. ముఖ్యంగా ఈ బిల్లు డ్రాఫ్టింగ్‌లో పీటర్‌గారు చాలా సహృదయంతో సయాయం చేశారు. కాబట్టి అందరు అధికారులూ అలా ఉంటారనుకోకండి. మన పట్ల ముఖ్యంగా దళితుల పట్ల సహృదయంతో పనిచేసే అధికారులు చాలామంది ఉన్నారు. కులాలు అనేవి ఉండవచ్చు. కానీ నాతోని బ్రాహ్మణులు, రెడ్లు, సాలి వారు పనిచేశారు. వారి పేర్లు చెప్పమన్నా చెపుతాను. అందరం కూడా హరిజనుల స్థితిని మెరుగుపరచడానికి ప్రయత్నం చేశాము.

2.30 p.m.

ఎక్కడా ఆనాడు కులాల గురించి మేము ఆలోచించలేదు. వేరే కులస్తులైనప్పటికీ చాలా మంది హరిజనోద్ధరణ కోసం కృషి చేశారు. కాబట్టి కేవలం హరిజనులు మాత్రమే దీన్ని చేయాలని అనుకోకండి. మొత్తం సమాజం కలిసి ప్రక్షాళన చేయవలసిన అవసరం వుంది కాబట్టి, ఈ యాక్ట్ కోసం కేవలం హరిజనులు మాత్రమే పోరాటం చేయాలని అనుకోకూడదని రిక్వెస్ట్ చేస్తున్నాను. మనమందరమూ కలిసి ప్రయత్నం చేసి, పోరాటం చేసి ఈ సమస్యకు పరిష్కారం చెప్పాలి. లేకుంటే దళిత వర్గాలలో ఆ భావన వస్తుంది. ట్రైబల్స్‌లో ఆ భావన వస్తుంది. మేము పోరాటం చేస్తేనే మాకు వస్తుందనే భావన వారిలో రానీయకండి. అందరమూ కలిసి ఆ వర్గాలలో విశ్వాసం కలిగించాలి. ఆవిధంగా విశ్వాసం కలిగిస్తేనే ఈ యాక్ట్‌కు అర్థం ఉంటుందని మనవి చేస్తున్నాను. ఈ యాక్ట్ మొత్తం సమస్యకు పరిష్కారం అని నేను చెప్పడం లేదు. కానీ ఒక అడుగు ముందుకు వేశారు కాబట్టి వారిని అభినందిస్తున్నాను. మీరు యస్సీ, యస్టీలలో విశ్వాసం కలిగిస్తున్నారు. పోరాటం చేయవలసిన అవసరం లేదనే భావన కలిగిస్తున్నారు. కాబట్టి దీనికి నాయకత్వం వహించిన ఉప సంఘాన్ని అభినందిస్తున్నాను. మీరు చేసిన పని చాలా గొప్పది. You have created an atmosphere where social revolution is not imminent, evolution is also possible అని మీరు చూపిస్తున్నారు కాబట్టి మీకు అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ యాక్ట్‌ను యునానిమస్‌గా పాస్ చేయవలసిందిగా గౌరవ సభ్యులందరినీ రిక్వెస్ట్ చేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వర్లు ః అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటు న్నాను. ప్రధానంగా ఈ యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించడానికి సంబంధించి ఏర్పాటు చేయబడిన కమిటీ అధ్యక్షులైన డెప్యూటీ చీఫ్ మినిష్టర్ శ్రీ దామోదర రాజనర్సింహ గారిని , అదే విధంగా ఆ కమిటీ సభ్యులందరినీ అభినందిస్తున్నాను.

అధ్యక్షా, ఇది చాలా ఇంపార్టెంట్ బిల్లు . ఎంతో మంది మాట్లాడిన తర్వాత మాకు ఇప్పుడు అవ కాశం వచ్చింది. నాది నాలుగో పేరు అని అనుకున్నాను. కానీ 15, 16 మంది సభ్యులు, పెద్దలు చుక్కా రామయ్య గారు మాట్లాడిన తర్వాత నాకు అవకాశం వచ్చింది. నేను మాట్లాడాలనుకున్నదంతా మా చుక్కా రామయ్య గారు చెప్పారు. ఎందుకంటే మేమిద్దరమూ వరంగల్ జిల్లా వాస్తవ్యులమే. దామోదర రాజనర్సింహ గారు మాత్రం మా వరంగల్ జిల్లా విజిట్ చేయలేదు. వరంగల్ పేరులో " W " ఉంది, ఎందుకో ఏమో గానీ ఎవ్వరూ రారు. W అంటే చివర అని. ఈ సబ్జెక్ట్ అన్నీ డిడిఆర్‌సి లో రెవ్యూ చేయా లంటారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత మా జిల్లాలో రెండు డిడిఆర్‌సి లు మాత్రమే జరిగాయి. డి. కె.అరుణ గారు ఇన్‌ఛార్జ్ మినిష్టర్‌గా వున్నపుడు ఒకసారి, అలాగే ఖమ్మ జిల్లా వాస్తవ్యులు రామిరెడ్డి గారు మినిష్టర్‌గా వున్నపుడు మరొకసారి జరిగాయి. మళ్లీ వారు తిరిగి వచ్చారు గానీ ఇప్పటి వరకూ సమా వేశం లేదు. నేను అంటున్నదేమంటే, ఈ యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తున్నాం, ఈ చట్టం సక్రమంగా అమలు కావలసిన అవసరం వుంది. యస్సీలకు 15శాతం, యస్టీలకు 6శాతం అని బడ్జెటు కేటాయించడం జరుగుతోంది కానీ ఎక్కడా కూడా ఈ నిధులు సక్రమంగా ఖర్చు కాలేదు. గతంలో చూస్తే ఈ నిధులన్నీ కూడా ప్రక్కదారి పట్టాయి. నేను గతంలో మండల పరిషత్ ప్రెసిడెంటుగా, జిల్లా పరిషత్ ఛైర్మన్‌గా పని చేసినపుడు చూశాను . మండల్ పరిషత్ మరియు జిల్లా పరిషత్‌లో యస్సీ, యస్టీ ఫండ్స్ వుండేవి కానీ యస్సీ, యస్టీల పేరు చెప్పి నిధులు కాజేసే పరిస్థితులుండేవి. తీవ్రమైన చర్యలు తీసుకుంటే తప్ప వాటిని సరిగా అమలుచేయలేకపోతున్నాం . ఈ చట్టంలో ఎక్కడా కూడా severe punishment ప్రస్తావన లేదు. ఎవరైతే తప్పు చేస్తారో వారి మీద కఠిన చర్యలు తీసుకోవాలి. కానీ ఇక్కడ అది లేదు. అది లేనంత వరకు లాభం లేదు, ఇప్పటికే 60 సంవత్సరాలు గడచిపోయింది, ఇంకొక 120 సంవత్సరాలు అదే రీతిగా జరుగుతుందేమోననే అనుమానం ఈరోజు నాకు వస్తోంది. కాబట్టి ఎవ రైతే తప్పులు చేస్తారో, తప్పు చేసిన వ్యక్తి మీద అలాగే ఫలితం అనుభవించిన వ్యక్తి, ఇద్దరి మీద కఠిన చర్యలు తీసుకునేలా చట్టంలో రూపొందిస్తే ఈ సబ్‌ప్లాన్‌కు సార్ధకత ఉంటుందని తమరి ద్వారా మనవి చేస్తున్నాను. వరకట్న నిషేధ చట్టం తీసుకొచ్చాం, ఎక్కడైనా అది అమలు జరుగుతోందా? ఎక్కడా లేదు. ఎన్నో సంవత్సరాల తర్వాత ఈ యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్ చట్టం చేస్తున్నారు కాబట్టి దాని అమలుకు పకడ్బందీగా చర్యలు తీసుకోవాలి.

ప్లానింగ్ బోర్డులతో ఏమీ కాదు. ప్లానింగ్ బోర్డులలో జిల్లా సమస్యలు విపరీతంగా వుంటు న్నాయి. యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్ గురించి అక్కడ ఎవ్వరూ మాట్లాడరు. దీనికి సెపరేటుగా ఒక రెవ్యూ కమిటీ పెట్టి డిస్కస్ చేసే విధంగా చర్యలు చేపట్టవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను. దీనికి

సెపరేటుగా ఒక రెవ్యూ కమిటీ ఏర్పాటు చేయండి. ఇంత మంచి కార్యక్రమం చేపట్టినపుడు దాన్ని పక డ్బందీగా అమలు చేసే బాధ్యత తీసుకుంటే బాగుంటుందని నా సూచన. మా ఫ్లోర్ లీడర్ వీరభద్రరావు గారు చాలా సూచనలు చేశారు. వాటన్నింటి జోలికి పోవడం లేదు. ఈరోజు యస్సీ, యస్టీ ఫండ్స్ దుర్వి నియోగం అవుతున్నాయి. 50శాతం ఇండివిడ్యువల్ స్కీములు అని పెడుతున్నారు, వాళ్ల పేర్లు చెప్పి దుర్వినియోగం చేస్తున్న ప్రబుద్ధులు కూడా వున్నారు. అటువంటి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. మా వరంగల్ జిల్లాలో ఏటూరి నాగారం వుంది. అక్కడ గోదావరి నది ప్రవహిస్తోంది. అది ట్రైబల్ ఏరియా కాబట్టి అక్కడ ఇసుక క్వారీలను యస్టీలకు కేటాయించాలని చెప్పడం జరిగింది. యస్టీ పేరు ఉంటుంది గానీ బినామీలు , పెద్ద పెద్ద వాళ్లు, ప్రభుత్వంలో కీలకమైన స్థానంలో వున్న వాళ్లు ఆ కాంట్రాక్టు లను తీసుకుని ఇసుకను రవాణా చేస్తున్నారు. వాటిపై కూడా నిఘా పెట్టాలి. సరైన లబ్ధిదారునికి చేరు తుందా లేదా అనే విషయాన్ని చూడాలి, కనీసం సొసైటీలకైనా లబ్ధి చేకూరుతోందా లేదా అన్నది పక డ్బందీగా చూడవలసిన అవసరం వుందని తెలియజేస్తున్నాను.

యస్సీ వర్గీకరణ కావాలని మనం గతంలో శాసనసభలో కూడా తీర్మానం చేశాం . సుప్రీంకో ర్టులో దాన్ని కొట్టేయడం జరిగింది. ఈరోజు సమన్యాయం కావాలని, జనాభా ప్రాతిపదికన సమాన నిధులు వుండాలని చెబుతున్నాం . పెద్దలు చుక్కా రామయ్య గారు చెప్పారు, డక్కలి కులానికి చెందిన వాళ్లు సంచార జాతి. వాళ్లకు ఎక్కడా స్థానం వుండదు. అటువంటి వాళ్లకు స్థానం కల్పించి, సమన్యాయం కల్పించాలని ఈ వర్గీకరణ కోరుతున్నాం . ఈ వర్గీకరణకు పూర్తి మద్దతు తెలుపుతున్నాం .

ప్రధానంగా ఈ ఏజన్సీ ఏరియాలో నాన్ ట్రైబల్స్ భూములుంటాయి. వాటిని అమ్మడం, కొనడం జరగదు. అటువంటి భూమిని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఎవరైతే భూమి లేని ట్రైబల్స్ వుంటారో వారికి ఆ భూమిని ప్రభుత్వపరంగా ఇస్తే బాగుంటుంది. అక్కడ 1/70 యాక్ట్ అమలులో వుంటుంది కాబట్టి ఎవ్వరూ ప్రైవేటు వ్యక్తులు కొనుగోలు చేయడానికి ముందుకు రారు. వచ్చినా తక్కువ ధరకే కొంటారు కాబట్టి ప్రభుత్వమే దాన్ని కొనుగోలు చేసి నిరుపేదలైన ట్రైబల్స్‌కు ఇవ్వాలని కోరుతున్నాను. ఈరోజు ఏజన్సీ ఏరియాలలో చాలా మంది ఫ్యాక్టరీలు పెడుతున్నారు. అక్కడ విప్లవాలు వస్తున్నాయి, మాకు ఇక్కడ వద్దనే పరిస్థితులున్నాయి.

2.40pm

అటువంటి సందర్భంలో ముందుగానే ఎంప్లాయిమెంట్‌ను క్రియేట్ చేయాలి. ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్‌లో ప్రతి నియోజకవర్గంలో ఎస్సీ, ఎస్టీలకు ఎంప్లాయిమెంట్ కల్పించి అప్పుడు ఫ్యాక్టరీ పెడితే అక్కడి ప్రజలు సహకరిస్తారు కాబట్టి ప్రతి మండల కేంద్రంలో ఒక ఫ్యాక్టరీని నెలకొల్పినట్లయితే సుమారు వెయ్యిమందికి ఉపాధి దొరుకుతుంది. ఆ రకమైన చర్యలు తీసుకోవాలి. ఇప్పటికే ఎస్సీ ఎస్టీలకు చెందిన పలు రకాల పథకాలలోని నిధులు దారిమళ్లాయి. గతంలో ఉన్న నిధులను కూడా క్యారీ ఫార్వర్డ్ చేసి సక్రమంగా వినియోగించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వంపైన ఉన్నది. ప్రధానంగా ఎస్సీ, ఎస్టీ

కాలనీలలో సి.సి. రోడ్లు వేయాలి. చాలా ప్రాంతాలలోని ఎస్సీ, ఎస్టీ కాలనీలలో మట్టిరోడ్లు కూడా ఉండడం లేదు. దీనిపై వెంటనే తగు చర్యలు తీసుకోవాలి. ఆయా కాలనీలలో విద్యుద్దీకరణ చేయాలి, సామూహిక మరుగుదొడ్లు కట్టించాలి, రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలి. పారిశుద్ధ్యం మెరుగ్గా ఉండే ఏర్పాట్లు చేయాలని మనవి చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీలకు చెందిన నిధులు పకడ్బందీగా వారికి ఖర్చుపెట్టినప్పుడే ఈ చట్టానికి సార్థకత చేకూరుతుందని తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అందుకొరకు మేము పలు సవరణలు ఇవ్వడం జరిగింది. వాటన్నింటిని దృష్టిలో పెట్టుకుని మున్ముందు ఎస్సీ, ఎస్టీలకు అన్యాయం జరుగకుండా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని తమ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాము. ఏదేమైనా ఖచ్చితంగా జనాభా ప్రాతిపదికగా నిధులను ఖర్చు చేయాలనేది మా అభిప్రాయం.

బిసి సబ్‌ప్లాన్ గురించి కూడా గతంలో నేను ఈ సభలో ప్రస్తావించాను. గతంలో జూబ్లీహాల్‌లో ఒక సమావేశం జరిగినప్పుడు అనేకమంది పెద్దలు వచ్చారు. ఆ వివరాలను కూడా నేను గతంలో సభ దృష్టికి తీసుకువచ్చాను. బిసిలలో ఎన్నో సంచార జాతులున్నాయి. వారికి రేషన్ కార్డులు దొరకవు, ఇతర అవసరాలు తీరవు. కాబట్టి బిసిలకు కూడా జనాభా శాతం ఎక్కువగా ఉన్నది. బిసి సబ్‌ప్లాన్‌తోబాటు మైనారిటీ సబ్‌ప్లాన్‌కూడా తీసుకురావలసిన అవసరమున్నది. ఈ మధ్యనే 'సచార్ కమిటీ' కూడా వారి నివేదికను ఇవ్వడం జరిగింది. హైదరాబాదులోని పాతబస్తీని చూసినట్లయితే ఒక్కొక్క ఇంట్లో పది, పదిహేను మంది ఉంటారు. వారి బ్రతుకులు చాలా దుర్భరంగా ఉంటాయి. వారికి కూడా రక్షణ కల్పించవలసిన అవసరమున్నది. ఈనాడు రాష్ట్రంలో చాలామంది పేదలు ఉన్నారు. వారు అభివృద్ధి చెందినప్పుడే దేశం అభివృద్ధి చెందుతుందని తెలియచేస్తూ, ఈ అవకాశం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలియచేసుకుంటున్నాను.

శ్రీ పాలడుగు వెంకట్రావు (అసెంబ్లీ) : అధ్యక్షా, ఈ అవకాశం కోసం నేను చాలాసేపటినుండి ఎదురుచూస్తున్నాను. సబ్‌ప్లాన్ గురించి చర్చించేటప్పుడు ఎవరి కోణంలో వారు మాట్లాడుతున్నారు. ఎవరెన్ని మాట్లాడినా బడుగు బలహీన వర్గాల వారి సంక్షేమ కార్యక్రమాల కోసం ఈ పని చేస్తున్నారనే మాట వచ్చింది. ఆ కోణంలోనే ముఖ్యమంత్రిగారు కమిటీ వేయడం, దానికి శ్రీ దామోదర రాజనర్సింహ అధ్యక్షత వహించడం జరిగింది. శ్రీ దామోద రాజనర్సింహ గారి తండ్రిగారు కూడా ఉద్యమకారులే. ఈ కమిటీ వెనక అనేకమంది స్ఫూర్తి ప్రదాతలు ఉన్నారు. రాజకీయ సంక్షేమ విషయమై తీవ్రమైన భావాలు కలిగిన నాయకులు అనేకమంది ఈ మహత్కార్యానికి వెన్నంటి ఉన్నారు. నా వరకు ఆర్థిక పరిస్థితిని ఏ రకమైన ఇబ్బంది లేకుండా చేయడం అందుకు కావలసిన పాలనాపరమైన పరిస్థితులను ప్రణాళికాబద్ధంగా చేయవలసిన అవసరం ఉన్నది. సంక్షేమాన్ని సైంటిఫిక్ బేసిస్‌లోకి తీసుకురావడం జరిగింది. నాకు ఇంకా అర్థం కాని విషయమేమంటే సబ్‌ప్లాన్ అనేది బడ్జెట్‌లో పెట్టి వదిలేస్తారా, లేక రైల్వే బడ్జెట్‌లాగా వేరే బడ్జెట్‌ను ప్రపోజ్ చేస్తారనేది తెలియదు. ఏ విధంగా చేస్తే బాగుంటుందనే విషయాన్ని ఆలోచించి చేస్తే బాగుంటుంది. ముఖ్యంగా అనేకమంది పెద్దలు అనేక సందర్భాలను ఉటంకించారు. కొంతమంది కొన్ని వందల సంవత్సరాలనుండి అన్నారు. కానీ నేను కొన్ని వేల సంవత్సరాలనుండి అంటున్నాను. రామాయణకాలంనుండి చూసుకుంటే ప్రస్తుత కాలంవరకూ మనిషిని మనిషిగా చూడడం,

పక్కవాడిగురించి ఆలోచించడం ఈ భౌతికకాలంలోనే మొదలైంది. నేను ఎవరినీ తప్పు పట్టడం లేదు. ఇంతకుముందు మిత్రులు శ్రీ నారదాసు లక్ష్మణరావు పాట పాడి వెళ్లిపోయారు. వారు చెప్పిన విషయాలు కూడా వాస్తవాలే. ఈ అన్యాయాలు ఇప్పుడే మొదలైనాయా? అసలు ఈ అయిదువేల సంవత్సరాల నుండి పోరాటాలే రాలేదా? నేనొకసారి ఒక ఆర్టికల్ వ్రాస్తే సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకర రావు నాకు కృతజ్ఞతలు తెలియచేశారు. అయిదువేల సంవత్సరాలనుండి తీసుకుంటే ఈ భారతదేశంలోగానీ, ఆసియా ఖండంలో గానీ, కులవ్యవస్థ మీద గానీ, ఆర్థిక రంగాలలో జరుగుతున్న అన్యాయాలమీద గానీ సంపూర్ణమైన ఉద్యమం రాలేదు. మనకు స్వాతంత్ర్యం వచ్చిన కాలంలో డా. బాబా సాహెబ్ అంబేద్కర్‌గారిని ఇక్కడ కూర్చోపెట్టగలిగాము.

2.50 PM

ఆయన దయవల్ల మనం ఈ స్థాయిలో ఉన్నాము. జరిగిపోయిన అన్యాయాలను కోట్లాదిమంది అనుభవించి పోయారు. ఏమైనా రేపు ప్రమాదం వస్తుందేమో, ఈ ప్రమాదాన్ని తట్టుకోవడం కోసం కొన్ని చర్యలను చేపట్టాలని రాజకీయంగా కాంగ్రెస్‌పార్టీకి ఉన్నటువంటి ఆలోచన. ఉదాహరణకు, మండల కమీషన్ రిపోర్టు వచ్చిన రోజున అందులో ఏమీ ప్రమాదం లేదు. అది చేసింది కాంగ్రెస్ పార్టీనే. కానీ, వందలాది మంది విద్యార్థులు ఎందుకు కాల్చుకున్నారో నాకైతే అర్థం కాలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీ ఆనాడు అధికారంలో లేదు. శ్రీ వి.పి.సింగ్‌గారు ఆనాడు మనదేశ ప్రధానమంత్రిగా ఉన్నారు. నేను అమెరికాలో శ్రీ పి.వి.నరసింహారావుగారి ప్రక్కన కూర్చుని ఉన్న సమయంలో స్వర్గీయ శ్రీ రాజీవ్‌గాంధీగారు ఫోన్ చేసి "విద్యార్థులు ఈ రకంగా కాల్చుకుంటున్నారు, మీరు దూరంగా ఉన్నారు, నన్ను ఏం చేయమంటారు? ఈ సమయంలో మన పార్టీ యొక్క స్టాండ్ ఏమిటని" ఆయన శ్రీ పి.వి.నరసింహారావుగారిని అడిగారు. నేను కూడా ఆనాడు ఆయన ప్రక్కనే ఉన్నందువల్ల వారి సంభాషణను నేను వినడం జరిగింది. అనేక సంవత్సరాలపాటు హరిజనుల, వెనుకబడిన మరియు అణగారిన ప్రజలయొక్క ఉద్ధరణకోసం కాంగ్రెస్ పార్టీ ఉద్యమాలు జరుపుకుంటూ, నెమ్మదిగా సంఘాన్ని ఒప్పించుకుంటూ ముందుకు వచ్చింది. ఆ రోజున మండల కమీషన్ మనం వేశాము. కానీ, దానిని ఒప్పించుకోవలసిన పూచీ ఎవరైతే నాయకత్వం వహిస్తున్నారో వాళ్లు ఆ నాయకత్వాన్ని క్యారీ చేసుకోవలసినటువంటి అభిప్రాయం ఉంది. అది ఆ సమయంలో శ్రీ వి.పి.సింగ్‌గారు తీసుకురావలసినటువంటి అవసరముంది. ఈ రోజున నేను అంటున్నాను. మనం చేసే మంచి పనులన్నీ కూడా వచ్చే విప్లవాలను, ప్రమాదాలను, సంకేతాలను దూరం చేయడం కోసమే. ఈ రోజు ఈ భారతదేశంలో ఈ రోజు ఉన్నటువంటి పరిస్థితులలో టెలివిజన్ ఛానెళ్లలో "Time is right for the revolution" అనే మాట వింటే గుండె చెరువైంది. ఈ మాటను నేను టి.వి.లలో విన్నాను. చాలా పెద్ద పెద్ద వాళ్లు మాట్లాడుతున్నారు. ఇతర దేశాల నుంచి శ్రీ సెబాస్టియన్ యిక్కడకు వచ్చి సి.ఎన్.బి.సి. ఛానెల్‌లో మాట్లాడుతూ, భారతదేశంలో ఏదో ప్రమాదం వస్తుంది, రావాలనే కోరిక ఉన్నట్లు నాకు కనపడుతుంది. అంటే ఇప్పటివరకూ మారిన కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కానివ్వండి, లేక మరొక నాయకత్వం కానివ్వండి. ఇది సరిపోదు. ఇక్కడనుంచి యింకా తీవ్రమైన పరిస్థితులకు, మార్పులకు మనం సంఘటితం కావాలి.

ఆంధ్రప్రదేశ్‌లో భూసంస్కరణలను శ్రీ పి.వి.నరసింహారావుగారు కొంతవరకూ తీసుకువచ్చారు. దానిలో 30 శాతం వరకే మనం న్యాయం చేయగలిగాము. మిగతావన్నీ avoid చేయడమే. నాకు తెలిసి ఇప్పటికి కూడా avoid చేస్తున్న పరిస్థితులున్నాయి. దానిని సరిచేసే అధికారులు లేదా నాయకులు కూడా ఎవరూ లేరు. 60 నుంచి 70 శాతం వరకూ అసలు భూసంస్కరణలే లేవు. భారతదేశం మొత్తం తీసుకుంటే బెంగాల్ మరియు కేరళ రాష్ట్రాలలో తప్ప ఎక్కడా సరైన భూసంస్కరణలు జరుగలేదు. ఈనాడు మీరు బాగా ఆలోచించుకోండి, నాకోసం మీరు ఆలోచించుకోవలసిన అవసరం లేదు. మనం ఆర్థిక పరిస్థితులను చక్కబెట్టి మన సమాజాన్ని కప్పిపుచ్చుతూ శాంతిగా ఉంచవచ్చని మీరు అనుకుంటున్నారు. అది కానేకాదు, మీ వల్లకాదు, నావల్లా కాదు. ఒక ప్రక్కన వర్గపోరాటంలో న్యాయం జరుగుతుందని ఈ దశ నుంచి దాటి మనం వెళితే, కులవ్యవస్థ పోరాటం వచ్చింది నేడు దేశంలో. ఈ కులవ్యవస్థలో ఎవరు అగ్రగాములంటే మళ్లీ ధనికవాదం, మళ్లీ కులవాదం, ఎవరైతే ధనవంతులుంటారో వాళ్లకే మళ్లీ పెత్తనం వచ్చేటటువంటి పరిస్థితి. ఆర్థిక సంస్కరణల వల్ల సంఘం ఆగుతుందని మీరు అనుకుంటున్నారు. అలా కాదు, ఎక్కడైతే సాంస్కృతిక విప్లవంలో అందరూ సమానమనే మాట రాదో అది కూడా విప్లవానికి కారణమవుతుందని నేను మనవి చేస్తున్నాను. ఈ విషయం నేను అనడం లేదు. నిన్న ఉత్తరప్రదేశ్‌లో శ్రీమతి మాయావతిగారికి, శ్రీ ములాయంసింగ్ యాదవ్‌గారికి కూడా తేడా వచ్చింది. ఈ సంఘాన్ని మొత్తం ఆర్థిక పరిస్థితులనుంచి బాగుచేసి తీసుకురావాలంటే సోషల్ యాస్పెక్ట్‌లో సంఘం సరిగా లేదు. ఈ దేశానికి ప్రమాదాన్ని తీసుకొచ్చేటటువంటి పరిస్థితులున్నాయి. అప్పుడు మన పార్టీల లక్ష్యం ఏమిటి? ఈ పార్టీలు కలిసి ముందుకు వెళ్తాయా, లేకపోతే ఈ కులవ్యవస్థను అండగా పెట్టుకుంటూ రాజకీయాలను చేసుకుంటూ ఈ దేశాన్ని నాశనం చేస్తాయా అంటే దీనిని మీరు, మీరుగా ఆలోచించుకోవాలి. ఆర్థిక పరిస్థితులను మీరు బాగుచేయవచ్చు, కొంతమందికి స్కాలర్‌షిప్పులు యిచ్చి మీరు బాగు చేయవచ్చు. కానీ, ఆర్థిక పరిస్థితులను కొంతవరకూ బాగుచేసినా, సాంఘిక పరిస్థితులలో సమన్యాయం లేకపోతే అది వారికి ఉపయోగపడదని నేను అంటున్నాను. అందుచేతనే నేను ఒక విషయాన్ని మనవి చేస్తున్నాను. వేల సంవత్సరాలనుంచీ ఈ సంఘంలో అన్యాయాలు జరిగాయి. అవి మామూలు అన్యాయాలు కావు. ఈ ఘటనలన్నిటి నుండి మనం బయటపడి ఈ సంఘాన్ని, దేశాన్ని రక్షించుకోవాలంటే ఆర్థిక పరిస్థితులను మనం రక్షించుకోవాలి, ఆర్థిక పరిస్థితులలో తేడా నుండి మనం బయటపడాలి. ఆర్థిక పరిస్థితులలో ఎవరికీ అన్యాయం జరగకుండా చూడాలి. అదే విధంగా, సాంఘిక పరిస్థితులలో అందరూ సమానమనే భావన వస్తే దానివల్ల మనకు ప్రయోజనం ఉంటుంది. కానీ, ఒక ప్రక్క ఈ తేడాలు, ఈ కులాలను ఈ విధంగానే పెట్టి మరో ప్రక్క ఆర్థికంగా మేమేదో బడ్జెటులో పెడతామని అంటే ఈ రెండూ కలవనటువంటి పరిస్థితులున్నాయి.

అనేకమంది కవులు తరతమ భేదాలు గురించి అనేక రచనలు చేయడం జరిగింది. నక్సలైట్ అయిన శ్రీ కళ్యాణరామ్, "అంటరాని వసంతం" అనే పుస్తకం వ్రాశారు. ఇక్కడ ఉన్న ఎవరినైనా ఆ పుస్తకంలోని పదిహేను పేజీలు చదవమని చెప్పండి, చాలు. పదిహేను పేజీలు చదివిన తర్వాత ఆ

పుస్తకం చదవడానికి నాకు ధైర్యం చాలలేదు. అంటే సంఘం ఎక్కడుందో ఆ చోటికి నన్ను ఆయన తీసుకువెళ్లిపోయాడు. నిత్యజీవితంలో పోరాటాలు జరగలేదు. జరిగిన పోరాటాలన్నీ నామమాత్రంగా జరిగిన పోరాటాలే. గతంలో ఏదైనా పోరాటం జరిగివుంటే అది కాంగ్రెస్ పార్టీ నాయకత్వంలో భారతదేశ స్వతంత్రం కోసం జరిగిన పోరాటమే. లక్షలమంది దానికోసమే చనిపోయారు తప్ప, ఇంతవరకూ సమసమాజం కోసంగానీ, సమాజం యొక్క మంచికోసం గానీ ఏ ఒక్క పోరాటం జరగలేదని మాత్రమే నేను మనవిచేస్తూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఎం. సుధాకర్ బాబు : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌పై ఈనాడు సభలో మాట్లాడడానికి నాకు అవకాశం కల్పించినందుకు తమరికి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నేను చాలా జూనియర్ సభ్యుడిని, మీరంతా చాలా సీనియర్ సభ్యులు. దయచేసి నాకు సహకరించవలసిందిగా గౌరవ సభ్యులందరికీ నేను విజ్ఞప్తి చేస్తున్నాను.

మ.3.00

శ్రీ ఎం. సుధాకర్ బాబు (అసెంబ్లీ) ః అధ్యక్షా, ఇప్పుడే పెద్దలు చెప్పినట్టు సమాజంలో అంటరాని వాళ్లముగా, అందరికీ దూరంగా కొన్ని వేల సంవత్సరాల నుండి బ్రతుకుతున్నాం. ఈ దేశంలో పందుల్ని, పక్షుల్ని, కుక్కల్ని, గుర్రాల్ని పూజించే తత్వం అందరికీ ఉంది. కాని మా కర్మేంటో దళితులను ప్రేమించే తత్వం మాత్రం మనుషుల్లో లేదు, అది బాధాకరం. దీనికి ఉదాహరణే కర్నూలు నగరానికి 11 కిలో మీటర్ల దూరంలో ఉన్నటువంటి క్యాథారం గ్రామంలో ఎప్పుడో పాతపడిపోయిన పచ్చటి చెరువు. దానిలోని నీటిని ఎవరూ వాడరు. కాని ఎవరో కుట్ర చేసి దళిత వాడకు నీరు రాకుండా పైపు లైనును తెగ్గొట్టారు. త్రాగడానికైతే నీటిని ఎక్కడినుండో తెచ్చుకుంటున్నారు. ఇంటిముందు కళ్లాపు చల్లుకుందామని ఒక దళిత మహిళా ఆ చెరువులోకి వెళ్లి బిందెడు నీళ్లు తెచ్చుకొని ఇంటిముందు కళ్లాపు చల్లుకుంది. దానికి శిక్షగా ఆమెను చెట్టుకు కట్టేసి కొట్టారు. చెట్టుకు కట్టేసి కొట్టారని మాకు సమాచారం రావడంతో ఒక డి.ఎస్పీని తీసుకొని ఉద్యమకారులమంతా కలసి అక్కడికి వెళ్లాం. చెరువులో కుక్కలు, పందులు పోయి పొర్లాడుతున్నాయి, మనిషి పోయి నీళ్లు తీసుకుంటే తప్పేముంది బాబు అంటే. ఊరంతా ఏకమై అంటున్న మాట ఏమంటే కుక్కలు, పందులు అన్నీ పోవచ్చు గాని గాని మాల, మాదిగలు పోగూడదు, అది ఊరికి అరిష్టం అని తెలిపారు. అంటే గుండెల్లో కత్తులు పెట్టి దించినంత బాధ అనిపిస్తుంది. మేమే ఈ కాలంలో కూడా ఇంత బాధలు అనుభవిస్తున్నామంటే, మా తాత, ముత్తాతలు ఎన్ని బాధలు అనుభవించారో. స్వాతంత్ర్యం వచ్చి 60 సంవత్సరాలు గడిచినప్పటికీ, మొదటి నుండి అందరూ మా మీద సానుభూతి చూపించిన వారే. ప్రతి ఒక్కరు మమ్మల్ని అభివృద్ధి పరచాలని ప్రయత్నం చేసిన వారే. కాని ఎక్కడ వేసిన గొంగళి అక్కడే. కానీ, ఈ నాటికి దేవుడు దయతలచి, ఒక అంబేద్కర్‌ని, ఒక బాబూ జగ్‌జీవన్ రామ్‌ని ఇక్కడికి పంపించారు. వారే ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు మరియు శ్రీ దామోదర రాజనరసింహ గారు. ఈరోజు వారు మా పాలిట అభినవ అంబేద్కర్, అభినవ జగ్‌జ్జీవన్ రాం గారలయ్యారు. ఎందుకంటే, అందరూ చెప్పిన మాట విని, చట్టం చేసేందుకు

ఒప్పుకొని, చట్టానికి రూపం ఇచ్చి, ఆ చట్టాన్ని ఆమోదించమని పెద్దల సభకు పంపించినందుకు దళితులందరి తరపున వారిద్దరికి శిరస్సు వంచి నమస్కారం చేస్తున్నాను. ఇది ఆషామాషి బిల్లు కాదు, కాని ఇక్కడ తేడా ఒక్కటే పెద్దలు పాలడుగు వెంకట్రావు చెప్పినట్టు, ఒకవేళ దీనివల్ల ఆర్థిక సమానత్వం తొలగచ్చేమో గాని, నిజంగా సమ సమాజంలో మాకు స్థానం లేదనేది ఇప్పటికీ తేటతెల్లమవుతుంది. ఇంకా గ్రామాల్లో రెండు గ్లాసుల పద్ధతి ఉంది. హోటల్‌కు వెళ్లి బయట నిలబడితే, హోటల్ వారు ఇచ్చినటువంటి గ్లాసును వాడే కడుక్కొని టీ త్రాగి డబ్బులు అక్కడ పెడితే తీసుకుంటున్నారు. కర్నూలు జిల్లా మంత్రాలయం, ఆలూరు నియోజక వర్గంలో ఇంకా ఇప్పటికి ఇటువంటి సందర్భాలు ఎదురవుతూనే ఉన్నాయి. మేము ఎన్ని ఫిర్యాదులు చేసినా ఆ పార్టీ, ఈ పార్టీ అని కాకుండా అన్ని పార్టీలు వారికి ఓట్ల కోసం లొంగుతున్నాయి. కోడుమూరు తాలూకాలో ఎస్సీ కేసు పెట్టినందుకు బీసీలు రాజీకి పిలిచారు. కేసు పెట్టినటువంటి వ్యక్తి రాజీకి రాను అని చెబితే అతన్ని నరికి చంపివేశారు. ఈ సంఘటన ప్రస్తుత సంవత్సరం ఫిబ్రవరి, మార్చి మాసంలోనే జరిగింది. అంటే ఈరోజుల్లో కూడా ఫిర్యాదులు చేస్తే చంపేస్తున్నారు మమ్మల్ని. ఇంక ఎక్కడ బ్రతకాలి, ఎవరికి చెప్పుకోవాలి. కాబట్టి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలందరము ఏకమైతే తప్ప, మనల్ని మనము రక్షించుకోలేము. ఎస్సీ సబ్ ప్లాన్ ఆమోదం పొందిన తరువాత, బీసీ సబ్‌ప్లాన్ గురించి పోరాడుదాం, మైనారిటీ సబ్‌ప్లాన్ గురించి పోరాడుదాం. మీరు పిలస్తే పలికేందుకు మేమున్నాం, మైనారిటీలు పిలిస్తే పలికేందుకు అల్లా ఉన్నాడు. కాని మేము పిలిస్తే పలికేందుకు దేవుడు కూడా లేడు. నా ఆవేదన కొంచెం అర్థం చేసుకోండి, మేము బాగుపడేందుకు సహకారం అందించండి. ఈ రాష్ట్రంలో శ్రీ దామోదరం సంజీవయ్య గారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు బీ.సీలకు రిజర్వేషన్ అమలు పరిచిన ఘనత దేశంలోనే మొట్టమొదటి సారిగా మన రాష్ట్రానికే దక్కింది. మనందరం ఒకరికి, ఒకరు తోడుగా ఉంటే తప్ప, మనము అభివృద్ధి సాధించుకోలేం. ఇంతకు ముందు కొంత మంది పెద్దలు జాషువా గురించి చెప్పారు గాని గబ్బిలం గురించి చెప్పలేదు. గబ్బిలంతో అంటాడు పొరపాటుగా మా ఇంటికి వచ్చినవి తెలిసింగా ఆ పూజారి నిన్ను దేవాలయానికి కూడా రానియ్యడు అంటాడు. అంటే ఒకసారి మా బాధల్ని అర్థం చేసుకోండి. అలాంటి మహా కవులను కూడా కులం పేరు చెప్పగానే తూ... దూరం జరగమని అన్నారు. అంతటి మహా కవిని కులం పేరు చెప్పగానే దూరం జరగమన్నారు. అటువంటి అవమానాలు అన్నీ భరించాం. ఈ నాడు గౌరవ ముఖ్యమంత్రి గారు, గౌరవ ఉప ముఖ్యమంత్రి గారు మంత్రి మండలి ఉప సంఘం మొత్తం కలిపి మమ్మల్ని ఏదో రకంగా గట్టున పడేద్దామనే ప్రయత్నం చేశారు. ఈరోజు ప్రతి ఒక్కరు మేము చేశాం, మేం చేశామని చెబుతున్నారు. ఎవరు చేసినా ఇది కాంగ్రెస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి మాత్రమే. విమర్శ కాదు గాని ఈ దేశంలో ఎవరూ పాలించనంతగా కమ్యూనిష్టు వారు 35 సంవత్సరాలు బెంగాల్ రాష్ట్రాన్ని పరిపాలించారు. మరి అక్కడ సబ్ ప్లాన్ ఎందుకు అమలుపరచలేక పోయారు. ఈ దేశంలో 35 సంవత్సరాలు ఏ పార్టీ వారు కూడా పాలించలేదు. ఆ అవకాశం వారికే దక్కింది. కాని అక్కడ అమలు పరచలేకపోయారు.

( శ్రీ మహ్మద్ జానీ గారు అధ్యక్ష స్థానం వహించారు )

ఇక్కడ మాత్రం అమలు పరుచుతూ ఉంటే దానికి ఒక కొరివి. దళితులు అభివృద్ధి సాధిస్తూ ఉంటే, 15 శాతంతోనే వీరు ఇంత అభివృద్ధి సాధించారు. ఎందుకంటే నాలాంటి తెల్ల కాలర్ వాళ్లను చూసి దళితులందరు ఇలానే ఉన్నారనుకొని చంద్ర బాబు నాయుడు గారు మాకు ఉద్యోగాలు లేకుండా చేశారు. ఉద్యోగాలను తీసేసి అవుట్ సోర్సింగ్ పెట్టారు, కాంట్రాక్టు లేబర్‌లను పెట్టారు. దళితులకు 15 శాతం ఉద్యోగాలు లేకుండా చేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబు నాయుడు గారు. మీరే తెలుసుకోండి, మీ చరిత్ర మీకే తెలుస్తుంది. మాకు 15 శాతం ఉద్యోగాలు రాకుండా అవుట్ సోర్సింగ్ పెట్టి, కంట్రాక్టు లేబర్‌లను పెట్టి మొత్తంగా ముంచేశారు. మాకు ఉద్యోగ అవకాశాలు లేకుండా చేశారు. లేకపోతే మా 15 శాతం ఉద్యోగాలు మాకు వస్తాయి.

(ప్రతిపక్ష సభ్యులు శ్రీమతి నన్నపనేని రాజకుమారి శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్, శ్రీ పోట్ల నాగేశ్వర రావు, శ్రీ బలసాని లక్ష్మీ నారాయణ, శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్, శ్రీ బోడకుంటి వేంకటేశ్వర్లు తదితర సభ్యులు తమ, తమ స్థానాలలో నిలబడి అభ్యంతరం వ్యక్తం చేస్తూ అంతరాయం కలగజేశారు.)

శ్రీ ఎం. సుధాకర్ బాబు : నేను సబ్ ప్లాన్ మీద చెబుతున్నాను. మా దళితులందరికి ఎవరెవరు అన్యాయం చేశారో ఒక్కరి పేరు కాకుండా అందరి పేర్లు చెబుతాను. దళితులకు అన్యాయం చేయలేదా? గుండె మీద చేయి వేసుకొని చెప్పండి. అవుట్ సోర్సింగ్ పెట్టింది మీరా? కాదా? చెప్పండి.

( అంతరాయం )

మ.3.10

(అంతరాయం కొనసాగింపు)

శ్రీ డొక్కా మాణిక్య వరప్రసాద్ : ఒక్క మనవి. శ్రీ సుధాకర్ బాబు కాంగ్రెస్ సభ్యులు. వారు మాట్లాడుతూ ఎస్.సి, ఎస్.టిల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ ఏ విధంగా కృషి చేసిందీ ఉదాహరణలతో వివరిస్తున్నారు. ప్రతి సభ్యునికి కూడా చెప్పుకోవడానికి ఈ వేదిక ఒక అవకాశం. ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళిక గురించి మాట్లాడినపుడు ఆయా పార్టీల సిద్ధాంతాలు, ఆలోచనలు చెప్పుకునే అవకాశం ప్రతి సభ్యునికి ఉంటుంది. కాంగ్రెస్‌పార్టీ హయాములో దళితులకు మేలు జరిగింది. మిగతా పార్టీ హయాములో జరగలేదని వారు చెప్తున్నారు. మీరు సవరించుకోండి.

(శ్రీమతి నన్నపనేని రాజకుమారి, శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్, శ్రీ పోట్ల నాగేశ్వరరావు, శ్రీ బలసాని లక్ష్మీనారాయణ, శ్రీ కపిలవాయి దిలీప్‌కుమార్, శ్రీ బోడకుంటి వెంకటేశ్వర్లు తదితర ప్రతిపక్ష సభ్యులు తమ తమ స్థానాలలో నిలబడి అభ్యంతరం వ్యక్తం చేయసాగారు).

(అంతరాయం)

శ్రీ ఎం.సుధాకర్ బాబుః అధ్యక్షా, నేను చెప్పేది వారిమీద నిందకాదు. ఆన్ రికార్డు సార్ ఇది. వాళ్ళ ప్రభుత్వం వచ్చిన తరువాత 15 శాతం ఉద్యోగాలు దళితులకు ఇవ్వాల్సి వస్తుందని ఉద్దేశ్యంతో ప్రభుత్వ ఉద్యోగాలు లేకుండా చేసింది.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

యాభై ఏళ్ళలో మేము చేశాము కాబట్టే మేము బాగుపడ్డాము. మీరు దళితుల మధ్య చిచ్చుపెట్టారు. దళితులకు ఉద్యోగం లేకుండా చేశారు. దళితులకు అన్యాయం చేసిన ఏకైక వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. ఈ రోజు దళితులు సక్రమంగా కలిసి ఉండలేకపోతున్నారంటే కారణం చంద్రబాబునాయుడు.

(అంతరాయం)

మా దళితుల మీద కక్ష కట్టి, కుట్ర పెట్టి, మా దళితులను విడగొట్టిన వ్యక్తి చంద్రబాబునాయుడుగారు. ఈనాడు చంద్రబాబునాయుడు చేసినదానికి అనుభవిస్తున్నారు. పాదయాత్రలు చేస్తున్నారు. అంతే తప్ప ఏమీ కాదు. మాకు జరిగిన అన్యాయాన్ని చెప్తున్నాము అంతే. సహకరించమని మిమ్మల్ని అడుగుతున్నామంతే.

(అంతరాయం)

ఆ సంఘటన అయిన తరువాత ఇప్పుడు కిరణ్‌కుమార్‌రెడ్డి గారి నాయకత్వంలో ప్రభుత్వ ఉద్యోగాలన్నీ భర్తీ చేసే ఉద్దేశ్యంతో మా దళితులకు 15 శాతం ఉద్యోగాలు ఇచ్చేశారు. 1,16,000 ఉద్యోగాలలో మా ఉద్యోగాలు మాకు వచ్చేశాయి. అందుకే మేము సంతోషపడుతూ కిరణ్‌కుమార్ రెడ్డి గారికి మా దళితుల తరఫున అభినందనలు తెలియజేస్తున్నాము.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

ఆరోజు వీళ్ళు 1,16,000 ఉద్యోగాలు రద్దు చేయకపోతే మాకు ఉద్యోగాలు వచ్చేవి కావు.

(ప్రతిపక్ష సభ్యుల నుండి అంతరాయం)

సార్ ఒక్క నిమిషంలో ముగిస్తాను. ఇది మా విధానం అని చెప్పాను. ఎవరూ నొచ్చుకోవద్దని, బాధ పడవద్దని నేను ముందే చెప్పాను. ఈరోజు కిరణ్‌కుమార్ రెడ్డిగారి ప్రభుత్వం 1,16,000 ఉద్యోగాలు భర్తీ చేయడంతో ఈ రాష్ట్రంలో ఉన్న దళితులందరూ చాలా ఆనందంతో ఉన్నారు. అదే విధంగా మైనింగ్‌లో తొంభై శాతం లైసెన్స్ ఇవ్వమని అడుగుతున్నాము. దళితుల భూములు కూడా లాక్కుని మైనింగ్ చేస్తున్నారు. దయచేసి మీరు స్పష్టమైన ఉత్తర్వులు ఇచ్చి కచ్చితంగా దళితుల భూములు దళితులకే దక్కేటట్లు, వారి భూములలో వారే మైనింగ్ చేసేటట్లు ప్రభుత్వం ఉత్తర్వులు ఇస్తే బాగుంటుందని నేను మీ ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను. అదే విధంగా పది సంవత్సరాలు అనే క్లాజు తీసివేయాలి. 65 సంవత్సరాలలో బాగుపడని మేము పది సంవత్సరాలలో ఎక్కడ బాగుపడతాము? దయచేసి ఆ క్లాజు తీసివేయమని మేము విజ్ఞప్తి చేస్తున్నాము. ఉప ప్రణాళికను బలపరచిన మీ అందరికీ, మరీ ముఖ్యంగా ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ గారికి, ఉప ప్రణాళిక సభ్యులందరికీ మా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాము. ఈ ఉప ప్రణాళికకు ముఖ్య కారుకులైన మా నాయకురాలు శ్రీమతి సోనియా గాంధిగారు ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డిగారికి ఆదేశాలిచ్చి ఈ కార్యక్రమం జరిపినందుకు అందరికీ నా హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తున్నాను.

(అంతరాయం)

డాక్టర్ కె.నాగేశ్వర్ ః తీర్మానం చేద్దాము సార్.

(అంతరాయం)

శ్రీ కొండ్రు మురళీమోహన్ ః ఎస్.సి, ఎస్.టి ఉప ప్రణాళిక అమలుకావాలని శ్రీమతి సోనియాగాంధిగారు ప్రధానమంత్రిగారికి లేఖ రాశారు. ఆమె రాసిన లేఖ స్ఫూర్తితోనే ఈరోజు ఇక్కడ చట్టమయ్యింది. అందుకే ఆమె నాయకత్వంలో ఈ దేశమంతా కూడా ఇంప్లిమెంట్ అవుతుంది.

(అంతరాయం)

డాక్టర్ కె.నాగేశ్వర్ ః సోనియాగాంధీగారి లేఖను మెన్షన్ చేస్తూ తీర్మానం చేయమనండి.

(అంతరాయం)

శ్రీమతి పుల్లా పద్మావతి (అసెంబ్లీ) ః అధ్యక్షా, అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ, అణగారిన వర్గాల అభ్యున్నతి అనేది అన్ని పార్టీల ఎజెండా. చివరికి నక్సలైట్లు కూడా ఆ వర్గాలను అభివృద్ధి చేయడమే ఎజెండాగా పెట్టుకున్నారు. కానీ అనుకున్నంత అభివృద్ధి జరగలేదనేది మన గుండెల మీద చెయ్యి వేసుకుని అందరూ ఒప్పుకోవాలి. 1974, 1979 సంవత్సరాలలో శ్రీమతి ఇందిరమ్మ చాలా సంస్కరణలు తీసుకువచ్చి మా బ్రతుకులలో వెలుగునింపిన

మాట వాస్తవమే. దళితుల ఓట్లతో పండగ చేసుకొని, మా కడుపులు మాడ్చి, మా ఆకలిని, బ్రతుకుల్ని పట్టించుకోకుండా ఉన్న నాయకులు పేరుకే ప్రణాళికలు పెట్టుకొని, వారిని పక్కదోవ పట్టించిన నాయకులు, వారి సాంప్రదాయానికి వ్యతిరేకంగా, విరుద్ధంగా శ్రీమతి సోనియాగాంధి గారి ఆదేశంతో పెద్దలు, పూజ్యులు ముఖ్యమంత్రిగారికి, ఉపముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజనర్సింహ గారికి, సోదరీమణి డాక్టర్ గీతారెడ్డిగారికి, బాలరాజున్న, ప్రసాదన్న, శైలజానాథ్ అన్న, కొండ్రు మురళి అన్న గార్లకు, సహకరించిన వాళ్ళందరికీ ఈ సభా ముఖంగా నేను శిరస్సు వంచి నమస్కరిస్తున్నాను. ఇది ఏదో ఆషామాషీగా వచ్చినది కాదు.

మ.3.20

మా ఆకలిని కూడా పట్టించుకోకుండా, మా బ్రతుకులను పట్టించుకోకుండా ఉన్నటువంటి నాయకులు, పేరుకే ప్రణాళికలను పెట్టుకుని, వాటిని ప్రక్కదోవ పట్టించిన వారందరికీ అతీతంగా, ఆ సాంప్రదాయానికి వ్యతిరేకంగా, విరుద్ధంగా శ్రీమతి సోనియా గాంధీ గారి ఆదేశంతో, పెద్దలు, పూజ్యులు, మాన్యులు శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రిగారు, శ్రీమతి గీతా రెడ్డి గారికి, కొండ్రు మురళీ గారు, బాలరాజు గారికి, శైలజా నాథ్‌గారికి మిగిలిన మంత్రి వర్గం అందరికీ, ఈ బిల్లులో పాల్గొన్న అందరికీ పేరు పేరునా, నా హృదయ పూర్వక అభినందనలు తెలియజేస్తూ, శిరసు వంచి నమస్కరిస్తున్నాను. ఎందుకంటే, ఈ బిల్లు ఏదో ఆషామాషీగా వచ్చింది కాదు. చాలా రోజులు ఎంతోమంది నాయకులతో, మేధావులతో చర్చించి, ఒక మంచి మనసుతో, ఉన్నతమైన ఆశయంతో, పవిత్రమైన భావంతో ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. ఈ వర్గాలకు చిన్న సహాయం చేస్తేనే జీవితాంతం గుర్తు పెట్టుకుంటాయి. అటువంటిది ఈ ఎస్.సి., ఎస్.టి., సబ్‌ప్లాన్ చట్టంగా రూపొందించినందుకు సోనియా గాంధీగారిని, కిరణ్ కుమార్ రెడ్డి గారిని, ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్య నాయకులను ఎల్లవేళలా గుండెల్లో పెట్టుంకుంటామనే మాట నిజం అధ్యక్షా.

(వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారిని పెట్టుకోరా అని ఒక ప్రతిపక్ష పార్టీ సభ్యులు అన్నారు.)

డా. జె. గీతారెడ్డి ః ఒక మహిళ మాట్లాడేటప్పుడు ఎందుకు కామెంట్ చేస్తారు?

శ్రీమతి పుల్లా పద్మావతి ః మీరు మాకు చెప్పవలసిన అవసరం లేదు అధ్యక్షా !

(అంతరాయం)

శ్రీమతి పుల్లా పద్మావతి ః సారీ ! అన్నా , మీరు నాకు చెప్పవలసిన అవసరం లేదు. పాపం, ఒక దళిత మహిళ అని లేకుండా మసాలా పద్మజ గారిని కూడా బయటకు పంపించేశారు. మేము

ఇంతమందిమి ఉన్నాము. ఎంతో గర్వంగా చేబుతున్నాము. ఎస్.సి., ఎస్.టి.లకోసం కాంగ్రెస్ పార్టీ, సోనియా గాంధీ గారు ఉన్నారని నిరూపించడానికి మేము గర్వంగా తల ఎత్తుకుని చెబుతాము. మీ దగ్గర నుంచి ఎవరూ లేరూ, అంతా ఖాళీయే. మీరూ, మీరు అంతా ఒకటే, మీ తరఫున బి.సి.లు దొరలే మాట్లాడాలి.

శ్రీ బి. వెంకటేశ్వర్లు : మా బి.సి.ల గురించి ఎందుకు మాట్లాడుతున్నారు?

శ్రీమతి పుల్లా పద్మావతి : అంటే, ఎస్.సి.ల గురించి మాట్లాడినప్పుడు మీరు మాట్లాడితే, ఏం లేదా? అన్నా ! మనం, మనం కలిసి ఉంటేనే మనల్ని ఎవరూ ఏం అనరు. ముందు మనం మనం కలిసి ఉండడం నేర్చుకోవాలి.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : ఏదైనా సబ్జక్టును మాట్లాడమనండి.

శ్రీమతి పుల్లా పద్మావతి : అధ్యక్షా, సుధాకర్ అన్న కానీ, ఇక్కడ ఎంతో మంది పెద్దలు చాలా విషయాలు చెప్పారు. అదేవిధంగా శ్రీ కచ్చా జార్జి విక్టర్ చెప్పిన అంశాలను చూస్తే అందరి అనుభవాలు కూడా నిజాలు. వీటిని మేము అనుభవించాము. ఈ వివక్షత, బాధ, మా చుట్టూ మురికి ఉంటుంది. మేము ఉన్న చోటే మురికి వాడలు ఉన్నాయి. ఆ మురికి గురించి మేము అనుభవిస్తున్నాము కాబట్టి, స్వయంగా మేము దళితులము కాబట్టి, ఆ బాధలు ఏమిటో మేము చెబుతున్నాము. మేము చెప్పే ఈ అంశాలను కొంచెం సీరియస్‌గా వినండి. ఎందుకంటే, మిమ్మల్ని మేము ఎందుకు క్వశ్చన్ చేస్తున్నామంటే, ఒక మంచి ఉద్దేశ్యంతో ఈ చట్టాన్ని చేస్తున్న సందర్భంలో రాజకీయ పార్టీలకు అతీతంగా అందరూ ఒప్పుకుంటారనే ఉద్దేశ్యంతో, మీరు దళితులను వ్యతిరేకించారా, లేదా అనే విషయాన్ని మీ గుండెల మీద చెయ్యి వేసుకుని చెప్పండి. రాజకీయాలకు అతీతంగా ఒక్క అడుగు ముందుకు వేస్తున్నాము, వారి జీవితాలు ఇప్పటికైనా బాగుపడతాయని, డబ్బులు వస్తేనే వాళ్ళ ఊర్లు, వాళ్ళ జీవితాలు బాగుపడతాయని, వాళ్ళ పిల్లలకు మంచి చదువులు వచ్చి, ఉద్యోగాలు వస్తాయని కనీస ఇంగిత జ్ఞానం అయినా మీ నాయకులు చేయలేకపోయారే? పాదయాత్ర ముఖ్యమైందా వారికి?

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : ఏం మాట్లాడుతున్నారు, ఇంగిత జ్ఞానం ఏమిటి?

శ్రీ బాలసాని లక్ష్మీనారాయణ : అధ్యక్షా, ఏం మాట్లాడుతున్నారో, చూడండి, ఇంగిత జ్ఞానం ఏమిటి? మీరు ఆ మాటలను సమర్ధించుకుంటున్నారా?

శ్రీమతి పుల్లా పద్మావతి : అవును అధ్యక్షా, ఉన్న మాట అంటే, ఉలుకు ఎక్కువ. నేను మాట్లాడుతున్నది నిజం కాదా?

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : మీరు పార్టీలు మార్చారు.

శ్రీమతి పుల్లా పద్మావతి : నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. నన్ను సస్పెండ్ చేయలేదు. అధ్యక్షా, నేను ఇంకా దళిత వాడలలోనే ఉంటున్నాను. ఎంతోమంది ఇన్‌సిస్టు చేసినా, ఈ వాడలలో ఉంటే అధికారులు మీ ఇంటికి రారు...

(అంతరాయం)

డా. జె. గీతారెడ్డి : ఒక దళిత మహిళ మాట్లాడుతుంటే, ఆమెను మాట్లాడనివ్వకుండా, అడ్డంపడడం పద్ధతి కాదు సార్. ఇది చాలా సున్నితమైన అంశం. మాట్లాడే హక్కు ఉన్న వాళ్ళు కాబట్టి, వారిని మాట్లాడనివ్వండి. మీకు అవకాశాలు వచ్చినప్పుడు మీరు మాట్లాడండి. ఆవిడకు మాట్లాడే స్వేచ్ఛ ఉంది, ఆవిడ మాట్లాడుతుంది. ఒక దళిత మహిళను మాట్లాడనివ్వకుండా అడ్డుకోవడం మంచి పద్ధతి కాదు. దయచేసివారిని కూర్చోమని చెప్పండి.

(ఈ సమయంలో ప్రతిపక్ష సభ్యులు 'ఇంగిత జ్ఞానం' అన్న పదాన్ని రికార్డుల నుంచి తొలగించాలని పట్టుబట్టారు.) (అంతరాయం)

శ్రీ డి. శ్రీధర్ బాబు : గౌరవ సభ్యురాలు ఏదో విషయం గురించి మాట్లాడుతున్న సందర్భంలో if there is anything unparliamentary, Sir, you may remove from the records.

శ్రీ పుల్లా పద్మావతి : అధ్యక్షా, ఇందులో అన్‌పార్లమెంటరీ పదం ఉంటే, తొలగించండి. అలాగే, మేము బాధలో ఉన్నాము కాబట్టి, ఒక వెలుగు కనపడింది కాబట్టి సంతోషంగా చెపుతున్నాము. గతంలో మాకు ఎన్నో అన్యాయాలు జరిగాయి. అయితే, ప్రస్తుతం మాకు ఒక ఆశాకిరణం లాగా ఒక అడుగు మా కోసం ముందుకు పడిన వెంటనే అడ్డుకోవడానికి ప్రయత్నం చేశారనే బాధతో నేను చెప్పడం జరిగింది కానీ, అంతకన్నా వేరే ఉద్దేశ్యం నాకు లేదు. గతంలో ఒక పార్టీ నుంచి మరొక పార్టీలోకి వచ్చానని కొంతమంది ప్రతిపక్షసభ్యులు అన్నారు. దానికి నేను సమాధానం చెప్పాలి. అందులో 150 మంది సంతకాలు పెట్టిన సందర్భాలు కూడా ఉన్నాయి. అందులో గొప్ప గొప్ప వాళ్ళు కూడా పెట్టారు. అధ్యక్షా, సారీ.

(అంతరాయం)

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ ః అధ్యక్షా, మేము మాట్లాడితే, మమ్మల్ని మాట్లాడనివ్వరు, వాళ్ళు అన్ని మాటలు మాట్లాడుతుంటే ఊరుకుంటారా? ఒక దళిత మహిళ వాస్తవాలు మాట్లాడనివ్వండి. ఆ తెరచాటు వ్యవహారాలు ఏమిటో చూడనివ్వండి.

శ్రీ పోట్ల నాగేశ్వరరావు ః ఆ 150 మంది పేర్లు చెప్పమనండి. ఎందుకంటే, ఆ దళిత మహిళ నోరును ఇక్కడే నొక్కేస్తున్నట్లు కనిపిస్తోంది.

(అంతరాయం)

శ్రీమతి పుల్లా పద్మావతి ః అధ్యక్షా, వెనుకబడిన వర్గాల సమస్యలకు సంబంధించి నేను గతంలో వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి గారి దృష్టికి కూడా తీసుకువెళ్ళాను. కొంచెం ఆలశ్యం అయినా, అందరికీ ప్రయోజనం చేకూర్చే విధంగా ఈ బిల్లును చట్టంగా తీసుకువస్తున్నందుకు అందరికీ పేరు పేరునా కృ తజ్ఞతలు తెలియజేసుకుంటూ, నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. ఇంకా చాలా విషయాలు మాట్లాడాలని అనుకున్నాను కానీ, చాలా మంది సభ్యులు నేను మాట్లాడిన మాటలను డైవర్ట్ చేస్తున్నారు. అయినప్పటికీ ఈ బిల్లును గౌరవిస్తూ, అందరికీ మరొక్కసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను.

***మ.3.30***

శ్రీ బి. వెంకట రావు (నామినేటెడ్) ః అధ్యక్షా! ఆంధ్రప్రదేశ్ ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్ మీద మాట్లాడే అవకాశం ఇచ్చినందుకు మీకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఎస్.సి., ఎస్.టి ప్రజలు అనాదిగా అణగద్రొక్కబడుతూ, అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారు. మన దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 65 సంవత్సరాలు అయినప్పటికీ కూడా వీరు అన్ని రంగాలలో వెనకబడి ఉన్నారు. వీరు అభివృద్ధి చెందడానికి తగిన చట్టాన్ని తీసుకువచ్చి, వారి కోసం తగిన నిధులు కేటాయించాల్సిన బాధ్యత కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలమీద ఉంది. భారత రాజ్యాంగం 46వ అధికరణలో పేర్కొన్న ఆదేశిక సూత్రాలకనుగుణంగా ఎస్.సి., ఎస్.టి ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వాలు తగిన చట్టాన్ని తీసుకురావలసిన అవసరం ఉంది. అంతేగాక వీరు సామాజిక, ఆర్థిక, విద్య, సాంస్కృతిక రంగాలలో సత్వరమే అభివృద్ధి చెందటానికి తగిన చట్టాన్ని తీసుకువచ్చి, పంచవర్ష, వార్షిక ప్రణాళికల ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తగిన నిధులు ఏర్పాటు చేయాలని ఒక ప్రక్కన కేంద్ర ప్రభుత్వం, మరొక ప్రక్కన ప్లానింగ్ కమీషన్ కూడా, ఎస్.టిల గురించి ఐదవ ప్రణాళికలో, ఎస్.సిల గురించి ఆరవ పంచవర్ష ప్రణాళికలో చెప్పింది. శ్రీమతి ఇందిరాగాంధీగారు మన దేశ ప్రధానిగా ఉన్నప్పుడే ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్‌లు మొదలయ్యాయి. అప్పటినుంచి ఎన్ని చట్టాలు చేసినా, ఎన్ని నిధులు సమకూర్చినా వారు ఆశించిన మేరకు అభివృద్ధి చెందలేకపోయారు. కాబట్టి ఈ ప్రజలని సమాజంలోని ఇతర ప్రజలతో సమానంగా అభివృద్ధి చేయాల్సిన బాధ్యత కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలమీద ఉంది. ఈ సందర్భంలో బాగా

ఆలోచించి, యు.పి.ఎ అధ్యక్షురాలు శ్రీమతి సోనియాగాంధీగారి సలహా మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారు ఈ సబ్‌ప్లాన్‌ని చట్టపరం చేయాలని అనుకున్నప్పుడు. అయితే దీనికి ఉన్నటువంటి అడ్డంకులు ఏమిటి? వీటిని ఏ విధంగా తొలగించాలి, ఏరకమైన మార్పులు తీసుకురావాలో ఆలోచించి సమగ్రమైన అధ్యయనం చేయడానికి ఉపముఖ్యమంత్రి శ్రీ రాజనరసింహ గారి అధ్యక్షతన క్యాబినెట్ సబ్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సబ్ కమిటీ రాష్ట్రంలో విస్తృతంగా తిరిగి సంబంధిత అధికారులతో మాట్లాడి, లబ్దిదారులతో ఒకసారి చర్చించి ఒక సమగ్రమైన రిపోర్టు తయారు చేయడం జరిగింది. ఆ రిపోర్టును ఆధారం చేసుకుని ఈ బిల్లు తయారు చేశారని అనుకుంటున్నాము. ఇది మంచి బిల్లు. దీనిలో కొన్ని సవరణలు జరగాలి. ఎందుకంటే కొన్ని వందల సంవత్సరాల నుంచి వెనకబడిన ఎస్.సి., ఎస్.టి ప్రజలు కొన్ని సంవత్సరాలలోనే అభివృద్ధి చెందడం సాధ్యం కాదు. ఇతర ప్రజలతో సమానంగా అభివృద్ధి చెందాలంటే సమయం పడుతుంది కాబట్టి, ఆ పది సంవత్సరాలు అనే పదాన్ని తొలగించితే బాగుంటుంది. ఏదిఏమైనా మన దేశంలో ఏ రాష్ట్రంలో కూడ ప్రవేశపెట్టనటువంటిది, కిరణ్‌కుమార్ రెడ్డి గారు సంస్కరణలను ప్రవేశపెట్టడం చాలా సంతోషించవలసిన విషయం. ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు రాష్ట్ర ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని హృదయపూర్వకంగా అభినందిస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ కందుల లక్ష్మీదుర్గేష్ ప్రసాద్ (అసెంబ్లీ) ః అధ్యక్షా! ఈ మధ్య మహారాష్ట్రలో మా పార్టీకి సంబంధించినటువంటి ఒక కార్యక్రమానికి మేము వెళ్ళడం జరిగింది. అంతకు ముందురోజే పార్లమెంటులో, ముంబైకి సంబంధించిన హిందూ మిల్స్‌లో కొంత భాగాన్ని అంబేద్కర్ మహాశయుని పేరిట ఉన్నటువంటి పార్కుకు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నటువంటి దరిమిలో, లాసూర్‌లో ఒక సమావేశం జరిగింది. అక్కడ కాంగ్రెసు పార్టీకి చెందిన దళితులతో పాటుగ, దళిత ఉద్యమాలలో పాల్గొనే అనేక మంది నేతలు కూడా పార్టీ రాజకీయాలకు అతీతంగా పాల్గొన్నారు. వారందరూ కూడా అంబేద్కర్ పేరిట పార్కును కేటాయించినందుకు అభినందిస్తూ, దానితోపాటు ఈ దేశ రాజకీయ చరిత్ర లోనే మొట్టమొదటిసారిగా ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్‌ను ఏర్పాటు చేసి, దానికి చట్టబద్ధత కల్పించినందుకు ఆంధ్రప్రదేశ్ పార్టీ నేతృత్వాన్ని, శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి గారిని అభినందిస్తూ ఒక తీర్మానాన్ని చేశారు. ఇది మొత్తం దేశంలోనే ఒక చరిత్రాత్మకమైన కార్యక్రమంగా వారు అభివర్ణించారు. ఆ రోజు ఆ కార్యక్రమంలో పాల్గొన్నందుకు చాలా ఆనందం కలిగింది.

ముఖ్యంగా దళితులకు, ఆదివాసీలకు సంబంధించి ఈ రాష్ట్రంలో సముచితమైన కార్యక్రమాలను ఏర్పాటు చేసే నేపథ్యం ఖచ్చితంగా కాంగ్రెసు ప్రభుత్వానికి మాత్రమే దక్కుతుందనే మాటను విస్పష్టంగా చెప్పగలుగుతాను. ఆనాడు అంబేద్కర్ మహాశయుడు ఇచ్చిన స్ఫూర్తి ఏదైతే ఉందో ఆ స్ఫూర్తిని అందిపుచ్చుకొని, శ్రీమతి ఇందిరా గాంధీగారు, మహానేత, ఉక్కుమహిళ ఈ దేశంలో ఉన్నటువంటి అట్టడుగు వర్గాల కోసం, ఎన్నో కార్యక్రమాలు చేయడమే కాకుండా వారందరినీ మెయిన్ స్ట్రీమ్‌లోకి తీసుకువచ్చిన విషయాన్ని గుర్తుచేసుకోవాలని మనవిచేస్తున్నాను. అంతేకాదు, ఆ తరువాత

వచ్చినటువంటి కాంగ్రెసు ప్రభుత్వాలు మనందరికీ తెలుసు. ఇవాళ, రాజకీయంగా ఎన్ని విభేదాలు ఉన్నా, అందరూ చెప్పుకోవలసిన మాట ఒకటి ఉంది. అది దళితుల పక్షపాతిగా ఉండే పార్టీ కాంగ్రెసు పార్టీ అని అందరి హృదయాలలో చిరస్థాయిగా నిలిచిపోతుంది. ఆ పరంపరలో భాగంగా, ఈ రాష్ట్రంలో ఎన్నో కార్యక్రమాలలో వారికి చట్టబద్ధత కల్పించి, నిధులు కేటాయించాలని అనుకున్నప్పటికీ, అన్ని ప్రభుత్వాలు కొద్దో, గొప్పో ప్రయత్నం చేసిన నేపథ్యం ఉన్నప్పటికీ, పూర్తి స్థాయిలో దళితులకు, ఆదివాసీలకు ఒక ప్రత్యేక కార్యక్రమాన్ని చేపట్టడం ద్వారా, దానికి చట్టబద్ధత కల్పించడం ద్వారా వారికి సంక్షేమాన్ని కల్పించడమే కాకుండా, వారిలో అభివృద్ధిని కూడా తీసుకురావాలనే ఏకైక ఆలోచన తోటి చట్ట రూపంలోకి తీసుకువచ్చిన మొట్టమొదటి ప్రభుత్వం, చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయే ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ కాంగ్రెసు ప్రభుత్వమని ఈ సందర్భంగా సగర్వంగా మనవి చేస్తున్నాను. అందులో శాసన మండలి కూడా ప్రధాన భూమికను పోషించింది. దీనిమీద మండలిలో చర్చ జరిగినపుడు, ముఖ్యమంత్రిగారు స్పందించి, త్వరలోనే సబ్‌కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. అదేవిధంగా చాలా ప్రోగ్రెసివ్ ఆలోచనలు ఉన్నటువంటి నాయకులు శ్రీ రాజనరసింహగారు కానీ, శ్రీమతి గీతారెడ్డిగారు కానీ, మంత్రులందరూ కలిసి ఏమాత్రం కూడా జాప్యం చేయకుండా సంవత్సరం తిరగకుండానే ఒక బిల్లును తీసుకురావడం అనేది, ఈ దేశ రాజకీయ చరిత్రలో రాజకీయాలకు అతీతంగా అత్యున్నతమైన కార్యక్రమమని నేను మనవి చేస్తున్నాను. చాలా సందర్భాలలో అనేక చట్టాలు రూపొందించబడినా, వాటిని అమలు చేయడంలో తీవ్రమైన జాప్యం జరుగుతోంది. కానీ ఈ కమిటీ చేసిన సిఫారసులు ఎంత అత్యద్భుతంగా ఉన్నాయంటే, రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రిగారి ఆధీనంలో ఉన్నటువంటి కమిటీలతో పాటూ, క్షేత్ర, మండల, పట్టణ, నగర స్థాయిలలో కూడా వివిధ కమిటీలను ఏర్పాటు చేసి ఈ బిల్లును తీసుకురావడానికి చేసిన ప్రయత్నాన్ని మనందరం కూడా స్వాగతించాలని కోరుతున్నాను. ఈ చట్టం ద్వారా ఏదైతే దళితులకు సముచితమైనటువంటి ప్రాధాన్యతని కలిపిస్తున్నాయో. సహజంగా ఈ సమాజంలో వారున్నటువంటి స్థాయికానీ, వారికున్నటువంటి జనాభా నిష్పత్తి గానీ, చట్టంద్వారా వారికి కనీస సౌకర్యాలను సమకూర్చవలసిన గురుతర బాధ్యత, సంక్షేమ రాజ్యంగా చెప్పుకునేటువంటి మన భారత రాజ్యాంగం ఏదైతే మనకు ఇచ్చిందో అందులో ఉందనే మాటని మరొకసారి మనం గుర్తు చేసుకుందాము.

3.40 pm

ఈరోజు ఒక అత్యుత్తమైన చట్టాన్ని తీసుకరావడం జరిగింది. మన దేశంలో ఉన్నటువంటి ప్రధానమైన లోపం ఏమంటే – lack of enactment ఒకటైతే, ఎనాక్ట్‌మెంటు ఉన్నప్పటికీ non-enforcement of the Acts అన్నది మరొకటి వుంది. ఎన్‌ఫోర్స్ చేయలేకపోతున్నామనే మాటను దృష్టిలో పెట్టుకోవలసిన అవసరం వుంది. అయితే ఇక్కడ మనకున్నటువంటి ఎగ్జిక్యూటివ్ గానీ, పాలసీ మేకర్స్ గానీ, అంతిమంగా జుడీషియరీ గానీ ఇందులో ప్రధానమైన భూమికను నిర్వహించి దీన్ని అమలు చేయడానికి పూర్తి స్థాయిలో కృషి చేసే అవకాశాన్ని ఈ చట్టం కల్పిస్తోంది. ఇంతకు ముందు చాలా మంది పెద్ద నాయకులు ఒక మాట చెప్పారు. ఈ ప్రభుత్వం చట్టమైతే తీసుకొచ్చింది గానీ దీన్ని ఎలా అమలు చేస్తారని అన్నారు.

మొత్తం బాధ్యతను ప్రభుత్వం మీద పెట్టడం సమంజసం కాదు. ఇక్కడున్న పార్టీ నేతలకు నేను ఒక మాట మనవి చేస్తున్నాను. ప్రభుత్వం చట్టం తీసుకొచ్చినంత మాత్రాన దాన్ని అమలు చేసే బాధ్యత కేవలం ప్రభుత్వం మీద మాత్రమే ఉందనే మాట సరైనది కాదు. ఎవరమైతే రాజకీయ నాయకులమని చెప్పుకుంటున్నామో, ఎవరైతే ప్రజా ప్రతినిధులమని చెప్పుకుంటున్నారో, మనందరి మీద కూడా గురుతరమైన బాధ్యత వుంది. ఈ చట్టం రావాలని కోరుతున్న ప్రజా సంఘాల మీద కూడా బాధ్యత వుంది. అందరూ సమిష్టిగా క్షేత్ర స్థాయిలో అమలుపరిస్తే తప్ప మనం అనుకుంటున్న లక్ష్యాన్ని సాధించలేమని ప్రతి ఒక్కరూ గుర్తెరగాలని మనవి చేస్తున్నాను.

ఈరోజు ఈ చట్టం విషయంలో ప్రజలకు అవగాహన కల్పించవలసిన బాధ్యత మన మీద వుంది. ఈ చట్టం దేని కోసం నిర్ధేశించబడిందో, ఏ లక్ష్య సాధన కోసం ఈ చట్టం వచ్చిందో, ఎవరు దీని ఫలాలు అందుకోబోతున్నారో వారికి తెలియజేయాలి. అనేక మంది దళిత మిత్రులకు పూర్తి స్థాయిలో అవగాహన కల్పించవలసిన అవసరం వుంది. దీంతోబాటు ప్రజా జీవితంలో కూడా చైతన్యం తీసుకొచ్చి, చట్టం అమలులో ప్రతి ఒక్కరూ వాచ్‌డాగ్‌లా వుండేలా మనమందరమూ కృషి చేయవలసిన బాధ్యతను మరొకసారి గుర్తు చేస్తూ, ఈ దిశలో మనమందరమూ ప్రయాణం చేయాలని గట్టిగా నమ్ముతూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి నన్నపనేని రాజకుమారి (అసెంబ్లీ) : అధ్యక్షా, అంటరానితనం ఉండకూడదన్నది గాంధీ సిద్ధాంతం . అంటరానివాడు అందలం ఎక్కాలన్నది అంబేద్కర్ రాజ్యాంగం, అంటరానివాడు లేకుండా చేస్తామన్నది రాజకీయ వాగ్దానం, అంటరానితనం రూపుమాపుతామని మేమంటే మేమని వాదించుకునేది రాజకీయ నాయకులు . మహాత్మా గాంధీ గారి దగ్గరి నుంచీ, అంబేద్కర్ గారి దగ్గరి నుంచీ, రాజకీయ అగ్రనాయకుల నుంచీ, పరిపాలకుల నుంచీ ప్రతి ఒక్కరూ కూడా అంటరానితనం రూపుమాపాలని, అట్టడుగు పేద బలహీన వర్గాలకు అండగా వుంటామని చెబుతున్నది మనం వింటున్నాం . చాలా వరకు దాన్ని రూపుమాపగలిగాం . మహాత్మాగాంధీ పిలుపును అందుకుని, స్వతంత్ర సమరంలో పాల్గొన్న అనేక మంది స్ఫూర్తితో అనేక రాష్ట్రాలలో మనమంతా రాజకీయాలలో వున్నపుడు వారందరితో ఓట్లు వేయించుకుంటున్నాం . వారిని సమానంగా చూడాలి, ఊరికి దూరంగా వుండకూడదు. నాగరికత పెరుగుతున్న కాలంలో దేశంలో అంటరానితనం ఉండకూడదని అంటున్నాం . ఆ విషయంలో అన్ని పార్టీలు, స్వచ్ఛంద సంస్థలు చాలా పాటుపడుతున్నాయి. చాలా వరకు విజయం సాధించగలిగాం . ఇంతకు ముందు సుధాకర్ బాబు గారు మాట్లాడినపుడు ఒక మాట అన్నారు. ఇప్పటికీ కూడా కర్నూలు జిల్లాలో మొన్న ఈ విధంగా జరిగిందని చెప్పారు. అక్కడ, ఇక్కడ వున్నది మీ ప్రభుత్వమే. ఎందుకని ఊరుకున్నారు? ఎందుకని వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోలేదో వారు చెప్పలేకపోయారు. అలాంటివి అక్కడక్కడ ఇంకా జరుగుతుండడం దురదృష్టకరం . కాంగ్రెస్ పార్టీ గానీ, తెలుగుదేశం పార్టీ గానీ కొన్ని మంచి పనులు చేస్తున్న మాట వాస్తవం, కాదనడం లేదు. కానీ చేయగలిగినంత చేయలేదన్నది చాలా మంది అభిప్రాయం . ఉదాహరణకు ఇందిరాగాంధీ గారు బ్యాంకులను జాతీయం చేసి, సామాన్య పేద

వారు, దళితులు బ్యాంకుల దగ్గరకు వెళ్లాలని చేసిన దాన్ని మేము హర్షిస్తాం . సంజీవయ్య గారిని ఈ రాష్ట్ర ముఖ్యమంత్రిగా చేసిన విషయాన్ని హర్షిస్తాం . మీరాకుమార్ గారిని లోక్‌సభ స్పీకర్‌గా పెట్టినందుకు కాంగ్రెస్ పార్టీని అభినందిస్తున్నాం . అయితే సంజీవయ్య గారిని ముఖ్యమంత్రి పదవి నుంచి దించిన దాన్ని హర్షించలేం . ఆరోజు తెలుగుదేశం పార్టీ వచ్చినపుడు యన్.టి.రామారావు గారు ఆ పార్టీ జెండా గుర్తులోనే పేదవాడి యొక్క శ్రమ, రైతుల చిహ్నం, కార్మికుల చిహ్నం, ఒక పేదవాడి గుడిసె బొమ్మ వేసి, ఆయన ఏవిధంగా తపించారో ఒకసారి గుర్తు చేసుకోవాలి. ఆరోజు యన్.టి.రామారావు గారు బలహీన వర్గాలకు కూడు, గూడు, గుడ్డ వుండాలని తపించారు. అంతకు ముందు ఇళ్లంటే రెండు బొంగులు, రెండు తాటాకులుండేవి. అలా గాకుండా పక్కా ఇళ్ల నిర్మాణం చేపట్టిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. ఆయన ముఖ్యమంత్రి కాగానే తెలంగాణా ప్రాంతంలో దళిత వర్గానికి చెందిన మహేంద్రనాథ్ గారిని రెవెన్యూ మంత్రిగా చేసిన సంగతిని గుర్తు చేస్తున్నాను. యన్.టి.రామారావు గారు ఒక ఓపెన్ యూనివర్శిటీని ఏర్పాటు చేసి, దానికి అంబేద్కర్ యూనివర్శిటీగా నామకరణం చేసిన విషయాన్ని కూడా ఈ సంద ర్భంగా గుర్తు చేస్తున్నాను. తర్వాత చంద్రబాబు నాయుడు గారు దళిత వర్గానికి చెందిన బాలయోగి గారిని లోక్‌సభ స్పీకర్‌గా చేశారు. ఇక్కడ దళిత మహిళ అయిన ప్రతిభా భారతిని శాసనసభకు స్పీకర్‌గా చేశారు. దళిత వర్గానికి చెందిన కడియం శ్రీహరి లాంటి వారికి పెద్ద పెద్ద పోర్ట్‌ఫోలియోలు ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ శ్రమదానం, జన్మభూమి కార్యక్రమం పేరుతో గానీ, ఐటి రంగంలో గానీ, గ్రామీణ ప్రాంతాలలో పేదవారికి పక్కా ఇళ్లు నిర్మాణం చేసి ఇవ్వడం ...

(ఈ సందర్భంగా అధికార పార్టీ సభ్యులు జోక్యం చేసుకుని మాట్లాడుతూ – మా డెప్యూటీ సియం గారి గురించి కూడా చెప్పండని అన్నారు.)

వారి గురించి కూడా చెబుతాను. సంజీవయ్య గారి గురించి, మీరా కుమార్ గురించి చెప్పినపుడు ఎదు రుగా కూర్చున్న దామోదర రాజ నర్సింహ గారి గురించి ఎలా మరచిపోతాను? మీరు మరచిపోతారేమో ! విజయభాస్కర్ రెడ్డి గారి ప్రభుత్వంలో నేను చీఫ్ విప్‌గా వున్నపుడు కోనేరు రంగారావు గారు ఉప ముఖ్యమంత్రిగా వున్నారు, జగన్నాథరావు కూడా ఉప ముఖ్యమంత్రిగా పని చేశారు. అక్కడ(ట్రెజరీ బెంచెస్) కూర్చున్న వారికంటే నాకు రాజకీయ అనుభవం ఎక్కువగా వుంది. ఈరోజు ఉప ముఖ్య మంత్రిగా వున్న దామోదర రాజ నర్సింహ గారిని ఎలా మరచిపోతాను? నేను ఎవ్వరినీ విమర్శించడం లేదు, ఎందుకు ఉలిక్కిపడుతున్నారు.

శ్రీ యం. సుధాకర్ బాబుః (మైకు లేదు) మాపార్టీ ఒక దళితుణ్ని ఈ రాష్ట్రానికి ముఖ్యమంత్రిని చేసింది. కనీసం మీ పార్టీకి ఒక దళితుణ్ని అధ్యక్షునిగా చేయండి.

శ్రీమతి నన్నపనేని రాజకుమారిః మీరు కూడా చేయండి. స్పీకర్ పదవి, ముఖ్యమంత్రి పదవి మీ చేతుల్లో వుంది. పిసిసి అధ్యక్ష పదవి వుంది. ఒక దళితున్ని నియమించండి .

మ.3.50

అధ్యక్షా, నేను ఏమైనా తప్పుగా మాట్లాడానా? రికార్డు చూడండి.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మీ పని మీరు కానివ్వండి.

(సభలో నవ్వులు)

శ్రీమతి నన్నపనేని రాజకుమారి : అధ్యక్షా, మీరైనా అర్థం చేసుకున్నారు.

అధ్యక్షా, దళితుల బిడ్డలు కూడా బాగా చదువుకోవాలని ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, బయో టెక్నాలజీని తీసుకువచ్చి ఎన్నో రకాలుగా చంద్రబాబు నాయుడు గారు చేసిన కృషికి కేంద్ర మంత్రులు మాధవ్‌రావు సింధియా గారు, రాజేష్ పైలట్ గారు, దిగ్విజయ్ సింగ్ గారు మొదలైన వాళ్లంతా మెచ్చుకున్నారు. చివరకు రాహుల్ గాంధీ గారు కూడా మా నాన్న గారి ఆలోచనలను చంద్రబాబు నాయుడు గారు అమలు పర్చారని అన్నారు. కావాలంటే రికార్డు కూడా ఉంది. చూడండి. మంచిని మంచిగా చెబుతున్నారని మేము అంటున్నాము. . ఈ రోజు ఈ ప్రభుత్వం పెట్టినటువంటి సబ్-ప్లాన్‌కు కచ్చితంగా అందరం మద్దతు ఇస్తాం. వ్యతిరేకించం. కాని, కొన్ని సవరణలు చేయాలని చెప్పాం. కొన్ని సూచనలు చేయడానికి ముందుకు వచ్చాం.

గతంలో కాలనీలు గ్రామాలలో ఎక్కడో దూరంగా కట్టే వాళ్లు. ఎన్.టి. రామారావు గారు కాని, తరువాత వచ్చిన చంద్రబాబు నాయుడు గారు కాని గ్రామాలలో పక్కా ఇళ్లు కట్టించారు. ఇప్పుడున్న కాంగ్రెస్ ప్రభుత్వం కూడా గ్రామాలలో పక్కా ఇళ్లు, ఇందిరమ్మ కాలనీలు కడుతున్నారు. వాటిని ఊరికి దూరంగా కాకుండా, దగ్గరగా ఉండే విధంగా నిర్మాణం చేయాలని అంటున్నాము. తెలుగు దేశం హయాంలో కమ్యునిటీ హాళ్లను కూడా నిర్మించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాను. కాలనీలలో సిమెంట్ రోడ్లను వేసిన సంగతిని, మరుగుదొడ్లను నిర్మించిన విషయాలను గుర్తు చేస్తున్నాను. ఈరోజు బలహీన వర్గాల కాలనీలలో మరుగుదొడ్లు లేక వారు చాలా ఇబ్బందులు పడుతున్నారు కాబట్టి మరుగు దొడ్ల నిర్మాణం చేపట్టాలని ముఖ్యమంత్రి గారిని, ఉప ముఖ్యమంత్రి గారిని మీ ద్వారా కోరుతున్నాను.

రెండవది, చదువుకునే బలహీన వర్గాల పిల్లలకు, దళిత పిల్లలకు దుస్తులు సరిగా లేవు. వాళ్లు చదువుకునే హాస్టళ్లలోని బాత్రూంలకు తలుపులు లేవు, నీళ్లు లేవు. కప్పుకోవడానికి దుప్పట్లు లేవు. పండుకోవడానికి మంచాలు లేనందున అనేక మంది దళిత పిల్లలు ఇబ్బందులు పడుతున్నారు. అలాగే, అక్కడ ఆసుపత్రి సౌకర్యం కూడా లేదు. డాక్టర్లు సరిగా ఉండడం లేదు. ఉపాధ్యాయులు గ్రామాలలో

ఉండడం లేదు. ఎస్సీ, ఎస్టీ పిల్లలు చదివే చోటే కాదు, అనేక గ్రామాలలో వీరు నివసించే ప్రాంతాలలో మరుగుదొడ్ల సౌకర్యం, ఆస్పత్రుల సౌకర్యం, ప్రయాణ సౌకర్యం కల్పించాలి. మా జిల్లాలో కొన్ని ప్రాంతాలను నేను ఇటీవల చూశాను. ఎక్కడా కూడా రోడ్లు సరిగా లేవు. రోడ్లన్నీ పాడైపోయాయి కాబట్టి బస్సులు లేవు. బస్సులు లేవు కాబట్టి గ్రామాలకు టీచర్లు కాని, డాక్టర్లు కాని, సంఘ సేవకులు కాని వెళ్లడం లేదు. చివరకు అంగన్‌వాడీ టీచర్లు కూడా వెళ్లడం లేదు. ఈ పరిస్థితి అనేక గ్రామాలలో ఉంది. కనీస మౌలిక సదుపాయాలను కల్పించే దానికి సూచన చేయడానికి మాట్లాడుతున్నాను తప్ప ఏదో పండితురాలనని కాదు, లేక కాంగ్రెస్ పార్టీని విమర్శించాలని కాదు. మీరు చేశారా? మేము చేశామా అని కాదు. అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో కొంత అభివృద్ధి జరిగింది. ఎన్.టి. రామారావు గారి పీరియడ్‌లో కొంత అభివృద్ధి జరిగింది, చంద్రబాబు నాయుడు గారున్నప్పుడు చాలా వరకు చేశారు. అవ్వన్నీ ప్రజలకు తెలుసు.

కాంగ్రెస్ ప్రభుత్వం అక్కడ కేంద్రంలోను, ఇటు రాష్ట్రంలోను రెండవ సారి అధికారంలోకి వచ్చిన తరువాత చాలా ఆలస్యంగా ఈ ఆలోచన చేసిందని, ఇంకా ముందు చేసి ఉంటే ఇంకా బాగుండేదని అంటున్నాము. ఇప్పుడు ఎన్నికలు వచ్చే సమయంలో చేశారేమిటని మేము ఊరికే అడుగుతున్నాం. ఇప్పటికైనా మించి పోయింది లేదు. మంచి ఆలోచన చేశారు. దానికి మేము అభినందిస్తున్నాము.

ఇంకొక విషయం.. శ్రీమతి గీతారెడ్డి గారి గురించి ప్రొఫెసర్ కోదండరాం గారు మాట్లాడిన దానిపై క్షమాపణ చెప్పారు కదా అని ఉదయం సభ్యులెవరో మాట్లాడుతూ అన్నారు. కోదండరాం గారు మాట్లాడిన దానిపై నేను తెనాలిలో ఉండి ఖండించాను కూడా. ఈ మధ్య ఏ జిల్లా వార్తలు ఆ జిల్లా సంచికలలోనే వస్తున్నాయి. ఇక్కడ నుండి స్టేట్‌మెంట్ ఇస్తే రాష్ట్రమంతా వచ్చేది. కాబట్టి అటువంటివి ఎవరన్నా సహించకూడదు. ముఖ్యంగా, ఒక తోటి మహిళపైన అటువంటి మాటలు అన్నారు. అందులో వాళ్ల అమ్మ ఈశ్వరీబాయి గారు చాలా గొప్ప వ్యక్తి. ఒక శక్తి. తరువాత గీతారెడ్డి గారు కూడా చాలా హుందాగా ఉంటారని మా నాయకుడు కూడా ఇంతకు ముందు మాట్లాడుతూ చెప్పడం జరిగింది. ఆమెకు మంచి పేరు ఉంది. అటువంటి ఆవిడను పట్టుకొని 'కర్రు కాల్చి వాతలు పెడతానంటే' కాంగ్రెస్ వాళ్లు స్పందించలేదు. తెలుగు దేశం వాళ్లం స్పందించాం. ఆ సంఘటన జరిగిన తరువాత ఈ సభ జరుగుతోంది కాబట్టి ఈ సభలో దానిని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఇటువంటి మాటలు ఎవరూ మాట్లాడకూడదని, క్షమించరాని విషయమని మీరు కూడా ఖండించాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఈరోజు ప్రవేశపెడుతున్న బిల్లు సక్రమంగా ఉండాలి. శాశ్వత పరిష్కారంగా ఉండాలని కోరుకుంటున్నాము. రెండవది, కొన్ని సవరణలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉంది. స్వప్రయోజనాల కోసమో, రాజకీయం కోసమో కాకుండా చిత్తశుద్ధితో చేయాలని మేము కోరుకుంటున్నాము. ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ పి.జె. చంద్రశేఖర రావు( అసెంబ్లీ ) ః అధ్యక్షా ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ మీద మాట్లాడడానికి అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు సంబంధించిన బిల్లుపై చర్చిస్తున్నటువంటి నేపథ్యంలో, ఈ విషయాన్ని రాజకీయ కోణం నుండి కాకుండా, సామాజిక కోణం నుండి పరిశీలించి ఈ బిల్లు యొక్క ప్రయోజనం మరింత సఫలవంతంగా ఉండే దానికి మేము ఇప్పటికే కొన్ని సూచనలు చేశాం. దాని గురించి కొంచెం వివరణగా మాట్లాడడానికి, సావధానంగా అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి సామాజిక, ఆర్థిక, ఉన్నతి అనేది ఏదైతే ఉన్నదో అది చాలా వెనుకబడి ఉంది. జరగవలసినంత మేరకు అభివృద్ధి జరగలేదనే అవగాహన ఇక్కడున్న అన్ని రాజకీయ పార్టీలకు, సామాజిక గ్రూపులకు ఉన్న నేపథ్యంలో ప్రత్యేకమైన సబ్-ప్లాన్ చట్టం ద్వారా వారిని సామాజికంగా అందరితో సమాన స్థాయికి తీసుకువచ్చేటటువంటి ఒక మహత్తరమైన, పవిత్రమైన ఉద్దేశ్యంతో ఈ బిల్లు రూపొందించబడిందని భావిస్తున్నాను. దీనికి సంధాన కర్తలుగా వ్యవహరించిన ముఖ్యమంత్రి గారు, ఉప సంఘానికి నాయకత్వం వహించిన శ్రీ దామోదర రాజనరసింహ గారు, దానిలో సభ్యులుగా ఉన్నటువంటి వారు చాలా అభినందనీయులు. దీనిని ప్రాథమికంగా స్వాగతిస్తున్నాను.

రెండవ విషయం, ప్రతిపాదిస్తున్నటువంటి ఈ బిల్లు మనం ఆశిస్తున్న లక్ష్యాలను చేరుకోగలదా అనే దాని గురించి మనందరమూ ప్రశ్నించుకోవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. వారు చేశారు, వీరేమి చేశారని కాకుండా, మా తాతలు ఎవరున్నారు, ముత్తాతలు ఎవరున్నారని మాట్లాడకుండా, మన తాతలు, ముత్తాతలందరికీ మనం వారసులం. ఈ నాటి దుర్గతికి, దయనీయమైన పరిస్థితికి మనందరమూ బాధ్యులమే అనే ఒక ఆత్మ విమర్శనా ధోరణితో పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉందని మనవి చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఈ దుర్గతిని నివారించేటటువంటి జాతీయోద్యమ లక్ష్యాల నుండి ఆవిర్భవించినటువంటి ఒక మహత్తరమైన ఆశయంగా దీనిని మనం గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఈ సందర్భంగా డా. బి.ఆర్. ఆంబేద్కర్ గారు కాని, మహాత్మగాంధీ గారు కాని, ఈశ్వరీ బాయి గారు కాని, ఇంకా అంతకంటె ముందున్న అనేకమంది ఎస్సీ, ఎస్టీల అభివృద్ధి కోసం కృషి చేసి తమ యొక్క పోరాటాలు, త్యాగాలు, ఇన్‌ఫ్లూయన్స్‌లను ఉపయోగించిన వారి ఆశయాలకు, లక్ష్యాలకు మనం తయారు చేసినటువంటి బిల్లు దగ్గరలో ఉందా? లేదా? అనేటటువంటిది పరిశీలన చేసుకోవాల్సిన అవసరం ఉంది. దీనిని సొమ్ము చేసుకోవాలనో, దీని ద్వారా లబ్ధి పొందాలనో మనం ప్రయత్నం చేస్తే మనలను మనం తక్కువ చేసుకున్న వాళ్లమే అవుతామని అర్థం చేసుకోవాల్సిందిగా మనవి చేస్తున్నాను. ప్రధానంగా, ఈ ఉప సంఘంలో డా. గీతారెడ్డి గారు కూడా సభ్యులుగా ఉన్నారు. ఉప సంఘం నివేదికను సభ్యులకివ్వమని గతంలో జరిగిన సమావేశంలో అడిగాం. ఏదో సాంకేతిక కారణాలను చూపిస్తూ, ఉప సంఘం సిఫారసులను సభ్యులకు ఇవ్వకుండా ప్రభుత్వం నిరాకరించింది. నేను కూడా స్వయంగా రవీంద్రభారతిలో జరిగిన ఉప సంఘం సమావేశంలో పాల్గొనడం జరిగింది. ఉప సంఘం సభ్యులు అనేక కష్ట, నష్టాలకు ఓర్చి, అనేక రకాలుగా మంత్రుల మీద దాడి చేసే పరిస్థితి వచ్చినా కూడా,

ఎంతో ఆత్మస్థైర్యంతో, పట్టుదలతో మంత్రులు వ్యవహరించి అందరి అభిప్రాయాలను సేకరించి, వాటిని వడపోసి కొన్ని సిఫారసులను ప్రభుత్వానికి ఇచ్చింది. ఆ విధంగా వడపోసి ఇచ్చినటువంటి సారాన్ని సభ్యులకివ్వడానికి నిరాకరించడంలో ఏమి ఔచిత్యం ఉందని, ఈ బిల్లు తయారు చేసే దానిలో వారు చేసినటువంటి సిఫారసుల నుండి ఏమి మినహాయించారని, ఆ మినహాయించినటువంటి కారణాలు వివరించడానికి ప్రభుత్వం ఎందుకు వెనుకాడిందనే విషయం ఈ బిల్లు యొక్క పవిత్రతకు నష్టం కలిగిస్తుందనే విషయాన్ని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను.

4.00 pm

ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఏ చట్టం వచ్చినా నేను ఒక ఉదాహరణ చెప్పదల్చుకున్నాను. మా రంగారెడ్డి జిల్లా మినిస్టర్ గారు కూడా ఇక్కడే ఉన్నారు. గత మాసంలోనే ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన అట్రాసిటీ కేసులకు సంబంధించి సమీక్షా సమావేశం జరిగింది. నేను తప్పనిసరిగా, విధిగా ఎన్ని పనులున్నప్పటికీ హాజరవుతాను. అయితే, ఆ సమావేశానికి ఒక్క పోలీస్ ఆఫీసరు కూడా రాలేదు. ఆ సమావేశానికి చాలా మంది రావలసిన వాళ్లెవరూ రాలేదు. ఆ పుస్తకం ఈరోజు నేను తెద్దామనుకున్నాను. 95 శాతం కేసులు బుక్ కాలేదు. బుక్ చేసిన కేసుల్లో 95 శాతం witness not available అని మరియు కొన్ని ఫాల్స్ కేసులు ఎసైన్ చేయడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గానీ, భారత దేశంలో గానీ పరిశీలించినట్లయితే ఈ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ యాక్టు అనేది కేవలం కాగితాలకే పరిమితమైంది, ఆచరణ రీత్యా అది అందుకోవలసిన లక్ష్యాలను అందుకోలేకపోయింద నేది అందరమూ అంగీకరించవలసిన విషయం. ఈ నేపథ్యంలో చట్టం చేసినంత మాత్రాన ఆ చట్టం ద్వారా ఫలితాలు లబ్ధిదారులకు అందుతాయని ఆశించడమేదైతే ఉన్నదో దానిని మనల్ని మనం మోసం చేసుకోవడం గానే భావించాల్సిన అవసరం ఉన్నది. కాబట్టి ఈ చట్టాన్ని రూపొందించే సందర్భంలో గతంలో ఉన్నటువంటి జాతీయోద్యమం యొక్క లక్ష్యాలను, డా.బి.ఆర్.అంబేద్కర్ యొక్క ఆశయాలను, నెహ్రూ గారు గానీ, ఇందిరా గాంధీ గారు గానీ, సోనియా గాంధీ గారు గానీ లేకపోతే కిరణ్ కుమార్ రెడ్డి గారు గానీ ఇంకెవరైనా సరే, ఎవరైతే మంచి ఉద్దేశంతో చేయాలనుకుంటారో ఆయా ఉద్దేశాలను, లక్ష్యాలను ఈ చట్టంలో ప్రతిఫలించేయలా చేయవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి జనరల్ స్కీము క్రింద ఖర్చయ్యే డబ్బులో, జనాభా ప్రాతిపదికన ఆ డబ్బుని సబ్‌ప్లానులోకి ఎడ్జస్ట్ చేస్తామని చెప్పిన తరువాత ఈ బిల్లుకు ఉండవలసిన శాంక్టిటీ పూర్తిగా నీరుగారిపోయిందని నేను అభిప్రాయపడుతున్నాను. మా పార్టీ కూడా అభిప్రాయపడుతున్నది.

అధ్యక్షా, అసెంబ్లీ, కౌన్సిల్‌లకు కలిపి బిల్డింగు కడితే ఈ సభలలో కూడా ఎస్సీ, ఎస్టీలు కూర్చుంటారు కాబట్టి ఇది రాష్ట్రం మొత్తానికి సంబంధించిన అంశంగా భావించి దానికి సంబంధించిన పద్దుల్లో నుంచి కాకుండా ఆ ఖర్చులను ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లానులో నుంచి 22 శాతం పెడతామని అంటూ జనరల్ పద్దుల్లో నుంచి పైకాన్ని ప్రపోర్షనేట్ పద్ధతిలో ఆయా నిష్పత్తుల ప్రకారం తీసేసినట్లైతే ఎస్సీ, ఎస్టీ

సబ్‌ప్లానుకి మిగిలేది వట్టి ఆకులు తప్పితే అక్కడ ఏమీ ఉండనటువంటి పరిస్థితి ఉన్నది. కాబట్టి నేను మనవి చేసేదేమంటే – దోపిడీదార్లు, పెట్టుబడిదార్లు, సామ్రాజ్యవాదులు, భూస్వాములు దళితులను దోచుకుంటున్నటువంటి నేటి సమాజంలో, మన దేశంలో ఉన్నటువంటి న్యాయ వ్యవస్థలో గానీ, పాలనా వ్యవస్థల్లో గానీ, ఇతర అన్ని వ్యవస్థల్లో మనువాద వ్యవస్థ అనేది దీనికి తీవ్ర శాపంగా ఉన్నది. ఆ మనువాద భావజాలం నుంచి మన పాలక వర్గాలు గానీ, రాజకీయ నాయకులు గానీ బయట పడకుండా కేవలం మాటలకు, చట్టాలకు పరిమితమైతే లబ్ధిదారులకు ఈ ఫలితాలు అందే అవకాశం లేదని మనవి చేస్తున్నాను.

అధ్యక్షా, నాకు సమయం పరిమితంగా ఉన్నది కాబట్టి నేను రెండు, మూడు నిమిషాలు అదనంగా సమయం ఇవ్వాలని మనవి చేస్తున్నాను. గతంలో కోనేరు రంగారావు గారు ఇచ్చిన రిపోర్టులో ఎస్సీలకు, ఎస్టీలకు అనుకూలంగా ఇచ్చిన నివేదిక ఆనాడు ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా దాని పరిస్థితి ఏమైందనేది మనం సమీక్ష చేసుకొని ఆ సమీక్ష ద్వారా వచ్చిన గుణపాఠాలను ఈ బిల్లులో రూపొందించుకోవలసిన అవసరం ఉన్నది. జస్టిస్ పున్నయ్య గారు ఇచ్చిన రికమెండేషన్లకు ఈ బిల్లులో మనం రెస్పాండ్ అవుతున్నామా లేదా అనేది పరిశీలన చేసుకోవలసిన అవసరం ఉన్నది. వీటన్నింటినీ దృ ష్టిలో పెట్టుకున్నప్పుడు ఈ బిల్లు ఆమోదనీయమే కానీ ప్రశంసనీయం కాదనే విషయాన్ని నేను మనవి చేస్తున్నాను. అంతే కాకుండా మహిళా శక్తికి, దళిత శక్తికి ప్రతీక అయినటువంటి, అందరూ గర్వపడే వామపక్ష ఉద్యమానికి నాయకత్వం వహించినటువంటి ఈశ్వరీబాయి గారి ప్రియపుత్రిక డా.జె.గీతారెడ్డి గారు కూడా ఈ బిల్లు రూపకల్పనలో ఉన్నారని తెలిసి మేమెంతో సంతోషించాం. ఎంతో ఆశించాం. కానీ ఈ మొత్తం బిల్లులో ఎక్కడా జెండర్ ప్రాస్పెక్ట్ లేకపోవడమనేది అత్యంత దురదృష్టకరమైన విషయంగా నేను మనవి చేస్తున్నాను. దళిత స్త్రీలు ఈనాడు ఎన్నో అవమానాలకు, వివక్షతకు లోనవుతున్నారు. దళితుల్లో పురుషుల కంటే 90 శాతం ఎక్కువగా మహిళల మీదనే అన్యాయాలు జరుగుతున్నాయి. ఈ బిల్లు ద్వారా దళిత మహిళలకు కల్పిస్తున్న ఆశ ఏమిటి, సమానత్వం ఏమిటి, న్యాయం ఏమిటి అనే విషయాలు ప్రశ్నార్థకంగానే ఈ బిల్లు మిగిల్చింది కాబట్టి దీనికి తగిన మార్పులు బహుశా వారు చేసి ఉంటారు. వారు చేసిన రికమెండేషన్లలో ఈ మనువాద భావ ధోరణి యొక్క ప్రభావంతో వాటన్నింటినీ ప్రక్కకుబెట్టి బిల్లును కాగితం రూపంలో తీసుకుని వచ్చి ఖ్యాతిని ఆర్జించే విధంగా మనం పైపైగా మాట్లాడుకోవడం న్యాయం కాదని చెబుతూ దీన్ని తిరిగి పరిశీలించాలని నేను మనవి చేస్తున్నాను. అలాగే సంపదలో వాటా ఏమిటి అనేదానిపై కూడా మాట్లాడుకోవలసిన అవసరం ఉన్నది.

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ ః పది నిమిషాలు దాటి పోయింది. ఇంకా మాట్లాడవలసిన వాళ్లు చాలా మంది ఉన్నారు. దయచేసి త్వరగా పూర్తి చేయండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, నేను రాజకీయాలు మాట్లాడటం లేదు. నన్ను గురించి పొగుడుకోవడం లేదు. నేను చెప్పే విషయాలు దళితుల గురించి చెబుతున్నాను. మా అనుభవాలు

చెబుతున్నాను. చరిత్ర గురించి చెబుతున్నాను. మీరు కొద్దిగా ఓపిక వహించాలి. మీకు అన్ని విషయాలు తెలిసే ఉంటాయి. కాబట్టి నేను మనవి చేయదలచుకున్నదేమంటే – సంపదలో వాటా ఏమిటి? చంద్రబాబునాయుడు గారు అవుట్‌సోర్సింగ్ విధానం పెట్టారు, కాంట్రాక్ట్ సిస్టమ్ తీసుకు వచ్చారు, ఉద్యోగాల్లో రిజర్వేషన్ లేకుండా చేశారు అని చెబుతున్నారు. నిజమే. గత 9 సంవత్సరాల నుంచి కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఏమి చేసారనే విషయాన్ని మనం అర్థం చేసుకుని సమాజానికి చెప్పవలసిన అవసరం ఉన్నది. స్వయంగా మేము, కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన ట్రేడ్ యూనియన్లు మిగతా ట్రేడ్ యూనియన్లు కలిపి అనేక సందర్భాల్లో సంబంధిత మంత్రి గారిని, ముఖ్యమంత్రి గారిని కలిసి మాట్లాడడం జరిగింది. ఈ అవుట్ సోర్సింగ్ విధానాన్ని, కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేయండి, 5 లక్షల మంది వివిధ ప్రభుత్వ కార్యాలయాల్లో కాంట్రాక్టు విధానంలో పని చేస్తున్నారు, అందులో దాదాపు లక్ష మంది ఎస్సీ, ఎస్టీలున్నారు అని చెబితే ఇది పాలసీ విషయం ఇది సాధ్యం కాదని స్పష్టంగా ఆయా శాఖల మంత్రులు, ముఖ్యమంత్రి గారితో సహా ప్రకటించారు. అవుట్‌సోర్సింగ్ గానీ, కాంట్రాక్ట్ సిస్టమ్ గానీ it has come into the way. It has become a part of our life. It cannot be avoided అనే సూత్రాన్ని, సిద్ధాంతాన్ని ఏర్పాటు చేసుకున్న పరిస్థితుల్లో ఇది ఏర్పడుతున్నది. ఇంకా కొంత మంది.....

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ ః ఇంకా చాలా మంది మాట్లాడాలి ముగించండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః ఒక్క నిమిషం మాట్లాడతాను సార్. కొంత మంది పశ్చిమ బెంగాల్‌లో ఏమి చేసారు, కేరళలో ఏమి చేసారు, ఎర్ర చొక్కాల వాళ్లేమి చేసారు అని అసందర్భంగానూ, అన్యాయంగా, అవాస్తవాలను మాట్లాడటం సరి కాదని మనవి చేస్తున్నాను. పశ్చిమ బెంగాల్‌లో గానీ, కేరళలో గానీ ఆ మాటకు వస్తే షేక్ అబ్దుల్లా గారి నాయకత్వంలో కాశ్మీర్‌లో గానీ భూమి పంపకం జరిగాయి. భారతదేశం మొత్తం ఆ మూడు రాష్ట్రాలే భూమి పంపకం జరిగిన విషయాన్ని ఈ సందర్భంగా నేను మనవి చేస్తున్నాను. ఈ బిల్లుకి సంబంధించి చిత్తశుద్ధిని ప్రకటించుకోవాలంటే ప్రభుత్వం గత పది సంవత్సరాల్లో ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధుల్లో నుంచి దారి మళ్లించిన రూ.21,000 కోట్లను రాబోయే కాలంలో ఈ ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లానుకు అదనంగా రీఎలకేట్ చేయడానికి ప్రొవిజన్స్ ఏర్పాటు చేయకపోతే ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉన్నట్లుగా చెప్పడానికి కష్టమవుతుందని చెబుతున్నాను. రెండో విషయం ఎస్సీల్లో.....

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ః తొందరగా ముగించండి.

శ్రీ పి.జె.చంద్రశేఖర్ రావుః అధ్యక్షా, ఒక్క నిమిషం. నేను ఇతరులు చెప్పిన విషయాన్ని రిపీట్ చేయడం లేదు. ఎస్సీల్లో 59 కులాలున్నాయి. మనకు ఉన్న సమాచారం మేరకు....

మిస్టర్ డెప్యూటీ చైర్మన్ః చాలా మంది మాట్లాడవలసిన వాళ్లున్నారు. కూర్చోండి. ఇందిరా గారూ మాట్లాడండి.

4.10 PM

శ్రీమతి బలశాలి ఇందిర (నామినేటెడ్) : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. ఉపప్రణాళికపై మాట్లాడేందుకు నాకు అవకాశం యిచ్చినందుకు తమరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. మన భారతదేశంలో స్వాతంత్ర్యం వచ్చిననాటి నుంచి దళితులు, వెనుకబడిన జాతులవారి సంక్షేమం కోసం కాంగ్రెసు ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను చేపట్టి వారి జీవితాలలో వెలుగును నింపడానికి ఎన్నో సంస్కరణలను తీసుకురావడం జరిగింది. దానిలో భాగంగానే ఈనాడు ఎస్.సి., ఎస్.టి.లకోసం కేటాయించిన నిధులను వారి అభ్యున్నతి కోసమే ఖర్చు చేయాలని మన గౌరవ ముఖ్యమంత్రిగారు ఎంతో ఉత్సాహంతో, ఎంతో డైనమిక్‌గా, భారతదేశంలో మొట్టమొదటసారిగా మన రాష్ట్రంలోనే ఈ చట్టాన్ని తీసుకురావడం చాలా గొప్ప విషయంగా నేను భావిస్తున్నాను.

ఈ ఎస్.సి., ఎస్.టి. ఉపప్రణాళిక రావడంలో గౌరవ ఉపముఖ్యమంత్రిగారు కూడా ఎంతో కృషిచేశారు. ఈ చట్టాన్ని ఒక నోడల్ వ్యవస్థ ద్వారా అమలు చేయాలనే ఆలోచన కూడా ఒక గొప్ప ఆలోచన. ఈ చట్టాన్ని ఒక రూల్‌గానో లేక ఒక ఎనాక్ట్‌మెంట్‌గానో కాకుండా ఒక యాక్ట్ రూపంలో తీసుకువచ్చి, దీనికి ఒక చట్టబద్ధత కల్పించి ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ, ఈ చట్టాన్ని తు.చ.తప్పకుండా పాటించే విధంగా నియమనిబంధనలను తయారుచేసినందువల్ల, ఈ చట్టం భవిష్యత్తులో ఎటువంటి ఆటంకం లేకుండా చక్కగా అమలయ్యే అవకాశం ఉందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఈ చట్టం అమలును సాంఘిక సంక్షేమశాఖ, గిరిజన సంక్షేమశాఖలకు అప్పజెప్పుతున్నారు. అయితే ఈ నోడల్ వ్యవస్థకు స్వయంప్రతిపత్తిని కల్పించి దాని ద్వారా ఒక అటానమస్ బాడీని ఏర్పాటు చేసినట్లయితేనే భవిష్యత్తులో కూడా ఎటువంటి విచ్ఛేదానికి, ఎవరి ప్రలోభాలకు లోనుకాకుండా ముందుకు వెళ్లే అవకాశం ఉంటుందని ఈ సందర్భంగా నేను తెలియజేస్తున్నాను. జిల్లా స్థాయిలో కూడా ఒక అటానమస్ బాడీని ఏర్పాటుచేసి, దీనికోసం ఒక కమీషనరేట్‌ను ఏర్పాటుచేసి, వారి ద్వారా ఈ నిధులను వెచ్చించే విధంగా వారికి స్వయంప్రతిపత్తిని కల్పించినట్లయితేనే భవిష్యత్తులో ఈ చట్టాన్ని సక్రమమైన పద్ధతిలో అమలుచేయడానికి అవకాశముంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నంతకాలం నిరంతరం దళితులయొక్క అభ్యున్నతికోసం ఆలోచించి ఈ చట్టాన్ని తు.చ.తప్పకుండా పాటిస్తుంది. ప్రభుత్వాలు మారినపుడు దళితులు, వెనుకబడిన తరగతులయొక్క అభ్యున్నతికి విఘాతం కలుగకుండా ఉండేందుకుగానూ ఈ చట్టాన్ని మరింత కట్టుదిట్టంగా అమలు చేసే విధంగా రూల్స్‌ను ఫ్రేమ్ చేయాలని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌ను తీసుకురావడం ద్వారా మనదేశంలోనే ఒక సంచలనాన్ని సృష్టించిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ప్రత్యేకంగా నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. బి.సి.సబ్‌ప్లాన్, మైనారిటీ సబ్‌ప్లాన్ కూడా తీసుకువచ్చినట్లయితే ఆయా వెనుకబడిన వర్గాలకు కూడా ఎంతో మేలు జరుగుతుందని ఈ సందర్భంగా విన్నవించుకుంటున్నాను. ఈ చట్టం ద్వారా సమసమాజస్థాపనకు, సామ్యవాద సిద్ధాంతానికి పూర్తి రూపం ఏర్పడుతుందని భావిస్తూ, నాకీ అవకాశం యిచ్చినందుకు తమరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి అంగూరి లక్ష్మీశివకుమారి (నామినేటెడ్) : అధ్యక్షా, ఎస్.సి., ఎస్.టి. ఉపప్రణాళికపై ఈ సభలో మాట్లాడేందుకు నాకీ అవకాశం యిచ్చినందుకు తమరికి నా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. నూతన సంవత్సరం రావడానికి యింకా 18 రోజుల సమయం ఉన్నది. కానీ, ఎస్.సి., ఎస్.టి.లకు అప్పుడే నూతన సంవత్సరం వచ్చినంత సంతోషాన్ని ఈ ఎస్.సి., ఎస్.టి. ఉపప్రణాళిక కలుగజేసింది. ఎస్.సి., ఎస్.టి.లకు కేటాయించిన నిధులు వారికే అందాలని, వారికోసం ఈ ఉపప్రణాళిక తెచ్చిన గౌరవ ముఖ్యమంత్రిగారికి ఎస్.సి.లు, ఎస్.టి.లంతా రుణపడి ఉంటారని ఈ సభాముఖంగా తెలియజేస్తున్నాను.

పూరిగుడిసెలో నివసించే ఎస్.సి., ఎస్.టి.లకు పెంకుటిల్లులో నివసించే అవకాశాన్ని 1980 వ సంవత్సరంలో స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారు కల్పించారు. పెంకుటిల్లులో నివసించే పేదలకు డాబాల్లో నివసించాలనే ఆలోచన కల్పించింది శ్రీమతి సోనియాగాంధీగారి నాయకత్వంలో ఉన్న శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డిగారి కాంగ్రెస్ ప్రభుత్వం. ప్రతి గ్రామంలో సర్వే చేయించి, మహిళల కోసం పదిలక్షల మరుగుదొడ్లు ఉండాలనే ఉద్దేశ్యంతో వారి ద్వారానే మరుగుదొడ్లు నిర్మించుకునే అవకాశం కల్పించింది, శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డిగారి నాయకత్వంలో ఉన్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వమని ఈ సభాముఖంగా నేను తెలియజేస్తున్నాను.

ఎస్.సి., ఎస్.టి.ల కోసం భూములను కొనుగోలు చేయడం కోసం మరింత బడ్జెటును పెంచినట్లయితే వారికి మరింత న్యాయం జరుగుతుందని గౌరవ ముఖ్యమంత్రిగారికి తమరి ద్వారా తెలియజేస్తున్నాను. గౌరవ సభ్యురాలు శ్రీమతి బలశాలి ఇందిరగారు చెప్పినట్లు, నియోజకవర్గస్థాయిలో అధికారులను కాకుండా కమ్యూనిటీ నుంచే ఒక కమిటీని నియమిస్తే దీనికి సరైన న్యాయం జరుగుతుందని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

ఎంతోమంది ఎస్.సి., ఎస్.టి.లు పల్లపు భూములు లేకపోవడంవల్ల కొండపూడి భూములు సేద్యం చేసుకుంటున్నారు. ఆ భూములకు కొలతలు లేక, పట్టాలు లేక, పాస్ పుస్తకాలు లేక, వారు ఆ భూములకు హక్కుదారులు కాకపోవడం వల్ల ఎంతోమంది రైతులు నేడు నిరాశతో ఉన్నారు. వాటి గురించి తహసీల్దారుగారి కార్యాలయంలో అడిగితే సర్వేయర్లు లేరండి, సర్వేయర్లను వేయించండి, వారిని

మేము భూమి కొలతలకు పంపిస్తామనే సమాధానాలు చాలా రావడం జరుగుతోంది. కొండపూడి భూములలో సేద్యం చేస్తోన్న రైతులకు తప్పనిసరిగా పట్టాలు, పాస్ పుస్తకాలు యిప్పించవలసిందిగా తమరి ద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

గౌరవ ముఖ్యమంత్రివర్యులు ఇందిర జలప్రభ అనే కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. చాలామందికి పాస్‌పుస్తకాలు లేకపోవడం వల్ల ఆ పథకానికి చాలామంది అనర్హులుగా ఉన్నారు. చాలామంది ఎస్.సి., ఎస్.టి. రైతులు ఇందిర జలప్రభ పథకం ద్వారా ఈ సంవత్సరం ప్రత్తి పంటను నాటడం జరిగింది. వారు చాలా సంతోషంగా ఉన్నారు. మరింత పూర్తి స్థాయిలో వారికి పట్టా పాస్ పుస్తకాలను పంపిణీ చేస్తే బాగుంటుందని సభాముఖంగా విన్నవించుకుంటున్నాను. ఈ మధ్యనే జరిగిన 6 వ విడత భూపంపిణీ కార్యక్రమంలో చాలామంది ఎస్.సి., ఎస్.టి.లు పట్టాలను తీసుకుని ఈ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ఎంతోమంది రైతులు చాలా సంతోషంగా ఉన్నారు. ఈ రకంగా కాంగ్రెస్ పార్టీకి గొప్ప విజయం చేకూరిందని సభాముఖంగా తెలియజేసుకుంటున్నాను.

మరొక ముఖ్య విషయం, ఎస్.సి., ఎస్.టి.లు లోన్లు తీసుకోవడానికి బ్యాంకులకు వెళితే, బ్యాంకు సిబ్బంది అసలు స్పందించకపోవడం, రైతులను లెక్కచేయకపోవడం అనేది ప్రతి బ్యాంకులోనూ జరుగుతోంది. కనీసం ఒకరిద్దరు రైతులు కూడా బ్యాంకులు నుంచి అప్పులు తీసుకోకపోవడం వల్ల వారికి చాలా భారంగా ఉంది. అందుచేత, ఎస్.సి., ఎస్.టి.లకు ప్రత్యేక బ్యాంకును పెడితే, వారికి తప్పనిసరిగా న్యాయం జరుగుతుందని సభాముఖంగా గౌరవ ముఖ్యమంత్రివర్యులకు విన్నవించుకుంటున్నాను.

సా.4.20

ఈ మధ్య నేను పద్దెనిమి జిల్లాలు పర్యటించడం జరిగింది, పద్దెనిమిది జిల్లాల నుండి ఫోన్లు చేసి ఎస్సీ/ఎస్టీలకు ప్రత్యేక బ్యాంకుల గురించి అడుగుతున్నారు. ఎస్సీ/ఎస్టీ సబ్ ప్లాన్ పెడుతున్నామని చెప్పినప్పుడు, నిజంగా జరుగుతుందా అని చాలా మంది హేళన చేశారు. కానీ అందరూ ఆశ్చర్యపడేటువంటి అద్భుతాన్ని ఈరోజు గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, గౌరవ ఉప ముఖ్యమంత్రి వర్యులు చేశారని గర్వపడుతూ మహిళలందరూ మరింత అందలాల్ని ఎక్కగలుగుతున్నామనే ఆశతో దళిత, గిరిజనులు బ్రతుకుతున్నారంటే నిజంగా ఆ చలవ గౌరవ ముఖ్యమంత్రి వర్యులు, ఉప ముఖ్యమంత్రి వర్యులు మరియు దీనికి సహకరించిన మంత్రి మండలి సభ్యులందరిదని మనవి చేసుకుంటూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ కె.ఆర్. ఆమోస్ ( అసెంబ్లీ ) : ఈ బిల్లు గురించి సబ్ కమిటీ వేసి, సబ్ కమిటీ ద్వారా సిఫార్సులను తీసుకొని, బిల్లును సాకారం చేసినందుకు ప్రభుత్వానికి, ముఖ్యంగా గౌరవ ముఖ్యమంత్రి గారికి, అభినందనలు తెలియజేస్తూ, అందరి తరఫున వారికి ధన్యవాదాలు కూడా తెలియజేస్తున్నాను. సబ్ ప్లాన్ విషయంలో ఏ, ఏ అంశాలైతే యాక్ట్‌లో పెట్టారో, దానిని విజయవంతంగా ఇంప్లిమెంట్

చేయాల్సిన వ్యవస్థను రూపొందించుకోకుండా మనము విజయవంతం కాలేము. విజయవంతమయ్యే విధంగా రూపకల్పన చేస్తే బాగుంటుంది. వసతి గృహాల్లోని విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచడమే కాకుండా వారికి భోజన వసతి చేయడంలో ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం. వసతి గృహాల్లో సరఫరా చేస్తున్నటువంటి నాలుగు రూపాయల బియ్యాన్ని, రూపాయికి తగ్గించి ఆ సబ్సిడీ కూడా ప్రభుత్వమే భరించడానికి తీసుకున్న నిర్ణయానికి గౌరవ ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాం. ఈ వసతి గృహాల వ్యవస్థను ఒక పద్ధతిగా తీసుకురావడానికి గత సంవత్సరంన్నర కాలం నుండి మంత్రి వర్యులు కొంచెం ఓపిక పట్టండి, ఈ వ్యవస్థను తప్పకుండా బాగుచేస్తామనే హామీ ఈ హౌస్‌లో అంతకుముందు సంవత్సరం తెలియజేయడం జరిగింది. దానికి అనుగుణంగా మంత్రి వర్యులు ప్రతేకమైన ఆసక్తితో చేయడం జరిగింది. దానికి సపోర్టుగా అడ్మినిస్ట్రేటీవ్ లెవల్‌లో ప్రభుత్వంలో ఉన్న అధికారులందరు కూడా దీనికి సహకరించి ఇంప్లిమెంట్ చేయగలిగారు. ముఖ్యంగా వసతి గృహాల అటెండెన్స్ పద్ధతిని మార్చి నిజమైన వారినే వసతి గృహాల్లో ఉండే విధంగా మానిటర్ చేయడానికి ఒక వ్యవస్థను కూడా ఏర్పాటు చేశారు. అధికారుల లెవల్‌లో మంచిగా మానిటర్ చేస్తున్నారు కాబట్టి దానికి కూడా అభినందిస్తూ, ఈ బిల్లును త్వరిత గతిన ఇంప్లిమెంట్ చేయడానకి వేరే చర్యలు ఏవైతే చేపట్టాలో వాటిని కూడా చేబడితే బాగుంటుందని చెబుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ వాకాటి నారాయణ రెడ్డి (స్థానిక సంస్థలు) : మేము గెలిచిన తరువాత ప్రథమంగా దళితుల గురించి ఒక మంచి విషయం మీద మాట్లాడటానికి అవకాశం ఇచ్చినందుకు అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఇంతమంది సీనియర్ సభ్యులు దళితులకు జరుతున్నటువంటి అన్యాయాల గురించి, దళితులకు న్యాయం చేయాలనేటువంటి ఆలోచనతో, ఎన్నో విషయాలు చెప్పడం జరిగింది. నిజం చెప్పాలంటే మాట్లాడడానికి మాకు ఏమి మిగలలేదు. ఏదేమైనా కూడా దళితులకి న్యాయం జరగాలనే అలోచనతో, డా.బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలు, ఆలోచనలతో ఇంకా ముందుకు వెళ్లాలనే ఆలోచనతో, ఎవ్వరూ చేయలేనటువంటి ఈ పనికి ముందుకు వచ్చిన గౌరవ ముఖ్యమంత్రి గారిని మరియు సబ్ ప్లాన్ కమిటీకి అధ్యక్షత వహించిన గౌరవ ఉప ముఖ్య మంత్రి గారైన శ్రీ దామోదర రాజ నర్సింహ గారిని మరియు అందులోని సభ్యులైన మంత్రి వర్యులందరిని ఈ సభ ద్వారా ప్రత్యేకంగా అభినందిస్తున్నాను. చట్టంలోని అమరికల్ని కూలంకషంగా చర్చించి చట్టాన్ని తయారు చేయడం జరిగింది. కానీ అది ఒక్క రాత్రితో పరిపక్వతతో అందుబాటులోకి వస్తుందని అనుకోవడం కూడా సమంజసం కాదు. ఒక చట్టం చేసినప్పుడు దానిలో ఎన్నో అవాంతరాలు ఎదురవుతాయి. దళితులకు ఎక్కడైనా అన్యాయం జరిగి, న్యాయం జరగడం లేదని ఆలోచన వచ్చినప్పుడు, ఆయా విషయాలకు సంబంధించి చట్ట సభల్లో అవసరమైన సవరణలు చేసుకొని వారికి మంచి చేసేందుకు అవకాశం ఉంటుంది. ఏదేమైనా గ్రామాలలో దళితులకి అన్యాయాలు జరుగుతూనే ఉన్నాయి. ఆ అన్యాయాల నిర్మూలన కేవలం ప్రభుత్వంతోనే సాధ్యపడదు. గుర్తింపు పొందిన స్వచ్ఛంద సేవా సంస్థలు, అక్కడ ఉన్నటువంటి అన్ని వర్గాల వారూ, దళితులకి అన్ని విషయాలు తెలిసే విధంగా అవగాహనా సదస్సులను పెట్టాలి. ఈనాటి చిన్నారులందరికి ఈ విషయాలన్ని కూడా తెలిసి వచ్చే విధంగా వారి పాఠ్యాంశంలో

పెట్టి, భవిష్యత్తులో కూడా వారి హక్కుల్ని ఏ విధంగా ఉపయోగించుకోవాలి. ఇలాంటి అన్యాయాలు జరిగినప్పుడు ఏవిధంగా ఎదుర్కోవాలి అనే విషయాల్ని చేర్చి ముందుకు వెళ్లేదానికి అవకాశం వచ్చే విధంగా తీర్చి దిద్దాలని కోరుకుంటూ, ఈరోజు ఎందరో ముఖ్యమంత్రులు చేయలేనటువంటి పనిని ఎంతో సాహసోపేతంగా గౌరవ ముఖ్యమంత్రి శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి గారు చొరవ తీసుకొని చట్టాన్ని తీసుకువచ్చినందు వారిని ప్రత్యేకంగా అభినందిస్తూ, మనందరం కూడా భవిష్యత్తులో చట్టాన్ని గౌరవిస్తూ, మున్ముందు ప్రజలకు మంచి జరిగే విధంగా చూడాలని ఆశిస్తూ అందరికి కృతజ్ఞతలు తెలియజేసుకుంటూ ముగిస్తున్నాను.

శ్రీ కె. జయచంద్ర నాయుడు (స్థానిక సంస్థలు) : రాష్ట్ర చరిత్రలో ఈరోజు సువర్ణాక్షరాలతో లిఖించవలసిన దినం. ఈ కౌన్సిల్ ప్రారంభమైన తరువాత ఏకాభిప్రాయంతో తీసుకున్న నిర్ణయాలు దాదాపు రెండు, మూడు మాత్రమే ఉండి ఉంటాయని నేను అనుకుంటున్నాను. బీసీలకు 4 శాతం రిజర్వేషన్ ఈ సభ ద్వారా అమలుపరుచుకున్నాం. దళిత క్రిష్టియన్ల రిజర్వేషన్లు కూడా ఈ సభ ఏకాభిప్రాయంతో అంగీకరించింది. ఇప్పుడు ఎస్సీ/ఎస్టీ ఉప ప్రణాళిక చట్టబద్ధం చేయడం ఇవన్నీ చారిత్రాత్మక నిర్ణయాలే. మనము చట్టం చేసే విషయంలోనే కాకుండా, ఆచరణలో కూడా భారతదేశానికే ఒక ఆదర్శప్రాయంగా ఉండాలని మీ అందరిని కోరుకుంటున్నాను. ఈ ఉప ప్రణాళిక రూపు దిద్దిన వారందరికి ధన్యవాదాలు. డా.అంబేద్కర్ గారి స్ఫూర్తిగా గౌరవ ముఖ్యమంత్రి, శ్రీ నల్లారి కిరణ్ కుమార్ గారి నేతృత్వంలో, గౌరవ ఉప ముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజ నర్సింహ గారి అధ్యక్షతన మిగతా సభ్యులందరు కూడా విస్తృతంగా రాష్ట్రమంతా పర్యటించి రూపొందించిన ఈ చట్టం బహుళ ప్రజాదరణ ఇప్పటికే పొందింది. ఇది అందరూ సంతోషించవలసిన విషయం.

సా.4.30

దళితులు, చట్టాలు, వారి అభ్యున్నతికి పాటుపడి ఏ కార్యక్రమం రూపుదిద్దుకున్నా మొట్టమొదట మనం తలచుకోవలసిన అవతార పురుషుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్. అంబేద్కర్‌గారు చేసినటువంటి సేవ ఈ భారతదేశానికి ఇంతవరకు ఎవరూకూడా చేసి ఉండే అవకాశం లేదని ఈ సభాముఖంగా మీకు విన్నవిస్తున్నాను. అంబేద్కర్‌గారు దళితులకు చేసినటువంటి సేవ అందరం ఎంతో గుర్తుపెట్టుకోవాల్సిన విషయం. నా వరకు, ఎక్కడ ఎం.ఎల్.సి. నిధులతో బస్ షెల్టర్‌లు కట్టినాకూడా, అక్కడ 'అంబేద్కర్ బస్ షెల్టర్‌గా' నామకరణం చేయడం జరిగింది. ''భారతం, బైబిల్, రామాయణం, ఖురాన్ ఆధ్యాత్మిక జ్యోతులు. అంబేద్కర్ రాజ్యాంగం భారతీయులందరికీ జీవన జ్యోతి'' అనే కేప్షన్ కూడా ఆ బస్ షెల్టర్‌లమీద వ్రాయడం జరుగుతూ ఉంది. హరిజనుడిగా జన్మించి, అవమానాలు, వారి కష్టాలు అనుభవించి, వారికి దశా దిశ నిర్దేశించి, వారి హక్కులను రాజ్యాంగబద్ధంచేసి, వారిని పరిరక్షించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్. అంబేద్కర్‌గారి జీవితంలో హరిజనులకు చేసిన సేవ ఒకటైతే, భారతదేశ ప్రజలకు చేసిన సేవ మనందరం ఎప్పటికీ గుర్తుంచుకోదగినది, అదే భారత రాజ్యాంగ రచన. వందల సంవత్సరాలు, లక్షల మంది ఈ స్వాంతంత్ర్య సమరంలో పోరాడి, తెచ్చుకున్నటువంటి ఈ

స్వాతంత్ర్యాన్ని, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత భారతదేశంలో ఎలా నిలబెట్టుకోవాలని ఆలోచించి, కాశ్మీరు నుండి కన్యాకుమారి వరకుగల రాష్ట్రాలు, విభిన్న మతాలు, కులాలు, ఉపకులాలు ఉన్నటువంటి ఈ దేశం ఒకే త్రాటిపై ఉండగలిగేవిధంగా, ఈ ప్రజలందరూ నిర్భయంగా ఒక్కత్రాటిపై జీవించగలిగేవిధంగా రచించబడినదే మన రాజ్యాంగం. అది అంబేద్కర్ మనకు ప్రసాదించినటువంటి వరం. మన ప్రక్క దేశాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్, రష్యా, చైనా వలె కాకుండా, మనం సర్వ స్వతంత్రంగా జీవించే జీవన విధానాన్ని నిర్దేశించినవారు డాక్టర్ అంబేద్కర్ అని ఈ సభాముఖంగా మీ అందరికీ విన్నవించుకుంటున్నాను.

ఈ రాజ్యాంగం ఒక కరెంటు లాంటిది. కరెంటు మనకు కనబడదు. అయితే, ఒక స్విచ్ వేస్తే బల్బు వెలుగుతుంది, మరో స్విచ్ వేస్తే ఫ్యాన్ తిరుగుతుంది. కరెంటు లేనిదే ప్రపంచమేలేదు. అదే విధంగా ఈ రాజ్యాంగం మనకు కనబడదు. అయితే మనం సక్రమంగా, స్వతంత్రంగా జీవించడానికి ప్రతిచోటా ఈ రాజ్యాంగం మనకు అవసరం. దళితులకు బ్యాక్‌లాగ్ పోస్టులను, రిజర్వేషన్లను ఏ విధంగా అమలు పరుస్తున్నామో, అదేవిధంగా, ఇంతకుముందు సభ్యులందరూ చెప్పినట్లు, ఈ 65 సంవత్సరాలుగా దారి మళ్లినటువంటి బడ్జెట్‌లో హరిజనులకు కేటాయించబడినటువంటి డబ్బు, మళ్ళీ వారికే ఉపయోగపడే విధంగా చేయాల్సిందిగా కోరారు. అది సమంజసం అని నేను భావిస్తున్నాను. అయితే ఈ సందర్భంగా రైతులకు ఏ విధంగా రుణాలను మాఫీ చేశారో అదే విధంగా దళిత సోదరులకు కూడా ఋణ మాఫీ జరిగితే బావుంటుందని సభా ముఖంగా మీ అందరికీ విన్నవిస్తున్నాను. ఏ విధంగానైతే చేనేత కార్మికులకు యాభై సంవత్సరాలనుండే పెన్షన్ అమలు పరుస్తున్నామో, అదే విధంగా దళితులకు కూడా అమలు పరిస్తే బాగుంటుందని మీ అందరి తరపున విన్నవిస్తున్నాను. అందరితో సమానంగా మమ్మల్ని చూడాలని దళితులు కోరుకోవడం వారి హక్కు. వారు కోరుకొనే హక్కు నిజంగా నెరవేరాలంటే, మార్పు దళితేతరులనుండి రావాలి. మన ఊపిరిలో ఊపిరి, రక్తంలో రక్తం, ప్రాణంలో ప్రాణమైన మన అన్నలు, తమ్ముళ్ళు, చెల్లెళ్ళు, అక్కలు అయినవారిని, సగౌరవంగా అక్కున చేర్చుకోవాల్సిన బాధ్యత దళితేతరులపై ఉంది. ఈ సమాజంలో మార్పు రావాలి. అది సహజంగా ఉండాలి. తల్లిదండ్రులనుండి బిడ్డ తప్పిపోతే బిడ్డ ఎలా బాధపడుతుందో ఒకమారు ఊహించుకోండి. తప్పిపోయిన బిడ్డ కొంతకాలం తరువాత దొరికినంతనే బిడ్డ ఎంతగా భద్రతపొందుతుందో, తల్లిదండ్రులు ఏ విధంగా సంబరపడి తమలో ఇముడ్చుకుంటారో, అదేవిధంగా ఈ సమాజానికి ఊరికి వెలుపల దూరంగా ఉన్నవారిని మనలో ఇముడ్చుకుందాం. కలిసి కలకాలం అందరం సుఖంగా, సగౌరవంగా బ్రతుకుదాం. జై భీం, జై హింద్.

శ్రీ పొంగులేటి సుధాకర్ రెడ్డి ః రాజ్యాంగ హక్కును, సామాజిక భద్రతను, అభివృద్ధి, సంక్షేమ అదృష్టాన్నిస్తూ, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అనుసూచిత కులాల ఉపప్రణాళిక, గిరిజన ఉప ప్రణాళికకు చట్ట బద్ధత కల్పించే బిల్లు శాసనసభలో ఆమోదం పొంది, యువ ముఖ్యమంత్రి, రైతు ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిగారి సారథ్యంలో, ఉప ముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ గారి ఉప సంఘం

సారథ్యంలో, ఆనం రామనారాయణ రెడ్డిగారు, గీతారెడ్డిగారు, పితాని సత్యనారాయణగారు, మాణిక్య వరప్రసాద్‌గారు, మురళీ మోహన్‌గారు, ఏరాసు ప్రతాప్‌రెడ్డిగారు, బాలరాజుగారు, శైలజానాథ్ గారు, ఈ మంత్రి వర్గ సహచరుల సమిష్టికృషితో, ఒక చక్కటి కార్యక్రమం, దేశం మొత్తం చూసేవిధంగా, మెచ్చుకునే విధంగా, ఆదర్శవంతంగా, ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు పాసైన తరువాత ఈ పెద్దల సభలో ఆ బిల్లును ప్రవేశపెట్టడం వల్ల, ఈ 11వ తేదీ చరిత్రలో సువర్ణాక్షరాలతో రాయదగినరోజుగా మిగిలిపోతుందని మీకు నేను మనవిచేస్తున్నాను. ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయిన, ఎవరు ఉద్యమాలతో వచ్చిందని చెప్పుకుంటున్నా, ఇది మా గొప్పతనమని ఇంకెవరు చెప్పుకుంటున్నా, దానికి బాటమ్‌లైన్ ఒకటే, అదేమిటంటే, చరిత్రలో ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డిగారి సారథ్యంలో, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం, సోనియా గాంధీగారి నాయకత్వంలో, భారతదేశంలో ఒక ఆదర్శవంతంగా మిగులుతుందని ఈ సందర్భముగా మనవిచేస్తున్నాను. అనేక మంది వక్తలు మాట్లాడిన విషయాలలోకి వెళ్లకుండా, నోడల్ ఏజెన్సీని ఇచ్చి, సామాజిక భద్రతను, చట్టబద్ధతను కల్పిస్తూ, చివరి పైసా వరకుకూడా, వారి నిధులు వారికే చెందేవిధంగా, ఈ ఎస్.సి., ఎస్.టి. ఉప ప్రణాళిక చట్టాన్ని తీసుకురావడం ముదావహం. నేను ఏ.ఐ.సీ.సీ. సెక్రటరీ హోదాలు వివిధ రాష్ట్రాలు పర్యటిస్తున్న సందర్భములో, ఆదర్శవంతంగా రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేసినటువంటి తీరును వారు మమ్మల్ని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఆంధ్రప్రదేశ్ నుంచి, రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వంలో ఈరోజు ఇక్కడ నేను ఒక సభ్యునిగా ఉండడం నిజంగా గర్వపడుతున్నటువంటి సందర్భం.

ఏదేమైనా ఎవరు ఏరకంగా మాట్లాడుకున్నా, కొన్ని విషయాలు తప్పనిసరిగా ఒప్పుకొని తీరాలి. జవహర్‌లాల్ నెహ్రూగారి దగ్గరనుండి, ఇందిరాగాంధి వరకూగూడా ఈ వర్గాలు ఇప్పటికీ కూడా మా అమ్మ ఇందిరమ్మ అని చెప్పుకునే పరిస్థితి కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వంద్వారా జరిగింది. ఇరవై సూత్రాల ఆర్థిక కార్యక్రమాలు, గరీబీ హటావో కార్యక్రమాలు వంటి వాటితోబాటు మరెన్నో సంస్కరణలు తెచ్చినటువంటి ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కింది. ముఖ్యమంత్రి గారు ఈ బిల్లు ప్రవేశపెట్టినప్పుడు, 2001 సెన్సస్ ప్రకారం ఎస్.సిలకు 16.23%, ఎస్.టిలకు 6.6% నిధులు కేటాయించబడతాయనీ, అలాగే 2011 జనాభా లెక్కల ప్రకారం ఆ శాతాన్ని కూడా పెంచడం జరుగుతుందని చెప్పడం జరిగింది. ఎస్.సి, ఎస్.టిలకు భద్రతతోబాటు సమాజంలో వారికి గౌరవం కల్పించి, వారియొక్క అభ్యున్నతిని కాంక్షిస్తూ నేషనల్ అడ్వైజరీ కమిటీ తరపున శ్రీమతి సోనియాగాంధిగారు ఆలోచన చేస్తే, దానికి ఒక దిశా దశా చూపించే కార్యక్రమంలో భాగంగా, మనసుంటే మార్గముంటుందనే ఉద్దేశ్యంతో, యువ ముఖ్యమంత్రిగారు, విద్యార్థి సంఘాల ఎన్నికలలో గెలిచి, అటు కాలేజీ విద్యార్థులు, ఇటు హాస్టల్ విద్యార్థులతో మమేకమై ఎన్నో మంచి కార్యక్రమాలు నిర్వహించేవారు. అలాగే ఇందిరమ్మబాటలో వారు హాస్టల్‌లో పడుకున్నప్పుడు అక్కడి విద్యార్థుల స్థితిగతులు చూసి, ఒక్కొ క్కటి చెప్పుకుంటూ పోతే మీరిచ్చిన సమయంలో తప్పనిసరిగా చెప్పాల్సినవి ఎన్నో అంశాలున్నాయి.

సా. 4.40

ఈ రోజు సోనియా గాంధీ గారి మార్గదర్శకత్వంలో, వారి నాయకత్వంలో ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది, ఎవరైనా తప్పనిసరిగా కొంత ఇబ్బందికరమైన పరిస్థితులను, రాజకీయ కోణాలలో కొంతమంది దిగువ సభలో చూశారు. ఇది ఒక పెద్దల సభ, ఇందులో ఒక కండీషన్‌కు, ఒక ప్రెసిడెన్షియల్‌గా ఈ సభను చేద్దామని అందరికీ మీ ద్వారా తెలియజేస్తున్నాను. ఇందులో ఎటువంటి అప్పీలులు లేకుండా, ఇందులో ఎలాంటి సవరణలు లేకుండా, భవిష్యత్తులో అయినా వీటికి సంబంధించి మరిన్ని ఇంప్లిమెంటేషన్లు చేసి, ఈ బిల్లును యునానిమస్‌గా ఆమోదించి చట్టంగా తీసుకువద్దాము. అప్పుడే ఈ సభ గౌరవం కూడా పెరుగుతుంది. సభ్యులు శ్రీ జూపూడి ప్రభాకరు చెప్పినట్లుగా ఇక్కడ పలు విధాలుగా చర్చించామని అన్నారు. ఎవరు ఎక్కడ ఏ విధంగా చర్చ జరిపినా, మాట్లాడినా అందరికీ ధన్యవాదాలు. ఇక్కడ ఎటువంటి పార్టీలు ఉన్నా, అందరికీ కూడా ఏ పార్టీలు అయినా ఇంత మంచి కార్యక్రమాన్ని చేస్తుంటే, అడ్డంకులు కల్పించినా కూడా కిరణ్‌కుమార్ రెడ్డి గారి సారథ్యంలో మరి పెద్దఎత్తున దీనిని అందరూ కూడా ఎఫెక్టివ్‌గా తీసుకుని అన్ని టెస్టులలో పాస్ అయ్యి ఈ బిల్లును ఈ సభకు తీసుకువచ్చిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానిదే. ఇందిరా గాంధీ గారి హయాములో ఉన్న పరంపరను ఇప్పటివరకూ ఈ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కొనసాగిస్తూనే, దరిదాపు ఇందిర జల ప్రభలో సుమారు రూ.1800 కోట్లు కేటాయించి, 10 లక్షల మందికి ఉపయోగపడే కార్యక్రమాలను చేపట్టింది. లక్షలాది మంది విద్యార్ధులకు సుమారు 8,70,000 మందికి మెస్ ఛార్జీలను ఈ ప్రభుత్వం పెంచింది. అంతేగాకుండా, ముఖ్యమంత్రిగారు ఇందిరమ్మబాట కార్యక్రమంలో వారి స్థితిగతులను తెలుసుకుని, ఒక విద్యార్ధి సంఘం నాయకుడుగా ఆయన ఆ స్పిరిట్‌తోను, నిరుద్యోగుల సంక్షేమం కోరి, ఒక యువ ముఖ్యమంత్రిగా, రైతుల సంక్షేమం కోరే ముఖ్యమంత్రిగా మా జిల్లాలో కూడా గిరిజనుల కోసం డిక్లరేషన్ చేసిన ముఖ్యమంత్రి శ్రీ కిరణ్ కుమార్ రెడ్డి. మనం పనిచేస్తున్న పరిస్థితిలో ఈ రోజు 5 విడుతలుగా సుమారు ఆరున్నర లక్షల ఎకరాల భూమిని ఈరోజు ఎస్.సి. ఎస్.టి.లకు పంపిణీ చేశారు. అంతేగాకుండా, ఈ కార్యక్రమం ఆరవ దశలో కూడా పంపిణీకి సిద్ధంగా ఉంది. ఇదంతా అభివృద్ధి కాదా అధ్యక్షా, ఇది చిత్త శుద్ధి కాదా. ఇది నిజమైనటువంటి సేవా దృక్పథం కాదా అని మీ ద్వారా సభ్యుల దృష్టికి తీసుకువస్తున్నాను. ఇప్పుడు ఉన్న పరిస్థితులలో ఎపెక్స్ కమిటీ, నోడల్ ఏజన్సీ మొదలైన కమిటీలను చాలా పకడ్బందీగా ఎక్కడా ఎటువంటి ఇబ్బందులు లేకుండా ఇంప్లిమెంట్ చేసే పరిస్థితులలో ఈ ప్రభుత్వం ఉంది. తప్పనిసరిగా, మనస్ఫూర్తిగా ఈ బిల్లును ఆహ్వానిస్తున్నాను. ఇది ఒక చారిత్రాత్మకమైన బిల్లు. ఇది చట్టంగా రూపొందినందుకు చాలా సంతోషపడుతున్నాను. ఇంకా కొన్ని ప్రాంతాలలోని దేవాలయాలలో అసమానతలు, అస్పృశ్యతలు నెలకొని ఉన్నాయి. ఈ సామాజిక బాధ్యత మనందరిపైనా ఉంది. చట్టసభలలో ఉన్న వ్యక్తులుగా తప్పనిసరిగా ప్రజలలో సామాజిక చైతన్యాన్ని తీసుకురావలసిన ఆవశ్యకత అన్ని రాజకీయ పక్షాలపైనా ఉంది. ఒకరి మీద ఒకరు బురద చల్లకుండా, అందరూ సమైక్యంతో ఈ బిల్లుకు సంబంధించి ముందుకు రావాలని కోరుతున్నాను. కొంతమంది బురద చల్లుతూనే ఉంటారు. ఇది సహజం. కానీ, మంచిని మంచి అని చెప్పే మనసు ఉండాలి. మంచిని కూడా భూతద్దంలో పెట్టి, బురద జల్లే కార్యక్రమం మంచిది కాదు.

గతంలో అనేక సంఘటనలు జరిగాయి. కారంచేడు మొదలైన సంఘటనలు జరిగాయి. ఇవి చరిత్రలో మరచిపోని సంఘటనలు. భవిష్యత్తులో ఇటువంటివి జరగకుండా చూడవలసిన బాధ్యత అందరిపైనా ఉంది. ఇది ఎవరి హయాములో జరిగినా నేను రాజకీయంగా మాట్లాడడం లేదు. అటువంటి పరిస్థితులు ఈ రోజుకు ఉన్న నేపథ్యంలో ఎవరైనా కారణం కాకుండా, కాంగ్రెస్ పరంపరగా ఇందిరా గాంధీ గారు, సోనియా గాంధీ గారు, రాహుల్ గాంధీగారు ఎవరైనా రెండు దేశాల గురించి చెప్పడం జరిగింది. ఒకటి ధనిక దేశం, ఒకటి పేద దేశం. ఆ రెండు దేశాలను చూస్తున్న మన భారతదేశంలో పేద దేశం చైతన్యవంతమై కృషి చేయాలని చెప్పి, ఎఐసిసి జనరల్ సెక్రటరీగా, పార్లమెంటు సభ్యుడిగా ఉన్నటువంటి వ్యక్తి వారు. దళిత కాలనీలోకి వెళ్ళి పడుకుని, వారి స్థితిగతులు తెలుసుకున్న వ్యక్తి ఆయన. అది కాంగ్రెస్ పార్టీ నాయకుడి నాయకత్వ లక్షణం. అది గొప్పతనమని మీ ద్వారా మనవి చేస్తున్నాను.

(సభ్యుల చప్పట్లు)

ఆ రకంగా కాంగ్రెస్ పార్టీలో అనేక రకాలుగా ఫీజు రీయింబర్స్‌మెంటు మొదలైన ఉపయోగకర కార్యక్రమాలను ఈ ప్రభుత్వం చేపట్టింది. ఈ రోజు సాంఘిక సంక్షేమానికి, గిరిజన సంక్షేమానికి, అటవీ పరిరక్షణ చట్టం కూడా సోనియా గాంధీ గారి నాయకత్వంలోనే వచ్చింది. ఏ గిరిజనులు అయితే వారి భూములను సాగుచేసుకుంటున్నారో, ఆ భూములను ఆ గిరిజనులకే చెందేటట్టుగా, దానిని చట్టబద్ధం చేసినటువంటి ఘనత యుపిఎ ఛైర్‌పర్సన్ సోనియాగాంధీగారి నాయకత్వంలో, ప్రధాన మంత్రి మన్మోహన్ సింగ్ గారి సారథ్యంలో కేంద్ర ప్రభుత్వానికి దక్కుతుంది. కాబట్టి ఈ ప్రభుత్వం అటువంటి కార్యక్రమాలను చేపడుతున్నది. కాబట్టి, ఈ రోజు ఎవరు ఏదైనా కానీ, పండు ఇచ్చే చెట్టుకే రాళ్ళు వేసి కొడతారు. దానికి మాకు ఏమీ అభ్యంతరం లేదు. ఎందుకంటే, మోడు చెట్లకి, మొండి చెట్టుకి రాళ్ళు వేసి కొట్టరు. పండ్లు వచ్చే చెట్టు అయినటువంటి 120 సంవత్సరాల చరిత్ర కలిగిన పార్టీ మా కాంగ్రెస్ పార్టీనే. దానిని దెబ్బ కొట్టాలన్నా కొడుతూనే ఉంటారు. ఫరవాలేదు. ఆ చెట్టు పళ్ళు తిన్న వారు, అభిమానం ఉన్న వారు ఆ చెట్టును కానీ, ఆ పార్టీని కానీ గుర్తుపెట్టుకుంటారు. ఈ చిన్న చిన్న విమర్శలను, ఒడిదుడుకులకు మా కాంగ్రెస్ పార్టీ భయపడదు. మేము చిత్తశుద్ధితో పనిచేసుకుంటూ వెడుతున్నాము. ఈ రోజున యువ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారి సారథ్యంలో చరిత్ర సృష్టించిన సందర్భంలో దామోదర రాజనర్సింహం గారికి, గీతా రెడ్డి గారికి, ఆనం రామనారాయణ రెడ్డి గారికి అందరికీ కూడా అభినందనలు చెబుతూ అందరికీ పేరు పేరునా ఈచట్టాన్ని తీసుకురావడంలో అనేక సూచనలు, సలహాలు చేసిన వారు అందరికీ కూడా ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. అంతేగాకుండా, ఈ బిల్లుకు సంబంధించి ప్రతిపక్షాలలో ఎవరికి ఇష్టం ఉన్నా లేకపోయినా కూడా అందరూ సహకరిస్తున్నందుకు సంతోషం. ఎందుకంటే, ఇది మంచి కార్యక్రమం కాబట్టి, ప్రజలలో పలుచన అవుతాం అనే ఉద్దేశ్యంతో, వారు చెప్పేది చెప్పుకుంటూనే, మొట్టికాయలు వేస్తూనే ఉన్నారు. అవి నిర్మాణాత్మకంగా వేస్తే తప్పు లేదు కానీ, రాజకీయ దురుద్దేశం ఆపాదించవద్దు. ఈ రోజు ఈ బిల్లు దేశవ్యాప్తంగా చర్చనీయాంశం అయింది. నిజంగా ఈ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిగారిని చూసి చాలా గర్వపడుతున్నానని మీ ద్వారా

తెలియజేస్తున్నాను. నిజంగా ఈ బిల్లును చట్టంగా తీసుకువచ్చినందుకు చాలా సంతోషం వ్యక్తం చేస్తూ, ఈ బిల్లును అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుతూ, ఈ విధంగా ఈ బిల్లుకు చట్టబద్ధత కల్పిస్తే, ఈ సభకు, అందరికీ కూడా గౌరవంగా ఉంటుందని విజ్ఞప్తి చేస్తూ, నాకు ఈ అవకాశం కల్పించినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తూ, సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

جناب پیر شبیر احمد (Sri Peer Shabbir Ahmed): میں ڈپٹی چیرمین صاحب کا شکریہ ادا کرتا ہوں کہ انہوں نے آج مجھے کچھ کہنے کا موقع دیا۔ حکومت نے ایس سیز اور ایس ٹیز کا یہ جو بل پیش کیا ہے، میں اس کا خیر مقدم کرتا ہوں۔ اس بل کا آنا بہت ضروری تھا، کیونکہ جیسا کہ ہمارے سیتا راملو صاحب نے کہا کہ یہ ان لوگوں کا حق ہے، اور واقعی یہ ان کا حق ہے۔ حکومتیں حق دیتی ہیں، لیکن اس حق کو مستحق لوگوں تک پہنچانا ڈپارٹمنٹس کا کام ہوتا ہے۔ ہوتا یہ ہے کہ ہماری کانگریس حکومت لوگوں کو ہر چیز دیتی ہے، بی سیز ہو، مائنارٹیز ہو، ایس سیز ہو یا ایس ٹیز ہو، سب کو دیتی ہے، لیکن وہ جہاں تک پہنچنا ہے، وہ وہاں تک نہیں پہنچتا۔ صاحب! ایک بڑی بات یہ ہے کہ میں چونکہ مذہبی امور کے سلسلہ میں مختلف مقامات کو جاتا ہوں، خاص کر منڈلس کے حالات یہ ہیں کہ حکومت جو حقوق دیتی ہے، وہ منڈلس تک نہیں پہنچتے۔ اس کی وجہ یہ ہے کہ ہمارے جو آفسرس ہیں، وہ وہاں تک اس کو نہیں پہنچاتے، جیسا کہ سیتا راملو صاحب نے کہا کہ وہ ان کا حق ہے، لیکن وہ حق سمجھ کر نہیں دیتے، بلکہ یہ سمجھتے ہیں کہ وہ ان پر احسان کر رہے ہیں۔ جو گورنمنٹ آفسرس وہاں پر جاتے ہیں، انہیں یہ بات ذہن میں رکھنا چاہئے کہ راجیو گاندھی جو ہمارے سابقہ وزیر اعظم تھے، انہوں نے ایک بات کہی تھی۔ انہوں نے یہ کہا تھا کہ گورنمنٹ سو روپے دیتی ہے، اور جب وہ رقم گاؤں تک پہنچتی ہے، تو وہ ایک روپیا ہو جاتا ہے۔ یہ ہماری کانگریس حکومت نے کہا ہے۔ میں ہمارے سی ایم صاحب اور ڈپٹی سی ایم صاحب کو مبارکبادی دیتا ہوں اور تمام وزیروں کو جنہوں نے اس بل کو لانے کے لئے بہت محنت کی۔ انہوں نے اس بل کو لایا اور پاس کروایا۔ اسی طرح سے کانگریس گورنمنٹ نے جو سچر کمیٹی بنائی ہے، اس میں یہ کہا گیا کہ مسلمان معاشی اعتبار سے دلتوں سے بھی بدتر حالت میں ہیں۔ لہذا میں سی ایم صاحب سے یہ گزارش کرتا ہوں کہ وہ بی سیز اور مسلمانوں کے لئے بھی ایک سب پلان بنائیں۔ میری گزارش ہے کہ آپ کانگریس حکومت ہی میں اس کو پاس کریں اور آنے والے سال میں ہمیں یہ تحفہ دیں۔ اس کے علاوہ میں ایک اور بات عرض کرنا چاہتا ہوں کہ منموہن سنگھ صاحب اور سونیا گاندھی صاحبہ کی جو حکومت چل رہی ہے، انہوں نے مائنارٹیز کے لئے بہت کچھ کیا اور بہت سی اسکیمیں لے کر آئے۔ میں یہ عرض کرنا چاہتا ہوں کہ ہندوستان کے ساٹھ سال کی تاریخ میں آئی پی کا چیف ایک مسلمان کو بنایا، یہ میں بہت بڑی بات سمجھتا ہوں، جو آج تک کسی نے نہیں کیا۔ اسی طرح ڈیفنس ایڈوائزری کمیٹی میں ایک مسلمان کو رکھا، اور انہیں بہت سے بڑے عہدے دئے جیسا کہ فارن منسٹر ایک مسلمان کو بنایا۔ ہمارے کرن کمار ریڈی صاحب جو مائینارٹیز کے لئے بہت کچھ کرتے ہیں، اپنے محکموں میں، اپنے کارپوریشنس میں مائنارٹیز کو جگہ دیتے ہیں، ہماری گزارش ہے کہ آپ ان کے علاوہ بھی مائنارٹیز کو بڑے عہدے دیں۔ آپ اور حکومت نے یہ جو بل لایا ہے، یہ ہمارے لئے بہت خوشی کی بات ہے۔ میں ایک بار پھر مبارکباد دیتے ہوئے گزارش کروں گا کہ آئندہ سال ہمیں یہ تحفہ دیں کہ آپ ہمارے لئے بھی سب پلان بنائیں۔ شکریہ۔

మ.4.50

శ్రీ రుద్రరాజు పద్మరాజు (అసెంబ్లీ) ః  అధ్యక్షా! ఈరోజు ఎస్.సి., ఎస్.టి సబ్‌ప్లాన్ మీద మాట్లాడటానికి అవకాశం కల్పించినందుకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. ఈ ప్రభుత్వం తీసుకున్న ఈ చర్య ఒక చారిత్రాత్మకం, ప్రగతిశీలం, విప్లవాత్మకమైనదిగా అభివర్ణిస్తున్నాను. ఇది రాష్ట్ర చరిత్రలోనే సువర్ణ అక్షరాలతో లిఖించవలసిన రోజు. డిసెంబరు, 2వ తేదీన అసెంబ్లీ దీని మీద చర్చ జరిగి, ఆమోదం తెలిపి, కౌన్సిల్‌లో సుదీర్ఘమైన చర్చ జరిగిన తరువాత ఒక చట్టాన్ని చేసే ప్రక్రియలో భాగంగా పరిపూర్ణమైనటువంటి దశలో వస్తున్నటువంటి పరిణామంగా భావిస్తున్నాను. మనందరికీ తెలుసు, భారత రాజ్యాంగానికి స్ఫూర్తి, రాజ్యాంగానికి రూపశిల్పిగా ఉన్నటువంటి బాబా సాహెబ్ అంబేద్కర్.  నాడు రాజ్యాంగాన్ని లిఖించినపుడే, దానిలో ప్రత్యేక ప్రతిపత్తికలిగినటువంటి కొన్ని తీర్మానాలను చేయడం జరిగింది. మరీ ముఖ్యంగా చూసినట్లయితే, ఈ దేశంలో ఉన్నటువంటి ప్రజానీకం అందరికీ కూడా సమాన న్యాయం కావాలి.  ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అందరికీ సమాన హక్కులు కావాలి.  అన్యాయం జరగకూడదనే ఉద్దేశ్యంతోనే అందులో పొందుపరచడం జరిగింది. స్వాతంత్రం రాకముందు కానీ, శతాబ్దాలుగా చూసినట్లయితే, ఎస్.సి., ఎస్.టి లకు సంబంధించిన ప్రజలు ఏ విధమైన ఇబ్బందులు పడ్డారో, వారిలో ఉన్నటువంటి నిరక్ష్యరాస్యత, అస్పృశ్యత వల్ల గ్రామాలకు దూరంగా ఉండి, అంటరానితనాన్ని గళాల్లో ఉంచుకొని, ఎంతో ఇబ్బందులు పాలైనప్పటికీ కూడా క్రమక్రమేణా, స్వాతంత్ర్యానంతరం, కాంగ్రెసు పార్టీ అధికారంలోకి వచ్చాక, ఎస్.సి., ఎస్.టిలకు ఒక ప్రత్యేకమైన గౌరవాన్ని ఇవ్వాలి, వారికి రిజర్వేషన్లు కల్పించాలనే ఆశయంతోనే, ఈ రోజు వరకూ కూడా దశల వారీగా అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్ళాలనే ఆశయంతో ఉంది.  అణగారిన పరిస్థితిలో ఉన్న వారిని ముందుకు తీసుకువెళ్ళాలనే ఆశయంతో తీసుకున్న నిర్ణయం గా నేను భావిస్తున్నాను.  రాష్ట్ర ముఖ్య అధినేత శ్రీ కిరణ్‌కుమార్‌రెడ్డిగారు యొక్క నేతృత్వంలో దీనికి చట్ట బద్ధత తీసుకురావడానికి చేసిన కృషి  అత్యంత ప్రశంసనీయమైనది, హర్షనీయమైనదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.  ఈ నిర్ణయం తీసుకుని, నిష్ణాతులైన మంత్రుల యొక్క బృందంతో వారందరూ రాష్ట్ర  స్థాయిలో చర్చించి, జిల్లా స్థాయివరకు వెళ్ళి, ఎవరైతే లబ్దిదారులున్నారో వారందరినీ సంప్రదించి ఒక చక్కని చట్టాన్ని తీసుకురావాలని చిత్తశుద్ధి, అంకిత భావంతో ఈ రాష్ట్ర ప్రభుత్వం పనిచేసింది.  కాంగ్రెసు ప్రభుత్వం దళిత వర్గాలకు పెద్దపీట వేసిందని మనవి చేస్తున్నాను.  ఒకసారి రాష్ట్ర చరిత్రను తిరగవేసి చూసినట్లయితే, నాడు దామోదరం సంజీవయ్య ఒక దళిత ముఖ్యమంత్రిగా పని చేశారు.  యావత్ భారతదేశంలోనే ఒక దళితుడు ప్రప్రథమ ముఖ్యమంత్రిగా ఉన్నారనే విషయం గుర్తు ఉండి, ఉంటుందని నేను భావిస్తున్నాను. శ్రీమతి మీరాకుమార్ లోక్‌సభ స్పీకర్‌గా, మన ఉప ముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజనరసింహ గారు కావచ్చు,  శ్రీమతి గీతారెడ్డి గారు లాంటి అనుభవజ్ఞులైన మంత్రిణి కావచ్చు, వీరందరూ కూడా ఆణిముత్యాలుగా అభివర్ణించవచ్చు.  వీరందరూ కష్టపడి, అహర్నిశలు కృషి చేసి కాలయాపన చేయకుండా, సమాచారాన్ని సమీకరించి, దీనికి తుది రూపము తీసుకువచ్చినందుకు ప్రత్యేకమైన అభినందనలను తెలియచేస్తున్నాను.  ఈ చట్టాన్ని అందరూ సమర్ధిస్తున్నారు.  ఇందులో ఏ విధమైన అభ్యంతరం లేదు.  కానీ ఈ చట్టంలో ఏ విధమైన ఇబ్బందులు వున్నయో, ఒకసారి చూడాలి.  దానిని కూడా దృష్టి లో ఉంచుకొని, ఒక అపెక్స్ కమిటీగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆధ్వర్యంలో, కో-ఆర్డినేషన్

కమిటీలో చీఫ్ సెక్రటరీగారిని పెట్టి, నోడల్ ఏజెన్సీకి సంబంధించిన మంత్రులను నియమించి, జిల్లా, మండల, క్షేత్ర స్థాయిల్లో ఇప్పటికే కమిటీలను కూడా ఫాం చేసి పకడ్బందీ అయిన ఒక చట్టాన్ని తీసుకురావడం జరిగింది.

మన రాష్ట్రంలో ఇప్పటివరకూ ఉన్న అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమలను చూసినట్లయితే, ఎస్.సి., ఎస్.సి ఉప ప్రణాళికకు రాబోయే రోజుల్లో వేలాది కోట్ల నిధులు వచ్చే విధంగా, ఎక్కడా కూడా దుర్వినియోగం కావడానికి వీలులేకుండా, సరియైన చిత్తశుద్ధి కలిగిన అధికారులను నియమించాలని తెలియజేస్తున్నాను. దీనిని ఆర్థికశాఖలో ఉన్నటువంటి ప్రత్యేక అధికారి, ఎప్పుడూ పర్యవేక్షిస్తూ, ఎక్కడా కూడా నిధులు దుర్వినియోగంకాకుండా చూడాల్సిన ఆవశ్యకత ఉందని మనవి చేస్తున్నాను.

ఇందిర జల ప్రభ కార్యక్రమం ద్వారా, సుమారు పది లక్షల ఎకరాలకు సాగునీరును అందించడంకోసం లక్ష బోర్లు వేసి రూ.1800కోట్లు ఖర్చు పెడుతుంది ఈ ప్రభుత్వం. ఇప్పటికీ ఐదు దశలుగా భూపంపిణీని చేసిందీ రాష్ట్ర ప్రభుత్వం. నాడు శ్రీమతి ఇందిరా గాంధీ 1974వ సంవత్రసం ఐదవ పంచవర్ష ప్రణాళిక సమయంలో ఈ చట్టాన్ని తీసుకురావడానికి ఆలోచన చేశారు. 1980వ సంవత్సరంలో దీనిమీద శ్రద్ధ వహించి, రాష్ట్రాలలో తీసుకురావాలని, దళిత వర్గాలకు రక్షణ కల్పించాలని శ్రమించింది కాంగ్రెసు ప్రభుత్వం. కాంగ్రెసు హయాంలో ఎప్పుడూ కూడా దళితులకు అన్యాయం జరగలేదని తెలియజేస్తున్నాను. మూడు దశాబ్దాల క్రితం జరిగిన కారంచేడు, నీరుకొండ, పదిరికుప్పం సంగతులు అందరి మనసుల్లో ఇంకా గూడుకట్టుకుని ఉన్నాయి. అటువంటి సంఘటనలు భవిష్యత్తులో జరగకుండా మనందరం వారిని రక్షించాలి, వారికి కేటాయించిన నిధులను వారికే చేందేట్లుగా, వారికి చేదోడు వాదోడుగా ఉన్నప్పుడే ఈ చట్టానికి పరిపూర్ణమైన చట్టబద్ధత వస్తుందని విశ్వసించే వ్యక్తిగా, మా సంపూర్ణమైన సహకారాన్ని వారందరికీ ఇస్తూ, అభివృద్ధే సంక్షేమంగా ఉపాధి అవకాశాలను కూడా అందించాలనే దృక్పధంతో రాష్ట్ర ప్రభుత్వం ఉంది. తద్వారా వారి భవిష్యత్తు బంగారు బాటగా పయనిస్తుందని విశ్వసించే వ్యక్తిగా ఈ బిల్లుకు నా సంపూర్ణమైన మద్దతును తెలియజేస్తున్నాను.

5.00p.m.

శ్రీ జి.తిప్పేస్వామి (అసెంబ్లీ) : అధ్యక్షా, మొట్టమొదటిసారిగా దళితులు మరియు గిరిజనులకు సంబంధించిన సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించే బిల్లును ప్రవేశపెట్టిన సందర్భంలో మాట్లాడడానికి అవ కాశం ఇచ్చినందుకు మీకు కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను. చాలా మంది మేధావులు మాట్లాడుతూ అనేక విషయాలు చెప్పారు. ప్రతిపక్ష పార్టీల వాళ్లు నిజంగా ముక్త కంఠంతో ప్రభుత్వాన్ని అభినందించారు. అందుకు వాళ్లను నేను కూడా అభినందిస్తున్నాను. చట్ట సభలలో రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా మంచి కార్యక్రమాలు జరిగేలా అందరూ వ్యవహరిస్తే ప్రజలలో వారి యొక్క విలువ పెరుగుతుందని మనవి చేస్తున్నాను. 1980 సంవత్సరం నుంచీ, దివంగత ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఉన్న ప్పటి నుంచీ కూడా , యస్సీ యస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పిస్తున్న నేపథ్యంలో, ఈనాడు మన యువ

ముఖ్యమంత్రి శ్రీ కిరణ్‌కుమార్ రెడ్డి గారి నాయకత్వాన కాంగ్రెస్ ప్రభుత్వం ఒక సబ్ కమిటీ వేసి, రాష్ట్ర వ్యాప్తంగా యస్టీ, యస్సీలకు చెందిన వారితో సమావేశాలు ఏర్పాటు చేసి, సూచనలు సలహాలు తీసుకుని, మొట్టమొదటిసారిగా కౌన్సిల్‌లో ఈ బిల్లును ప్రవేశపెట్టినందుకు వారికి నా ధన్యవాదాలు, అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ సబ్ కమిటీకి నాయకత్వం వహించిన డెప్యూటీ చీఫ్ మినిష్టర్ శ్రీ దామోదర రాజనర్సింహ గారు, సీనియర్ నాయకులు ఆనం రామనారాయణరెడ్డి గారు, పితాని సత్యనారాయణ గారు, గీతారెడ్డి గారు, బాలరాజు గారు, అనేక మంది మంత్రులు ఈ కమిటీలో వుండి ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి రాష్ట్రంలో అన్ని జిల్లా కేంద్రాలను పర్యటించి ఈ బిల్లును తీసుకరావడం జరిగింది. సబ్ కమిటీ రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్న సందర్భంలో ప్రతిపక్షాలు అపహాస్యం చేశాయి, ఈ బిల్లు వస్తుందా, అవుతుందా అని అనుమానించారు. దానికి విరుద్ధంగా ఏదైతే గతంలో కిరణ్ కుమార్ రెడ్డి గారు ఈ యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించడానికి ప్రత్యేకంగా శాసనమండలి సమావేశాలు జరుపుతామని చెప్పారో, ఆ మాట తప్పకుండా ఈరోజు ఆ సబ్‌ప్లాన్ అప్రూవల్ కోసం ప్రత్యేకంగా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. అందుకు మనస్ఫూర్తిగా వారిని అభినందిస్తున్నాను. కేవలం చట్టం తీసుకరావడమే గాకుండా యస్సీ, యస్టీలకు సంబంధించి సబ్‌ప్లాన్ ద్వారా వచ్చే నిధుల అమలు కోసం రాష్ట్ర స్థాయిలో ఫైనాన్స్ డిపార్టుమెంటులో ఒక ఐఏయస్ ఆఫీసర్‌ను ఫైనాన్స్ సెక్రటరీగా పెడతామని బిల్లులో చెప్పడం జరిగింది. జిల్లాలలో మానీటరింగ్ కమిటీలు, నోడల్ కమిటీలను ఏర్పాటు చేస్తామని కూడా ఈ బిల్లులో పొందుపరచడం జరిగింది. దీని ద్వారా ఈ చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వ చిత్తశుద్ధి ఏమిటో అర్థమవుతుంది. యస్సీ, యస్టీ, బిసి లకు డైట్ ఛార్జీలు తక్కువగా వున్నాయని నా దృష్టికి వచ్చింది. నేను బిసి లెజిస్లేటివ్ కమిటీకి చైర్మన్‌గా రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో, జిల్లాలలో పర్యటించినపుడు చాలా మంది ఈ విషయాన్ని మాకు రెప్రజెంట్ చేశారు. మాకు డైట్ ఛార్జెస్ తక్కువగా వున్నాయి, పిల్లలకు సరైన భోజనం పెట్టలేకపోతున్నాం, పిల్లలకు మూడు పూటలా సరైన భోజనం పెట్టాలని అనేక సంఘాల వాళ్లు విన్నవించిన సందర్భంలో, మా కమిటీ తరపున ఆ విషయంపై ప్రభుత్వానికి సిఫారసు చేసిన సందర్భంలో , అనూహ్యంగా ముఖ్యమంత్రిగారు, సోషల్ వెల్ఫేర్ మినిష్టర్ పితాని సత్యనారాయణ గారు, బిసి వెల్ఫేర్ మినిష్టర్ బస్వరాజు సారయ్య గారు, అధికారులందరూ స్పందించి నూరు శాతం డైట్ ఛార్జెస్‌ను పెంచిన ఘనత ఈ కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని మనవి చేస్తున్నాను. ఇంకొక లోటు ఏమంటే, గతంలో ఇతర జిల్లాలకు వెళ్లినపుడు – మాకు మూడు నెలల నుంచి, ఆరు నెలల నుంచి డైట్ ఛార్జెస్ రాలేదు, ఎన్ని నెలలు మేము అప్పులు చేయాలి, అంగట్లో అప్పు ఇవ్వడం లేదనే ఆరోపణలు వినిపిస్తే, ఈరోజు గ్రీన్ ఛానల్ తీసుకొచ్చి ప్రతి నెలా మొదటి వారంలో హాస్టల్ డైట్ చార్జెస్‌ను ఆ ఛానల్ ద్వారా ఇస్తున్న ఘనత ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్ రెడ్డి గారికే దక్కుతుంది.

ఇంకొక విషయం ఇక్కడ గుర్తు పెట్టుకోవాలి. స్వతంత్ర భారత దేశ చరిత్రలో ఏ ముఖ్యమంత్రి గానీ, ఏ ప్రభుత్వం గానీ at a time 1.26లక్షల ఉద్యోగాలను భర్తీ చేసిన దాఖలాలు లేవు. కానీ మన యువ ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారు యస్సీ, యస్టీ, బిసి, ఇబిసిలకు సంబంధించిన 1.26లక్షల

ఉద్యోగాలను భర్తీ చేశారు, ఆ ఘనత కిరణ్‌కుమార్ రెడ్డి గారి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కుతుందని మనవి చేస్తున్నాను. రాజీవ్ యువ కిరణాలు అనే పథకం ద్వారా లక్షలాది మందికి ప్రైవేటు రంగంలో ఉద్యోగాలు ఇచ్చిన ఘనత కూడా మన ముఖ్యమంత్రికే దక్కుతుంది. దేశంలో రైతాంగానికి, మహిళలకు వడ్డీ లేని రుణాలు ఎక్కడైనా ఇస్తున్నారంటే, అది భారతదేశంలో కేవలం ఆంధ్రప్రదేశ్‌లో కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రమే ఇస్తోంది, ఆవిధంగా రైతులకు, మహిళలకు వడ్డీ లేని రుణాలను అందిస్తున్న ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని మనవి చేస్తున్నాను. నిన్న చేసిన ప్రకటన ముఖ్యమంత్రి రైతు పక్షపాతి అనడానికి చక్కటి నిదర్శనం. ఇన్‌పుట్ సబ్సిడీ ఎన్నో సంవత్సరాల నుంచీ హెక్టారుకు రూ.1200, రూ.1500, రూ.2వేలు ఇస్తున్న సందర్భంలో, ఆ ఇన్‌పుట్ సబ్సిడీని ఏకంగా రూ.10వేలకు పెంచిన ఘనత ముఖ్యమంత్రిగారికే దక్కుతుంది. రైతులకు, మహిళలకు, యువకులకు, యస్సీ యస్టీ లకు ఉపయోగపడే అసాధారణమైన, అద్భుతమైన పథకాలను ముఖ్యమంత్రి గారు తీసుకొస్తున్నారు కాబట్టే చెబుతున్నాం .

అధ్యక్షా, బిసి లలో అడ్రస్ లేని సంచార జాతులున్నాయి. ఒక కులం గురించి అడిగితే ఈ ఊరు కాదని అంటారు. బిసి లలో సంచార జాతులు చాలా వున్నాయి. కాబట్టి బిసి లకు కూడా ఒక ప్రత్యేకమైన సబ్ ప్లాన్‌ను తీసుకొచ్చి జనాభా ప్రాతిపదికన వారిని ఆదుకోవలసిందిగా కోరుతున్నాను. మైనారిటీలు కూడా చాలా దుర్భరమైన జీవన పరిస్థితులు అనుభవిసున్నారు. వీరికి సంబంధించి కూడా ఈ ప్రభుత్వం ప్రత్యేకమైన సబ్‌ప్లాన్ తీసుకొచ్చి ఆదుకోవాలని కోరుతూ, మరొక్కసారి ముఖ్యమంత్రి గారికి, సబ్‌కమిటీకి ప్రత్యేకమైన ధన్య వాదాలు, అభినందనలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీమతి భారతి ధీరావత్ (అసెంబ్లీ) ః అధ్యక్షా, మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటున్నాను. యస్సీ, యస్టీ సబ్‌ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించడానికి బిల్లు తీసుకొచ్చినందుకు గాను ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి గారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఇప్పటికీ కొన్ని ఊర్లలో పేద వారి గుడిసెలలో కరెంటు లేదు, కరెంటు లేకపోవడంతో వాళ్లు బయట పడుకుంటున్నారు. నేను ఒక ఊరికి పోతే, అక్కడ యస్సీ సర్పంచ్‌ను క్రింద కూర్చోబెట్టి, మిగతా వారంతా పైన కూర్చున్న విషయాన్ని గమనించాను. ఇదేమిటి, సర్పంచ్ గారిని క్రింద కూర్చోబెట్టారని అడిగితే, అలాగే కూర్చోబెడతారని చెప్పారు. అప్పుడు నేను సర్పంచ్‌ను క్రింద నుంచి లేపి పైన కూర్చోబెట్టాను. ఈ విధంగా యస్సీ, యస్టీలకు చాలా అన్యాయాలు జరుగుతున్నాయి. మా నిధులు ఏ సంవత్సరానికి ఆసంవత్సరం మాకే ఖర్చు పెట్టాలని ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డిగారిని కోరుతున్నాను. కూరగాయలు ఎవరు అమ్ముతారు సార్? యస్సీ, యస్టీలు అమ్ముతారు. వీళ్ల నుంచి కూరగాయలు కొన్న వారు పైసలు చేతికి ఇవ్వకుండా పైనుంచి పడేస్తారు. ఈ విధంగా చాలా అన్యాయం జరుగుతోంది. ఈ బిల్లును తీసుకొచ్చినందుకు మరొకసారి ముఖ్యమంత్రిగారికి నా ధన్యవాదాలు తెలియజేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ ఫారూక్ హుస్సేన్ (నామినేటెడ్) ః అధ్యక్షా, ఈ దేశంలో ఏ రాష్ట్రంలో తీసుకోనటువంటి నిర్ణయం సోనియాగాంధీ గారి ఆదేశాల మేరకు కిరణ్ కుమార్ రెడ్డి గారి నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకోవడం జరిగింది. యస్సీ, యస్టీ సబ్‌ప్లానుకు చట్టబద్ధత కల్పిస్తూ బిల్లును కౌన్సిల్ ప్రవే శపెట్టిన సందర్భంలో మాట్లాడడానికి నాకు అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసు కుంటున్నాను.

ఇంతకు ముందు భారతిగారు మాట్లాడినట్లు, గత 30, 35 సంవత్సరాల నుంచి యస్సీ, యస్టీ లను గుడిలోకి, బడిలోకి రానిచ్చే వాళ్లు కాదు. హోటళ్లలో గ్లాసులు, ప్లేట్లు వేరుగా వుండేవి. కానీ ఈరోజు కాంగ్రెస్ ప్రభుత్వం దయ వల్ల, ఇందిరాగాంధీ దయ వల్ల చట్టం తీసుకొస్తే, ఆ చట్టం మేరకు మార్పులు జరగాలని మనవి చేస్తున్నాను. యస్సీ, యస్టీలు ఇందిరాగాంధీ గారి ఫోటో పెట్టుకుని, 'ఇందిరమ్మ' అని మొక్కుతున్నారు. ఇందిరా గాంధీ హయాంలో భూసంస్కరణలు తీసుకొచ్చారు, బ్యాంకులను జాతీయం చేశారు. ఆరోజుల్లో కమ్యూనిస్టులు గోడల మీద రాసేవారు, దున్నే వాడిదే భూమి – తొక్కేవాడిదే రిక్షా అని. ఇందిరాగాంధీ గారు బ్యాంకులను జాతీయం చేసి వాస్తవంగా రుణాలు ఇచ్చారు. యస్సీ, యస్టీ సబ్‌ప్లానుకు చట్టబద్ధత కల్పించేందుకు బిల్లును తీసుకొచ్చిన ముఖ్యమంత్రి గారిని ఈ సందర్భంగా అభి నందిస్తున్నాను.

సా.5.10 & 5.20

అధ్యక్షా, కిరణ్ కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రిగా వచ్చిన తరువాత హౌసింగ్‌లో రూ.20,000లు పెంచారు. ఇతర వర్గాలకు రూ.45,000లు, ఎస్సీ, ఎస్టీలకు రూ65,000లు ఇచ్చి ఇళ్లు కట్టిస్తున్నారనే మాటను మనవి చేస్తున్నాను. దీని వల్ల ముఖ్యమంత్రి గారు ఎస్సీ, ఎస్టీల మీద చాలా అభిమానం చూపిస్తున్నారని తెలియజేస్తున్నాను. సబ్-ప్లాన్‌కు చట్టం తీసుకురావడం వల్ల ఈరోజు భారతదేశ చరిత్రలోనే సోనియా గాంధీ గారి పేరు, కిరణ్ రెడ్డి కుమార్ గారి పేరు సువర్ణాక్షరాలతో వ్రాయబడుతుందని మనవి చేస్తున్నాను. అదే విధంగా, వెనుకబడిన తరగతుల వారికి, మైనార్టీలకు కూడా సబ్-ప్లాన్ తీసుకురావాలని కోరుతున్నాను. ఇంతకు ముందు గౌరవ సభ్యులు చెప్పినట్లు.. ఎస్సీ, ఎస్టీల కన్నా ముస్లిం సోదరులు హీనంగా బ్రతుకుతున్నారని కూడా సచార్ కమిటీ నివేదిక ఇచ్చింది. సచార్ కమిటీ రిపోర్టులోనే ఆ విధంగా ఉంది కాబట్టి ముస్లింల మీద దయదలచి మైనార్టీ సబ్-ప్లాన్‌ను కూడా తీసుకురావాలని కోరుతున్నాను. ఎస్సీ, ఎస్టీ, బీ.సీ మైనార్టీల ఓట్లతో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చింది కాబట్టి వాళ్లను ఒక కంట కనిపెడుతూ వాళ్ల అభివృద్ధికి పాటుపడాలని మీ ద్వారా ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను.

మరొక విషయం. మామూలుగా ఎస్సీ, ఎస్టీలకు రిజర్వేషన్ సీట్లలోనే పోటీ చేయడానికి రాజకీయ పార్టీలు అనుమతిస్తాయి. గత ఎన్నికలలో దేశంలో ఎక్కడా లేని విధంగా, సోనియా గాంధీ గారు ఎం.పీ

సర్వే సత్యనారాయణ గారిని మల్కాజిగిరి పార్లమెంటు జనరల్ సీటులో పోటీ చేయించడానికి తీసుకున్న నిర్ణయం హర్షదాయకమైనదని మనవి చేస్తున్నాను. దీనినే ఆదర్శంగా తీసుకొని ఇతర పార్టీల వారు కూడా ఎస్సీ, ఎస్టీలకు జనరల్ సీట్లలో అవకాశం ఇవ్వాలని మనవి చేస్తున్నాను. జిల్లా స్థాయిలో పని చేసే నోడల్ వ్యవస్థకు కాని, ఎపెక్స్ కమిటీలకు కాని ఇన్-ఛార్జులుగా వేరే వాళ్లకు బదులు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన ఎం.పీలను కాని, ఎం.ఎల్.ఏలను., ఎం.ఎల్.సీలను కాని పెట్టి, వారి అధ్యక్షతన రెవ్యూలు జరిగితే బాగుంటుందని తెలియజేస్తున్నాను. నేను మెదక్ జిల్లా వాసినైనందుకు గర్వపడుతున్నాను. ఎందుకంటే.. ఉప సంఘానికి నాయకత్వం వహించిన శ్రీ సి. దామోదర్ రాజ నరసింహ గారితోపాటు ఉప సంఘంలో సభ్యులుగా ఉన్న డా. గీతారెడ్డి గారు కూడా మెదక్ జిల్లాకు సంబంధించిన వారు కాబట్టి ఈరోజు నేను చాలా గర్వ పడుతున్నాను. వారితోపాటు సర్వశ్రీ కొండ్రు మురళీమోహన్ గారు, బాలరాజు గారు, శైలజానాథ్ గారు, మాణిక్య వర ప్రసాదరావు గారు, ఆనం రామ నారాయణ రెడ్డి గారు , పితాని సత్యనారాయణ గారు కమిటీలో సభ్యులుగా ఉండి సబ్-ప్లాన్‌పై నివేదిక ఇచ్చినందుకు అభినందనలు తెలియజేస్తున్నాను. ఈ రోజు సబ్-ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించేందుకు బిల్లును చట్ట సభల ముందుకు తీసుకువచ్చిన ముఖ్యమంత్రి కిరణ్ రెడ్డి గారికి ధన్యవాదాలు తెలుపుకుంటూ ఒక కవితను చెప్పి ముగిస్తాను.

"జబ్ తక్ సూరజ్ చాంద్ రహేగా, జబ్ తక్ సూరజ్ చాంద్ రహేగా,
సోనియా గాంధీజీ, కిరణ్ కుమార్ రెడ్డి జీ ఆప్‌కా నామ్ రహేగా", ఖుదాహాఫీస్.

(ట్రెజరీ బెంచెస్ నుండి హర్షధ్వానాలు)

**శ్రీ గంగాధర్ గౌడ్, ఉల్లోళ్ల (అసెంబ్లీ) :** అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ ఉప ప్రణాళికకు చట్టబద్ధత కల్పించే ఈ సందర్భంలో నాకు మాట్లాడడానికి అవకాశం కల్పించిన అధ్యక్షుల వారికి ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. స్వాతంత్ర్యం వచ్చి దాదాపు 65 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంలో, ఆనాడు డా. బాలాసాహేబ్ అంబేద్కర్ గారు రాజ్యాంగం వ్రాసి, సామాజికంగా, ఆర్థికంగా ఇతర వర్గాలతోపాటు ఎస్సీ, ఎస్టీలు సమాజంలో ముందుకు రావాలనే ఆశయంతో రిజర్వేషన్లు కల్పించిన సంగతిని మనం ఒకసారి తప్పనిసరిగా జ్ఞాపకం చేసుకోవాలి. అదే విధంగా, 65 సంవత్సరాల కాలంలో దాదాపు 50 సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న సందర్భంలో ఇప్పటికైనా ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు చట్టబద్ధతను కల్పించడానికి అవకాశం తీసుకున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కూడా ఈ సందర్భంగా ఆహ్వానిస్తున్నాను.

జనాభాలో ఎస్సీలు 16.2 శాతం, ఎస్టీలు 6.6 శాతం ఉన్నారు. అంటే రాష్ట్ర మొత్తం జనాభాలో దాదాపు 23 శాతం వీరు ఉన్నారు. నేను దాదాపుగా 1974వ సంవత్సరం నుండి రాజకీయాలలో ఉన్నాను. ఆనాటి నుండి ఈనాటి వరకు ఎక్కడ కూడా వాళ్ల జీవన సరళి ఏ మాత్రం మారలేదు. ఉన్నటువంటి ఎస్సీ, ఎస్టీ కాలనీలు కాని, రోడ్లు కాని అదే విధంగా ఉన్నాయి. రోడ్ల విషయంలో కాని, నీటి వసతిలో కాని, జీవన

సరళిలో కాని ఏ మాత్రం మార్పు వచ్చినట్లు కనపడడం లేదు. ఇంతకు ముందు ప్రతిపక్ష నాయకులు, ఇతర సభ్యులు చాలా విషయాల మీద మాట్లాడారు. నేను ఒక్కటే కోరుకుంటున్నాను. ఎస్సీ, ఎస్టీలకు భూములు లేనటువంటి పరిస్థితి ఈరోజు కనపడుతోంది. జలయజ్ఞం క్రింద వేలాది కోట్లు ఖర్చు పెడుతున్నామని ప్రభుత్వం ఈరోజు చెబుతోంది. ఈ ప్రాజెక్టుల వల్ల ఎస్సీలకు భూములు లేని పరిస్థితి కనిపిస్తోంది. భూముల కొనుగోలుకు ఎస్సీ కార్పోరేషన్ ద్వారా కొంత డబ్బులు కేటాయిస్తున్నప్పటికి వాళ్లు భూములు కొనుగోలు చేయడానికి అవకాశాలు చాలా తక్కువగా ఉంటాయి. సబ్-ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించి బడ్జెట్‌లో కేటాయించబోయే ప్రత్యేకమైన నిధులతో భూములు లేని ఎస్సీ, ఎస్టీలకు భూములను కొనుగోలు చేసి ఇవ్వాల్సిన అవసరం ఉందని మీ ద్వారా ప్రభుత్వానికి సూచిస్తున్నాను. ఎందుకంటే.. ఇప్పటికి కూడా వారు కూలీలగానే పనిచేస్తున్నారు. డ్వాక్రా సంఘాలలో పని చేస్తున్న వారిలో దాదాపు 80 శాతం ఎస్సీ, ఎస్టీ మహిళలే ఉన్నారు. బీడీ కార్మికులలో కూడా దాదాపు 80 శాతం ఎస్సీ, ఎస్టీ మహిళలతోపాటు తరువాత బీ.సీ మహిళలు కూడా పనిచేస్తున్నారు. అదే కాకుండా, ఇక్కడ ఉపాధి దొరకక గల్ఫ్ దేశాలకు వెళ్ళే వారిలో కూడా ఇటు మైనార్టీ సోదరులు, బీ.సీలతో పాటు వీరు దాదాపు 50 శాతం ఉన్నారు. గల్ఫ్ దేశాలకు ఉపాధి కోసం వెళ్లి అక్కడ నివాసం ఉన్న వారిలో అధిక భాగం ఎస్సీ, ఎస్టీలే ఉన్నారనే విషయాన్ని మనవి చేస్తున్నాను. రోడ్లు వేయడంతోనో, నీటి సౌకర్యంతోనో, వసతులతోనో, మురికి కాల్వలతోనో ఆర్థికంగా, సామాజికంగా వారు అభివృద్ధి చెందరు. వారిని పైకి తీసుకురావాలంటే ఆర్థికంగా, సమాజకంగా బ్యాంకుల ద్వారా ఇచ్చే రుణాలతోపాటు, ఎస్సీ, కార్పోరేషన్ ద్వారా ఇచ్చే సబ్సిడీ రుణాలతోపాటు, చేతి వృత్తులు చేసుకునే వారిని, కుటీర పరిశ్రమలపై ఆధారపడిన వారిని అధికంగా ప్రోత్సహించినప్పుడే వారు ఆర్థికంగా ముందుకు రావడానికి అవకాశం ఉంటుంది తప్ప, కాలనీలలో మౌలిక సదుపాయాలు కల్పిస్తేనే అయిపోతుంటే వాళ్లు సమాజంలో ముందుకు రావడానికి అవకాశం తక్కువ.

ఎస్సీ, ఎస్టీలకు ప్రభుత్వం ద్వారా రూ.2లక్షలు సబ్సిడీ వస్తుందనుకుంటే రూ.1లక్ష వరకు దళారులు కొట్టి వేస్తున్నారు. ఇటీవల మా దగ్గర పరిశ్రమల శాఖలో ముగ్గురు సస్పెండ్ అయ్యారు. అదే విధంగా, కారు లోను రెండు లక్షలు ఇస్తున్నారంటే ఇతర కులాలు వారు వారి దగ్గర లాగేసుకుంటున్నారు. పరిశ్రమలకు అప్పు ఇస్తుంటే వారి పేరు మీద ఇతర కులాలు వాళ్లు నడిపిస్తున్న విధానం ఈరోజున మనం సమాజంలో చూస్తున్నాం. కాబట్టి, న్యాయ వ్యవస్థలో, చట్టాలలో మార్పు రావాలసిన అవసరం ఉంది. వాళ్లు ఒక్కటే చెబుతున్నారు. అయ్యా, పరిశ్రమలు పెట్టుకోవడానికి మాకు సబ్సిడీ ఇస్తున్నారు. కాని, మాకు మూల ధనం లేదు, పెట్టుకోవడానికి అవకాశం లేదు కాబట్టి 20 శాతం వాటా మాకు ఇస్తూ, 80 శాతం వాళ్లు తీసుకుంటున్నారని చెబుతున్నారు. ఇటువంటి పరిస్థితులలో మార్పు తీసుకురావాలని కోరుకుంటున్నాను. ఈరోజు ప్రతిపాదిస్తున్న ఈ చట్టం ఈ సంవత్సరం నుండే అమలయ్యేటట్లు చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని ముఖ్యమంత్రి గారికి మనవి చేస్తున్నాను. ఎందుకంటే.. ఈ ప్రభుత్వానికి ఇంకా 15 నెలల కాలపరిమితి మాత్రమే ఉంది. ఈ 15 నెలల కాలంలో ఇప్పటికే ఒక బడ్జెట్ కాలం ముగుస్తోంది. ఇంకా ఈ బడ్జెట్‌కు మూడు నెలలే ఉంది. పోయిన మార్చిలోనే సబ్-ప్లాన్‌పై మంత్రివర్గ

ఉప సంఘాన్ని వేశారు కాబట్టి అప్పటి నుండి ఇది అమలయ్యేటట్లు చేస్తే ఈ సంవత్సరం కూడా దాదాపు రూ.20,000కోట్లు ఖర్చు పెట్టేటట్లు ఉంటే ఎస్సీ, ఎస్టీలకు న్యాయం జరుగుతుంది. వచ్చే బడ్జెట్‌లో కూడా జనాభా ప్రాతిపదికన నిధులను కేటాయించవలసిన అవసరం ఉంది. వారి జీవన సరళి మారాలంటే వారికున్నటువంటి వృత్తులు, కుటీర పరిశ్రమలకు చేయూతనివ్వవలసిన అవసరం ఉంది.

బడ్జెట్‌లో నిధులను కేటాయించగానే సరిపోదు. కేటాయించిన నిధులలో ప్రతి పైసా కూడా వారికి చెందేటట్లు మోనిటరింగ్ చేయాల్సిన అవసరం ఉంది. జిల్లా స్థాయిలో మోనిటరింగ్ కమిటీలు ఉండాలని ఇంతకు ముందు మాట్లాడిన గౌరవ సభ్యులు చెప్పారు. జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసే కమిటీలకు ఎస్సీ, ఎస్టీలకు చెందిన ఎం.పీ., ఎం.ఎల్.ఏ., ఎం.ఎల్.సీలలో ఎవరో ఒకరిని అధ్యక్షులుగా నియమించాలి. వాళ్ల అధ్యక్షతన రెవ్యూ జరిగితే న్యాయం జరుగుతుంది కాబట్టి సవరణ చేసి వాళ్ల ద్వారా చేసే విధంగా ముందుకు వెళ్లాలని కోరుకుంటున్నాను.

అదే విధంగా, ఈరోజున 65 సంవత్సరాలు దాటిన వృద్ధులకు, వితంతువులకు వృద్ధాప్యపు పింఛన్లు ఇస్తున్నారు. ఎస్సీ, ఎస్టీలకు 50 సంవత్సరాలు దాటిన వారికి పింఛన్లు ఇచ్చినా తప్పు లేదని నేను అంటున్నాను. ఎందుకంటే.. 60, 70 సంవత్సరాలకు వృద్ధులయ్యే వాళ్లు కూలిపని, ఇతర పనులు చేయడం వల్ల 50 సంవత్సరాలకే వృద్ధులై పోతున్నారు కాబట్టి 50 సంవత్సరాలు దాటిన ఎస్సీ, ఎస్టీలకు పింఛన్లు మంజూరు చేయడానికి ప్రభుత్వం ప్రయత్నం చేయాలని మీ ద్వారా కోరుతున్నాను. డ్వాక్రా సంఘాలకు, బీడీ కార్మికులకు వేరు, వేరుగా చట్టాలున్నాయి. ఈరోజు బీడీ కార్మికులకు 1000 బీడీలు చేస్తే రూ.120లు మాత్రమే ఇస్తున్నారు. కనీసం రూ.150లు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారిలో కూడా ఎస్సీ, ఎస్టీలే అధికంగా ఉన్నారు కాబట్టి రూ.150లు ఇచ్చే విధంగా ప్రయత్నం చేసి వాళ్లను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని మీ ద్వారా కోరుతున్నాను. అదే విధంగా, డ్వాక్రా సంఘాల ద్వారా పావలా వడ్డీ, లేక అసలు వడ్డీ లేకుండా రుణాలు ఇస్తే సరిపోదు. కుటీర పరిశ్రమలను, చేతి వృత్తులను ప్రోత్సహించవలసిన అవసరం ఉంది. చేతి వృత్తులు చేసుకుంటున్న వారిలో కూడా అధిక భాగం ఎస్సీ, ఎస్టీ, బీసీలున్నారు కాబట్టి ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించడం ద్వారా వారి జీవన సరళిలో మార్పు రావడానికి అవకాశం ఉంటుంది. గల్ఫ్ దేశాలకు వెళ్లి నష్టపోయి ఉన్న బాకీలను తీర్చలేక ఆత్మహత్యలు చేసుకున్న పరిస్థితి మనకు ఈరోజు కనబడుతోంది. గల్ఫ్ దేశాలకు వెళ్లుతున్న వారిలో చాలా మంది ఎస్సీ, ఎస్టీలు ఉన్నారు కాబట్టి గల్ఫ్ దేశాలకు వెళ్లి వాపసు వచ్చిన వారికి నష్టపరిహారం ఇవ్వడం ద్వారా వారికి ఉపాధి కల్పించాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా కోరుతున్నాను.

ఈ రోజు కాలనీలలో వ్యక్తిగత మరుగుదొడ్లు కట్టిస్తున్నారు. కాలనీలు ఉన్న దగ్గర కనీసం ఇళ్లు కూడా కట్టుకోలేక గుడెసెలలో ఉంటున్న వారికి దగ్గరలో సులభ్ స్కీం క్రింద ద్వారా మరుగుదొడ్లు కట్టిస్తే ఉపయోగపడతాయని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదే విధంగా, గుడెసెలలో ఉండి ఈ రోజు ఇళ్లు కట్టుకునే వాళ్లకు ఇచ్చే రూ.60,000లు ఏ మాత్రం సరిపోవడం లేదు కాబట్టి కనీసం రూ.1లక్షకు

పెంచితే  కొంతలో కొంత వాళ్లు ఇళ్లు కట్టుకోవడానికి ముందుకు రావడానికి అవకాశం ఉంటుంది. ఇప్పుడు ఎంజాయిమెంట్ సర్టిఫికేట్లు ఇచ్చి ఎక్కడో సందులలో ఇళ్లు కట్టిస్తున్నందున కాలనీలు ఏ మాత్రం ఏర్పాటు కావడం లేదు. వంద మందికి కాలనీ కట్టిస్తే, ఆ కాలనీలో రోడ్లు, డ్రైనేజీ, నీటి వసతి, వీధి లైట్లు మొదలైన సౌకర్యాలను ఏర్పాటు చేయడానికి అవకాశం ఉంటుంది. ఆ విధానాన్ని గతంలో కూడా అనుసరించాం. ఇప్పుడు కూడా ఆ విధానాన్ని అనుసరిస్తే ఎస్సీ, ఎస్టీలకు సౌకర్యంగా ఉంటుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

చివరిగా, మా ఎల్.ఓ.పీ గారు కొన్ని సవరణలను ప్రతిపాదించారు. వాటిని కూడా ఆమోదించాలని కోరుకుంటూ, బీ.సీలకు, మైనార్టీలకు కూడా సబ్-ప్లాన్‌ను తీసుకురావడానికి ప్రయత్నించాలని మీ ద్వారా కోరుతున్నాను. ఎందుకంటే.. బీ.సీలలో, మైనార్టీలలో చాలా మంది పేదవారున్నారు. వారికి కూడా సబ్-ప్లాన్ తీసుకురావాలని మా పార్టీ కూడా ఆలోచన చేస్తుంది. సబ్-ప్లాన్లు ద్వారా బీ.సీలకు, మైనార్టీలకు, ఎస్సీ, ఎస్టీలకు ప్రత్యేకమైన బడ్జెట్లను తీసుకురావాలని తెలుగుదేశం పార్టీ ఆలోచిస్తున్న సందర్భంలో, కాంగ్రెస్ పార్టీ కూడా అటువంటి ఆలోచన చేయాలని మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

డా. దేశాయ్ తిప్పారెడ్డి (స్థానిక సంస్థలు) ః అధ్యక్షా, ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌పై మాట్లాడడానికి అవకాశం ఇచ్చిన మీకు ముందుగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను. ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు సంబంధించి బిల్లును ప్రవేశపెట్టినటువంటి ముఖ్యమంత్రి గారిని, సబ్-ప్లాన్ కోసం ఏర్పాటు చేసిన ఉప సంఘానికి అధ్యక్షత వహించిన ఉప ముఖ్యమంత్రి శ్రీ సి. దామోదర్ రాజనరసింహ గారిని, కమిటీలో ఉన్న ఇతర సభ్యులను ఈ సందర్భంగా అభినందిస్తున్నాను. ముఖ్యంగా ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ పెట్టాలని, ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన నిధులు దారి మళ్లుతున్నాయని, ఈ ప్రభుత్వం సరిగా పనిచేయడం లేదని గణాంకాలతో సహా సభలోనూ, బయట కూడా అన్ని సందర్భాలలోనూ తన వాణిని వినిపించి ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు చట్టబద్దత కల్పించడానికి మూల కారకుడైనటువంటి శ్రీ జూపూడి ప్రభాకరరావు గారిని ప్రత్యేకంగా ఈ సందర్భంగా అభినందిస్తున్నాను.

అధ్యక్షా, చట్టాన్ని అయితే తీసుకువస్తున్నారు కాని దీనిలో లొసుగులు ఉన్నాయి. ఆరంభ శూరత్వం కాకుండా ఇప్పుడు తీసుకువచ్చిన చట్టం ప్రకారం అన్ని బాగా అమలు జరపాలని మేము కోరుకుంటున్నాము. ఈ సందర్భంలో ఒక మాట చెబుతాను. పుత్రుడు పుట్టినప్పుడే సంతోష పడకూడదు. అతను ప్రయోజకుడు కావాలి. అలాగే ఈ చట్టాన్ని కూడా సక్రమంగా అమలు చేయాలి. ఎందుకంటే.. రాజశేఖర రెడ్డి గారు నోడల్ ఏజెన్సీని పెట్టి సాచ్యురేషన్ పద్దతిలో ఎస్సీ, ఎస్టీలందరూ బాగుండాలనే విధంగా ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌ను అమలు చేశారు. రాజశేఖర రెడ్డి గారి పరిపాలనలో ఎస్సీ, ఎస్టీలకు 92 శాతం నిధులు అందిన సందర్భాలున్నాయి. అంతకు ముందు పరిపాలించిన తెలుగుదేశం హయాంలో సబ్-ప్లాన్‌లో కేటాయించిన నిధులలో 50 శాతం కూడా ఖర్చు పెట్టలేదు. ప్రస్తుత కిరణ్ కుమార్ రెడ్డి

గారి పరిపాలనలో కూడా 65 శాతంకు మించి కేటాయించలేని పరిస్థితి ఉంది కాబట్టి ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్ నిధులు దారి మళ్లుతున్నాయని జూపూడి ప్రభాకరరావు గారు గొంతెత్తి అరిచారు. దాదాపు రూ.30,000కోట్లు దారి మళ్లాయి కాబట్టి ఆ బ్యాక్‌లాగ్‌ను కూడా పెట్టాలని మేము కోరుకుంటున్నాం. ఎందుకంటే.. తప్పు ఎవరు చేసినప్పటికీ అది తప్పు అవుతుందని అంటున్నాము. అందువల్ల, కేటాయించిన నిధులను ఖర్చు పెట్టి సబ్-ప్లాన్‌ను సక్రమంగా అమలు జరపాలని మా ఆలోచన. రాజశేఖర రెడ్డి గారి పరిపాలనలో ఎస్సీ, ఎస్టీలకు 92 శాతం నిధులు అందిన సందర్భాలున్నాయి. 1947 వ సంవత్సరం నుండి ఇప్పటివరకు ఏ ప్రభుత్వం కూడా ఇన్ని నిధులు కేటాయించిన సందర్భాలు లేవు. నోడల్ ఏజెన్సీ పెట్టి గిరిజనులు, పేద ప్రజలందరూ అభివృద్ధి చెందాలని, అందరికి న్యాయం జరగాలని కోరుకున్న వ్యక్తి దివంగత రాజశేఖర రెడ్డి గారని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. మేము కోరుకునేది బ్యాక్‌లాగ్ గురించి. బ్యాక్‌లాగ్ దాదాపు రూ.30,000కోట్లు ఉన్నాయని కాంగ్రెస్ సభ్యులే చెబుతున్నారు. ఈ చట్టాన్ని దేశంలోని అన్ని రాష్ట్రాల కన్నా ముందుగా తీసుకువచ్చామని జబ్బలు చరచుకుంటున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో కూడా ఉంది. ఇతర రాష్ట్రాలలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వాలున్నాయి. అక్కడ కూడా ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌కు చట్టబద్ధత కల్పించమనండి. మేమేమి వద్దనడం లేదు. 40 సంవత్సరాలుగా పరిపాలిస్తున్నా కూడా ఎందుకు సబ్-ప్లాన్‌ను అమలు చేయ లేదు?

శ్రీ ఫారూక్ హుస్సేన్ : అధ్యక్షా, రాజశేఖర రెడ్డి గారు కూడా కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే. కాంగ్రెస్ పాలనలో జరిగిందని చెబుతున్నాము.

డా. దేశాయ్ తిప్పారెడ్డి : అధ్యక్షా, నేను చెప్పేది చట్టం గురించి కాదు. What I mean to say that.. చట్టం తీసుకురావడం గురించి కాదు. చిత్తశుద్ధి ముఖ్యం అని చెబుతున్నాను. గత మూడు సంవత్సరాల నుండి ఆ చిత్తశుద్ధి లేదని చెబుతున్నాను. చిత్తశుద్ధి లేకనే 60 శాతం నిధులే కేటాయించారని చెబుతున్నాము. ఎస్సీ, ఎస్టీలలో ఇప్పటికి కూడా చాలామంది అణగారిన వారున్నారు. చాలా వరకు ఏ మాత్రం అభివృద్ధికి నోచుకోలేదని కాంగ్రెస్ సభ్యులే ఇంతకు ముందు చెప్పారు. స్వాతంత్ర్యం వచ్చిన 65 సంవత్సరాలలో ఎక్కువ శాతం కేంద్రంలోనూ, రాష్ట్రంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వాలే ఉన్నా, ఎస్సీ, ఎస్టీలను ఎందుకు పైకి తీసుకురాలేక పోయామని వారు మనోగతం చేసుకోవాలి. 65 సంవత్సరాల తరువాత ఎస్సీ, ఎస్టీ సబ్-ప్లాన్‌ను చట్టంగా తీసుకువస్తున్నామంటే మరొకసారి ఆలోచించుకోవాలి. ఇన్ని రోజులు పరిపాలించినటువంటి మనం ఎస్సీ, ఎస్టీలకు ఎందుకు న్యాయం చేయలేకపోయామని ఒకసారి దూరదృష్టితో ఆలోచించుకోవాలి. అన్ని వర్గాల ప్రజలు బాగుండాలని, అందరికి న్యాయం జరగాలని మేము కోరుకుంటున్నాము.

5.30PM

ఎస్సీ ఎస్సీల వర్గాలకు చెందిన ప్రజలకు న్యాయం జరగాలి. బిసిలు, మైనారిటీలకు చెందిన ప్రజలకు కూడా న్యాయం జరగాలి. ఈ చట్టాన్ని మేము ఆహ్వానిస్తున్నాము.

(సభ్యులు శ్రీ ఎమ్. సుధాకరబాబు వైపు నుండి అంతరాయం)

అధ్యక్షా, ఈ చట్టంలో పేర్కొన్న అంశాలు మరియు ఇందుకొరకై విడుదలచేసే నిధులు దుర్వినియోగం కాకుండా చూడాలని కోరుతున్నాము. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు తెలియచేస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ గాదె శ్రీనివాసులునాయుడు (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) ః ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్‌కు సంబంధించిన చర్చలో పాల్గొనేందుకు అవకాశం ఇచ్చినందుకు ముందుగా ధన్యవాదాలు తెలియచేసుకుంటూ, ఈ రాష్ట్ర చరిత్రలో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఎన్ని సంక్షేమ పథకాలు అమలు చేసినప్పటికీ, వాటి ఫలాలు అర్హులైన వారికి చేరడం లేదు. దానిని ఏ రకంగా పరిష్కరించాలి? ఈ కార్యక్రమాలన్నీ పేదవాడికి చేరి వారి ఆర్థిక పరిస్థితి ఏ విధంగా మెరుగుపడుతుందనే ఆలోచనతో అకుంఠిత దీక్షతో, చిత్తశుద్ధితో గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్ కుమార్ రెడ్డి గారు, ఉపముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజనర్సింహగారి నేతృత్వంలో ఒక ఉపసంఘాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. శ్రీ ఆనం రామనారాయణ రెడ్డిగారు, పితాని సత్యనారాయణగారు, డా. జె. గీతారెడ్డి, శ్రీ పి. బాలరాజు, శ్రీ డి. మాణిక్యవరప్రసాద్, డా. ఎస్. శైలజానాథ్, శ్రీ కొండ్రు మురళీ మోహన్‌గారి ఆధ్వర్యంలో ఎస్సీ, ఎస్టీలకు ఫలాలను నేరుగా అందించడానికై ఈ సబ్‌ప్లాన్‌ను తీసుకువచ్చి పార్టీలకతీతంగా సభ్యులందరం సంతోషపడే విధంగా ఈనాడు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఈ బిల్లును ఆమోదింపచేసేవిధంగా ప్రయత్నించి నిరూపించుకోవడాన్ని వారిని మేము మనస్ఫూర్తిగా అభినందిస్తున్నాము. ఈ 5 సంవత్సరాల 9 నెలల కాలంలో ఇంత మంచి బిల్లుకు సంబంధించి చర్చలో పాల్గొన్నందుకు నాకు చాలా సంతోషంగా ఉన్నది. ప్రధానంగా డా. బి.ఆర్. అంబేద్కర్ గారి ఆశయాలను ప్రవేశపెట్టి ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి బడుగు, బలహీన వర్గాల వారిని నిలబెట్టిన ఘనత శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిగారికే దక్కుతుందనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. వారు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టినప్పటినుండి ఒక్క రోజు కూడా విశ్రమించకుండా పలు రకాల కార్యక్రమాల పేరిట ప్రజలకు చేరువ కావడానికి ప్రయత్నాలు చేస్తూ ఇందిరమ్మ బాట కార్యక్రమంలో ఒక్కరోజు ఖచ్చితంగా దళిత వర్గాల వారితో మమేకమై వారితో బస చేసి, వారికి న్యాయం చేయాలనే సంకల్పంతో కృషి చేయడం జరిగింది. ఇంతమేరకు మంచి మార్పులు జరుగుతాయని ఎవరూ ఊహించలేదు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా మెస్ ఛార్జీలను కూడా పెంచి విద్యార్థులకు పౌష్టికాహారాన్ని సమకూర్చేందుకు వారిని ఆదుకోవడానికి గాను నూరు శాతం పెంచిన ఘనత వారికే చెందుతుంది. అంతేకాకుండా మెస్ ఛార్జీలను పెంచడంతో పాటు ఉపాధ్యాయులనే వార్డెన్లుగా కాకుండా వేరేవారిని ప్రత్యేకంగా వార్డెన్లగా నియమిస్తే పౌష్టికాహారం చేరుతుందని మీ ద్వారా ప్రభుత్వానికి తెలియచేస్తున్నాను. ఉద్యోగాలకు సంబంధించి ఎస్సీ, ఎస్టీల రోస్టర్ విధానంలో ఒక్కొక్క జిల్లాలో ఒక్కొక్క రకంగా చేయడంవల్ల అనేక అపోహలు, ఇబ్బందులు నిరుద్యోగులకు తలెత్తుతున్నాయి. దానిపైన కూడా ఒక స్పష్టమైన విధివిధానాలకు రూపకల్పన

చేయాలని కోరుతున్నాను. అట్రాసిటీ కేసులకు సంబంధించి కొంతమంది స్వార్థ ప్రయోజనాల కోసం ఈ యాక్టును వాడడవల్ల నిజంగా అన్యాయం జరుగుతున్న దళిత వర్గాలవారు నష్టపోయే పరిస్థితి ఎదురవుతున్నది. కాబట్టి అప్పటి యాక్టులోని విధివిధానాలను చర్చించి కొత్తగా కొన్ని మార్పులు చేర్పులు చేసి స్పష్టమైన విధానాన్ని ఏర్పాటు చేస్తే మరిన్ని మంచి ఫలితాలను సాధించడానికి అవకాశముంటుందని ఈ సభ ద్వారా నేను తెలియచేస్తున్నాను. అదే విధంగా ఎస్సీ, ఎస్టీ నిరుద్యోగ పేద యువకులు వారి పేదరికం కారణంగా చిన్నవయసులోనే ఉద్యోగంలో చేరుతున్నారు. వారికి చదువుకోవాలనే కోరిక ఉన్నప్పటికీ, అదనపు అర్హతలను పొందడానికి అవసరమైన ఓ.డి. సౌకర్యం ఒక్కసారే ఇవ్వడం వల్ల రెండోసారి ఇవ్వకపోవడం వల్ల వారు తమ అర్హతలను పెంచుకోవడానికి తద్వారా ఉన్నత పదవులను పొందడానికి గల అవకాశాన్ని కోల్పోతున్నారు. కాబట్టి, ఎస్సీ, ఎస్టీ విద్యార్థినీ విద్యార్థులు చదువుకునే అవకాశం ఉన్నట్లయితే వారికి ఎటువంటి ఆంక్షలు లేకుండా ఉంటే ఆ వర్గం వారు సామాజికంగా మరింత ముందుకు వెళ్లడానికి ఓ.డి. సౌకర్యం ఇస్తూ ప్రోత్సహించాలని మీ ద్వారా కోరుతున్నాను.

అధ్యక్షా, ఎన్ని రకాల చట్టాలు చేసినా, ఎన్ని కార్యక్రమాలు చేసినా దానిని ప్రజలవద్దకు తీసుకువెళ్లే బాధ్యత ఉద్యోగులదే. పిఆర్‌సిలో అందరికీ సమానమైన స్కేల్‌ను ఇస్తున్నాము తప్ప మారుమూల ప్రాంతాలలో మంచనక, వాననక పనిచేస్తూ జబ్బులపాలవుతున్న ఉద్యోగులకు ప్రత్యేకమైన స్కేలును అమలు చేయడం లేదు. వారికి ప్రోత్సాహకాలు ఇస్తామని చట్టంలో చెప్పారు అలా కాకుండా ఆయా ప్రాంతాలలో పనిచేసేవారి కోసం పేస్కేల్సును పెంచినట్లయితే యువత పనిచేయడానికి ముందుకు వస్తారు. అక్కడ ఉన్నటువంటి ఖాళీలన్నీ భర్తీ అవుతాయి. అలాచేసినట్లయితే పేదవారికి సేవ చేయాలనే ప్రభుత్వ లక్ష్యం నెరవేరడానికి అవకాశం కలుగుతుందని మీ ద్వారా తెలియచేస్తున్నాను. ఐటిడిఏ ప్రాంతాలలోగల నిరుద్యోగ యువకులు అన్ని రకాల శారీరక పరీక్షలు మరియు పోటీ పరీక్షలకు అర్హులు. అయితే, వారికి సరైన శిక్షణ లేనందువల్ల వారి క్రీడా సామర్థ్యాలు మెరుగుపర్చుకునేందుకు అవకాశం లేనందువల్ల జాతీయ స్థాయిలో అనేక అవకాశాలను కోల్పోతున్నారు. కాబట్టి వారిని క్రీడా రంగంలో ప్రోత్సహించడం కోసం ఐటిడిఏ పరిధిలో శిక్షణా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లయితే పలు ప్రత్యేక అంశాలలో పాల్గొని జాతీయ స్థాయిలో కూడా పేరు తీసుకురావడానికి అవకాశముంటుంది లేదా వారికున్న క్రీడా సామర్థ్యాన్ని కోల్పోయే ప్రమాదమున్నది. ఇటువంటి క్రీడలను ప్రోత్సహించడానికి గాను ఐటిడిఏ పరిధిలో క్రీడా పాఠశాలలను ఏర్పాటు చేసినట్లయితే రాష్ట్రస్థాయిలో, జాతీయ స్థాయిలో మంచి పేరు తీసుకురావడానికి అవకాశముంటుంది కాబట్టి ఆ విధమైన చర్యలు తీసుకోవలసిందిగా తమద్వారా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

సంచార జాతులు వారి జీవనోపాధికొరకు ఒక ప్రాంతంనుండి మరో ప్రాంతానికి మారుతుంటారు కాబట్టి వారిని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేకమైన కార్డులను జారీ చేసినట్లయితే వారికి ఏ ప్రాంతాలనికి వెళ్లినా నిత్యావసర సరుకులు అందుతాయి. లెక్కలోకి రాని సంచార జాతులకు ఇది ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. అగ్రవర్ణాలకు చెందినవారు ఎస్సీ, ఎస్టీలకు చెందిన

పిల్లల్ని కులాంతర వివాహాలు చేసుకున్నప్పుడు వారిని ప్రోత్సహించడం కోసం, వారి జీవన విధానం మెరుగుపరచడం కోసం స్త్రీ, అయినా పురుషుడైనా వారు కోరుకున్న కులాన్ని వారికి ఇచ్చేటట్లుగా చేసి ప్రోత్సహించి ఉద్యోగాలు ఇచ్చినట్లయితే వారికి మేలు జరుగుతుంది తద్వారా తరతమభేదం లేకుండా సమానత్వం ఏర్పడుతుందని నేను మనవి చేస్తున్నాను. ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి అనేక బిల్లులు, చట్టాలు రూపొందిస్తున్నాము గానీ, వాటి ఫలితాలు సరిగ్గా అందడం లేదని గ్రహించి ముఖ్యమంత్రి శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డిగారు ఈ రకమైన సబ్‌ప్లాన్‌ను వారి మంత్రిమండలి సబ్‌కమిటీ ద్వారా సృష్టించడం జరిగింది. అయితే, ఇది అంతం కాదు, వారి హయాంలో ప్రారంభమని నేను తెలియచేస్తున్నాను. రాబోయే రోజుల్లో బి.సి.లకు, ఓ.బి.సి.లకు, మైనారిటీలకు కూడా ఈ విధమైనటువంటి సబ్‌ప్లాన్‌ను రూపకల్పన చేసి అర్హులైన వారందరికీ సంక్షేమ ఫలాలను చేరవేసే దిశగా కృషి చేస్తారనే నమ్మకంతో ఉన్నాము. ఈ రకమైన కార్యక్రమాలు చేస్తున్నందుకు వారికి అభినందనలు తెలియచేస్తున్నాను. ఏ బడ్జెట్‌లో కేటాయించిన సొమ్మును ఆ పరిమిత కాలంలోనే ఖర్చుచేసే విధంగా ఏర్పాటు చేయాలని, అప్పుడే సంక్షేమ ఫలాలు వారికి చేరుతాయని నా అభిప్రాయం. లేదంటే ఈ బడ్జెట్‌కు మిగిలింది తరువాత బడ్జెట్‌కు ఖర్చుకాకుండా ఫార్వర్డ్ అవుతుంది తప్ప ఉపయోగం ఉండదు. కాబట్టి ఎప్పటి బడ్జెట్ సొమ్ము అప్పుడే పరిమిత కాలవ్యవధిలో ఖర్చుచేయాలని నేను కోరుతున్నాను.

5.40 PM

ఎస్.సి., ఎస్.టి.లలో కొన్ని జాతులు వారికి గుర్తింపు కావాలని దరఖాస్తు చేసుకొన్నారు. వారిపైన కూడా ప్రత్యేక సర్వేను నిర్వహించి వారిని కూడా దీనిలో చేర్చవలసిందిగా ప్రభుత్వాన్ని నేను కోరుతున్నాను. పూర్వం కార్పోరేషన్లు, సొసైటీల ద్వారా ఎస్.సి., ఎస్.టి.లకు లోన్‌సౌకర్యం కల్పించి చిన్న చిన్న అవసరాలకు ఆదుకుని వారి ఆర్థిక విధానాన్ని మెరుగుపరిచేవారు. వాటిని పునరుద్ధరించి, ఆ సొసైటీల ద్వారా పేద ప్రజల అవసరాలకు లోన్లు మంజూరయ్యే విధంగా తగినచర్యలు తీసుకుని వారి జీవన విధానం మెరుగుపడే అవకాశం కల్పించాలని తమరి ద్వారా నేను ప్రభుత్వాన్ని కోరుకుంటున్నాను. రాష్ట్రంలో చాలా పురాతనమైన హాస్టల్ భవనాలున్నాయి. వాటి కాలపరిమితి పూర్తయిపోతుంది కాబట్టి వాటి స్థానంలో కొత్త భవనాలను నిర్మించే విధంగా ఈ చట్టాన్ని రూపకల్పన చేయాలని కోరుకుంటూ, ఇంత చక్కని బిల్లును అందరూ ఆమోదించే విధంగా రూపకల్పన చేయడం వెనుక వారికున్నటువంటి ఆత్మవిశ్వాసం, నిరాడంబరత, కృషి మరియు వారి సభ్యుల యొక్క కృషిని మనస్ఫూర్తిగా అభినందిస్తూ, ఈ సందర్భంగా నాకు సభలో మాట్లాడే అవకాశం యిచ్చినందుకు తమరికి మరొకసారి ధన్యవాదాలు తెలియజేసుకుంటూ శెలవు తీసుకుంటున్నాను.

శ్రీ యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్ (స్థానిక సంస్థలు) : అధ్యక్షా, సామాజికంగా తరతరాలుగా, దశాబ్దాలుగా, మోసగింపబడుతూ అణగారిపోయిన వర్గాలను ఇంతవరకూ కూడా వారిని ఓట్లకిందే చూస్తూ, అన్యాయం చేసినటువంటి వర్గాలకు న్యాయం చేస్తామంటూ ప్రభుత్వం ముందుకు రావడం సంతోషదాయకం. దానికి నేను వారికి అభినందనలు తెలియజేస్తున్నాను. ముఖ్యమంత్రిగారు

ఒక పెద్ద బిల్లును తయారుచేసి, దీనికి పెద్ద ఎత్తున అట్టహాసంగా ప్రచారం యిచ్చి, అన్ని జిల్లాలు తిరిగి చేస్తే, ఎస్.సి., ఎస్.టి. నిధులు పక్కదారి పట్టకుండా, దారిమళ్లకుండా, చాలా గట్టిగా, పకడ్బందీగా చట్టాన్ని రూపొందిస్తున్నారని మేము అనుకున్నాము. మంచి గోద్రెజ్ తాళం తీసుకువచ్చి, తాళం వేసి పకడ్బందీగా ఉంచారని అనుకున్నాము. ఒక్కసారి బిల్లును పరిశీలిస్తే, ముఖ్యమంత్రిగారు తాళం వేశారు, గొళ్లెం మరిచిపోయారు. అంటే యిక్కడున్నటువంటి పరిస్థితి చూస్తే, ప్రభుత్వ లెక్కల ప్రకారం, యింతకాలం డైవర్టు అయినటువంటి రూ. 25 వేల కోట్లు సంగతి ఏమిటన్నది ఈ బిల్లులో క్లారిటీ లేదు. ఈ శాఖలో అవసరంలేని నిధులను ఇతరశాఖలలోకి మళ్లించుకునే అవకాశం యివ్వలేదు. అదేవిధంగా, ఈ సంవత్సరం నిధులను వాడుకోకపోతే అవి ల్యాప్స్ కాకుండా, వాటిని వచ్చే సంవత్సరానికి బదిలీ చేసుకునే అవకాశం కూడా యివ్వలేదు. అంతేగాకుండా, కేవలం కేటాయింపులేగానీ, ఖర్చు చేసేటటువంటి నిర్దిష్టమైన ప్రతిపాదనలు బిల్లులో లేవు.

అంబుడ్స్‌మన్ విషయం, ఈ చట్టాన్ని అమలు చేయలేకపోతే ఎవరు బాధ్యత వహిస్తారు? దీనికి బాధ్యత ముఖ్యమంత్రిగారా, మంత్రులా, సంబంధిత కార్యదర్శి లేదా ముఖ్య కార్యదర్శా అనేది స్పష్టంగా, నిర్దుష్టంగా పేర్కొనవలసిన అవసరం ఉంది. ముఖ్యమంత్రిగారు తాళంవేశారు, గొళ్లెం మరిచారని ఎందుకు చెప్పానంటే, అత్యంత ముఖ్యమైనది, అసలు ఈ బిల్లు తీసుకురావడానికి కారణం, ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌కి చెందిన నిధులు దారి మళ్లుతున్నాయని ఈ చట్టాన్ని తీసుకువస్తున్నారు. పులివెందుల, ఔటర్ రింగురోడ్డు నుంచి మూసీనది వరకూ ఆ నిధులను వాడారని ఇంతకు ముందే సభ్యులు చెప్పారు. వాటన్నింటినీ నిరోధించడానికి ఎస్.సి., ఎస్.టి. లకు చెందిన వాటాల నిధులు వారికి ఖర్చు చేయడానికే ఈ చట్టం తీసుకువచ్చారని చెప్పారు. But, in Chapter-III, in Clause-11(d), it is stated that "(d) in respect of non-divisible infrastructure works a portion of the scheme cost as may be determined by the Government shall be deemed to have been attributed for Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan respectively." అంటే, ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్‌కు సంబంధించిన నిధులను డైవర్ట్ చేయవచ్చు, ప్రభుత్వం దారి మళ్లించుకునేటటువంటి అధికారం ఉందని చెబుతున్నారా? అంటే ఇంతకాలం చట్టం లేకుండా చేశారు. ప్రస్తుతం చట్టబద్ధంగా ఎస్.సి., ఎస్.టి.ల యొక్క నిధులను దారి మళ్లించడానికే ఈ బిల్లును తీసుకువచ్చారా అని నేను అడుగుతున్నాను. ఈ విషయంలో ముఖ్యమంత్రిగారి ఉద్దేశ్యం ఏమిటో చెప్పాలి. మేము వారి నిధులను డైవర్ట్ చేస్తామని చెప్పి ప్రభుత్వం చట్టబద్ధంగా తప్పు చేయడానికి సిద్ధపడుతుందా? దీనికి అర్థం ఏమిటో చెప్పాలి. దీనిని బట్టి ఈ చట్టం మేడిపండు చందంగా ఉంది. “మేడిపండు చూడ చక్కగా ఉండు, పొట్ట విప్పి చూస్తే పురుగులుండు” అనే తరహాలో కనపడుతోంది. వాస్తవంగా ఈ విధంగా చట్టాన్ని రూపొందించవచ్చా? ఇదేనా కేంద్రప్రణాళికా సంఘం చెప్పింది ? ఇందుకేనా సబ్‌ప్లాన్‌ను కేటాయించింది ? భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 338 సబ్‌క్లాజ్ ‘9’ లో “ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించినటువంటి ఏమైనా మేజర్ ఇస్యూలలో మార్పులు, చేర్పులు చేస్తే జాతీయ ఎస్.సి., ఎస్.టి. కమీషన్ దృష్టికి తీసుకెళ్లాలని” చాలా స్పష్టంగా ఉంది. ఎస్.సి., ఎస్.టి. నిధులను చట్టబద్ధంగా డెవర్ట్ చేస్తుంది మా

ప్రభుత్వమని మీరు జాతీయ ఎస్.సి., ఎస్.టి. కమీషన్‌కు దీనిని పంపించి వారి అభిప్రాయం ఏమైనా తీసుకుంటారా?

ఎ,బి,సి,డి వర్గీకరణ ప్రకారం ఈ నిధులను ఖర్చు చేయాలని మేము అసెంబ్లీలో ఓటింగ్‌కు కోరితే, 'ఓటింగ్ పెట్టకూడదు, సుప్రీంకోర్టులో ఆ కేసు కొట్టివేయబడిందని' ముఖ్యమంత్రిగారు చెప్పారు. మీకు అనుకూలంగా ఉన్న వాటికి సుప్రీంకోర్టు తీర్పుల గురించి చెబుతారు. చాలా స్పష్టంగా రాజ్యాంగంలో ఉంది. Article 338, Sub Clause 9, "The Union and every State Government shall consult the Commission on all major policy matters affecting Scheduled Castes and Scheduled Tribes." ఈ అంశాన్ని వర్గీకరణ ప్రకారం నిధులను ఖర్చు పెట్టుకునేటటువంటి అవకాశం ఉందో లేదో, లేకపోతే ఈ విధంగా చట్టబద్ధంగా చేసుకునే అవకాశం ఉందో........

మిస్టర్ డెప్యూటీ ఛైర్మన్ : మీ అభిప్రాయం మాత్రం మీరు చెప్పండి.

శ్రీ వై.వి.బి. రాజెంద్రప్రసాద్ ః రాజ్యాంగంలో ఆ క్లాజు ఉన్నది. దానిని అమలు చేస్తారో లేదో ముఖ్యమంత్రిగారు దయచేసి చెప్పాలి. జాతీయ ఎస్.సి., ఎస్.టి. కమీషన్‌కు దీనిని పంపిస్తే మనకున్న అలాంటి సందేహాలను, మూడవ ఛాప్టర్‌లోని 'డి' అంశం గురించి కూడా వారు మనకు స్పష్టంగా తెలియజేస్తారని చెబుతున్నాను.

ఏ జాతినైనా, వర్గాన్ని అయినా అభివృద్ధిలోకి తీసుకురావాలంటే రాజ్యాధికారం ముఖ్యం. రాజ్యాధికారం వస్తే దానితోపాటు అన్నీ వస్తాయి. ఆ రాజ్యాధికారాన్ని ఈ రాష్ట్రంలో దళితులకు యిచ్చింది అన్న శ్రీ నందమూరి తారకరామారావుగారు, ఆ తరువాత శ్రీ నారా చంద్రబాబునాయుడుగారు. పార్లమెంటులో లోక్‌సభ స్పీకర్‌గా శ్రీ జి.ఎం.సి. బాలయోగి గారిని నియమించడం జరిగింది. సాక్షాత్తూ, మన రాష్ట్ర శాసనసభలో గౌరవనీయ మహిళ శ్రీమతి ప్రతిభాభారతిగారిని స్పీకర్‌గా ఆనాడు నియమించారు. నిజంగా మేలు చేయాలన్నా, మంచి చేయాలన్నా చిత్తశుద్ధి ఉండాలి. చిత్తశుద్ధి లేకుండా చట్టాలు చేస్తే ఉపయోగం ఏముంది?

73, 74 వ రాజ్యాంగ సవరణలు చేశారు. మేము శ్రీ రాజీవ్‌గాంధీగారి వారసులమని చెప్పారు. ఏమి చేశారు? పంచాయితీ ఎన్నికలను నిర్వహించలేకపోయారు. తాజా విషయం ఏమిటంటే, తెలుగు భాషలో మాట్లాడాలని అంతర్జాతీయ తెలుగు మహాసభలను జరుపుకుంటున్నాము. తిరుపతిలో తెలుగు భాషలో బోర్డులు లేవని, వ్యాపారస్థులకు అధికారులు జరిమానా విధించారు. ఈ రాష్ట్ర శాసనమండలిలో సమర్పించిన ప్రభుత్వ శాఖల నివేదికలు ఆంగ్లభాషలో ఉన్నాయి. దీనికి ఎవరిని శిక్షిస్తారు? నిన్న నాలుగు శాఖలు నివేదికలు సమర్పిస్తే ఒక శాఖకు సంబంధించిన నివేదిక మాత్రమే తెలుగులో ఉంది. ఈ రోజు రెండు శాఖలు నివేదికలు సమర్పిస్తే, ఆ రెండూ ఆంగ్ల భాషలోనే ఉన్నాయి. దీనికి ఎవరిని శిక్షిస్తారు? అంటే చట్టం చేస్తే చాలదు, చిత్తశుద్ధి ఉండాలి. "చిత్తశుద్ధి లేని శివపూజలేల" అని మన పెద్దలు గతంలో చెప్పారు. అందుచేతనే ఆ చిత్తశుద్ధితో మనం ఏం చేసినా బాగుంటుంది.

సా.5.50

అధ్యక్షా, ఈ సబ్ ప్లాన్ కొరకు శ్రీ కాకి మాధవరావు చాలా కృషి చేశారు. సి.పి.యం. నాయకులు శ్రీ బి.వి. రాఘవులు గారు ఆమరణ నిరాహార దీక్ష చేశారు. ఇదే సభలో, ఈ సబ్ ప్లాన్ విషయం మీదనే చర్చించడానికై శ్రీ జూపూడి ప్రభాకర్ రావు గారు మనందరి దగ్గర సంతకాలు సేకరించారు. అలాగే చట్టాలు చేసి జబ్బలు చరుచుకొని అట్టహాసం చేసుకోవడం కాదు. నిజంగా మీకు చిత్తశుద్ధి ఉంటే ఈ క్లాజును తొలగించండి. దానికి అనుగుణంగా తెలుగుదేశం పార్టీ సవరణ ఇవ్వడం జరిగింది. నిజంగా మీకు దళితుల మీద ప్రేమ, అభిమానం ఉంటే ఈ నిధులు నూటికి నూరు శాతం మళ్లించకుండా ఖర్చు అవ్వాలని చెప్పి మీరు భావిస్తూ ఉంటే మేము పెట్టినటువంటి సవరణకు మీరు ఓటు వేయండి. వెయ్యాలి అధ్యక్షా, అలా వేస్తేనే దళితుల పట్ల మీకు చిత్తశుద్ధి ఉన్నట్లు. అంతే కాకుండా A,B,C,D వర్గీకరణ ప్రకారం ఖర్చు పెట్టొచ్చో, లేదో జాతీయ కమీషన్‌కి పంపించండి. ఆ రోజున మీరు నిజంగా ఎవ్వరికంటే వారికి అభినందనలు చెబుతాం, మీరు ఏది చేయమంటే అది చేస్తాం. ఇంకా కావాలంటే మీ అందరితోపాటు ప్రియాంక గాంధీ గారి పిల్లలకు కూడా అభినందనలు చెబుతాం.

( అధికార పార్టీ సభ్యులనుండి అంతరాయం )

డిప్యూటీ ఛైర్మన్ : ఉదయం నుంచి సాఫీగా జరిగే సభను అనవసరంగా తప్పుదారి పట్టిస్తున్నారు.

శ్రీ వై.వె.బి.రాజేంద్రప్రసాద్: అధ్యక్షా, ఈ చట్టాన్ని మిగతా 73, 74 రాజ్యాంగ సవరణల మాదిరిగానో, వాడితే తెలుగును వాడాలనే చట్టాల మాదిరిగానో, నిర్వీర్యం చేయకుండా పకడ్బందీగా అమలు పరచాలి. గౌరవ ముఖ్యమంత్రి గారికి గొప్ప సందర్భం, అవకాశం వచ్చింది. నిజంగా మీరు చిత్తశుద్ధితో వ్యవహరించదలిస్తే, మేము కోరినటువంటి సవరణలు చేస్తే గౌరవ ముఖ్యమంత్రి గారు చరిత్రలో చారిత్రక పురుషుడుగా నిలిచిపోతాడు. అందుకని ఆయన చరిత్రలో చారిత్రక పురుషుడుగా ఉంటాడా, లేదా ఇంకొకరు, ఇంకొకరు అనుకునే విధంగా ఉంటారా దయచేసి గౌరవ ముఖ్యమంత్రి గారు, మంత్రులు ఆలోచించుకోవాలని కోరుతూ నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను.

శ్రీ పి. బాలరాజు (పాడేరు) : అధ్యక్షా, సమాజంలోని మనుషుల మధ్య అంతరాలు తొలగిన నాడే సమ సమాజ స్థాపన సాధ్యమవుతుందన్న శ్రీ బాబా సాహెబ్ మాటల్ని గుర్తు చేసుకుంటూ, గడచిన పది రోజులుగా జరుగుతున్న ఈ సబ్ ప్లాన్ విషయం రాష్ట్రంలోని దళిత, గిరిజనుల ఉప ప్రణాళికకు సంబంధించినంత వరకు ఒక ప్రత్యేకమైన చట్టం ద్వారా వారికి రావలసిన ఆర్థిక పరమైన విషయాల్లో

పూర్తి హక్కులు కల్పించాలని చెప్పి చట్టం తీసుకురావాలని చేసే ప్రయత్నంలో అనేక మంది పెద్దలందరు ఈరోజున మాట్లాడడం జరిగింది. త్రాగడానికి నీరు లేదు, నడవడానికి దారి లేదు, ఉండడానికి ఇల్లు లేదు, తినడానికి తిండి లేదు. చివరికి మనిషి చనిపోయిన తరువాత పూడ్చడానికి స్థలాల గురించి కూడా మనం మాట్లాడుకున్న సందర్భాలు చాలా ఉన్నాయి. వీటన్నింటిని దృష్టిలో పెట్టుకొని ఈ ఆర్థిక పరమైన విబేధాలు లేదూ సామాజిక పరమైన అంతరాలు, కులాల మధ్య భేదాలు ఏవైతే ఉన్నాయో, వీటన్నింటిని తొలగించడానికి విద్య ఒకటే మార్గం. ఆ విద్యకు సంబంధించిన ఆర్థికపరమైన ఇబ్బందులు తొలగిన నాడు ప్రతి ఒక్కరూ కూడా విద్యావంతులు కావాల్సిన అవసరం ఉందని చెప్పి నమ్మేటువంటి వ్యక్తుల్లో గౌరవ ముఖ్యమంత్రి గారు ఒకరని నేను భావిస్తున్నాను. ఈ బిల్లు తీసుకురావడమనేది సాహసోపేతమైన నిర్ణయం. ఆ రోజున స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ ఆలోచన చేసి ఉప ప్రణాళికలు ప్రవేశ పెట్టిన నాటి నుండి అమలు జరిగే విధానంలో అందరికీ అభిప్రాయ బేధాలున్నా ఆ విషయంలో సక్రమమైన మార్గంలో అమలు జరగడం లేదనే ఒక విషయాన్ని వ్రాత పూర్వకంగా యు.పి.ఏ. ఛైర్ పర్సన్ శ్రీమతి సోనియా గాంధీ గారు ప్రధాన మంత్రి గారికి లేఖ వ్రాసిన సందర్భంగా భారతదేశంలో, ఏ రాష్ట్రంలోనూ చేయని విధంగా, మన రాష్ట్రంలో గౌరవ ముఖ్యమంత్రి గారు ఆ లేఖకు స్పందించి, ఇంతకు ముందు పెద్దలు శ్రీ చుక్కా రామయ్య గారు చెప్పినట్లు, ఈ వర్గాలకి చట్టపరంగా హక్కు కల్పించాలనే ఉద్దేశ్యంతో ఈ చట్టాన్ని తీసుకువచ్చారు. ఆ హక్కు పరంగా ఆర్థిక పరమైనటువంటి అంశాలు రావడానికి అవకాశం ఉంటుందని చెప్పిన వెంటనే ఆ యొక్క కమిటీని వేశాం, కమిటీ ఇచ్చిన నివేదికను ఆధారం చేసుకొని ప్రత్యేకమైన సమావేశం ద్వారా చట్టాన్ని తీసుకురావడానికి ప్రయత్నం చేస్తామని చెప్పి సంవత్సర కాలం తిరగకముందే ఒక ప్రత్యేకమైన చట్టం ద్వారా మన రాష్ట్రంలో దళితులు గాని గిరిజనులు గాని రెండు కోట్ల జనాభాకు సంబంధించిన ఒక బృహత్తరమైనటువంటి, ఆర్థిక పరమైన స్వాతంత్ర్యాన్ని కలుగజేసినటువంటి చట్టమని చెప్పడానికి ఎటువంటి సందేహం లేదు. దళితులకి, గిరిజనులకి కొంత వ్యత్యాసం ఉంది. జీవన విధానంలో గాని, నివసించే ప్రాంతాలలో గాని వారికి ఉండేటువంటి భాష, ఆచార వ్యవహారాలలో గాని గిరిజనులకు సంబంధించినంత వరకు, ప్రపంచానికి, సమాజానికి దూరంగా ఉండే జీవితాలు వారివి. ఆ జీవితాల్లో మార్పు తీసుకురావడానికి అనేకమైనటువంటి ప్రయత్నాలు జరిగినప్పటికి కూడా సక్రమమైన ఫలితాలు రాలేదని చెప్పి పెద్దలందరు మాట్లాడిన మాటల్నిబట్టి అర్థం అవుతుంది. అక్కడ ఉన్న ఇబ్బందుల్ని తొలగించడానికి గత కొద్ది సంవత్సరాలుగా ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాన్ని మీరందరు కూడా చూస్తున్నారు, సలహాలు సూచనలిస్తున్నారు. కాని ఎన్ని ప్రయత్నాలు జరిగినా కూడా ఇది మాత్రం ఇంతటి చారిత్రాత్మకమైన ప్రయత్నం మాత్రం గతంలో ఎప్పుడూ జరుగలేదు. భవిష్యత్తులో జరగదేమోనని భావిస్తున్నాను.

సా.6.00

కొండకోనల్లో నివసించడానికి సరైన ఇల్లు, తినడానికి తిండి, కట్టుకోవడానికి బట్టలుగానీ లేకుండా ఉన్న ప్రజలను ఎన్ని ఇబ్బందులు ఎదురైనా, సాహసించి, స్వయంగా వారిని కలుసుకుని, తక్షణమే వారి సమస్యలను పరిష్కరించడానికి మన గౌరవముఖ్యమంత్రిగారు 'ఇందిరమ్మబాట' కార్యక్రమాన్ని

చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని రూపకల్పన చేసిన సమయంలో మరియు ప్రారంభించిన సమయంలో కూడా ఇదే విషయాన్ని చెప్పడం జరిగింది. ఈ రాష్ట్రంలో ఉన్న బలహీన వర్గాలు, మహిళలు, నిరుపేదలు, వ్యవసాయదారులు, వెనుకబడిన తరగతుల అభ్యున్నతి కోసం ఈ కార్యక్రమాన్ని గౌరవ ముఖ్యమంత్రిగారు చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ఒకచోట ఐ.సి.డి.ఎస్. పథకాన్ని, మరొకచోట ఎన్.ఆర్.ఇ.జి.ఎస్. పథకాన్ని, వేరొకచోట పేదరోగులకు మంచి వైద్యాన్ని అందించడం, పేద విద్యార్థులకు మంచి చదువును ఇవ్వడం లాంటి అభివృద్ధి పథకాలను ప్రత్యక్షంగా గౌరవ ముఖ్యమంత్రిగారు సమీక్షించడం జరుగుతోంది. కార్పోరేట్ వ్యవస్థ ఎంతో బలంగా ఉండి, ప్రతి ఒక్కరూ ఆ వ్యవస్థపై ఆధారపడే రోజులలో పేద విద్యార్థులు చదువుకోవడానికి ఆశ్రమ పాఠశాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలను గౌరవ ముఖ్యమంత్రి గారి నాయకత్వంలో ఈ రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా నడిపించడం జరుగుతోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు సంక్షేమ హాస్టళ్లలో బసచేసి, విద్యార్థులకు అందుతున్న సదుపాయాలు గురించి అడిగి తెలుసుకుని, వారితో మమేకమై, వారికి మనోధైర్యాన్ని యివ్వడం వల్ల, ఆ విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లడానికి ఈ 'ఇందిరమ్మబాట' కార్యక్రమం ఎంతో దోహదపడిందని, ఆ వర్గంనుంచి వచ్చిన వ్యక్తిగా నేనెంతో గర్వపడుతున్నాను.

(సభలో చప్పట్లు)

విద్యార్థులకు మెస్ ఛార్జీలు పెంచడం విషయంలో, ఉపాధ్యాయులను, మౌలిక సదుపాయాలను సమకూర్చడంలో అవసరమైన అన్ని చర్యలనూ గౌరవ ముఖ్యమంత్రిగారు తీసుకోవడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

గిరిజనుల మధ్య కూడా అనేక అంతరాలున్నాయి. వారిలో అత్యంత వెనుకబడిన కులాలు, ఉపకులాలుగా చెప్పుకునే గిరిజన తెగలు కూడా ఉన్నాయి. బాహ్య ప్రపంచానికి దూరంగా ఉన్న ప్రదేశాలలో నివసిస్తూ, కనీసం సంతలకు కూడా రాలేని పరిస్థితులలో ఉంటూ, అటవీ ఉత్పత్తులమీదే ఆధారపడి జీవిస్తున్న గిరిజన తెగలు కూడా ఉన్నాయి. అటువంటి వాటిలో ఒక ప్రధానమైన తెగతో గౌరవ ముఖ్యమంత్రిగారు మమేకమై కొన్ని కార్యక్రమాలను కూడా రూపొందించడం జరిగింది. ఆ వర్గాలకు మేలు జరుగుతోందనడానికి అంతకన్నా ఏమి కావాలి? ఈ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత అరకు డిక్లరేషన్‌ను ప్రవేశపెట్టడం జరిగింది. దానిలో భాగంగానే, గౌరవముఖ్యమంత్రిగారు, గౌరవ ఛైర్మన్, గౌరవ శాసనసభాపతి, గౌరవ శాసనపరిషత్ సభ్యులు మరియు గౌరవ శాసనసభ్యులంతా కలిసి అరకు ప్రాంతాన్ని సందర్శించి, గిరిజనులు ఎదుర్కొంటున్న సమస్యలను, వాటి పరిష్కారం గురించి మూడు రోజులపాటు సమీక్షించడం జరిగింది. అరకు డిక్లరేషన్‌కి సంబంధించి గౌరవ ముఖ్యమంత్రిగారు తొమ్మిది అంశాలతో కూడిన ఒక పథకాన్ని కూడా ప్రవేశపెట్టి, ఆర్థికంగా వారికి తోడ్పాటునందించే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ప్రధానంగా హార్టికల్చర్‌కు సంబంధించి, గిరిజనులకు చెందిన భూములను అభివృద్ధి చేసి, వారికి ఆర్థికంగా తోడ్పాటునందించాలనే నిర్ణయాన్ని ఒక దానిని తీసుకోవడం జరిగింది.

ఇటీవలనే ఇందిరమ్మబాట ద్వారా, మూడు రాష్ట్రాలకు సరిహద్దులో ఉన్న భద్రాచలం ప్రాంతంలో ఉన్న సున్నంవారిగూడెంలో గౌరవ ముఖ్యమంత్రిగారు పర్యటించి 'ప్రపంచ ఆదివాసీ దినోత్సవం' సందర్భంగా గిరిజనులకు మేలు జరిగే కార్యక్రమాల అమలు కోసం అక్కడ కూడా ఒక డిక్లరేషన్‌ను యివ్వడం జరిగింది. 2,700 ఉపాధ్యాయుల ఖాళీల భర్తీతోబాటు, ప్రత్యేకంగా గిరిజనులకు సంబంధించి రెండు బెటాలియన్ల ద్వారా వారికి రక్షణనందించే విభాగాన్ని ఏర్పాటు చేసే కార్యక్రమం, ప్రతి గ్రామానికి కూడా త్రాగునీటిని అందించాలనే ఒక కార్యక్రమాన్ని కూడా చేపట్టడం జరిగింది.

హాస్టళ్లలో చదువుకునే ఆడపిల్లలు సరైన వైద్యసహాయం అందక కొన్ని యిబ్బందులను ఎదుర్కొంటున్నారని తెలుసుకుని, ప్రతి ఆశ్రమ పాఠశాలను సందర్శించి, ఆరోగ్య సమస్యలతో ఉన్న విద్యార్థినులకు సరైన వైద్యం అందించే విధంగా, వైద్యులు, పరికరాలు, మందులు కలిగివున్న ఒక మొబైల్ ఆసుపత్రిని ఏర్పాటు చేసే కార్యక్రమాన్ని కూడా గౌరవముఖ్యమంత్రిగారు ప్రకటించడం జరిగిందని కూడా తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

ఇంకా అనేకమైన కార్యక్రమాలను ఈ రాష్ట్రప్రభుత్వం చేపట్టడం జరుగుతోంది. హాస్టళ్లలో ఉన్న పిల్లలందరికీ ఎన్నడూ లేని విధంగా మూడవ తరగతి నుంచి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ వరకూ వివిధ దశల్లో మెస్ ఛార్జీలను పెంచడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఈ నెల తొమ్మిదో తారీఖున ప్రారంభించడం జరిగింది. ఆరోజున ఆ విద్యార్థులలో మరియు వారి తల్లిదండ్రులలో కలిగిన ఆనందం అంతా ఇంతా కాదు. మెస్ ఛార్జీలను పెంచడమే కాకుండా, వారం రోజులూ ఒక నిర్దుష్టమైన మెనూని పాటించాలని సంబంధిత హాస్టల్ అధికారులను ఈ రాష్ట్రప్రభుత్వం ఆదేశించడం జరిగింది.

మనదేశంలో పేద ప్రజల అభ్యున్నతి కోసం కాంగ్రెస్‌పార్టీ ద్వారా స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీగారు గతంలో ఎన్నో సంస్కరణలను ప్రవేశపెట్టడం జరిగింది. కేంద్రం ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2006 అటవీ హక్కుల చట్టం ద్వారా మన రాష్ట్రంలో గడిచిన నాలుగున్నర సంవత్సరాలుగా 14,51,000 ఎకరాల భూమిలో 1,67,000 కుటుంబాలకు హక్కు పత్రాలను యిచ్చిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేస్తున్నాను. ఒక పెద్ద కార్యక్రమం చేపట్టినపుడు చిన్న చిన్న లోపాలుండడం వాస్తవం. అటువంటి వాటన్నింటినీ మేము సరిచేయడానికి ఈ రోజు ప్రయత్నం చేయడం జరుగుతోంది.

13,36,379 మంది గిరిజన లబ్దిదారులకు రూ. 145 కోట్లు రుణమాఫీ చేసిన ఘనత ఈ ప్రభుత్వానికే దక్కిందని చెప్పడానికి నేనెంతో గర్వపడుతున్నాను, ఎంతో సంతోషిస్తున్నాను. ఒక లక్ష రూపాయలు అప్పు తీసుకున్న ప్రతి కుటుంబానికి ఆ రకమైన రుణమాఫీ చేసిన సందర్భాన్ని తమద్వారా గుర్తుచేస్తున్నాను. మన రాష్ట్రంలో వెనుకబడ్డ ఆదిలాబాద్, ఖమ్మం జిల్లాలలో ప్రత్యేకమైన అభివృద్ధి చేయాలనే ఉద్దేశ్యంతో రోడ్లు, మంచినీరు, ఆసుపత్రులు, ప్రత్యేకమైన మౌలికసదుపాయాలు, హాస్టల్ భవనాల నిర్మాణ ం కోసం రూ. 206 కోట్ల రూపాయల కేంద్ర ప్రభుత్వ నిధులతో నేడు అభివృద్ధి

కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. ఈ జిల్లాలతోపాటు, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పుగోదావరి, కరీంనగర్, వరంగల్, ఈ ఆరు జిల్లాలలో 'ఇంటిగ్రేటెడ్ యాక్షన్ ప్లాన్' క్రింద ప్రతి సంవత్సరం రూ. 30 కోట్ల కేంద్రప్రభుత్వ నిధులను వెచ్చించి గిరిజన గ్రామాలలో సమగ్రమైన అభివృద్ధి చేయాలనే ఆలోచనతో కార్యక్రమాలను ఈ రాష్ట్రప్రభుత్వం చేపట్టడం జరిగిందని, వాటిని తప్పకుండా పూర్తిచేస్తుందన్న విషయాన్ని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను.

మూడవ తరగతి నుంచి పోస్ట్‌గ్రాడ్యుయేషన్ వరకూ చదువుతున్న సుమారు 7 లక్షలమంది గిరిజన విద్యార్థులు నేడు ప్రీమెట్రిక్, పోస్ట్‌మెట్రిక్ మరియు ఇతర స్కాలర్‌షిప్పులను యివ్వడం ద్వారా ప్రభుత్వం ఆర్థికంగా వారికి సహాయపడుతుందనే విషయాన్ని తమరి ద్వారా తెలియజేస్తున్నాను.

చాలామంది గౌరవసభ్యులు మాట్లాడుతూ, ప్రభుత్వ హాస్టళ్లలో పరిస్థితులు బాగాలేవు, సదుపాయాలు సరిగాలేవనే విషయాలను మన సభ దృష్టికి తీసుకురావడం జరిగింది. అందుకోసం మేము రూ. 28 కోట్ల రూపాయలతో ఉన్న హాస్టళ్లన్నింటినీ బాగుచేసి, నూతన హాస్టళ్లను నిర్మాణం చేయడానికి ఒక ప్రత్యేకమైన ప్రణాళికను రూపొందించడం జరిగింది. "రూపాంతరం" అనే కార్యక్రమం ద్వారా త్రాగునీరు, మరుగుదొడ్లు, రన్నింగ్ వాటర్, విద్యుత్ సదుపాయం, హాస్టల్ భవనంలో ఎటువంటి లీకేజీలు లేకుండా అన్ని రకాల సదుపాయాలను విద్యార్థులను అందించడానికి ప్రభుత్వం నిర్ణయం తీసుకుందనే విషయాన్ని కూడా ఈ సందర్భంగా తమరి ద్వారా గౌరవసభ్యులకు తెలియజేస్తున్నాను.

అనేక రకాల సంక్షేమ పథకాలతో ఈ రాష్ట్ర ప్రభుత్వం ముందుకు వెళ్తోన్న సందర్భంలో, ఇన్ని సంవత్సరాల నిర్లక్ష్యం చూసి, ఇంత మంది యొక్క అభిప్రాయాలు విని, "సరైన సమయంలో సరైన ఆలోచన, సరైన నిర్ణయం తీసుకుంటే అభివృద్ధి సాధించగలమనే" సర్దార్ వల్లభాయ్‌పటేల్‌గారు చెప్పిన మాటలను గౌరవ ముఖ్యమంత్రిగారు గుర్తుచేస్తున్నారు.

సా.6.10

అందుకోసం ఎన్ని కార్యక్రమాలు చేసినా, వారికి చట్టపరంగా జరుగవలసిన న్యాయం జరగకపోయినా, ఆర్థికంగా వారికి తోడ్పాటును అందించకపోయినా, వారి జనాభా నిష్పత్తి ప్రకారంగా వాళ్ళకు రావలసిన నిధులు మాత్రం ప్రక్కదారి పట్టకుండాను, లేకపోతే, వాటిని మరొక కార్యక్రమాలకు గానీ, లేక ధనవంతులకు, అభివృద్ధి చెందిన ప్రాంతాలకు ఈ నిధులను మళ్ళించకుండా ఆ వర్గాలకు కేటాయించిన నిధులు వారికే చెందేలా ఒక సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకుని, వాటిని తక్షణమే వివిధ ప్రణాళికల ద్వారా అమలు జరిగేలా ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవలసిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా మీ ద్వారా మనవిచేస్తున్నాను. ఇవన్నీ నేను చెప్పే మాటలు కావు, అన్ని వర్గాల ప్రతిపక్ష నేతలు, అందరు పెద్ద వారు ముక్తకంఠంతో చెప్పిన మాటలు ఇవి. వారందరికీ హృదయపూర్వక

ధన్యవాదాలను ఈ సందర్భంగా తెలియజేసుకుంటున్నాను. తరతరాలకు ఆదర్శంగా నిలిచేలా డా. బి. ఆర్. అంబేద్కర్ గారు ఏ విధంగా అయితే రాజ్యాంగ రచన చేసి, ఈ సమాజంలో, ఈ దేశంలో ఆయన పేరును చిరస్థాయిగా నిలిచేలా చేశారో, ఆ విధంగానే ఈ చట్టం ద్వారానే గౌరవ ముఖ్యమంత్రిగారు మిగిలిన నాయకులు కూడా ఈ విధంగా నిలుస్తారనడంలో ఎటువంటి అతిశయోక్తి లేదు. మరొక విషయం ఏమిటంటే, ముఖ్యమంత్రిగారు ఎస్.సి., ఎస్.టి. సబ్ ప్లాన్‌కు సంబంధించిన అంశానికి కూడా వెంటనే ఒక కమిటీని ఏర్పాటు చేసి, దానికి ఉప ముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజనర్సింహం గారిని అధ్యక్షులుగా నియామకం చేసి, వారి ద్వారా ఒక కమిటీని ఏర్పాటు చేశారు. ఆ కమిటీ నివేదిక ఇవ్వడానికి కూడా కొంత సమయాన్ని కేటాయించారు. అయితే, మధ్యలో ఎన్నికలు రావడం వలన ఆ కమిటీ నివేదిక అనుకున్న సమయం కన్నా ఒక మాసం ఆలశ్యం అయినా కూడా మేము ఆ నివేదికను ప్రభుత్వానికి సమర్పించడం జరిగింది. అయితే, ఈ నివేదికను సమర్పించిన 15 రోజులలో ఆర్థిక శాఖ, న్యాయ శాఖ కూడా అన్ని శాఖల తాలూకు అంశాలను పరిశీలన చేసి, వాటిని కాబినెట్‌లో పెట్టి, ఈ రోజున ఈ ప్రత్యేక సమావేశం జరగడానికి వారు నిర్ణయం తీసుకున్నారు. ఇది పెద్దల సభ. బహుశా, ఈ సభలో అందరికన్నా నేనే చిన్నవాడిని అనుకుంటాను. నాకు తెలిసి ఏమైనా తప్పులు ఉంటే, వాటిని సరిచేయాలని కోరుతున్నాను. బిల్లుకు సంబంధించి ఒక ప్రత్యేకమైన సమావేశం జరగడమనేది బహుశా, ఇదే మొదటిసారి అనుకుంటున్నాను. అది కూడా మన సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతికోసం ఏర్పాటు చేసిన ఒక బిల్లును ప్రతిపాదించి, దానిని అమలుచేసి, నిర్ణయం తీసుకోవడానికి ఒక ప్రత్యేకమైన చర్య తీసుకునే ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వానికి, ముఖ్యమంత్రిగారికి కూడా నేను హృదయపూర్వకంగా అభినందనలు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, మరిన్ని అభివృద్ధికరమైన కార్యక్రమాలు చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉంది. ఈ వర్గాలకోసం ఎవరైతే మరింతగా మేలు జరగాలని కోరుకున్నారో, అవన్నీ ఈ చట్టం ద్వారా చేయడానికి వీలవుతుంది. అదేవిధంగా ఈ చట్టం ద్వారా వచ్చే 6.6 శాతం నిధులు లేకపోతే 16.2 శాతం నిధులను మనం ఏదైతే ప్రణాళికలో పెట్టుకున్నామో, ఆ ప్రణాళికా బడ్జెట్ ద్వారా తప్పకుండా మనకు న్యాయం జరుగుతుందని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అటువంటి ఒక గొప్ప కార్యక్రమంలో నేను ఒక గిరిజనుడిగానూ, సభ్యుడిగా ఉన్నందుకు గర్వపడుతున్నాను. నేను గర్వపడేవిధంగా ఉండడానికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రిగారికి అభినందనలు తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, మేము అన్ని జిల్లాలను పర్యటించి, అక్కడి అంశాలను పరిశీలించి, ఒక నివేదికను తయారు చేయడం జరిగింది.

మిస్టర్ ఛైర్మన్ : బాలరాజు గారు మీరు గిరిజన శాఖ మంత్రిగా ఉన్నారు. This House is having its Chief Whip, who is a Tribal woman i.e. Smt. Bharathi Nayak....

శ్రీ పి. బాలరాజు : అవునండి. అన్ని జిల్లాలను పర్యటించడమే కాకుండా, అన్ని పార్టీల వారితోనూ, స్టేట్ హోల్డర్సుతోనూ, ప్రణాళికా సంఘం వారితో కూడా ఒక సమావేశాన్ని ఏర్పాటు చేసి, ఈ నివేదికను తయారు చేయడం జరిగింది. మరికొంతమంది గౌరవ సభ్యులు ఆయా గిరిజన ప్రాంతాలలో ఉన్న మరికొన్ని అంశాలను కూడా చెప్పడం జరిగింది. అంతేగాకుండా, అధ్యక్షా! దేశంలోనే

మొట్టమొదటిసారిగా పెసా చట్టం అమలు చేసింది కూడా మన రాష్ట్రమే. ఆ పెసా చట్టం ద్వారా మేము భద్రాచలంలో కొన్ని గ్రామసంఘాలను ఏర్పాటు చేసి, అక్కడ ఉన్నటువంటి గ్రామ సంఘాలకు కొన్ని కార్యక్రమాలను అప్పగించడం జరిగిందని కూడా మీ ద్వారా తెలియజేస్తున్నాను. కొన్ని గిరిజన గ్రామాలు, గూడాలు, తండాలు ఎక్కడైతే షెడ్యూల్డు ప్రాంతాలలో లేవో వాటిని కూడా షెడ్యూల్డు ప్రాంతాలుగా గుర్తించడానికి కేంద్రానికి కూడా ఒక నివేదికను పంపించడం జరిగిందనే విషయాన్ని కూడా మీ ద్వారా తెలియజేస్తున్నాను. అంతేగాకుండా, 500 జనాభా కలిగిన ప్రతి తండాను ఒక గ్రామ పంచాయతీగా మార్పు చేస్తే బాగుంటుందనే ఆలోచనను గడచిన మూడున్నర సంవత్సరాలుగా ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. గౌరవ ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయంలో కూడా అనేకమార్లు పరిశీలనలు చేసి, వాటికి సంబంధించిన న్యాయపరమైన అంశాలను కూడా చూడడం జరిగింది. అంతేగాకుండా, గిరిజన ప్రాంతాలు స్వతహాగా ఏవైతే మినరల్సు, ఖనిజ సంపద, ఇతర అటవీ ఉత్పత్తులు కలిగిన ప్రాంతాలు అవి. అటువంటి ప్రాంతాలను కొంతమంది సున్నితమైన అంశాలుగా చేసి, వాటికి కావలసిన ఇబ్బందులు తొలగించాలని చెబుతున్నారు. ఉదాహరణకు బాక్సైటు, మినరల్సు మొదలైనవి. ఇవన్నీ ప్రభుత్వం వచ్చిన తరువాత ఇచ్చినటువంటి అనుమతులు కావు. అయినప్పటికీ, ఈ ప్రభుత్వానికి బాధ్యత ఉంది. ప్రతిపక్షాలు కానీ, ప్రజలు కానీ, ఆ ప్రాంతంలో ఉన్నటువంటి ఇతర పెద్దలు కానీ తీసుకువచ్చిన అంశాలను ఎప్పటికప్పుడు ఈ ప్రభుత్వం పరిశీలన చేస్తూనే ఉంది. అటువంటి పరిశీలన చేసిన తరువాత అక్రమాలు జరిగాయని చెప్పి అనుకున్న సందర్భాలలో కూడా వాటిని రద్దుచేయడానికి ఏమాత్రం వెనుకాడడం లేదు. అంతేగాకుండా, ముఖ్యమంత్రిగారు, మేము ఆ గిరిజన ప్రాంతాలలో ఎప్పటికప్పుడు ఇబ్బందులు వచ్చినా, వాటిని తొలగించే విధంగా తగిన నిర్ణయాలు తీసుకోవడమే ఈ ప్రభుత్వం ముందున్న లక్ష్యం అని, దీనికి మేమందరం కట్టుబడి ఉన్నామని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాను. అదేవిధంగా, ఈ వర్గాల అభ్యున్నతికి ఈ బిల్లు ఎంతో మేలు చేస్తుందని తమ ద్వారా తెలియజేస్తున్నాను. ఇవన్నీ చూస్తే అధ్యక్షా, మా కోసం కొంతమంది పెద్దలు పోరాటాలు, త్యాగాలు చేశామని అన్నారు, చాలా సంతోషం. అయితే, మరి వారందరూ అధికారంలో ఉన్నప్పుడు ఎందుకు వీరికి న్యాయం చేయలేకపోయారు. అంతేగాకుండా, ఈ కార్యక్రమాలకు కేవలం ఆలోచనలు ఉంటే సరిపోదు, దానిని ఆచరణలో పెట్టడానికి తగిన ప్రయత్నాలు కూడా చేయాలి. అటువంటి ప్రయత్నాలు చేయకుండా ఈరోజున చిత్తశుద్ధి లేదు అని మమ్మల్ని ప్రశ్నిస్తున్నారు. అంటే, ఏ విషయంలో మాకు చిత్తశుద్ధి లేదు అధ్యక్షా ! ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి సుమారు రెండుకోట్ల మంది దళితులకు, గిరిజనులకు, ఆర్థికంగా మేలు జరిగే ఒక బృహత్తరమైన చట్టం తీసుకురావడానికి చిత్తశుద్ధి లేదా? అధికారం కావాలని మీరు పాదయాత్ర మొదలు పెట్టి, నడుస్తున్నటువంటి భూమి గట్టిగా ఉంది కాబట్టి, మెత్తబడడం కోసం, 1,50,000 లీటర్లు నీళ్లు పోసుకుని, మెత్తగా ఉన్న భూమిని ....

శ్రీ వై.వి.బి. రాజేంద్ర ప్రసాద్ : ఇందిరమ్మ బాటలో లక్షల మంది వచ్చారు...

శ్రీ పొగాకు యాదగిరి : గిరిజన ప్రాంతాలలో ఇప్పటికీ కొన్ని చట్టాలు అమలు కావడం లేదు.

(అంతరాయం)

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, ప్రభుత్వానికి నా రిక్వెస్టు ఏమిటంటే, చంద్రబాబు నాయుడి గారి పాదయాత్ర గురించి చాలా మంది ఉత్సాహంగా ఉన్నారు కాబట్టి, ఈ అంశానికి సంబంధించి ఒక రోజు చర్చకు అనుమతిస్తే, అందరం కలిసి కూర్చుని అందులో ఏ అంశాలను అయితే, చర్చిస్తారో, వాటన్నింటిని చర్చించండి. అందులో ఇంతకు ముందు మంత్రిగారు మాట్లాడినప్పుడు బాక్సైటు గురించి మా ప్రభుత్వం చేయలేదు అన్నారు. మీ ప్రభుత్వం అంటే నాకు అర్థం కాలేదు. 2004వ సంవత్సరం నుండి మీ ప్రభుత్వం కాదా ! 2004 నుండి 2009 వరకూ వచ్చిన ప్రభుత్వం వేరే ప్రభుత్వమా? 2009 నుండి ఇప్పటివరకూ మరొక ప్రభుత్వం ఉందా ! ఇది మీ ప్రభుత్వమా ! అంటే, ఇందులో క్లారిటీ నాకు ఏమీ అర్థం కావడం లేదు. అంటే, ముఖ్యమంత్రులు మారిపోతే ప్రభుత్వాలు మారిపోయినట్లేనా? అదే కాంగ్రెస్ పార్టీనేగా. 2004వ సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వమే అవన్నీ కూడా ఇచ్చింది. అందులో ముఖ్యమంత్రులు ఎవరైనా సరే. So, we have to own the Government. ఆ గవర్నమెంటుకీ, మీకు సంబంధం ఏమీ లేదని చెప్పమనండి.

MR. CHAIRMAN: Mr. P. Balaraju, you want to continue or not?....

శ్రీ పి. బాలరాజు : అధ్యక్షా, కంటిన్యూ చేస్తాను. ఈ బాక్సైటు విషయంలో మాట్లాడడానికి కూడా వెనుకాడేది లేదు. మా ఇద్దరిదీ విశాఖపట్టణమే. ప్రధాన ప్రతిపక్ష నాయకుల మీద మాకు చాలా గౌరవం ఉంది. ఒక్క విషయం తమ ద్వారా సభకు తెలియజేసేది ఏమిటంటే, 2004వ సంవత్సరానికి ముందు ఈ బాక్సైటు విషయంలో అప్పటి ప్రభుత్వమే ట్రైబల్ అడ్వైజరీ కమిటీలో నిర్ణయం తీసుకోవడం జరిగిందనే విషయం చెప్పడానికి నేను వెనుకాడడం లేదు. ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్‌లో నిర్ణయం తీసుకున్నప్పుడు అప్పుడు ఉన్న ప్రభుత్వం ఎవరిది? ఆ నిర్ణయాన్ని ఆధారంగా తీసుకుని, 2004 తరువాత వచ్చిన ప్రభుత్వం ఎం.ఓ.యూ. తీసుకోవడం కానీ ....

శ్రీ వై.వి.బి. రాజేంద్రప్రసాద్ : అంటే, మా నిర్ణయాల ప్రకారం చేస్తారా?

(అంతరాయం)

శ్రీ పి. బాలరాజు : నేను మాట్లాడతానండి. కాబట్టి, అధ్యక్షా, అది ఒక సున్నితమైన ఒక అంశం. తప్పకుండా మీ అందరికీ ఆ అంశం పట్ల ఒక కన్‌సర్న్ ఉంది. నేను ఎవరినీ తప్పపట్టడం లేదు. కాబట్టి, అధ్యక్షా, ఈ ప్రభుత్వం వెనకబడిన వర్గాల కోసం ఒక చారిత్రాత్మకమైన నిర్ణయాన్ని తీసుకున్నది. కాబట్టి, ఈ వర్గాల అభ్యున్నతి పట్ల మరియు ఆర్థికంగా, సామాజికంగా ఇవన్నీ అభివృద్ధి చెందాలని, ఈ సమాజంలో అన్ని వర్గాలతో రాజకీయం, సామాజికంగా అన్ని వర్గాలతోనూ సమానంగా ఉండాలనే ఒక

లక్ష్యంతో బృహత్తరమైన ఈ బిల్లును గౌరవ ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టినందుకు వారికి నేను హృదయపూర్వకమైన ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. నాకు ఈ అవకాశం ఇచ్చినందుకు మీకు ధన్యవాదాలు తెలియజేసుకుంటూ, సెలవు తీసుకుంటున్నాను.

***మ.6.20***

శ్రీ పితాని సత్యనారాయణ (సాంఘిక సంక్షేమశాఖ మంత్రి) : అధ్యక్షా! ఈ రోజు ప్రవేశ పెట్టిన షెడ్యూల్ కులాలు, తెగలకు సంబంధించిన బిల్లు యొక్క అంశం మీద శాసన మండలికి సంబంధించిన గౌరవ సభ్యులు - లీడర్ ఆఫ్ ద అపోజిషన్‌తోని మొదలు పెట్టుకొని అన్ని రాజకీయ పార్టీలు చట్టాన్ని సమర్థించి, చట్టం యొక్క అమలు తీరులో కొన్ని సలహాలు, సూచనలు ఇచ్చి చట్టాన్ని అమలులోకి తీసుకురావడంలో ఎటువంటి అరమరికలు లేకుండా సమర్థిస్తామని చెప్పిన తెలుగుదేశం, సి.పి.ఐ, సి.పి.ఎం, టి.ఆర్.ఎస్, ఎం.ఐ.ఎం, వై.ఎస్.ఆర్.సి.పి అలాగే అధికార పార్టీకి సంబంధించిన కాంగ్రెసు పార్టీ సభ్యులు అందరూ కూడా ఏకగ్రీవంగా సమర్థించినందుకు హృదయపూర్వక అభినందనలు తెలుపుతున్నాను. ప్రధానంగా అనేక మంది వ్యక్తులు మాట్లాడుతున్న సమస్యను చూసినట్లయితే, ఎప్పుడూ కూడా కాంగ్రెసు పార్టీ అధికారంలో ఉంటుంది. కాంగ్రెసు పార్టీ వల్లనే షెడ్యూల్ కులాలు, తెగలు అణగారిపోయారనే ఒక విమర్శ మాత్రం ఈ రోజు చట్ట సభల్లో వినిపిస్తుంది. నేను ఒకే విషయాన్ని చెప్పదలచుకున్నాను. 65 సంవత్సరముల క్రితం రాజ్యాంగం వ్రాసి, ఆ రాజ్యాంగం యొక్క అధికరణలతోటి 46వ ఆర్టికల్ ప్రకారం directive principle of the state ప్రకారం డైరెక్షన్లు కూడా ఆ చట్టంలో పెట్టడం జరిగింది. అదేమిటంటే, the State shall promote with special care, the education and economic interest of the welfare, Weaker Sections of the people and in particular of the Schedule Castes and Schedule Tribes and shall protect them from social injustice and all forms of exploitation. మొట్టమొదటసారి శ్రీమతి ఇందిరాగాంధీగారి సహకారంతో,1975-76వ సంవత్సరంలో పంచవర్ష ప్రణాళికల ద్వారా షెడ్యూల్ జాతులకు సంబంధించినచట్టాన్ని తీసుకురావడం జరిగింది. 1980-81వ సంవత్సరంలో షెడ్యూల్ కులాలకు,తెగలకు సంబంధించిన చట్టాన్ని పంచవర్ష ప్రణాళికలలో తీసుకువచ్చింది కాంగ్రెసు పార్టీ అని మరొకసారి మీకు తెలియజేస్తున్నాను. తెలుగుదేశం, కాంగ్రెసు పార్టీలు రాష్ట్రాన్ని పాలించినప్పటికీ కూడా సబ్‌ప్లాన్‌ను అమలు చేయడంలో వైఫల్యం చెందామనే మాట వినిపించింది. ఈ నాడు రాష్ట్రంలో 2007వ సంవత్సరంలో జి.ఓ.నెం.117లో ఏర్పడ్డ అపెక్స్‌బాడీ కానీ, నోడల్ ఏజెన్సీ, హైపవర్ కమిటీల ద్వారా ఏర్పడ్డ కార్యక్రమాలు కూడా వైఫల్యం చెందాయని అనేక రాజకీయ పార్టీలు, ప్రతిపక్షాలు, ప్రజలు పేర్కొన్నారు. షెడ్యూల్ కులాలకు, తెగలకు సంబంధించిన హెడ్ ఆఫ్ ద అకౌంట్ 789, 798 లలో ప్లానింగ్ అలోకేషన్ జరుగుతుంది. ఫైనాన్సు డిపార్టుమెంటువారు దానిని పర్యవేక్షణ జరుపుతున్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు సుమారు 8 శాతం మాత్రమే షెడ్యూల్ కులాలకు ఖర్చు చేయగలిగారు. అదే కాంగ్రెసుపార్టీ 2004వ సంవత్సరం తరువాత అధికారంలోకి వచ్చాక, సుమారు 11.23 శాతాన్ని ఖర్చు చేయగలిగాము అనే విషయాన్ని తెలియజేస్తున్నాను. సభ్యులు శ్రీ జూపూడి

ప్రభాకర రావు గారు మాట్లాడుతూ, 'బాడీ'ల కాలాన్ని దివంగత నేత శ్రీ వై.ఎస్.రాజశేఖరరెడ్డిగారు ఆరు నెలలకు కాకుండా, రెండు నెలలకు పెట్టారని చెపుతున్నారు. అది యదార్థం కాదని, సత్యదూరమనే విషయాన్ని చెప్పదలచుకున్నాను. ప్లానింగ్ కమీషన్ డైరెక్షన్ల ప్రకారం ప్రభుత్వం, ప్రతి ఆరునెలలకు 'బాడీ' మీటింగు జరగాలని, జరపాలని వాటిని అమలుచేస్తూ వస్తుంది. అందులో కొంత జాప్యం ఉన్నాకానీ, ఈ కార్యక్రమం కొనసాగుతూ ఉందనే విషయాన్ని సభ ముందు ఉంచుతున్నాను. గౌరవ ముఖ్యమంత్రిగారు ప్లానింగ్ కమీషన్ వారి గైడ్‌లైన్స్‌ని చట్టాలను చేయాలని, ఆ వర్గానికి సంబంధించిన అభ్యున్నతికి, వారి యొక్క ఉన్నతికి కట్టుదిట్టమైన ఒక చట్టాన్ని తీసుకురావాలని, జి.ఓ.నెం.1640 ప్రకారం 16.04.2012వ తారీఖున ఉప ముఖ్యమంత్రి శ్రీ దామోదర రాజనరసింహగారి అధ్యక్షతన ఒక కేబినెట్ సబ్ కమిటీ ఏర్పాటు చేసి, మేము కూడా కమిటీలో సభ్యులుగా ఉండడం జరిగింది. ఈ కమిటీ ప్రత్యేకంగా పది జిల్లాలలో పర్యటించి, సమాచారాన్ని సేకరించింది. దాదాపు 20 మీటింగులను నిర్వహించింది. అన్ని రాజకీయ పక్షాలలోని, మేధావులు, న్యాయ నిపుణులతోని కూడా సంప్రదింపులు జరిపి, చివరగా ఢిల్లీలో ప్లానింగ్ కమీషన్‌వారి సలహాలు, సూచనలు తీసుకొని జి.ఓ వచ్చిన నాలుగు నెలలలోనే అత్యంత వేగవంతంగా కేబినెట్ సబ్ కమిటీ రిపోర్టును అందజేసి, చట్టాన్ని తీసుకువచ్చారు. సకాలంలో ఈ కార్యక్రమాన్ని చేయగలిగామని చెపుతున్నాము. ఈ బిల్లు ద్వారా షెడ్యూల్ కులాలకు, తెగలకు చెందిన నిధులను వారికోసమే ప్రత్యేకంగా కేటాయించడానికి ఒక స్టేట్ అడ్వయిజరీ 'బాడీ' ఉంటుంది. ఒక డైరెక్టివ్ సిస్టంలో జవాబుదారీతన్నాన్ని తీసుకురావడానికి ప్రతి శాఖకు సంబంధించిన అధికారులు కూడా దీనిలో సభ్యులుగా ఉండి ఈ కార్యక్రమాన్ని అమలు జరపాలనే ఆలోచనతో ఉన్నాము.

6.30 PM

ట్రాన్స్‌పరెన్సీ ఉండాలని కేబినెట్ సబ్‌కమిటీ యొక్క ఆలోచన. బిల్లు యొక్క ప్రధాన అంశాలను సభ ముందు పెట్టాము. దాడి వీరభద్రరావు గారు మాట్లాడారు. మేము అధికారంలోకి వచ్చిన తరువాత saturation point అని పెట్టుకొని ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించి మూడేళ్ల ప్లాన్‌తో, ఇందిరమ్మ గ్రామాల

పేరుతో ప్రత్యేక కార్యక్రమాలను మొదలుపెట్టాము. అన్ని వర్గాల వారికి రేషన్ కార్డులు ఇచ్చాము, ఇళ్ల స్థలాలు ఇచ్చాము, ఇళ్లను నిర్మించాము. ఇవన్నీ కాంగ్రెస్ ప్రభుత్వం చేసింది. మేము స్పెషల్ ఫోకస్ పెట్టాము. హౌసింగ్‌కి సంబంధించి మామూలుగా ఇచ్చే నలభై అయిదు వేల రూపాయలు కాకుండా అదనంగా ఇరవై రూపాయలు ఎస్.సి, ఎస్.టిలకు ఇస్తున్నాము. కాంగ్రెస్, తెలుగు దేశం ప్రభుత్వాలు భూపంపిణీ కార్యక్రమాలను చేశాయి. బంజరు భూములు, వ్యవసాయానికి పనికిరాని భూములకు సంబంధించి ముఖ్యమంత్రి గారు ఇందిర జల ప్రభ కార్యక్రమం పేరుతో ప్రత్యేకంగా నిధులు కేటాయించి ఆ భూములను వ్యవసాయ భూములుగా మార్చే కార్యక్రమాన్ని చేపట్టారు. అదే విధంగా industrial entrepreneurs కి సంబంధించి సబ్సిడీ ఇచ్చి ప్రత్యేక వెసులుబాటు కల్పించడం జరుగుతోంది. ఎస్.టి హాస్టల్స్‌లో నిద్రించి ఆ విద్యార్థులతో ముఖాముఖి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి వారికి ధైర్యాన్ని చెబుతున్న కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి గారు చేస్తున్నారు. వెనుకబడిన వారికి సంబంధించి, వెనుకబడిన కులాలవారనే ఆలోచన వారికి రానివ్వకుండా, మనోధైర్యాన్నిచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నారు. వాళ్లకున్న అసౌకర్యాలను తెలుసుకొని, వాటిని సరిచేసే కార్యక్రమాలను చేపడుతున్నారు. ఇందిరమ్మబాట పేరుతో ఈ రాష్ట్రంలో అనేక కార్యక్రమాలను చేస్తున్నారు. జిల్లాలలో అమలుచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలను పర్యవేక్షించి, రెవ్యూలు పెట్టి లోపాలను సరిచే సి ముఖ్యమంత్రి కిరణ్‌కుమార్‌రెడ్డి గారు ముందుకు వెళ్తున్నారు. వారు బాధ్యత తీసుకొని డైరెక్ట్‌గా ప్రజలతో ఇంటరాక్ట్ అయి, వారి సమస్యలు తెలుసుకోవడం జరుగుతోంది. ముఖ్యమంత్రి గారు ఇందిరమ్మ బాట కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినందుకు వారిని మంత్రిగా, ఈ రాష్ట్ర పౌరుడిగా అభినందిస్తున్నాను. అనేక రాజకీయ పార్టీలు ఈనాడు భయపడుతున్నాయి. ప్రజాప్రతినిధులు, అధికారులు వైఫల్యం చెందినప్పుడు, తప్పులను సరిదిద్దే కార్యక్రమం చేస్తున్నారు. ముఖ్యమంత్రి గారు ఇందిరమ్మ బాట పేరుతో చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయం. ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కి సంబంధించిన బిల్లును ముఖ్యమంత్రి గారు తీసుకొచ్చారు. ఎస్.సి, ఎస్.టిలు హ్యూమిలియేషన్‌కి గురవుతున్న దానిని సెట్‌రైట్ చేస్తున్నారు. ఏదైతే గ్యాప్ ఉందో, బ్రిడ్జ్ ది గ్యాప్‌కి సంబంధించి కార్యక్రమాలు జరుగుతున్నాయి. ఇందాక రాజేంద్రప్రసాద్ గారు తాళం వేశారు, గొళ్లెం మరచిపోయారని మాట్లాడారు. వారికి యాక్ట్ గురించి అర్థం అయ్యిందో లేదో తెలియదు. ఆయనకు చట్టం గురించి అవగాహన ఉందని నేను అనుకోవడం లేదు. ఈ చట్టాన్ని తీసుకొచ్చే ముందు మేము ఎంతో మంది న్యాయ నిపుణులతో మాట్లాడాము. అనేక వర్గాల ప్రజలతో మాట్లాడాము. షెడ్యూల్డ్ కులాలకు సంబంధించి ఒక ప్రొటెక్టెడ్ చట్టాన్ని తీసుకురావాలని ఆలోచించాము. న్యాయనిపుణులతో మాట్లాడిన తరువాతే ఈ చట్టాన్ని తీసుకొచ్చామని చెబుతున్నాను. కొన్ని విషయాలను మీరు లేవనెత్తారు, అసెంబ్లీలో కూడా ఆ విషయాలను లేవనెత్తారు. మేమే ఈ చట్టాన్ని తీసుకురావాలి, ఎస్.సి, ఎస్.టిలకు సంబంధించిన ప్రతీ పైసాకి జవాబుదారీతనంగా కాంగ్రెస్ పార్టీ ఉండాలని ఆలోచన చేసిందనే విషయాన్ని మరచిపోకూడదని మనవిచేస్తున్నాను. మీరు అధికారంలో ఉన్నప్పుడు కాని, ఇప్పుడు కాని ఈ విషయం గురించి ఎక్కడైనా మాట్లాడారా అని అడుగుతున్నాను. మేము కట్టుబడి ఉన్నామనే విషయాన్ని ఎస్.సి, ఎస్.టి సబ్‌ప్లాన్‌కి సంబంధించి చట్టాన్ని తీసుకురావడం ద్వారా రాష్ట్ర ప్రజలకు అర్థం అవుతుంది. ఈ చట్టాన్ని తీసుకురావడం ద్వారా కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటుందని అర్థం

అవుతుంది. ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ అవౌంట్ గురించి చెబుతున్నారు. దీనికి సంబంధించి ప్లానింగ్ కమీషన్ డైరెక్షన్స్ ఉన్నాయి. అందులో భాగంగా న్యాయ నిపుణులతో మాట్లాడి, ఏ రకంగా చేయాలనే విషయం గురించి ముఖ్యమంత్రిగారు చెబుతారు. నా డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి కొన్ని విషయాలపై రిఫార్మ్స్ తీసుకొచ్చాము. సోషల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్‌కి సంబంధించి, పోస్ట్‌మెట్రిక్ స్కాలర్‌షిప్స్ 2010 వరకూ ఆగిపోయాయి. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ముఖ్యమంత్రి గారు అయిన తరువాత రివైవ్ చేశారని చెబుతున్నాను. హాస్టల్స్‌కి సంబంధించి ఒకొక్క జిల్లాలో ఒకొక్క రకమైన ఫుడ్‌గ్రెయిన్స్‌ని సప్లై చేస్తున్నారు. ఒక జిల్లాలో ఆయిల్, పప్పుదినుసులకు సంబంధించి వందరూపాయలుంటే, మరొక జిల్లాలో నూట పది రూపాయలున్నాయి. ఒకొక్క జిల్లాలో ఒకొక్క రేటు ఉంది. సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ద్వారా సబ్సిడీ ఇచ్చే కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. సోషల్ వెల్ఫేర్, బి.సి, ట్రైబల్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్స్‌కి సంబంధించి నిత్యావసర వస్తువులను కొనుగోలు చేసి, క్వాలిటీ అండ్ క్వాంటిటీతో సిస్టమ్‌ని ఇంప్రూవ్ చేసే విధంగా రిఫార్మ్స్ తీసుకురావడం జరిగిందని తెలియజేస్తున్నాను. మంచి ఆహారాన్ని నోరులేని జీవులకు అనుకోండి, క్రింది వర్గాల వారికి అనుకోండి సివిల్ సప్లైస్ డిపార్ట్‌మెంట్ ద్వారా ఇచ్చే కార్యక్రమాన్ని చేస్తున్నాము. గ్రీన్‌ఛానెల్ పేరుతో కాస్మొటిక్స్, కరెంట్, హాస్టల్ బిల్డింగ్ రెంట్స్‌కి బిల్లులు ఇచ్చే కార్యక్రమాలు జరుగుతున్నాయి. అనేక ప్రభుత్వాలు వచ్చాయి. ఎవరికీ ఉదారత లేదు. ప్రత్యేకంగా గ్రీన్ ఛానెల్ పెడితే బాగుంటుందని మా శాఖ తరపున చెప్పాము. సోషల్‌వెల్ఫేర్, బిసి వెల్ఫేర్, ఎడ్యుకేషన్, మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్సే కాదు. నేను ఆరోగ్య శ్రీ శాఖ మంత్రిగా పనిచేశాను. మెడిసెన్స్ వచ్చినప్పుడు ప్రతి హాస్పిటల్‌లో లక్ష రూపాయలు, లక్షన్నర రూపాయలు, రెండు లక్షల రూపాయలు ఇచ్చే తరుణంలో గ్రీన్ ఛానెల్‌ను పెట్టమని అప్పుడు కూడా అడిగాము. రాజశేఖర రెడ్డి గారు చేయలేకపోయారు. కిరణ్‌కుమార్ రెడ్డి గారు ఉదారంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. జీవో నెం. 43 ని జారీ చేశారు. అన్ని డిపార్ట్‌మెంట్స్‌లో కూడా గ్రీన్ ఛానెల్ కార్యక్రమాన్ని మొదలుపెట్టారు.

6.40pm

అంతేకాకుండా క్రిందటినెల 30వ తేదీని కొత్త జి.వోను తీసుకురావడం జరిగింది. దాని ప్రకారం జిల్లావారీగా ఉన్న సంక్షేమ వసతి గృహాలకు నెలవారీ పప్పుదినుసులు, కాయగూరలు వంటి వాటికోసం తగిన ఏర్పాట్లు చేయడమైనది. నమూనాగా ముందు విశాఖపట్టణం జిల్లాను ఏర్పాటు చేయడమైనది. ప్రయోగాత్మకమైన ఫలితాలను చూసినతరువాత అన్ని వసతులను గ్రీన్ ఛానల్ ద్వారా పెట్టాలని అనుకోవడం జరిగింది. అందుకు ముఖ్యమంత్రిగారికి, ఆర్థికమంత్రిగారికి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియచేస్తున్నాను. షెడ్యూల్డ్ కులాలకు చెందిన నాలుగున్నర లక్షలమందికి విద్యార్థులకు నేరుగా ఈ రాష్ట్రప్రభుత్వం ఒక స్కీమును ప్రవేశపెట్టడం జరిగింది. వారికి రాజీవ్ విద్యకు సంబంధించి ప్రత్యేక కేటాయింపులు చేయగలిగామని ఈ సందర్భంగా మనవి చేస్తున్నాను. షెడ్యూల్డ్ కులాలు, షెడ్యూల్డ్ తెగలకు చెందిన వారికి ఈ రాష్ట్రప్రభుత్వం ప్రత్యేకించి ఉపప్రణాళిక తీసుకురావడం ఎంతో ముదావహం. ఈ రాష్ట్రప్రభుత్వం ఎస్సీ, ఎస్టీల ప్రయోజనాలకు కట్టుబడి ఉంటుందని మరోసారి నిరూపించుకున్నది. ఈ సభలో ఈ చట్టాన్ని సమర్థించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియచేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

MR. CHAIRMAN : Now, reply by the Hon'ble Chief Minister.

శ్రీ ఎన్. కిరణ్‌కుమార్ రెడ్డి ః ఈ రోజు దగ్గరదగ్గర 8గంటల 40 నిముషాలు ఈ బిల్లుపైన చర్చించడం జరిగింది. 37మంది గౌరవ సభ్యులు ఈ బిల్లుపై మాట్లాడడం జరిగింది. ఇది కాక మంత్రులు కొందరు రిప్లై ఇవ్వడం జరిగింది. అందరికీ సమాన అవకాశాలు ఉన్నప్పుడే దేశపురోభివృద్ధి సాధ్యమవుతుంది కాబట్టి ఏ విధంగా చేస్తే సమానత్వం సాధ్యపడుతుందనే విషయాలను రాజ్యాంగంలో వ్రాసుకోవడం జరిగింది. వివిధ కారణాలవల్ల సమానత్వానికి అంత అనుకూలమైన పరిస్థితులు లేవు కాబట్టి రాజకీయంగా, ఆర్థికంగా మెరుగైన జీవనం కల్పించేందుకు గాను ఎస్సీ, ఎస్టీలకు వివిధ దశలలో రిజర్వేషన్లు ఏర్పాటుచేయడం జరిగింది. స్వాతంత్ర్యం వచ్చి 65 సంవత్సరాలైనా కూడా పలు రంగాలలో ఇంకా ముందుకుపోవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. అందరిలో సమానత్వం పెంపొందించేందుకు ఇంకా కృషి చేయవలసి చాలా ఉన్నది. గత బడ్జెట్ సమావేశంలో శాసనసభ, శాసనమండలిలో ఈ విధమైన చర్చ వచ్చినప్పుడు ఒక క్యాబినెట్ సబ్ కమిటీని వేసి ప్రస్తుత పరిస్థితులను అధ్యయనం చేసి రెండు, మూడు మాసాలలో రిపోర్టు ఇవ్వగలిగితే ఈ సంవత్సరంలోనే ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసుకుందామని కూడా అనుకోవడం జరిగింది. ఎక్కడెక్కడ లొసుగులు ఉన్నాయో వాటిని తీసివేసి మెరుగైన చట్టం తీసుకువచ్చేందుకు గాను ఈ క్యాబినెట్ సబ్ కమిటీని వేయడం జరిగింది. ఈ సబ్ కమిటీ గురించి మాట్లాడుకునే ముందు గత చరిత్రను పరిశీలించినట్లయితే 1975-76లో గిరిజనులకోసం ప్రత్యేక ఉపప్రణాళికను పెట్టడం జరిగింది. 1979-80లలో ఎస్సీ ఉపప్రణాళికను పెట్టడం జరిగింది. అయితే ప్లానింగ్ కమీషన్ నుండి, కేంద్రప్రభుత్వం నుండి గానీ సూచనలు ఉన్నప్పుడు దానిని పూర్తిగా అమలు చేయాలనే నిబంధన ఉండదు. దేశంలో గానీ, ఏ రాష్ట్రంలోనూ సక్రమంగా ఖర్చుకాలేదనే మాట వాస్తవం. అందువల్ల ఆయా పరిస్థితులను లోతుగా అధ్యయనం చేసి వివిధ ప్రాంతాలు, జిల్లాలను కమిటీ సభ్యులందరూ, సభ్యులు కానివారు కూడా అనేకమంది స్టేక్ హోల్డర్స్‌తో మాట్లాడి ఒక చక్కటి రిపోర్టును ఇవ్వడం జరిగింది. ఎందుకు వేశామనేదానిపై కొద్దిగా స్పష్టత రావలసిన అవసరం ఉన్నది. సబ్ కమిటీని ఎందుకు వేశామనేదాని గురించి వాస్తవ పరిస్థితులు ఒకటైతే, జాతీయ సలహా మండలి ఛైర్‌పర్సన్ అయిన శ్రీమతి సోనియాగాంధీగారు, ప్రధానమంత్రిగారికి ప్రత్యేకంగా ఒక జాబు వ్రాయడం జరిగింది. అందులో ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన నిధులు చాలావరకు సక్రమంగా వినియోగం కావడం లేదని డైవర్ట్ అవుతున్నాయని వ్రాయగా, దానిని అన్ని రాష్ట్రాలకు పంపించడం జరిగింది. అప్పుడు ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి ఒక చట్టాన్ని తీసుకురాగలిగితే వారికి మేలు జరుగుతుంది, పకడ్బందీగా చట్టం ఉన్నప్పుడు రాజ్యాంగపరంగా వారికి ఇచ్చిన హక్కు పక్కదారి పట్టకుండా ఉంటుందని ఈ విధంగా చేయడం జరిగింది. ముందు జరిగిన పొరపాట్లు మనముందు ఉన్నాయి. ఆ పొరపాట్లు మళ్లా జరగకూడదు. అందరినీ కలుపుకొని చేయాలనే ఉద్దేశంతో మనం మొదలు పెట్టాము. ఈ రోజు ఈ బిల్లును పాస్ చేసుకోగలిగితే భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ మొట్టమొదటి రాష్ట్రమని గర్వంగా చెప్పుకోవడంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదు.

(సభ్యుల హర్షధ్వానాలు)

సబ్‌కమిటీ ఇచ్చిన రిపోర్టు మాకు ఇవ్వలేదు అందులో రికమెండ్ చేసినవి చాలా మార్చారు అని అపోహపడడం జరిగింది. సబ్‌కమిటీ రికమండ్ చేసినది, సూచనలు చేసినది మొత్తం 33. ఈ 33 అంశాలలో 29 అంశాలను చట్టంలోనే పొందుపర్చడం జరిగింది. లోకాయుక్త కూడా అంబుడ్స్‌మెన్ కిందకే వస్తుంది. లోకల్ బాడీస్ యాక్టు కూడా ఉంటుంది కాబట్టి వాటిని బలోపేతం చేసుకోగలిగితే మనకు సెపరేట్ అంబుడ్స్‌మెన్ అవసరం లేదని భావించి మేము ఆ రకమైన సూచనలు తీసుకోలేదు.

6.50 PM

ఇదిగాక, నాన్ ల్యాప్సబుల్ ఆఫ్ ఫండ్స్ గురించి వచ్చినపుడు, చట్టాలలో మన బడ్జెటులో యిబ్బందులున్నాయని, ఇది నాన్ ల్యాప్సబుల్ అని ఎందుకు ఇంక్లూడ్ చేయలేదో లేటర్ స్టేజ్‌లో నేను వివరిస్తాను. మరొకటి, “empowered group of Ministers” కావాలని సభ్యులు కోరారు. ఇది కూడా పెట్టలేదు. ఎందుకంటే కౌన్సిల్‌లో ముఖ్యమంత్రి నాయకత్వంలో సాంఘిక సంక్షేమశాఖ మంత్రి, గిరిజన సంక్షేమ శాఖ మంత్రి మొదలైన వారు సభ్యులుగా ఉంటారు కాబట్టి మరొక కమిటీ ఇదే పనిని చేస్తోందని భావించి దీనిని పెట్టలేదు. త్వరలోనే మేము క్యాబినెట్ సమావేశంలో చర్చించి ఆ నివేదిక కావాలంటే బయటకు యివ్వడానికి ఎటువంటి యిబ్బంది ఉండదు. సబ్‌కమిటీ రిపోర్టు కేవలం ఒక గైడింగ్ ఫోర్స్, లెజిస్లేషన్ తయారు చేయడానికి ఉపయోగపడే సలహాలను క్యాబినెట్‌కు యివ్వడానికి ఉపయోగపడేవిధంగా ఉండాలని సబ్‌కమిటీని నియమించాము. ఆ కమిటీ సభ్యులు చాలా చక్కగా పనిచేయడం జరిగింది. వారు వివిధ జిల్లాలలో, వివిధ స్టేక్‌హోల్డర్స్‌తో, వివిధ రాష్ట్రాలలో వారు అధ్యయనం చేసి ఆ నివేదికను సమర్పించడం జరిగింది. వీటిలో ముఖ్య అంశాలు, సూచనలను హక్కుగా ఏ విధంగా చేయాలి, హక్కుగా చేయగలిగితే నిధులను ఏ విధంగా వారికి కేటాయించాలి, మొదలైనవన్నీ మనకు ప్లానింగ్ కమీషన్ నుంచి రెగ్యులర్‌గా ఈ సూచనలు వస్తూ ఉంటాయి. ఈ విషయాలన్నిటి గురించి అధ్యయనం చేసి, మనం దీనిని హక్కుగా చేసి, ఒక పద్ధతి ప్రకారం తీసుకుపోదామనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని చేశాము. గతంలో నేను హౌజ్‌లో మాట్లాడే సమయంలో హుస్సేన్‌సాగర్‌కు, రింగ్‌రోడ్‌కు వాడే నిధుల గురించి వివరించాను. ప్రతి అంశంలో ప్లాన్ నిధులను ఖర్చు చేసేటపుడు వారికి జనాభా ప్రాతిపదికమీద మనం ఖర్చు చేయాలి. ఎస్.సి.లకు 16.23 శాతం, ఎస్.టి.లకు 6.6 శాతం నిధులను ఖర్చు చేయాలి. ఈ నిధులు ఖర్చు కాకున్నా కూడా సాధారణంగా స్టాటిస్టికల్‌గా ఖర్చుగా చూపిస్తూ ఉన్నాము. మన రాష్ట్రంలోనే కాక అన్ని ఇతర రాష్ట్రాలలోకూడా ఆ నిధులు ఖర్చు కాకున్నా ఖర్చు పెట్టినట్లు చూపిస్తున్నారు. అంటే వేరేచోట నుంచి నిధులను డైవర్ట్ చేసి ఖర్చు పెట్టడం లేదు. ఆ అసెట్ క్రియేట్ చేసేదానికి వారు ఖర్చుపెట్టే దానిలో ఎస్.సి., ఎస్.టి.ల నిధులు కూడా ఖర్చు పెడుతున్నామని చేసి పెట్టడం జరుగుతూ ఉంది. దీనివల్ల ఎస్.సి., ఎస్.టి.లకు లాభం లేదనే ఉద్దేశ్యంతో దీనిని మార్చాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాలన్నీ చేస్తూ వచ్చాము. దీనిలో లీగల్ ఫ్రేమ్‌వర్క్ యిచ్చేదానికి ముఖ్యంగా

మనం ఒక చట్టం తేవాలి. జనాభా ప్రాతిపదికమీదనే వారికి నిధులను కేటాయించే విధంగా ఆ చట్టం ఉండాలి. వారి జనాభా ఎంత ఉంటుందో ప్లాన్ బడ్జెటులో ఆ సంవత్సరానికి అంత మొత్తాన్ని కేటాయించాలని స్పష్టంగా ఈ చట్టంలో పొందుపరచడం జరిగింది. ఒకరిద్దరు సభ్యులు మాట్లాడుతూ, ఇప్పుడున్నది రాబోయేకాలంలో ఏమటని అన్నారు. అటువంటి సందేహం ఉండవలసిన అవసరం లేదు. గత జనాభా లెక్కలప్రకారం 16.23 శాతం ఎస్.సి. సబ్‌ప్లాన్, టి.ఎస్.పి.కి 6.6 శాతం మనకున్నది. ఈ రెండూ, జనాభా ప్రాతిపదికమీద మనం యిచ్చినపుడు ఫోకస్డ్‌గా ఏ విధంగా చేయాలి, ఇది వారికి ఉపయోగకరంగా ఉండే విధంగా, వారికి మేలు జరిగే విధంగా మనం చేయవలసిన అవసరం ఖచ్చితంగా ఉందని, ఇది ఒక ప్లానింగ్ స్టేజ్ నుంచి అంటే, 6 మాసాల ముందు నుంచే బడ్జెటులోనే దీనిని రూపకల్పనచేసి పొందుపరచాలి. ఆ తరువాత ఎంత భాగం ఆ డిపార్టుమెంటుకు వస్తుందో అది ప్లాన్ చేసి కౌన్సిల్‌కు సబ్మిట్ చేసిన తరువాత శాంక్షన్స్ చేయాలనే ఉద్దేశ్యంతో దీనిని చేయడం జరిగింది. వీటిలో రెండు, మూడు ప్రధానాంశాలు నాన్ డివిజబుల్ అసెట్స్. అంటే పవర్‌గాని, రోడ్లు గాని, ఇరిగేషన్ ప్రాజెక్టులు గానీ, ఎస్.సి.లు, ఎస్.టి.లు, బి.సి.లు ఎంతమంది ఉన్నారో డివైడ్ చేయగలిగిన పరిస్థితి ఉంటే, డివైడ్ చేస్తాము. ఆ విధంగా డివైడ్ చేయలేని పరిస్థితి ఉంటే వాటిని డివైడ్ చేయకుండా 22.83 శాతం మనకుంటే, ఆ అసెట్ నుంచి పది శాతాన్ని అంటే ఎస్.సి.లు ఏడుశాతం, ఎస్.టి.లు మూడు శాతం వాడుతున్నారు కాబట్టి, ఆ మొత్తాన్ని పక్కకు తీసి, 12.83 శాతం మిగతా ప్లాన్ బడ్జెటులో మనం ఫోకస్ చేసి ఖర్చు పెట్టాలని దీంట్లో నిర్ణయించడం జరిగింది. దీనివల్ల బాగా లాభం కూడా జరుగుతుందని నేను భావిస్తున్నాను. అందువల్ల ఇన్‌ఫ్రాస్ట్రక్చర్‌లో కూడా డివైడ్ చేసి వారికి ఖర్చు పెట్టవలసిన అంశం మనం చేయడం జరిగింది. ప్లానింగ్ కమీషన్ రికమెండేషన్స్ మేరకే ఇది చేయడం జరుగుతోంది.

చాలామందికి సందేహం కలిగే మరొక ప్రధాన అంశం, ఇతరులకు, ఎస్.సి., ఎస్.టి.లకు ఉన్న వ్యత్యాసం. మన రాజ్యాంగంలో కూడా మొట్టమొదట 20 సంవత్సరాలకు ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వేషన్లను కల్పించడం జరిగింది. ఆర్టికల్ 334 ప్రకారం మొట్టమొదట ఎస్.సి., ఎస్.టి.లకు 20 సంవత్సరాలపాటు రిజర్వేషన్లను కల్పించారు. 1969 వ సంవత్సరంలో 23 వ సవరణ ప్రకారం మొదటిసారిగా 10 సంవత్సరాలు, 2010 వ సంవత్సరంలో 95 వ సవరణ ప్రకారం మరో 10 సంవత్సరాలపాటు రిజర్వేషన్లను పొడింగించడం జరిగింది. మన రాజ్యాంగం ప్రకారం రూల్ ఆఫ్ రిజర్వేషన్‌ను 2010 వ సంవత్సరం వరకూ అంటే స్వాతంత్ర్యం వచ్చిన నాటినుంచి 70 సంవత్సరాలపాటు రిజర్వేషన్ల అమలు కోసం పార్లమెంటులో బిల్లును పెట్టడం జరిగింది. ఫిక్స్‌డ్ పీరియడ్‌ను పెట్టి, రాబోయే పది సంవత్సరాలలో ఈ వ్యత్యాసాన్ని తగ్గించడానికి లేదా ఆ వ్యత్యాసం లేకుండా చేయడానికి మనం ప్రయత్నం చేయాలి. ఎస్.సి.లలో ఎస్.సి.లకు లేక, ఎస్.టి.లలో ఎస్.టిలకు మధ్య ఉన్న వ్యత్యాసాన్ని కూడా తగ్గించాలి. ఈక్వాలిటీ, ఈక్విటీ రెండూ కూడా ఉన్నాయి. అందుచేతనే ఆ రెండింటినీ ఈ బిల్లులో పొందుపర్చడం జరిగింది. వారిలో ఉన్నవారందరూ బాగుండాలి. వారు రాష్ట్రంలో ఉన్న యితర కమ్యూనిటీలు లేదా స్టాండర్డ్స్‌తోగానీ అన్నింటికంటే మెరుగ్గా అవ్వవలసిన అవసరం ఉన్నదని దీనిని

కూడా పెట్టడం జరిగింది. దీనిపై పది సంవత్సరాల తర్వాత అప్పుడున్న పరిస్థితులను అధ్యయనం చేసి హౌజ్ ఒక నిర్ణయాన్ని తీసుకోవడానికి ఆస్కారం ఉంటుంది.

నాన్ డైవర్టబులిటీ, నాన్ ల్యాప్సబులిటీ. నిధులు డైవర్టు చేసే విషయంలో సభ్యులు రాజేంద్రప్రసాద్‌గారు మిస్‌ఇంటర్‌ప్రెటేషన్ చేసుకున్నారు. విథిన్ ద కౌన్సిల్, విథిన్ ద డిపార్టుమెంట్స్ ఏజెన్సీ డైవర్ట్ చేయవచ్చు. ఉదాహరణకు, విద్యాశాఖ సక్రమంగా నిధులను ఖర్చు పెట్టలేదంటే, ఎస్.సి.ల కోసమే వేరే డిపార్టుమెంట్, సాంఘిక సంక్షేమ శాఖగాని, హౌసింగ్‌కు గాని, మెడికల్ అండ్ హెల్త్‌కు గాని, ఆ పోర్షన్ ఎంత అయితే ఖర్చు కాదని వారు భావించారో, వారు ఆ డిపార్టుమెంటుకి ఎస్.సి.లది అయితే, ఎస్.సి.ల కోసమే, ఎస్.టి.లది అయితే ఎస్.టి.ల కోసమే ఖర్చు చేయడానికి ఏజెన్సీకి రికమెండ్ చేసి, కౌన్సిల్ నిర్ణయం తీసుకునే విధంగా అది పొందుపర్చడం జరిగింది. లేనట్లయితే ఒక డిపార్టుమెంటుకు నిధులు కేటాయించిన తరువాత ఆ నిధులు ఖర్చు కాకుండా ల్యాప్స్ అయ్యే పరిస్థితి ఉంటుంది కాబట్టి దానికి ఆరు మాసాలు ముందే ప్లానింగ్ ప్రారంభించాలి. ఆరు మాసాల ముందు కూడా సమావేశం నిర్వహించుకోవచ్చు. ఏజెన్సీ అంతా ప్లాన్‌చేసి, కనీసం రెండు సార్లు ముఖ్యమంత్రితో సమావేశమవ్వాలి. ఆ ఏజెన్సీ ముఖ్యమంత్రిని మూడుసార్లుగానీ, నాలుగు సార్లుగానీ లేదా ఐదుసార్లు కూడా కలవవచ్చు. ఏజెన్సీ ఎప్పుడయినా నిధులను డైవర్టు చేయాలని అనుకుంటే వారికోసమే డైవర్టు చేయవచ్చు, వేరే వారి గురించి డైవర్టు చేయకూడదు. ఇది స్పష్టంగా ఉండడానికి మనం ప్రయత్నం చేయడం జరుగుతూ ఉంది.

రా.7.00

శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి : Non-divertableతోపాటు Non-lapsable దీనిలో రెండు, మూడు సమస్యలు ఉన్నాయి. రాజ్యాంగం ప్రకారం అసెంబ్లీకి కేవలం ఒక్క సంవత్సరానికి మాత్రమే బడ్జెట్ పాస్ చేసే అధికారం ఉంది. రాజ్యాంగం ప్రకారం ఒక్క సంవత్సరం పైనా బడ్జెట్ పాస్ చేసే అధికారం మనకు లేదు. 202, 204 Article ప్రకారం కేవలం Annual Financial Statement and Demand of Grants ఒక్క సంవత్సరం వరకే పాస్ చేయచ్చు. రాజ్యాంగం ప్రకారం మనకు ఇచ్చింది ఒక్క సంవత్సరమే కాబట్టి అది అటోమేటిక్‌గా ల్యాప్స్ అవుతుంది. అందుకని రాజ్యాంగాన్ని మార్చితే తప్ప, Non-lapsable అనే పదానికి అర్థం లేదు. Non-lapsable పెట్టగలుగుతామా అనే దానికి లీగల్‌గా చట్టంలో ఎక్కడా కూడా ఇబ్బందులు రాకూడదని, ఎక్కడే గాని చట్టంలో లొసుగులుంటే కోర్టుకు పోయి ఆగి పోకూడదని ప్రతి అక్షరం కూడా మేధావులతో, న్యాయ నిపుణులతో సంప్రదించి చేయడం జరిగింది. అందరూ కూడా పెట్టలేమని సలహాలు ఇచ్చారు. పెడితే రాజ్యాంగానికి వ్యతిరేకమవుతుందే తప్ప, దానికి హక్కు రాదని చెప్పిన దానివల్లనే Executive Order Cabinet లో ఇప్పటికే జారీచేశాం. ఎస్సీలకు సంబంధించి ఇప్పుడున్న 16.5 శాతం, ఎస్టీలకు సంబంధించి 6.6 శాతాన్ని ఎంతమేరకు ఖర్చు చేయలేకుండా ఉంటే, అంతమేరకు వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో ఉన్న అలాట్‌మెంట్‌కు అదనంగా

అలాట్‌మెంట్ చేయాలని ప్రభుత్వ కమిట్‌మెంట్. అది మేము ఈ హౌస్ ద్వారా ప్రజలకు ఇస్తున్న వాగ్దానం. అది carry forwardగా గాని, లేదా opening balance గా గాని తీసుకొని వచ్చే సంవత్సరానికి ఖర్చు చేయాలనే ఉద్దేశంతో దీనిని చేయడం జరిగింది.

శ్రీ దాడి వీరభద్ర రావు : అది చట్టంలో లేదు కదా. ( మైకు లేకుండా )

శ్రీ నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి : రాజ్యాంగంలోని 202 మరియు 204 అధికరణాల ప్రకారం అది చట్టంలో పెట్టడానికి వీలు లేదు. అందుకనే executive order గా ఇవ్వడం జరిగింది. Annual Financial Statement and Demand of Grants ఒక్క సంవత్సరం వరకే వాలిడ్‌గా ఉంటుంది. వచ్చే సంవత్సరానికి కావలసిన గ్రాంట్స్‌ను మనము ముందే పాస్ చేయలేం. రాజ్యాంగం ప్రకారం అలా ఉంది కాబట్టి executive orders ద్వారా డిపార్ట్‌మెంట్స్‌కి క్లియర్‌గా ఇచ్చాం. ఖచ్చితంగా దీనిని అమలు చేసేదానికి ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది. అందుకని Non-lapsable ను ఈ విధంగా అడ్రస్ చేయడం జరిగింది. A,B,C,D categorization క్రింద దీనిని ఎందుకు పెట్టలేదని అడిగారు. వాస్తవమే, వ్యత్యాసాలు ఉన్నాయి. వ్యత్యాసాలున్నా కూడా రాజ్యాంగం, చట్టం ప్రకారం ఇది చేయాలి. A,B,C,D లుగా పెట్టాలంటే పార్లమెంట్‌లో బిల్లు పాస్ అయ్యేంత వరకు చూసి ఈ చట్టాన్ని జరపకూడదనే ఉద్దేశం మాకు లేదు. ఎంత త్వరగా వీలుంటే అంత త్వరగా, ఒక్క రోజు లేట్టైనా కూడా వారికి ఆలస్యం అవుతుందనే భావనతో ఈ చట్టం తీసుకొని వచ్చాం. ఇప్పుడున్న పరిస్థితిలో సుప్రీం కోర్టు ఆదేశాల మేరకు దానిని క్యాన్సల్ చేయడం జరిగింది. హౌజ్‌లో రెండుసార్లు మనం రెజల్యూషన్ పాస్ చేశాం. పాస్ చేసిన తరువాత ఉషా మెహరా కమీషన్ వేయడం జరిగింది. ఇది C.A.No.6758 of 2000, dt.5.11.2004 declares that the A.P. Scheduled Castes Rationalisation of Reservations Act 20 of 2000 is ultra-vires to the Constitution. It is violative of Article 341(2) of the Constitution as the Scheduled Castes in the State are one homogeneous class and sub-division among them would not only violate Article 341 of the Constitution but would also be discriminative and violative of Article 14 of the Constitution. Sub-Division would also be beyond legislative competence of the State Legislature. ఇప్పుడు పార్లమెంటులో చట్టం అయ్యేంత వరకు వేచి చూడకుండా, దీనిని మొదలు పెట్టి, దీనిలోనే ఏదో ఒక విధంగా వ్యత్యాసాన్ని తగ్గించి, క్యాటగరైజేషన్ విషయంలో స్పష్టత వచ్చినప్పుడు దానిని పొందుపరిచే విధంగా చేసుకోవచ్చనే ఉద్దేశంతో, చాలా న్యాయ నిపుణులతో మాట్లాడడం జరిగింది. దీనిలో Clause 6 లో చూస్తే, "The departments shall prepare Scheduled Castes Sub-Plan/Tribal Sub-Plan to promote equity in the development among various social groups within Scheduled Castes / Scheduled Tribes and focused development of backward Scheduled Caste/Scheduled Tribe habitations. In case of Tribal Sub Plan, Special attention shall be paid to Scheduled Tribes residing in the Scheduled Areas." దీనిలో equity అనే దానిని స్పష్టంగా పొందుపరచాం. కాని మనకు సుప్రీం కోర్టు ఆదేశాలు ఉన్నాయి కాబట్టి ఇప్పుడున్న పరిస్థితుల్లో రాజ్యాంగానికి వ్యతిరేకమని వచ్చింది కాబట్టి పార్లమెంటులో చట్టం వచ్చేంత వరకు అది మనము చేసేదానికి లేదనే ఉద్దేశంతో దానిని, దీనిలో పొందుపరచలేదు. ఒక సెక్షన్‌కి వ్యతిరేకమో, వేరే అంశమో లేదు. ప్రభుత్వం రెండింటిని కూడా equate చేస్తున్నాం. ఎస్సీలలో అంతర్గతంగా ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించాలి మరియు ఎస్సీ/ఎస్టీలకు ఓ.సీ. లకు ఉన్న వ్యత్యాసాన్ని తగ్గించాలి. అందరికీ సమానంగా

అవకాశాలు వచ్చి ఎదిగే విధంగా సిద్ధం చేయాలనే ఉద్దేశంతో ఈ కార్యక్రమం చేయడం జరిగింది తప్ప, వేరే ఉద్దేశం లేదనేది స్పష్టంగా సభ్యులకు తెలియచేయడం జరుగుతుంది. ఇది కూడా ఒక పద్ధతిగా మొదటగా 6 మాసాల ముందు మొదలుపెట్టి ఆర్థిక శాఖ వారు ఏ, ఏ శాఖకు ఎంత డబ్బు వస్తుందో చూసుకొని వారికి కేటాయించడం జరుగుతోంది. దాని తరువాత ఆ డిపార్ట్‌మెంట్స్ కార్యాచరణ ప్రణాళిక తయారు చేయడం జరుగుతోంది. Consolidated గా అంతా పరిశీలించి, ఆ కార్యాచరణ ప్రణాళికను నోడల్ ఏజెన్సీ వారు పూర్తిగా అవగాహన చేసుకొని దానిని ప్లానింగ్ డిపార్ట్‌మెంట్‌కు పంపించడం జరుగుతుంది. ప్లానింగ్ డిపార్ట్‌నుండి స్టేట్ కౌన్సిల్‌కి రావడం జరుగుతుంది. ఇవన్నీ కూడా బడ్జెట్ కంటే ముందరే చేయడం జరుగుతుంది. అప్పుడు స్టేట్ కౌన్సిల్ అధ్యాయనం చేసి సాంక్షన్ చేయడం జరుగుతుంది. ఈ విధంగా అప్రూవల్స్ కూడా పగడ్బంధీగా చేయడం జరిగింది. ఎక్కడైనా ఇప్పుడు జరిగిన ఇబ్బందులకు గాని, పొరపాట్లకు గాని తావు లేకుండా ఎవరు ప్రభుత్వంలో ఉన్నా కూడా ఎస్సీ/ఎస్టీ లకు ఏదైతే హక్కు ఉందో జనాభా ప్రాతిపదిక మేరకు ఖచ్చితంగా వచ్చే విధంగా పెట్టేదానికే మా ప్రయత్నం తప్ప, వేరే లేదని స్పష్టంగా తెలియజేస్తున్నాను. ఒకసారి దీని వెనుకాలకు కూడా పోవాల్సిన అవసరం ఖచ్చితంగా ఉంది. 8, 9 సంవత్సరాలలో 1996-97 సంవత్సరానికి గాను ప్రభుత్వానికి plan expenditure కేవలం రూ.2,999.00 కోట్లు. తెలుగుదేశం అధికారంలో ఉన్న ఆఖరి సంవత్సరం 2003-04 వరకు రూ.10,970 కోట్లు ప్లాన్ బడ్జెట్ ఉంది. 8,9 సంవత్సరాలలో రికార్డు ప్రకారం ఎస్సీలకు సంబంధించి ఖర్చు పెట్టింది 5.66 శాతం మాత్రమే. ఎస్టీలకు సంబంధించి ఖర్చు పెట్టింది 3.36 శాతం మాత్రమే. ఇది వేలెత్తి చూపడం కాదు. ఇప్పుడు ఇది సరిచేసే దానికి, ఎవరు వచ్చినా కూడా ఇటువంటి పరిస్థితి రాకూడదనే ఉద్దేశంతోనే చేయడం జరుగుతుంది.

రా.7.10

2004-05 నుంచి ఈ సంవత్సరం గత సంవత్సరం వరకు సుమారు ఏడు, ఎనిమిది సంవత్సరాల కాలంలో ఎస్‌సిపిలో 10.31 శాతం, టిఎస్‌పిలో 5.97 శాతం ఖర్చు పెట్టడం జరిగింది. ఎటువంటి ఇబ్బంది లేకుండా చేయాలనే ఉద్దేశ్యంతో వారికి అందజేయడం జరిగింది. ఈ సంవత్సరం నా ప్లాన్ బడ్జెట్ సుమారు రు.49000 కోట్ల వరకు ఉంది.

(అధికారపక్ష సభ్యుల చప్పట్లు)

గతంలో తక్కువ డబ్బు ఉంది కనుక తక్కువ ఖర్చు పెట్టాము. ఇప్పుడు ఎక్కువ డబ్బు ఉంది కనుక జనాభా ప్రాతిపదికన ఎక్కువ ఖర్చు పెట్టాలి. ఇది మన రాష్ట్రానికి సబంధించిన ప్లాన్ బడ్జెట్ మాత్రమే. ఇవిగాక కేంద్రం నుండి రు.8154 కోట్ల నిధులు నేరుగా మనకు రావడం జరుగుతుంది. దీనిలో ఉపాధి హామీ కింద సుమారు ఎస్.సిలకు 25 శాతం, ఎస్.టిలకు 12 శాతం ఖర్చు పెడుతున్నాము. నేషనల్ రూరల్ హెల్త్ మిషన్ కింద ఎస్.సిలకు 23 శాతం, ఎస్.టిలకు 6.6 శాతం ఖర్చు అవుతోంది. అదే విధంగా మోడల్ స్కూల్స్‌లో ఎస్.సిలకు 25 శాతం, ఎస్.టిలకు 10 శాతం ఖర్చు పెట్టడం జరుగుతోంది.

దీనికి అదనంగా కేంద్రప్రభుత్వం స్పాన్సర్ చేసే పథకాలకు ఇంకొక రు.5077 కోట్లు మనకు కేంద్రం నుండి రావడం జరుగుతోంది. ఇది వివిధ ప్రభుత్వ శాఖలకు సంబంధించినది. ఇది మనకు అదనంగా ఇవ్వడం జరుగుతోంది.

అన్నింటికంటే ముఖ్యమైనది నేను ముఖ్యమంత్రి అయిన తరువాత చూస్తే ఆర్థిక పరిస్థితి చాలా ఇబ్బందికరంగా ఉంది. అటువంటి పరిస్థితిలో ఉన్న పథకాలకే ఇవ్వలేము, మరొకపక్క స్కాలర్‌షిప్స్‌కు, పావలావడ్డీకే కేటాయించలేక, మిగిలిన పథకాలన్నీ పెండింగ్‌లో ఉండే పరిస్థితి వచ్చింది. పేదలకు సంక్షేమ కార్యక్రమాలు చేయాలంటే కచ్చితంగా రాష్ట్రం ఆర్థికంగా బలపడాలని చెప్పి వివిధ కార్యక్రమాలు, కొన్ని పన్నులు వేయడం వాస్తవమే. డబ్బులున్న వారికి వ్యాట్ రూపంలోనో, పన్నుల రూపంలోనో, ఎక్సైజ్ రూపంలోనో పన్నులువేసి, లేనివారికి సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు పెట్టాల్సిన అవసరం ఉందని స్పష్టంగా తెలియజేయడం జరిగింది. వీటిల్లో స్కాలర్‌షిప్స్‌కు దగ్గర దగ్గర రు.5229 కోట్లు పాత బకాయిలకు ఖర్చు చేయడం జరిగింది. 2008-09 సంవత్సరంలో రు.31 కోట్లు, 2009-10 సంవత్సరంలో రు.104 కోట్లు, 2010-11 సంవత్సరంలో రెండు విడతలుగా రు.1400 కోట్లు, రు.2466 కోట్లు, 2011-12 సంవత్సరంలో రు.1259 కోట్లు, పావలావడ్డీ రైతులకు సుమారు రు.100 కోట్ల వరకు మనం ఖర్చు పెట్టాము.

మహిళలకు సంబంధించి అర్బన్‌లో రు.103 కోట్లు, గ్రామీణ ప్రాంతంలో ఐకెపి ద్వారా రు.490 కోట్ల పాత బకాయిలు కట్టడం జరిగింది. ఆర్థిక పరిస్థితిని మెరుగుపరచి సంక్షేమ పథకాలకు ఖర్చు చేయాలనే ఉద్దేశ్యంతో కొన్ని మార్పులు తీసుకురావడం వాస్తవం. సంక్షేమ కార్యక్రమాలన్నింటికి కూడా గ్రీన్ ఛానల్ ద్వారా ఆర్థిక ఫలాలు అందే విధంగా ఏర్పాటు చేయడం జరిగింది. ఇప్పటివరకు దాదాపు రు.16000 కోట్ల వరకు గ్రీన్‌ఛానల్ ద్వారా ఆర్థిక శాఖకు బిల్ ఇవ్వగానే ఆపకుండా వెంటనే నిధులు ఇవ్వడం జరగుతోంది. దీనివల్ల కూడా ఆయా వర్గాలకు ఉపయోగకరంగా ఉందని మేము ఆశిస్తున్నాము.

ఇందిరమ్మబాట ద్వారా రు.25000 కోట్ల వరకు దళితవర్గాల సంక్షేమం కోసం ఖర్చు పెడుతున్నాము. ఇది అందాల్సిన వారికి సక్రమంగా అందుతున్నదీ, లేనిదీ కూడా పరిశీలిస్తున్నాము. అలాగే సుమారు ఎనిమిది కోట్ల యాభై లక్షల మందికి ఈ కార్యక్రమాలు చేరుతున్నాయి. మనకున్న జనాభా ప్రకారం పరిశీలిస్తే ఒక్కొక్క ఇంటికి సుమారు నాలుగైదు సంక్షేమ కార్యక్రమాలు చేరాలి. ఇవి చేరుతున్నాయా, లేదా అని క్షేత్రస్థాయిలో పరిశీలనచేసి కనుక్కోవాలనే ఉద్దేశ్యంతోనే 'ఇందిరమ్మ బాట' కార్యక్రమం పెట్టడం జరిగింది. ఈ ఇందిరమ్మ బాట కార్యక్రంలో ఇప్పటివరకు పది జిల్లాలు పూర్తిచేశాము. అందులో వివిధ కార్యక్రమాలు మనం తీసుకోవడం జరిగింది. అందులో భాగంగా రెసిడెన్షియల్ హాస్టల్స్‌ని విద్య పద్ధతిని మార్చాలని నిర్ణయించాము. తదనుగుణంగా మంచి నాణ్యమైన విద్య మనం అందించగలిగితే కచ్చితంగా పేదవారికి, అట్టడుగున ఉన్న వారికి చదువు వారి తలరాతను

మారుస్తుందనీ, రాష్ట్రాన్ని, దేశాన్ని మార్చగలదనే ఉద్దేశ్యంతో ప్రతి జిల్లాలో కనీసం ఐదు లేక ఆరు రెసిడెన్షియల్ పాఠశాలలను, వసతిగృహాలను తనిఖీ చేయాలనే ఉద్దేశ్యంతో ఒక కార్యక్రమాన్ని మొదలుపెట్టాము. ప్రతి జిల్లాలో ఒకటి, రెండు హాస్టల్స్‌లో గడిపి అక్కడే వారితో కలిసి భోజనం చేయడం జరిగింది. తద్వారా ముఖ్యమంత్రిలాంటి వ్యక్తి మా దగ్గరకు వచ్చి ఉన్నారంటే తాము ఎవరికన్నా తక్కువ కాదనీ, అందరితోబాటు తాము కూడా సమానమనే ధైర్యాన్ని, దేనినైనా సాధించవచ్చనే ఆత్మవిశ్వాసాన్ని, ఏ స్థాయికన్నా ఎదిగి జీవితంలో పైకి రావచ్చనే బలాన్ని కలిగించాలనే ఉద్దేశ్యంతో ఎక్కువ శాతం తూర్పుగోదావరి జిల్లాలో, శ్రీకాకుళం జిల్లాలో మల్లి అనే గ్రామంలో, ఖమ్మం జిల్లాలో సున్నంవారి గూడెంలోని ఎస్.టి హాస్టల్స్‌లో పడుకోవడం జరిగింది. ఈ విధంగా అన్ని జిల్లాలలో కూడా ఎస్.సి, ఎస్.టి, బి.సిల అవసరాలను, వారికి కావలసిన అంశాలను పరిశీలించడం జరిగింది. మౌళిక వసతులు అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని గుర్తించాము. దానితోబాటు సనియ్యైన భోజనం, ఆరోగ్యం లేకపోతే ఇబ్బందిగా ఉంటుందని డైట్ ఛార్జీలు పెంచాలనే ఉద్దేశ్యంతో పెద్ద ఎత్తున పెంచడం జరిగింది.

రాత్రి 7.20

3వ తరగతి నుండి 7వ తరగతి వరకూ ఉన్న విద్యార్థులకు గతంలో రూ.475.00లు ఇస్తే, ఇప్పుడు దానిని రూ.750.00లకు పెంచడం జరిగింది. అదేవిధంగా 8వ తరగతి నుండి 10వ తరగతి చదివే విద్యార్థులకు గతంలో సుమారు రూ.535లు ఇస్తే, ప్రస్తుతం ఆ సొమ్మును రూ.850ల వరకూ పెంచడం జరిగింది. ఇంటర్ నుండి పి.జి. చదివే వారికి గతంలో రూ.520 ఉంటే, ప్రస్తుతం రూ.1,050లకు పెంచడం జరిగింది. రాష్ట్రంలో సుమారుగా రూ.6,800 వసతి గృహాలు ఉన్నాయి. అందులో మైనారిటీలు, బి.సి.లు కూడా ఉన్నారు. ఇందులో సుమారు 3,70,000 మంది ఎస్.సి., విద్యార్థులు, 2,95,000 మంది ఎస్.టి. విద్యార్థులు, 1,85,000 మంది బి.సి. విద్యార్థులు, అలాగే మైనారిటీలు, డిజేబుల్డ్ వెల్ఫేర్, ఉమెన్ అండ్ ఛైల్డ్ వెల్ఫేరును కూడా కలుపుకుని, ఏపిఆర్ఎ 9,18,000 విద్యార్థులకు ఈ మేలు జరుగుతోంది. వీరందరికీ కూడా అదనంగా రూ.281కోట్లు ఇవ్వడం జరుగుతోంది. అదేవిధంగా, ఈ హాస్టల్సుకు కూడా బియ్యం రేటును నాలుగు రూపాయల నుంచి ఒక్క రూపాయికి మార్చడం జరిగింది. దీనివలన ప్రభుత్వానికి సుమారు రూ.39కోట్లు అదనంగా ఖర్చు రావడం జరుగుతోంది. ఖర్చుకోసం మనం చూడడం లేదు. పిల్లలు మన సంపద. భవిష్యత్తులో వారు సక్రమంగా చదువుకోవాలని, ఆర్థికంగా, ఆరోగ్యంగా అభివృద్ధి చెందాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగిందనే విషయాన్ని మీ ద్వారా స్పష్టంగా తెలియచేస్తున్నాను.

క్రొత్తగా సుమారు కోటిమంది రైతుల ప్రయోజనం కొరకు ఒక్కొక్కరు లక్ష రూపాయలు తీసుకునేవిధంగా నిన్ననే కొంత చర్చ జరిగింది. వీటికి సంబంధించి అంత లోతుగా వెళ్ళడం లేదు. రైతులకు వడ్డీలేని ఋణాలు ఇస్తున్నాము. అదేవిధంగా ఇందిరజలప్రభ క్రింద సుమారు 90 శాతం ఎస్.సి., ఎస్.టి.లకు సుమారు రూ.1800కోట్లతో 10 లక్షల ఎకరాలను సాగులోకి తెచ్చేవిధంగా ప్రయత్నం

చేస్తున్నాము. ఇది కేవలం ఒక్కరోజుతో అయ్యేది కాదు, దాదాపు రెండు, రెండున్నర సంవత్సరాల పాటు జరిగే కార్యక్రమం. వీటితోపాటు మనం స్కిల్‌డెవలప్‌మెంటును కూడా పెద్దయెత్తున చేపట్టడం జరుగుతోంది. గత సంవత్సరం సుమారు రెండు లక్షల ఉద్యోగాల వరకూ ఇస్తే, ఈ సంవత్సరం 3,60,000 ఉద్యోగాలు ఇచ్చే విధంగా ఒక టార్గెటు పెట్టుకున్నాము. అంతేగాకుండా, మనం చదువుకున్న వారికి ట్రైనింగును ఇచ్చి, ప్రైవేటు అంశాలలో అనగా రాజీవ్ యువకిరణాల ద్వారాను, ఇందులో ఎస్.సి., ఎస్.టి., బి.సి., మైనారిటీలకు కూడా రిజర్వేషన్లు ఇచ్చి ఎక్కువశాతం వారిని కేవలం ప్రభుత్వ ఉద్యోగాలలోనే కాకుండా, ప్రైవేటు ఉద్యోగాలలో కూడా వారిని భర్తీచేసే ప్రయత్నాలను మనం చేస్తున్నాము. అంతేగాకుండా, మరికొంతమంది సభ్యులు వివిధ ప్రభుత్వ శాఖలలో ఉన్నటువంటి బ్యాక్‌లాగ్ పోస్టుల గురించి మాట్లాడారు. ఈ సంవత్సరం సుమారు 1,25,000 పోస్టులను భర్తీ చేయాలని ఒక లక్ష్యంగా పెట్టుకుని, దానిని ప్రభుత్వ నిబంధనల మేరకు ఎక్కడైనా కానీ, ఆ ఉద్యోగాలలో కేవలం డబ్బులకు, రికమెండేషన్లకు ఎటువంటి తావూ ఇవ్వకుండా, కేవలం ప్రతిభకే పెద్దపీట వేసే విధంగా ఈ ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నాము. ఇప్పటికే సుమారు 65,000 పై చిలుకు ప్రభుత్వ ఉద్యోగాలను ఇవ్వడం జరిగింది. మిగిలినవి కూడా వివిధ దశలలో ఉన్నాయి. వాటిని కూడా వచ్చే 3, 4 మాసాలలో పూర్తిచేస్తామనే నమ్మకం నాకు ఉంది. ఎస్.సి., ఎస్.టి.లకు ఉద్యోగ జాతర అనే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో ఇవి ఇవ్వడం జరిగింది. ఇందులో చాలామంది ఉద్యోగ జాతరకు – రాజీవ్ యువకిరణాలకు అనేక మంది నిరుద్యోగులు చాలా అయోమయానికి గురవుతున్నారు. అందుకని ఈ అంశాన్ని స్పష్టంగా చెప్పవలసిన అవసరం ఉంది. ఎస్.సి., ఎస్.టి.లకు సంబంధించి సుమారు 29,460 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. అందులో ఇప్పటికే సుమారు 20,839 పోస్టులను భర్తీ చేయడం జరిగింది. మరో 8,261 పోస్టులు మాత్రమే ఖాళీ ఉన్నాయి. ఇందులో కూడా ఎక్కువ శాతం పాఠశాల శాఖలో ఉన్నాయి. ఇప్పుడే మా పిసిసి అధ్యక్షులు, ఆర్.టి.సి మంత్రి కూడా వచ్చారు. అంతేగాకుండా, ఆర్.టి.సి.లో లేడీ డ్రైవర్ల పోస్టులను సుమారు 2,259 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇవి కూడా ఎస్.సి., ఎస్.టి.లకు రిజర్వు అయిన పోస్టులు. వాటిని కూడా మనం ప్రభుత్వ నిబంధనల ప్రకారం భర్తీ చేయాలి కానీ, తొందరపడి చేయకూడదు. ఖాళీల భర్తీ విషయంలో పెద్దఎత్తున మార్పుతెచ్చే ప్రయత్నంలోనే భాగంగా ఈ కార్యక్రమాలు అన్నీ చేయడం జరుగుతోంది. ఇవిగాక, నాకు తెలిసి ఈ బిల్లుకు సంబంధించి ఏవైతే అనుమానాలు ఉన్నాయో, వాటికి సంబంధించి ఈ బిల్లులో non-lapsability or non divertability, equity, equality కి సంబంధించి సక్రమంగా ఈ బిల్లును ఒక గాడిలో పెట్టే విధంగా తగిన ప్రయత్నం చేస్తున్నాము. అంతేగాకుండా, ఈ బిల్లులో ఉండే ప్రాముఖ్యం ఏమిటంటే, వచ్చే రెండు, మూడు సంవత్సరాలలో జాగ్రత్తగా పారదర్శకంగా ఉండే విధంగా ఈ విధానాలు అన్నింటినీ కూడా మనం సక్రమంగా అభివృద్ధి చేయగలగడమే కాకుండా, దీనికి కొంత అకౌంటబులిటీ కూడా ఉండేవిధంగానూ, మానిటరింగ్ చేసేవిధంగా ఉండగలగాలి. ఇవన్నీ సక్రమంగా అమలు జరిగినప్పుడే ఇది సక్రమమైన బిల్లు అవుతుందని మీకు తెలుసు, నాకూ తెలుసు. అంతేగాకుండా, ఈ బిల్లు ద్వారా లబ్ధిదారులకు మేలు జరిగేవిధంగా ప్రయత్నం చేస్తున్నాము. అదేవిధంగా ఈ బిల్లుకు సంబంధించిన అంశంలో మా చిత్తశుద్ధిని దయచేసి మీరు శంకించవలసిన అవసరం లేదని స్పష్టంగా తెలియజేస్తున్నాను.

(సభ్యుల చప్పట్లు)

మేము ఏది చేసినా కూడా చిత్తశుద్ధితో చేస్తాము తప్ప, ఊరికెనే చేసే పని ఉండదని తెలియజేస్తున్నాను. మేము 'నడవాలంటే, నీళ్లు క్రింద పోసుకుని నడవవలసిన పనిలేదని' ఇప్పుడే మా మిత్రులు కూడా తెలియజేస్తున్నారు. అదేవిధంగా ఈ బిల్లువిషయంలో ఎట్టిపరిస్థితులలోనూ మా చిత్తశుద్ధిని ఎవరూ కూడా శంకించవలసిన అవసరం లేదని మీ ద్వారా గౌరవ సభ్యులు అందరికీ తెలియజేస్తున్నాను. ఈబిల్లుకు సంబంధించి రాబోయే కాలంలో ఎస్.సి.లు, ఎస్.టి.లు కాంగ్రెస్ పార్టీ, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బిల్లు తెచ్చినందుకు మాకు మేలు కలిగిందని 10, 15 సంవత్సరాల తరువాత కూడా చెప్పేవిధంగా ఉండాలి. ఎటువంటి లోపాలు జరగకూడదనే ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని మేము జాగ్రత్తగా చేయడం జరుగుతోంది. ఇందులో చాలామంది మైనారిటీలు, బి.సి.లు వారికి కూడా ఒక సబ్‌ప్లాన్ పెడితే బాగుంటుందని అంటున్నారు. ఇందులో ఒక అంశం మీరు గమనించాలి. ఈ కార్యక్రమాన్ని సుమారు 1975, 1980వ సంవత్సరంలో మొదలు పెట్టారు. అంటే, సుమారు 35, 40 సంవత్సరాల ముందర మొదలు పెట్టారు. దీనిని గాడిలో పెట్టేందుకు మనము ప్రయత్నం చేస్తున్నాము. అంతేగాకుండా, ఆ సమయం వచ్చినప్పుడు వాటిని కూడా పరిశీలన చేయడం జరుగుతుంది. అభివృద్ధి అంటే, అన్ని రంగాల నుండీ, అన్ని వర్గాల నుండీ, అన్ని ప్రాంతాల నుండీ కూడా సమగ్రంగా చేయగలిగినప్పుడే వారికి సమాన అవకాశాలను అందించడానికి అవకాశం ఉంటుంది. అదేవిధంగా, పోటీతత్వం ఆ గ్రామంలోను, ఆ రాష్ట్రంలోనూ, ఆ దేశంలో కాకుండా, ప్రపంచంతో పోటీపడే పరిస్థితి ప్రతి ఒక్కరికీ వచ్చింది. ఆ పోటీ తత్వాన్ని వారు పోటీపడి చేయించే పరిస్థితి మన ఎస్.సి.లకు, ఎస్.టి.లకు కలిపి మనం ఈ కార్యక్రమాన్ని మనం చిత్తశుద్ధితో చేయడం జరుగుతోంది. ఈ కార్యక్రమాన్ని మనం సక్రమంగా, విజయవంతంగా చేయగలిగితే, ఈ దేశానికే మనం మార్గదర్శకం కాగలగుతాము అనేది నాకు స్పష్టంగా ఒక నమ్మకం ఉంది. I will read the article published in the Editorial column of 'The Hindu' daily – "The Andhra Pradesh Assembly did itself proud by passing a Bill aimed at bringing the State's disadvantaged sections on a par with rest of society in economic, educational and human development terms in next 10 years…….." ఇది కేవలం హెడ్డింగే చదివాను. అంతేగాకుండా, ఈ బిల్లుకు సంబంధించిన అన్ని అంశాలను కూడా మీ ముందర పెట్టడం జరిగింది. మీ ద్వారా నేను అందరినీ కోరేదేమిటంటే, ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించి, మనం ప్రజలలోనికి తీసుకువెళ్ళవలసిన అవసరం ఉంది. దీనిని రాజకీయాలలోని ఏ అంశం కూడా మన రాజ్యాంగం ప్రకారం, మనకు ఉన్న పరిస్థితుల ప్రకారం మనం దేనినీ విస్మరించలేదు. ఈ చట్టాన్ని ఎంత త్వరగా తీసుకురాగలిగితే, ఎంత మేలు ఎస్.టి.లు, ఎస్.టి.లకు చేసే ప్రయత్నం చేశాము తప్ప, వేరే అంశం లేదు. దీనిని అందరూ ఏకగ్రీవంగా ఆమోదించాలని కోరుకుంటూ సెలవు తీసుకుంటున్నాను. జైహింద్.

(సభ్యుల హర్షధ్వానాలు)

రా. *7.30*

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు మాట్లాడిన తరువాత మాలో మరి కొన్ని భయాందోళనలు వచ్చాయి. ఎందుకంటే, ఉదయమే ఆర్థిక ఇబ్బందులు వున్నాయి అన్నారు. కానీ ఆ ఇబ్బందుల చర్చలోకి వెళ్ళలేదు. దానికి సమాధానం ఇప్పుడు చెపుతానన్నారు. ఆర్థిక పరిస్థితులు మెరుగుపడడం కోసం మేము అవసరమైతే పన్నులు వేస్తాము అని చెప్పారు. అంటే....

శ్రీ నల్లారి కిరణ్‌కుమార్ రెడ్డి ః నేను చెప్పింది ఏమిటంటే, నేను ముఖ్యమంత్రి అయినపుడు పరిస్థితులు చాలా ఇబ్బందిగా ఉన్నాయి. ఆన్ గోయింగ్ ప్రోగ్రాములు కూడా చేయలేని పరిస్థితి ఉంది కాబట్టి వాటన్నిటినీ streamline చేసి, కొన్ని టాక్స్‌లు వేసిన మాట వాస్తవమే. ఇప్పుడు ఉన్న పరిస్థితుల్లో ఆ పాత ప్రోగ్రాంలనే కాకుండా, కొత్త ప్రోగ్రాములను కూడా ఇంప్లిమెంట్ చేశాము. రూ.5200 కోట్లు పాత బకాయిలు కట్టాము. పావలావడ్డీ కట్టడం జరిగింది. కొత్తగా వడ్డీలేని రుణాలను అందజేస్తున్నాము. చాలా క్రొత్త ప్రోగ్రాములను తీసుకొని వచ్చాము. మన ఆర్థిక పరిస్థితి సక్రమంగా లేకపోతే ముందరకు పోలేమనే ఉద్ధేశ్యంతో చెప్పడం జరిగింది. ఇప్పుడు సంక్షోభం లేదు. పరిస్థితి మెరుగ్గా ఉంది. ఇంకా క్రొత్త ప్రోగ్రాములు ఏమి పెట్టాలా అని ఆలోచిస్తున్నాము.

శ్రీ దాడి వీరభద్రరావు ః అధ్యక్షా! ముఖ్యమంత్రిగారు ప్రస్తుతం ఆర్థిక ఇబ్బందులు ఏమి లేవని అంటున్నారు కాబట్టి, వారి హయాంలో పెంచిన టాక్స్‌లను ఏమైనా వెనక్కి తీసుకుంటారా? ఆర్థిక పరిస్థితి ఇప్పుడు మెరుగ్గా ఉంది కదా. మెరుగ్గా ఉన్నప్పుడు వారు చేయాలంటే చేయవచ్చు. ఆర్థిక ఇబ్బందులు అంటే, గతంలో జరిగినటువంటి వ్యవహారాలు ల్యాండు, మైనింగ్ ఏమైతే ఉన్నాయో, వాటి మీద విచారణ చేపించాలి, unutilized project lands ఏదైతే ఉన్నాయో వాటన్నిటినీ వెనక్కి తీసుకోవాలి. ఇర్రెగ్యులర్‌గా ఇచ్చిన వేల ఎకరాల మైన్స్‌ని తిరిగి వెనక్కి తీసుకోవాలి. వీటన్నిటి కోసం డిమాండ్ చేసి సంవత్సరం అయిపోయింది. ముఖ్యమంత్రిగారు జాయింట్ లెజిస్లేటివ్ కమిటీని ఏర్పాటు చేస్తామని చెప్పడం జరిగింది. ఆర్థిక పరిస్థితి మెరుగు పడాలంటే, కొంత మంది capitalists చేతుల్లోకి మన సంపద వెళ్ళిపోయింది. వెళ్ళిపోయిన సంపదను తిరిగి వెనక్కు తీసుకోండి. వారి చేతుల్లో ఉన్నటువంటి ప్రాపర్టీలను ముందు వెనక్కు తీసుకోవాలి. ఆ సంపదలన్నీ రాష్ట్రానికి దక్కేలా చర్యలు తీసుకున్నట్లయితే, tax free Government ని నడిపే అవకాశం ఉంటుంది. ఆ విధంగా చర్యలు తీసుకోవాలి. కిరణ్ కుమార్ రెడ్డిగారు అధికారంలోకి వచ్చాక, వీరు గతంలో మంత్రిగా చేయలేదు కాబట్టి క్లీన్ గవర్నమెంట్, మంచి governance ఇస్తారని ఆశించాము. కానీ నిరాశ పరిచారు.

శ్రీ రుద్రరాజు పద్మరాజు ః ఏమైంది.

శ్రీ దాడి వీరభద్రరావు ః ఏమైందో రాష్ట్రం చెపుతోంది. మేమొక సారి ముఖ్యమంత్రిగారి దగ్గరకు వెళ్ళినపుడు, కొన్ని భూములను కేటాయించడాన్ని కాన్సిల్ చేశామన్నారు. ఏమేమి కాన్సిల్ చేశారో చెపుతామా అని మేము అడిగాము. అప్పుడు LOPలకు సమాచారం పంపిస్తామని చెప్పారు. చెప్పి కూడా

ఆరు నెలలు అవుతుంది. ఇంత వరకు ఒక్క కాగితం ముక్క కూడా రాలేదు. అందువల్ల వారి చిత్తశుద్ధిని శంకించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. సభలో చెప్పిన తరువాత జాయింట్ కమిటీలను వేస్తే పరిశీలన చేస్తారు కదా. వాటిని రద్దు చేయాలని మీరే చెప్పారు. కాబట్టి మేము మళ్ళీ చెపుతున్నాము జాయింట్ కమిటీలను వేసి, అందుకు తగిన చర్యలను తీసుకోవాలని తెలియజేస్తున్నాము. మేము కొన్ని అమెండమెంట్‌లను ఇచ్చాము. ఇచ్చిన తరువాత ఒక్క అమెండ్‌మెంట్‌ను కూడా అఫీషియల్ అమెండమెంట్ క్రింద స్వీకరిస్తామని అంటారేమోనని ఆశించాము. ఒక్క అమెండమెంట్‌కూడా కన్సిడర్ చేయలేదు. ఇది దురదృష్టకరమైన విషయం. ముఖ్యమంత్రిగారు non-lapsable గురించి వివరంగా బాగానే చెప్పారు. వారు చెప్పింది కాగితం మీద కావాలి అంటున్నాము. Executive Order ఇస్తున్నామంటున్నారు. కానీ అది కాదు. ఒక యాక్టు ఉండి, అందులో పొందుపరచాలి. వారి చెప్పిందే ఆ చట్టంలో రాయవచ్చు. ముఖ్యమంత్రిగారు ఏమి చెప్పారు. అక్కడ లాప్స్ ఉంది. లాప్స్ అయితే మళ్ళీ carry forward అయ్యే పరిస్థితి ఉండదు గత సంవత్సరంలో ఎంత డెఫీషియెన్సీ వచ్చింది, ఎంత ఖర్చు పెట్టకుండా ఉండిపోయిందో, ఆ అమౌంటును వచ్చే సంవత్సరంలో కలుపుతామని చాలా స్పష్టంగా ఇప్పుడు చెప్పారు. అదే చట్టంలో ఎందుకు పెట్టకూడదని అడుగుతున్నాను.

SRI C. RAMACHANDRAIAH: There are certain Constitutional constraints. The Budget has to be passed, not beyond that. Next year it has to be reimbursed and that is why, he said 'carry forward'.

SRI DADI VEERABHADRA RAO: So, there is no guarantee?

SRI N. KIRAN KUMAR REDDY: As long as Congress Government is in power, there is guarantee. As long as we are in power, there is guarantee. కానిస్టిట్యూషన్‌లో 202,204 ఆర్టికల్ ప్రకారం Annual Financial Statements and Demands of Grants లో it is only financial statement, only one year. చట్టంలో దీనిని పొందుపరచాలని చాలా ప్రయత్నం చేశాము. ఎందుకంటే ఒక నమ్మకం ఉంటుందనే ఉద్దేశ్యంతో. లేదు కాబట్టి మేము ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా ఇచ్చాము. ఎవరి ప్రభుత్వం వచ్చినా కూడా ఖచ్చితంగా ఆర్డర్‌ని ఫాలో కావల్సిందే. డీవియేట్ అయితే ప్రజలు వూరుకోరు. అది గమనించాలి. ఒక పద్ధతి ప్రకారం చేసే టప్పుడు ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ద్వారా ఇచ్చినపుడు మనం ఖచ్చితంగా ఫాలో కావల్సిందేనని చెపుతున్నాను. ఇందులో కొన్ని ఎగ్జిక్యూటివ్ ఆర్డర్లు వస్తాయి, కొన్ని లెజిస్లేషన్‌లో వున్నాయి, కొన్ని రూల్స్‌లో వస్తాయి. This is a cabinet direction to the department given. కేబినెట్ డైరెక్షన్లు ఇచ్చాము.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్. ఏ ప్రభుత్వం ఉన్నప్పటికీ కూడా ప్రభుత్వాలు, ముఖ్యమంత్రులు మారినప్పుడు విధానాలు మారిపోతున్నాయి. మనం చూస్తూనే ఉన్నాము. కాబట్టి దీనిని సేఫ్ పొజిషన్‌లో పర్మినెంట్‌గా, fruitful గా చేయమని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. ముఖ్యమంత్రిగారు

యాక్టులో చెప్పడం జరిగింది. చదివారు కూడా. షెడ్యూల్ క్యాస్ట్, షెడ్యూల్ ట్రైబ్‌లలో, సోషల్ గ్రూపులో వున్న వారందరికీ కూడా equity and equality రెండూ కూడా రావాలి అనేది ధ్యేయంగా పెట్టుకోవడం జరిగింది. జరిగిన దానికి వివరణాత్మకంగా ఏ విధమైన చర్యలు కనపడటం లేదు. ఆశయం ఏమిటో చూపించారు తప్ప, అట్టడుగున ఉన్న కొన్ని sub-castes ఉన్నాయి. వారికి ఏ విధంగా proportion గా population ప్రకారంగా ఈ నిధులను అందించగలరు. ఎం.ఆర్.ఓ స్థాయికి ఈ నిధులు వెళ్ళిపోతాయి. తరువాత ఈ నిధులు ఏ విధంగా ఖర్చు అవుతాయో తెలియదు. మీ చేతుల్లో ఉండేది కాదు. మీ ఆశయాలు నెరవేరుతాయని ఆశ పెట్టుకోకండి.

7.40 pm

Un-recognized groups ఏవైతే ఉన్నాయో అటువంటి గ్రూప్స్‌కి ఈ ఫలితాలు అందాలని మనమంతా ధ్యేయంగా పెట్టుకున్నాం. అలా అందడానికి కావలసిన చట్టపరమైన చర్యలు ఇందులో ఏ మాత్రం కూడా లేవు. సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చినటువంటి ఎ,బి,సి,డిల వర్గీకరణ గురించి మేము మాట్లాడటం లేదు. అది Socially, Educationally backwardness కి సంబంధించి ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చినటువంటి పరిధి. ఇప్పుడు మీరు ఆర్థికంగా ఏవైతే ఫండ్స్ ఉన్నాయో వాటిని ఏ రకంగా డిస్ట్రిబ్యూట్ చేయాలో ఆ డిస్ట్రిబ్యూషన్‌కు కావలసిన చట్ట పరమైన చర్యలు తీసుకోవడం గురించి ఆలోచించండి. మేము ఒక అమెండ్‌మెంటు సూచించడం జరిగింది. మీరు ప్రపోర్షనేట్‌గా అన్ని కులాలకు ఈ ఆర్థిక ఫలితాలు అందేలా చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది. అది ఎ,బి,సి,డి అంటారో, 1,2,3,4 అంటారో x,y,z అంటారో అది మీకే వదిలేస్తున్నాను. It is not a bar. సుప్రీంకోర్టు తీర్పు దీనికి బార్ కాదు. ఇది కేవలం ఫండింగ్ మాత్రమే. మీ ఆర్థిక సహాయాన్ని అన్ని కులాలకు, అన్ని తెగలకు అందించాలి. మీరు చెప్పేసి ఎగ్జిక్యూటివ్ ఆర్డర్ ఇచ్చినంత మాత్రాన సరిపోదు. It is not binding upon the Officers. ఇది అమలు జరుగుతుందన్న ఆశ లేదు. కాబట్టి అన్ని తెగలకు మీరు చట్ట పరమైన రక్షణ కల్పించడానికి చర్యలు తీసుకుంటారా?

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి : చట్ట ప్రకారం వర్గీకరణ ఇప్పుడు లేదు. కొత్త సర్వే మొదలు పెట్టి అది పూర్తయ్యేంత వరకూ ఈ బిల్లును పెండింగులో పెట్టమంటారా? ఏ విధంగా చేయమంటారు? సర్వే లేదు, రికార్డు లేదు. రికార్డు క్రియేట్ చేయాలి. సర్వే పూర్తయ్యేంత వరకూ ఈ బిల్లును పెండింగులో పెట్టమంటారా? మా ఉద్దేశం క్లియర్ గా ఉంది. చట్ట పరిధిలో ఉన్నంత వరకూ మనం దీన్ని ఫాలో కావాలి. ఈక్విటీ, ఈక్వాలిటీ గురించి స్పష్టంగా చెప్పాం. దాని ప్రకారం చేయడం జరుగుతుంది. సుప్రీం కోర్టులో కేసు పూర్తయ్యి, పార్లమెంటులో బిల్లు పాసయ్యేంత వరకూ మనం చేయడానికి లేదు. అందుకనే ఈక్విటీ, ఈక్వాలిటీ పొందుపరచడం జరిగింది. దీంట్లో హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండికేటర్స్ స్పష్టంగా ఉన్నాయి. దాని ప్రకారం ఎడ్యుకేషన్ గానీ ఐఎంఆర్ గానీ , ఎంఎంఆర్ గానీ, ఇమ్యునైజేషన్ గానీ వీటన్నింటికీ

హ్యూమన్ డెవలప్‌మెంట్ ఇండికేటర్స్ ఉన్నాయి. వాటిని బట్టి ఆయా ఉపకులాలకు ప్రాధాన్యత వారీగా ఆర్థిక ఫలాలను ఇవ్వడం జరుగుతుంది.

శ్రీ దాడి వీరభద్రరావుః గతంలో వర్గీకరణ చేసేటప్పుడు ఎన్యుమరేషన్ అనేది జరిగింది. ఆ రికార్డులన్నీ ఉన్నాయి. దాన్ని బేస్‌గా చేసుకోవచ్చు. అలాగే సెంట్రల్ సెన్సస్ వాళ్లు కూడా చేశారు. సెంట్రల్ సెన్సెస్ యొక్క లేటెస్ట్ రికార్డులు కూడా మీ చేతుల్లోకి రాబోతున్నాయి. వీటన్నింటినీ బేస్ చేసుకుని మనం చేయడానికి అవకాశం ఉంది. లేకుండా ఏమీ లేదు. కాబట్టి కనీసం యాక్టులో అన్ని ఉప కులాలకు మేము ప్రపోర్షనేట్‌గా ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నామని ఎందుకు పెట్టలేకపోతున్నారని అడుగుతున్నాను. ఆ విధంగా చేస్తే వారికి రక్షణ ఉంటుంది. లేదంటే కొంత మందికి మాత్రమే ఈ ఫండ్స్ వెళ్లిపోయే పరిస్థితి ఉంటుంది. ఈ యాక్టు పాస్ చేసిన ఫలితాలు ఏ మాత్రం కూడా అందే పరిస్థితి ఉండదు. ఈ చట్టం నుంచి ప్రయోజనం ఆశించే మీరు పెట్టారు. అన్ని వర్గాలకూ ఫలితాలు అందితే కదా ప్రయోజనం ఉంటుంది. అందకపోతే ఏమి ప్రయోజనం ఉంటుంది?

శ్రీ చుక్కా రామయ్యః లాప్సబులిటీని మీరు చక్కగా ఎదుర్కొన్నారు. అందుకు మీకు అభినందనలు. కానీ అదే మాదిరిగా డివిజబులిటీని కూడా మీరు ఏదన్నా ఒక ఉపాయం ద్వారా ఒక చేత్తో డబ్బు ఇవ్వడం, మరొక చేత్తో డబ్బు తీసుకోవడం జరుగుతున్నది కాబట్టి మీరు ఇచ్చిన డబ్బును తీసుకోకుండా ఏదన్నా ఉపాయం చూపించండని నేను కోరుతున్నాను.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ (శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్టణం) : అధ్యక్షా, ముఖ్యమంత్రి గారు ఇచ్చిన వివరణల తరువాత ఒకట్రెండు మా సవరణలను ఆయన తప్పనిసరిగా పరిశీలించాలని నేను భావిస్తున్నాను. ఈ సంవత్సరం ఖర్చు పెట్టని డబ్బుని వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో ఎలకేట్ చేస్తామని చెప్పారు. అది జరగాలంటే Clause 3 లో సవరణలు ఉండాలి. ఎందుకంటే అందులో ఏముంది, "The plan outlays of the State which shall be proportionate to the population of the State" అని ఉంది. ఈ సంవత్సరం 5 శాతం ఖర్చు పెట్టకపోతే వచ్చే సంవత్సరం ఎలకేట్ చేయాలంటే the Act says "it shall be proportionate" అందుకని నేను చెప్పేదేమంటే it shall not be less than the proportionate అంటే అది మినిమమ్ బెంచ్‌మార్క్ కింద మారిస్తే ఈ సంవత్సరం ఖర్చు పెట్టంది వచ్చే సంవత్సరం ఖర్చు పెట్టడానికి వీలవుతుంది. ఇందులో it shall be proportionate అంటే ఈ సంవత్సరం ఖర్చు పెట్టనిది మురిగి పోతుంది. కాబట్టి ఈ సవరణ జరగాలనడానికి అదొక కారణం. దానికి అనుగుణంగానే రెండవ సవరణ కూడా ఇచ్చాము. ఇన్నేళ్లుగా సబ్‌ప్లాన్‌లో ఖర్చు కాని దానికి సంబంధించి భవిష్యత్తులో ఏ రకంగా న్యాయం చేస్తామనే విషయం వారు ఇచ్చిన రిప్లైలో రాలేదు. అన్నీ యాక్టులో రావాలని నేను అనను గానీ ఇరవై, ముప్పై వేల కోట్ల రూపాయల నిధులు దారి మళ్లాయని శాసన మండలిలో జరిగిన చర్చలో, ప్రభుత్వం ఇచ్చిన నోట్‌లో వచ్చింది. How they are going to make good of it అనేది రెండవ అంశం.

MR. CHAIRMAN: I can't allow you.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః సార్, క్లారిఫికేషన్‌లు ఇవ్వలేదని అడుగుతున్నాను. I am not going to waste the valuable time of the House. Clause 6 లో షెడ్యూల్డ్ ట్రైబ్స్‌కి సంబంధించి "Scheduled Tribes residing in the Scheduled areas special focus అని అన్నారు. కానీ మనకు రెండు పెండింగ్ డిస్ప్యూట్స్ ఉన్నాయి. షెడ్యూల్ ట్రైబ్స్‌కి సంబంధించి ఒకటి, తండాల్లో ఉంటున్నటు వంటి గిరిజనుల గురించి మనం ఫోకస్ చేయాలి. అలాగే షెడ్యూల్ ఏరియాలో చేర్చాల్సిన గ్రామాలు 840 ఉన్నాయి. ఈ రెండింటినీ ఇంక్లూడ్ చేయాలని మేము సవరణ ఇచ్చాం. అది కూడా పరిశీలించాలి. ఏ కొలబద్ద అయితే షెడ్యూల్ ఏరియాలో ఉన్న గిరిజనులకు ఉందో అదే కొలబద్ద ఈ రెండు అంశాలకు కూడా వర్తిస్తుంది. So our Amendments strengthens the spirit of the Act అనేది మేము చెప్పిన సవరణ. అది మీరు తెలియచేయాలని కోరుతున్నాను.

అధ్యక్షా, అలాగే ఈ ఫండ్స్ unadulterated గా ఇతర డిపార్ట్‌మెంట్స్ ద్వారా, ఫైనాన్స్ కంట్రోల్ ద్వారా పోకుండా ఉండాలంటే దాన్ని రాంనారాయణ రెడ్డి గారి మంత్రిత్వ శాఖ నుంచి విముక్తి చేసి బడ్జెట్ నుంచి నేరుగా సబ్‌ప్లాన్ ఫండ్ పెట్టి దానికి ఒక ముఖ్య కార్యదర్శిని నియమించాలని అడిగాము. అది ప్రాక్టికల్‌గా సాధ్యమో కాదే మాకు తెలియదు. కానీ ఆ విషయానికి సంబంధించి ముఖ్యమంత్రి గారి రిప్లైలో గానీ, ఇతరులు మాట్లాడిన దాంట్లో గానీ క్లారిఫికేషన్ రాలేదు. ఫైనాన్స్ సెక్రటరీ ఉన్నా under Ministry of Finance and they will direct to each Department not to the Nodal. మేము ఏమంటున్నామంటే నేరుగా ఒక ప్రిన్సిపల్ సెక్రటరీని సబ్‌ప్లాన్ కొరకు నియమించి బడ్జెట్ రాగానే ఆ డబ్బుని ఆ ప్రిన్సిపల్ సెక్రటరీ గారి ఆధ్వర్యంలో పెడితే ఈ డబ్బులు సక్రమంగా ఖర్చవుతాయి. ఇది సాధ్యమో కాదో మాకు తెలియదు. But if it is not legally or otherwise valid....

SRI C.RAMACHANDRAIAH: It is a continuous process.

శ్రీ ఎం.వి.ఎస్.శర్మ ః మీరు వివరిస్తే బాగుంటుంది. కౌన్సిల్‌ని కూడా డిఫైన్ చేయాలని అడిగాం. దాన్ని సవరణలో అంగీకరిస్తారో లేదో చెప్పలేదు. నేను అడిగిన విషయాల మీద క్లారిఫికేషన్ కావాలి.

శ్రీ జెల్లి విల్సన్ః అధ్యక్షా, నీటి పారుదల ప్రాజెక్టుల ఖర్చులో మనం ఎస్సీ, ఎస్టీలకు సంబంధించి డబ్బును విడగొట్టలేము అని ముఖ్యమంత్రి గారి వివరణలో చెప్పారు. నీటిపారుదల ప్రాజెక్టుల అవసరాలకు వేల కోట్ల రూపాయలు ఖర్చు పెడుతున్నాం. అంతేగాకుండా వీటి అవసరాలకు ఎసైన్ చేసిన ఎస్సీ, ఎస్టీలకు సంబంధించిన భూములు తీసుకుంటున్నాం. ప్రాజెక్టుల నిర్మాణం పూర్తవుతున్నది. అవి పూర్తైన తరువాత వాటి ప్రయోజనాలు ఎవరైతే పోగొట్టుకుంటున్నారో, ఎస్సీలు గానీ ఎస్టీలు గానీ ఎవరైతే భూములిచ్చారో వాళ్లకు ఈ ప్రయోజనాలు దక్కడం లేదు. నీటి పారుదల ప్రాజెక్టు ఆయకట్టులో ఎస్సీలకు,

ఎస్టీలకు భూమి కొనుగోలు చేసైనా సరే ఆ వాటాను వారికి దక్కేటట్లు చేయాలని ముఖ్యమంత్రి గారిని కోరుతున్నాను. రెండవ విషయం పరిశ్రమలు పెడుతున్నారు. ఎస్సీ, ఎస్టీల నుంచి రకరకాలుగా సెజ్‌ల పేరు మీద ఎస్సైన్ చేసిన భూములన్నీ తీసుకుంటున్నాం. కానీ పరిశ్రమలు వచ్చిన తరువాత ఈ పరిశ్రమల్లో వారి కుటుంబాలకు ఏమీ ప్రయోజనం జరగడం లేదు. ప్రైవేటు రంగం ద్వారా ఇవన్నీ ఏర్పాటవుతున్నాయి. నీరు ఇస్తున్నాం, భూమి, కరెంటు అన్నీ ఇస్తున్నాం. కానీ ఈ పరిశ్రమలు పెట్టే ప్రైవేట్ రంగం వాళ్లు కూడా కార్మికుల నియామకాల్లో రిజర్వేషన్ల గురించి ఖచ్చితంగా ఆలోచించాలి. మూడవ విషయం గ్రామాల్లో స్మశాన వాటికలు లేక చాలా ఇబ్బందులు పడుతున్నారు. వాటి కొనుగోలుకి ఆలోచన చేయాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరుతున్నాను.

7.50 pm

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, గౌరవ ముఖ్యమంత్రి గారు మాత్రం చాలా శ్రావ్యంగా చెప్పారు. ఆయన గారు చెపుతుంటే ఇంకా వినాలనిపిస్తోంది.

(సభలో నవ్వులు)

ఆయన చెప్పింది వింటుంటే ఇంకా వారి ఉపన్యాసాన్ని వినాలనిపిస్తోంది. కాని, మా ఆందోళన ఏమిటంటే.. మమ్ములను కన్విన్స్ చేయడం ద్వారా ఈ సమస్య పరిష్కారమయ్యేది కాదు. వారిని నమ్మి, వారి మాటలను నమ్మి ఊరుకోవడమనేది సాధ్యమయ్యేది కాదు. ఎందుకంటే చట్టంలో ఉన్నవే అమలు కావడం లేదు. సంవత్సరాల తరబడి అమలు చేయడం లేదనే ఆందోళన మాకున్నది.

MR. CHAIRMAN: Cherupally Seetha Ramulu Garu, again you are going to general discussion.

శ్రీ చేరుపల్లి సీతారాములు : అధ్యక్షా, ఇంకొక విషయం. మేము ఇచ్చిన సవరణలు మా బుర్రలో నుండి పుట్టినవి కాదు. మేము కూడా నిపుణులను, మేధావులను సంప్రదించి వారి సలహాలను తీసుకొని ఈ సవరణలు ప్రతిపాదించడం జరిగింది. మేము ప్రతిపాదించిన సవరణలలో ఏ ఒక్క దానిని కూడా అమలు జరుపుతామని ప్రభుత్వం చెప్పకపోవడం చాలా బాధాకరం. తరువాత, నోడల్ ఏజెన్సీ గురించి చెప్పాం. అంబుడ్స్‌మన్ కమిటీ గురించి చెప్పాం. అంబుడ్స్‌మన్ కమిటీని ఏర్పాటు చేయాలని సబ్-కమిటీ చేసిన సిఫారసులలో కూడా ఉందని పత్రికలలో వార్తలు రావడం చూశాం. అంబుడ్స్‌మన్ కమిటీని నియమించడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటి? అదే విధంగా, ముఖ్యమంత్రి గారితో పాటు సంక్షేమ శాఖ మంత్రులను కూడా నియమించాలని అడిగాం. వాళ్లు చేస్తామన్నారు. కాని, బిల్లులో పెట్టకుండా ఊరికే హామీలు ఇవ్వడం వల్ల ప్రయోజనం ఉండదు. దీనిని కూడా బిల్లులో చేర్చాలని మా బలమైన అభిప్రాయం. అదే విధంగా, జనాభా ప్రాతిపదికన బడ్జెట్ కేటాయిస్తామన్నారు. మేము చెప్పింది ఏమిటంటే.. 'జనాభా ప్రాతిపదిక కన్నా తగ్గకుండా' అనే మాటను అన్నాము. ఆ మాట ఎందుకు అన్నామంటే.. ఈ సంవత్సరం బడ్జెట్‌లో కేటాయించిన నిధులు ఖర్చు కాకపోతే ఆ మిగిల్చిన వరకు వచ్చే సంవత్సరం బడ్జెట్‌లో అదనంగా పెట్టుకోవడానికి అవకాశం ఉంటుంది కాబట్టి 'తగ్గకుండా' అనే పదాన్ని

చేర్చండి. జనాభా ప్రాతిపదికగా కేటాయిస్తామని ఎలాగూ అంటున్నారు. దానికి బదులు జనాభా ప్రాతిపదిక కన్నా తగ్గకుండా అనే పదాన్ని చేర్చమని కోరుతున్నాము. ఇటువంటివి చాలా సాధారణమైన విషయాలే. కాని, వాగ్దానాల మీద, హామీల మీద ముఖ్యమంత్రి గారి అనర్గళమైన ఉపన్యాసాన్ని నమ్మితే ప్రజలకు అన్యాయం జరిగే అవకాశం ఉంది. చట్టం అమలు జరగకపోతే ప్రజలు ఊరుకోరు. ప్రజలు వెంటపడతారని ఇంతకు ముందు ఎల్.ఓ.పి గారు చెప్పారు. అది వాస్తవం.

MR. CHAIRMAN: Cherupally Seetha Ramulu Garu, I am not allowing. You are wasting the precious time of this august House.

శ్రీ చేరుపల్లి సీతారాములు ః అధ్యక్షా, వేస్ట్ కాదు. ఏ విషయంపైన అయినా పోరాటాలు చేస్తేనే ప్రభుత్వం స్పందిస్తుంది తప్ప మరొక రకంగా స్పందించడం లేదు. అదే విధంగా, సబ్-ప్లాన్ పర్యవేక్షణ కోసం ఆర్థిక శాఖలో ఒక ప్రత్యేక కార్యదర్శిని నియమించమని అడిగాం. దానికి కూడా ముఖ్యమంత్రి గారి దగ్గర నుండి సమాధానం లేదు. మేము ఇచ్చిన ఏడు సవరణలలో ఏ ఒక్క సవరణను కూడా ఆమోదించడానికి వారు సిద్ధంగా లేరు కాబట్టి మేము ఈ బిల్లును ఏకగ్రీవంగా ఆమోదించడం కుదరదు. మేము ఓటింగ్‌కు పట్టుపడతామని తెలియజేస్తున్నాను.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి అన్న గారు బ్రహ్మాండంగా మాట్లాడారు. ప్రథమ శ్రేణి భాషా పండితుని లాగా మాట్లాడారు.

MR. CHAIRMAN: Mohan Reddy Garu. You are correct and I do agree with you. ఇంగ్లీషు పదాలు వాడకుండా మాట్లాడారు.

శ్రీ బి. మోహన్ రెడ్డి ః అధ్యక్షా, నేను నిజమే చెప్పాను. పని చేసే వాళ్లకు అవార్డులు ఇవ్వాలి, పని చేయని వాళ్లను శిక్షించాలని ఈ బిల్లులో ఉంది. గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. ఉదాహరణకు విశాఖ పట్టణం జిల్లాలోని గిరిజన ప్రాంతాలను తీసుకోండి. మంత్రి బాలరాజు గారు సభలోనే ఉన్నారు. ఆయనకు తెలుసు. టీచర్లు వాళ్ల ఇంటికి రావాలంటే నాలుగు నెలలకు ఒకసారో లేక ఆరు నెలలకు ఒకసారో వస్తారు. ఎందుకంటే.. వాళ్లు పని చేసే స్కూలుకు వెళ్లాలంటే గాడిద మీద కూర్చొని వెళ్లాలి. లేక కాలి బాటన వెళ్లాలి. రోడ్డు ఉండదు. చాలా ఇబ్బందికరమైన పరిస్థితులలో ఉపాధ్యాయులు గిరిజన ప్రాంతాలలో పనిచేస్తున్నారు. ఈ బిల్లు పాస్ కాగానే గిరిజన ప్రాంతాలలో పనిచేసే ఉపాధ్యాయులకు రెండు ఇంక్రిమెంట్లు అదనంగా ఇస్తే బాగుంటుందని అప్పుడు నేను కోరాను. ఆ పద్ధతిలో రెండు ఇంక్రిమెంట్లను ఉపాధ్యాయులకు అదనంగా ఇస్తే బిల్లుకు న్యాయం జరిగినట్లుగా ఉంటుందని నేను భావిస్తున్నాను.

శ్రీ కపిలవాయి దిలీప్ కుమార్ ః అధ్యక్షా, చక్కటి స్పీచ్ ఇచ్చినందుకు ముఖ్యమంత్రి గారిని అభినందిస్తున్నాను. కాని, 22వ ఐటమ్ లోపల రాష్ట్ర స్థాయిలో దీనికి ముఖ్యమంత్రి అధ్యక్షులుగా ఉండి రెండు అంతకన్నా ఎక్కువ సార్లు పర్యవేక్షిస్తారని ఉంది. దీనిని ఆహ్వానిస్తున్నాం. కాని, జిల్లా స్థాయిలో కలెక్టర్లు ఛైర్మన్లుగా పర్యవేక్షణ కమిటీలను ఏర్పాటు చేశారు. దానికి నేను ఏమి ప్రతిపాదించానంటే.. కలెక్టర్లకు బదులు ఎస్సీ, ఎస్టీలకు చెందిన సీనియర్ మంత్రి గాని, ఎం.పీ గాని, ఎం.ఎల్.ఏ కాని, ఎం.ఎల్.సీ కాని వారిలో ఎవరినైనా అధ్యక్షులుగా నియమిస్తే ఆ పర్యవేక్షణ సక్రమంగా ఉంటుంది. ఆఫీషియల్ రెవ్యూ అయితే ఏమైనా తప్పులు జరిగితే వాళ్లను వాళ్లు ప్రొటెక్ట్ చేసుకోవడానికి ప్రయత్నం చేస్తారు. అది నాచురల్ టెండన్సీ. రాష్ట్ర స్థాయిలో ముఖ్యమంత్రి రెవ్యూలో ఎవరికి ఏమి అనుమానం ఉండదు. బిల్లులో ఏమి ఉన్నదో అదే తప్పని సరిగా అమలవుతుంది. జిల్లా స్థాయిలో దానిని సవరించడానికి ప్రభుత్వానికి ఉన్న ఇబ్బంది ఏమిటో నాకు అర్థం కాలేదు. దయచేసి దీనిని కన్సిడర్ చేయాలని కోరుతున్నాము. ఎందుకంటే.. మనం చాలా యాక్టులను చేశాం. చూశాం కూడా. చాలా వాటిల్లో గ్రౌండ్ స్థాయిలో మనం అనుకున్న విధంగా సరిగా అమలు కావు. అవినీతి నిరోధం చట్టం కాని, డౌరీకి సంబంధించిన చట్టాలు చేశాం కాని గ్రౌండ్ స్థాయిలో అవి మనం అనుకున్నట్లుగా అమలు కావడం లేదు. కాబట్టి, జిల్లా స్థాయిలో మీరు ఆ విషయాన్ని ఎందుకు పరిశీలించడం లేదు. దయచేసి ఈ విషయం గురించి ఆలోచించమని ముఖ్యమంత్రి గారికి విజ్ఞప్తి చేస్తున్నాను.

SRI SYED ALTAF HYDER RAZVI: Chairman Sir, we have given Non Official Amendment to Clause 16, wherein the Constitution of State Council is being mentioned and there is no clarity on that. As far as the rest of the members of that Council are concerned, we propose that the Floor Leaders of both the Houses and certain others should also be included into the said Council and if the Government is agreeable, the same can be moved as an official amendment. Both the Hon'ble Chief Minister as also Hon'ble Deputy Chief Minister are present in this august House, Sir, I take this opportunity to emphasize on BC and Minority Sub-plan as it is very much the need of the hour and I request the Hon'ble Chief Minister if possible to announce a Sub Committee on BC and Minority Sub-plan. Thank you very much for giving me this opportunity.

8.00 pm

MR. CHAIRMAN: Now, the question is:

" that the Andhra Pradesh Scheduled Castes Sub-Plan and Tribal Sub-Plan (Planning, Allocation and Utilization of Financial Resources) Bill, 2012 ( L.A. Bill No.15 of 2012) be taken into consideration."

(PAUSE)

The motion was carried and the Bill was considered.

The amendments are deemed to have been moved.

SRI C.RAMACHANDRAIAH (అసెంబ్లీ) : The Hon'ble Chief Minister has explained all the points in a more extensive way. There seems to be no reason for entertaining any objection and amendments. నేను ముఖ్యంగా ప్రతిపక్ష నాయకులందర్నీ రిక్వెస్ట్ చేస్తున్నాను. మనం

ఏమి అడగబోతామో అవన్నీ ఊహించుకుని వాటికి ముఖ్యమంత్రి గారు చాలా కూలంకషంగా క్లారిఫికేషన్ ఇవ్వడం జరిగింది. కాబట్టి ఇప్పుడు ఉండే అమెండ్‌మెంట్స్ గురించి కూడా ఆయన వివరణ ఇచ్చారు. కాబట్టి నేను మిమ్మల్ని రిక్వెస్ట్ చేసేదేమంటే ఈ అమెండ్‌మెంట్స్ అన్నీ విత్‌డ్రా చేసుకుని అందరూ ఏకగ్రీవంగా ఈ బిల్లును పాస్ చేయాలని కోరుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్ డివిజన్ పెట్టండి.

MR. CHAIRMAN: No discussion. There is a primary objection for the Clause-1, Clause-6, notice given by Sri Dadi Veerabhadra Rao. Now, let me take. Any objections on the Bill? There is an objection to the amendment. Now, there will be an elaborate reply by the Hon'ble Chief Minister on this issue.

Now, the question is:

"that the Bill be granted for an Amendment No.17 notice given by Sri Dadi Veerabhadra Rao."

(PAUSE)

The amendment was lost.

శ్రీ దాడి వీరభద్రరావు ః సార్ ఈ అమెండ్‌మెంట్ మీద డివిజన్ పెట్టి సభలో అందరి అభిప్రాయాలు అడగండి.

(అంతరాయం)

MR. CHAIRMAN: No discussion. Dadi Veerabhadra Rao garu, the House has not granted any permission to move the Amendment.

శ్రీ దాడి వీరభద్రరావుః మా అభిప్రాయాలు తీసుకోండి. డివిజన్ పెట్టండి. ఎమెండ్‌మెంటు మూవ్ చేయడానికి మాకు అవకాశం ఇవ్వకపోతే ఎట్లా?

శ్రీ ఎన్.కిరణ్ కుమార్ రెడ్డి ః ఛైర్మన్ గారూ, ఇంకోసారి నేను సభ్యులందరికీ మీద్వారా అప్పీల్ చేస్తున్నాను. ఈ బిల్లు దళితులకు, గిరిజనులకు సంబంధించినది. మనమంతా కన్‌సర్న్ చూపించినది. ఏకగ్రీవంగా ఆమోదిస్తే బాగుంటుంది. వారు(ప్రతిపక్ష నాయకులు) అడుగుతున్న అంశం సుప్రీంకోర్టులో కొట్టివేయబడింది. అది అమలులో లేదు. వాస్తవంగా existence లో లేని దానికి మీరు ఓటు ఏ విధంగా అడుగుతారు? Existence లో లేని దాన్ని డివిజన్ పెట్టమని ఏ విధంగా అడుగుతారు? ఒకసారి ఆలోచన చేయండి. *Ultra vires* the Constitution అన్నప్పుడు అది existence లో లేనప్పుడు దాని కొరకు డివిజన్ అడగటం ఎంత వరకు సమంజసమో మీరు ఆలోచన చేయండి. మనం చట్ట సభల్లో చట్టాన్ని గౌరవించే వాళ్లం. రాజ్యాంగాన్ని గౌరవించే వాళ్లం. మనం రాజ్యాంగం ప్రకారం పోవలసిన అవసరం ఉంది. అది భవిష్యత్తులో పార్లమెంటులో పాసైతే, చట్టంగా రూపొందితే మనం గౌరవిస్తాం. అందుకనే ప్రతీ

అక్షరం జాగ్రత్తగా న్యాయ నిపుణులతో పరిశీలన చేసిన తరువాతనే ఈ బిల్లును పెట్టడం జరిగింది. Clause-6 కూడా అందుకే పెట్టడం జరిగింది. దయచేసి ఏకగ్రీవంగా ఈ బిల్లును ఆమోదించాలని నేను కోరుతున్నాను.

MR. CHAIRMAN: Sri Dadi Veerabhadra Rao garu, the Government has promised to take care of the most backward classes among the SCs/STs, by considering the matter as an assurance, repeatedly given by the Government. On behalf of the Government the Hon'ble Chief Minister had given assurance. Now, you can leave the matter. The Hon'ble Chief Minister has also assured that among the SCs/STs they will also be given special treatment. Moreover, the assurance came on the Floor of the august House and it was made by none other than the Hon'ble Chief Minister.

శ్రీ సి.రామచంద్రయ్య : సార్, వీరభద్రరావు గారు మూవ్ చేసిన అమెండ్‌మెంట్‌లో చూస్తే రెండు యాస్పెక్ట్స్ ఉన్నాయి. The Sub -Castes in Scheduled Castes shall be economically classified into "A", "B", "C", "D" categories depending upon their economic backwardness. The Hon'ble Chief Minister has given clarification on that point. Moreover, it has been struck down by the Hon'ble Supreme Court of India. Further, they said that it was beyond the competency of the State Legislature. So, we can't do anything on it. Another aspect is that the funds will be allotted proportionately according to the population of the sub-castes. For this, under Section 6 of the Act, that point has been addressed. ముఖ్యమంత్రి గారు చెప్పినట్లు any category, ముఖ్యమంత్రి గారు చాలా కూలంకషంగా చెప్పారు కదా? మీరు ఇచ్చిన అమెండ్‌మెంట్‌లో ఉన్న రెండు అంశాలను మేము పరిగణనలోకి తీసుకుంటున్నాం. ఇంకో అమెండ్‌మెంట్ పరిగణనలోకి తీసుకోవడానికి వీలు కాదు.

శ్రీ దాడి వీరభద్రరావు : సార్, బిల్లు మూవ్ చేసే సందర్భంలోనే అబ్జెక్షన్ పెట్టడమనేది సాధారణంగా జరగదు. ఈరోజు ఈ సభలో బిల్లు మూవ్ చేసే సమయంలోనే అబ్జెక్షన్ పెడుతున్నారంటే ఈ అమెండ్‌మెంట్‌కు ఎంత భయపడుతున్నారో అర్థమవుతున్నది. ఎందుచేతనంటే మూవ్ చేసిన తరువాత మేము మాట్లాడిన తరువాత కన్సిడర్ చేసే సమయంలో, అప్రూవ్ చేసేటప్పుడు అబ్జెక్షన్ చేయండి.

శ్రీ సి.రామచంద్రయ్య: ఏదన్నా ఒక అంశం మీద మాట్లాడేటప్పుడు whether it is *ultra vires* or not the Court will adjudicate the matter. The House is competent to discuss any issue. దాంట్లో అనుమానం లేదు. అది *ultra vires* the Constitution అవుతుందా లేదా *intra vires* the Constitution అవుతుందా అనేది కోర్టు adjudicate చేస్తుంది. కానీ ఈ అమెండ్‌మెంట్ ఏదైతే ఇంట్రడ్యూస్ చేశారో ఆ అంశానికి సంబంధించి *ultra vires* the Constitution అని కోర్టు క్లియర్‌గా కొట్టేసింది. అటువంటి ఇష్యూని చర్చించడం ఎంత వరకు సమంజసం? ఓటింగ్ అడగటం ఎంత వరకు సమంజసం?

శ్రీ దాడి వీరభద్రరావుః  సార్, సభను సభా నాయకులు తప్పుదోవ పట్టిస్తున్నారనేది నా అభిప్రాయం. మేము సుప్రీం కోర్టులో కేసు కొట్టేసిన విషయాన్ని ఆధారం చేసుకుని గానీ, గతంలో తెలుగుదేశం ప్రభుత్వం వర్గీకరణ చేసినప్పటి విషయం తాలూకు గానీ లేదా సభలన్నీ కలిసి వర్గీకరణకు అనుకూలంగా చేసిన శాసన సభ తీర్మానాన్ని అనుసరించి గానీ ఈ అమెండ్‌మెంట్‌ని మూవ్ చేయలేదు. అది Socially, Educationally backwardness ని దృష్టిలో పెట్టుకుని చేసిన చట్టం. దాని జోలికి మేము వెళ్లడం లేదు. దాని గురించి మేము మాట్లాడటం లేదు. ఉషామెహ్రా కమీషన్ రిపోర్టుని సమర్పించింది. కేంద్ర ప్రభుత్వం నుంచి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి అనుమతివ్వాలి. ఆ అనుమతిని వారు తెచ్చుకోమనండి. దీనికీ, దానికీ ఏ విధమైన సంబంధం లేదు. Advocate General ని ఇక్కడకు రప్పించండి. ఇది లీగల్ మేటర్. సార్, షెడ్యూల్ కులాలు అనేవి economically classified into A,B,C,& D. ఎ,బి,సి,డి అంటారా, 1,2,3,4 అంటారా లేదా ఇంకేమన్నా అంటారా మీ ఇష్టం.  (మైకు కట్ చేయబడింది.)

శ్రీ సి.రామచంద్రయ్య ః  సార్, వీరభద్రరావు గారు ఇచ్చిన అమెండ్‌మెంట్ క్లియర్‌గా ఉంది.

శ్రీ దాడి వీరభద్రరావు(మైకు లేకుండా)ః సార్, నేను మాట్లాడేటప్పుడు మైకు కట్ చేయడం న్యాయం కాదు.

(శ్రీ దాడి వీరభద్రరావు వెల్‌లోకి వెళ్లారు)

మిస్టర్ ఛైర్మన్ ః  మీరు మాట్లాడారు కదా? దయచేసి కూర్చోండి.

శ్రీ సి.రామచంద్రయ్య ః  వీరభద్రరావు గారూ, మీరు కూర్చోండి. నేను ఇచ్చిన క్లారిఫికేషన్‌తో సంతృప్తి చెందకపోతే అప్పుడు మీరు మాట్లాడండి.

(ఈ సందర్భంలో శ్రీ దాడి వీరభద్రరావు తమ స్థానం వద్దకు వెళ్లి కూర్చున్నారు)

రా. 8.10

శ్రీ సి.రామచంద్రయ్య :  వీరభద్రరావుగారూ, నేను క్లారిఫికేషన్ ఇస్తాను. మీరు దానితో సంతృప్తి చెందకపోతే మీరు ప్రొసీడ్ అవ్వండి. మీరు ఏమి చెప్పారంటే "నేను కాటగరైజేషన్  అడగలేదని అన్నారు". You have introduced an amendment i.e. "The Sub-Caste shall be economically classified into A,B,C & D categories.  What does it mean?  మీరు దీనిలో క్లియర్‌గా డిమాండ్ చేశారు. అది  "*ultra vires the constitution*"  అని కోర్టు కొట్టేయడం జరిగింది knowing that it is *ultra vires*.  నేను అదే చెబుతున్నాను.

శ్రీ దాడి వీరభద్రరావు : అధ్యక్షా, గతంలో చేసినటువంటి చట్టం ఏమిటంటే, ఉద్యోగ విషయాలలోను, ఎడ్యుకేషన్ విషయాలలోను రిజర్వేషన్ కల్పించడం కోసం ఏర్పాటు చేసినటువంటి చట్టం అది. ప్రస్తుతం దాని జోలికి మేము వెళ్లడంలేదు. ఈ ఎస్.సి., ఎస్.టి. సబ్‌ప్లాన్ అన్ని వర్గాలవారికి కూడా ఆర్థిక సహాయం అందించేలా ఉండాలి. ఇందులో ఒక ముఖ్యమైన పాయింట్ ఉన్నది. కమ్యూనిటీ నీడ్స్ కంటే, ఇండివిద్యుయల్ నీడ్స్ కోసం సుమారుగా 50 శాతం ఖర్చు చేయాలని ఉన్నది. ఈ ఇండివిద్యుయల్ నీడ్స్ అంటే నిధులు ఎవరికి అందుతాయి? అన్ని వర్గాలవారికి అందాలనే భావంగా పెట్టుకోవాలి కదా! కాబట్టి, ఆర్థికంగా ఉన్నటువంటి వ్యవహారం దృష్టిలో పెట్టుకొని ఇక్కడ వర్గీకరణ చేయాలని అడుగుతున్నాము తప్ప సోషల్‌గాగానీ, ఎడ్యుకేషన్‌గాగానీ మేము అడిగేది కాదు. దానికీ, దీనికీ రిలవెన్స్ లేనే లేదు. ఇది అన్‌కాన్‌స్టిట్యూషనల్ ఏ మాత్రం కూడా కాదు. నిధులను ఆ రకంగా అలకేట్ చేయమని అడుగుతున్నాము. ఇది లీగల్ మాటర్‌లా కనిపిస్తుంది కాబట్టి దయచేసి అడ్వకేట్ జనరల్‌గారిని రప్పించి ఆయన ఒపీనియన్‌ని కాల్‌ఫర్ చేయండి. హౌజ్‌లో ఆయన కూడా ఎక్స్ అఫీషియో మెంబరే. ఆయన యిచ్చిన ఒపీనియన్‌కి మేమంతా కట్టుబడి ఉంటాము.

శ్రీ సి.దామోదర్ రాజ నరసింహ (ఆందోల్) : అధ్యక్షా, రాష్ట్రంలో ఉన్న దళిత, గిరిజన కుటుంబాలు సుమారు 25 నుంచి 30 లక్షల వరకూ ఉన్నాయి. 59 ఉపకులాలు, 30-36 ఉపతెగలు. పారిటీ అనేది మొదటగా వీళ్ల మధ్యలో రావాలి. ఈక్విటీగానీ, ఈక్వాలిటీ గానీ ఆ తరువాత ఇతర వర్గాలతో ఏ రకంగా దీనిని సాధించాలి. చాలా జాగ్రత్తపడి పదాలను ఏ రకంగా ఫ్రేమ్ చాశామంటే రేవు మళ్లీ ఎవరు ఈ చట్టాన్ని ఛాలెంజ్ చేసినా లీగల్ స్క్రూటినీలో ఇది నిలబడాలి. The Departments shall prepare Scheduled Castes Sub-Plan/Tribal Sub-Plan to promote equity in the development among various social groups within Scheduled Castes/Scheduled Tribes and focused development of backward Scheduled Caste/Scheduled Tribe habitations. In case of Tribal Sub Plan, Special attention shall be paid to Scheduled Tribes residing in the Scheduled Areas. What does it implied? దీనికి సంబంధించి ఛాప్టర్ 5 లో 23 వ అంశం, Institutional strengthening for effective implementation and monitoring. How do we implement it? ఈ రోజు ఒక చట్టం చేస్తున్నాము. చట్టం చేస్తున్నామంటే కేవలం 30 శాతం మాత్రమే విజయాన్ని మనం పొందినాము, వంద శాతం కాదు. ఇల్లు అలుకుకున్నాము, ఇంకా ముగ్గు వేయలేదు. పండుగ చేసేది ఉంది. ఇంకనూ 65 శాతం పని చేయవలసివుంది. 25 నుంచి 30 లక్షల కుటుంబాల ఆర్థిక, సామాజిల స్థితిగతులు ఏ రకంగా ఉన్నాయి, దానిని మ్యాప్ చేయాలి. అలా చేయాలంటే ఒక రీసెర్చి సెంటర్‌ను ఏర్పాటు చేయాలి. ఆ రీసెర్చి సెంటర్ ఎక్స్‌క్లూజివ్‌లీ ఏ కుటుంబం యొక్క ఆర్థిక, సామాజిక స్థితిగతులు ఏ రకంగా ఉన్నాయని మ్యాప్ చేసి దానికి అనుగుణంగా ఏ పథకాన్ని ఎంత బడ్జెటుతో, ఆ గ్యాప్ ఏ రకంగా ఉన్నదో దానిని ఐడెంటిఫై చేసి, ఆ గ్యాప్‌ను ఫిలప్ చేసే దిశగా మన ప్రయత్నం ఉండాలి. ఆ సిస్టమ్‌ను ఏర్పాటుచేయడానికే రేపు ఆర్డర్స్ యివ్వబోతున్నాము. One Dalith Girijana Research Centre, exclusively mapping the socio economic conditions of the families in the State. Basing on the socio economic conditions, the Budget will be allocated. The schemes will be identified and the implementation process will be initiated. ఈ రకంగా చేయాలనే

ఉద్దేశ్యంతోనే అన్నీ పొందుపరచడం జరిగింది. Yes, disparities are there. But, let us not exploit those disparities for political narrow mileage. ఇది 65 సంవత్సరాలు పూర్తయింది, యింకా మాతో రాజకీయవమాడుతున్నారు. యింకా ఎన్ని రోజులు ఈ రాజకీయం? We don't need lip sympathy. మనసులోనుంచి రావాలి. ఎన్ని వేల కోట్ల రూపాయలు మీరు నోడల్ ఏజెన్సీకి అందించినా ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం ఎవరూ కాదు, అమలు చేసే ఆ గుణం ఉండాలి, ఆ హ్యూమన్ టచ్ ఉండాలి, ఆ శ్రద్ధ ఉండాలి. ఆ విధంగా అయితేనే మనం విజయవంతంగా ముందుకు పోతాం గానీ, సంకుచితంగా ఆలోచన చేసి, కేవలం ఓట్ల గురించో లేదా ఉపకులాల గురించో, ఈ కులాల గురించి మేము కొట్లాడినాము, నేను పెద్ద మాదిగను, చిన్న మాదిగను అంటే ఇది కుదరదు, అయ్యేది కాదు, పోయేది కాదు.

(సభలో అంతరాయం)

(ఆ దశలో సర్వశ్రీ దాడి వీరభద్రరావు, యలమంచిలి వెంకట బాబు రాజేంద్రప్రసాద్, గంగాధర్ గౌడ్ ఉల్లోళ్ల, బోడకుంటి వెంకటేశ్వర్లు, బలసాని లక్ష్మీనారాయణ, శ్రీమతి నన్నపనేని రాజకుమారి తదితర ప్రతిపక్ష సభ్యులంతా తమ తమ స్థానాలలో లేచి నిలబడి తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేయసాగారు.)

శ్రీ డి. రాజేశ్వర రావు : (మైకు లేకుండా) రాజేంద్రప్రసాద్‌గారూ, మీరు కూర్చోండి.

మిస్టర్ ఛైర్మన్ : (ప్రతిపక్షసభ్యులను ఉద్దేశించి) మీరంతా కూర్చోండి. Please, wait a minute. Mr. Rajeswara Rao, the Deputy Chief Minister is a leader. He is capable of answering each and every one of them. వారు చెబుతున్నారు, మీరు మధ్యలో ఎందుకు మాట్లాడుతున్నారండి, కొంచెం వినండి.

శ్రీ దాడి వీరభద్రరావు : (మైకు లేకుండా) అధ్యక్షా, డీవియేట్ అవకుండా మెరిట్ మీద మాట్లాడమనండి.

శ్రీ సి.దామోదర్ రాజ నరసింహ : నేను మెరిట్ మీదనే మాట్లాడుతున్నాను. మేము ఎప్పుటికీ డీవియేట్ కాము. I don't personally accuse anybody and there is no personal animosity.

శ్రీ దాడి వీరభద్రరావు : (మైకు లేకుండా) మాదిగలను అవమానించేలా మీరు మాట్లాడుతున్నారు.

SRI C.DAMODAR RAJA NARASIMHA : Yes, I am very proud to be a Madiga. I am very proud to be a Dalith. I belong to that society. Make their mind in narrowness in the political exploitation.

శ్రీ దాడి వీరభద్రరావు : (మైకు లేకుండా) అధ్యక్షా, రాజకీయ ప్రయోజనాల కోసం, మాదిగలను అణగద్రొక్కడం కోసమే ఈ చట్టాన్ని తయారుచేస్తున్నారు.

మిస్టర్ ఛైర్మన్ : ముఖ్యమంత్రిగారు అన్ని విషయాల గురించి చెప్పారు కదా! It is a very very sensitive and delicate matter. Nobody can take credit or discredit. "అమాంగ్ ఎస్.సి., ఎస్.టి. సబ్‌కాస్ట్ ఏదైతే ఉందో దానిపై యింకా సర్వే కూడా జరగాలి, ఎన్యుమరేషన్ జరగాలి, ఇవన్నీ అయిన తరువాత మోర్ వెయిటేజ్, మోర్ వెయిటేజ్ ఫర్ దెమ్" అని ముఖ్యమంత్రిగారు చెప్పారు.

శ్రీ సి.దామోదర్ రాజ నరసింహ : అధ్యక్షా, ఈ దళిత్ రీసెర్చి సెంటరనిగానీ, గిరిజన రీసెర్చ్ సెంటరనిగానీ ఎందుకు ఏర్పాటు చేస్తున్నామంటే, రాష్ట్రంలో ఉన్న దళిత, గిరిజన కుటుంబాల ఆర్థిక, సామాజిక స్థితిగతులు ఏ రకంగా ఉన్నాయి, వన్ టు టెన్ ఒక గ్రేడింగ్ పెట్టుకుని, టెన్త్ లెవల్‌లో ఉన్న వారిని ఫస్ట్ లెవల్‌కు తీసుకురావాలి, ఆ దిశగా మన కృషి ఉండాలి, ఫోకస్డ్ బ్యాక్‌వర్డ్‌నెస్ ఉండాలి, దానికోసం మనం సమాచారం సేకరించుకోవాలి, ఆ విధంగా సేకరించుకున్న తరువాత, రెండు మూడు నెలల్లో ఇది మ్యాప్ చేసుకోవాలి, షార్ట్ టెర్మ్ ప్లాన్, లాంగ్ టెర్మ్ ప్లాన్, గ్యాప్, ఆ గ్యాప్‌ను ఏ రకంగా ఫిలప్ చేయాలి, దానికి మెకానిజమ్, మానిటరింగ్ సిస్టమ్, జవాబుదారీతనం, ట్రాన్స్‌పరెన్సీ, మొదలైనవన్నీ అవసరముంటాయి. అవి దృష్టిలో పెట్టుకుని ఈక్విటీ, బ్యాక్‌వర్డ్‌నెస్ అనే రెండు పదాలను పొందుపరిచి ఈ చట్టంలో పెట్టడం జరిగింది.

గౌరవ ప్రతిపక్షసభ్యులు మరియు ఇతర సభ్యులందరినీ నేను కోరుతున్నదేమిటంటే, సమాజంలోని ప్రజలందరూ మానవత్వం, సమానత్వం ఈక్వాలిటీతో పరిఢవిల్లాలనే ఉద్దేశ్యంతో మనమందరం ఉన్నాము కనుక ఎవరూ అన్యథా భావించవద్దు. I am requesting all of you let us all unanimously pass this Bill and let us create history in the Country. Let Andhra Pradesh be an example for the entire Country.

రా.08.20

శ్రీ దాడి వీరభద్ర రావు ః అన్ని వర్గాల వారికి అందాలనేదే మా తాలూకు ఆశయం. సుప్రీంకోర్టు జడ్జిమెంట్‌లో కూడా ఒక చోట మెన్షన్ చేశారు. ఉదాహరణకి రెల్లి కులం వారు, వారి కులంలో కేవలం ఇంటర్‌మీడియట్ వరకు కూడా చదువుకున్న వారు కూడా లేరని సుప్రీం కోర్టు జడ్జి జడ్జిమెంట్‌లో తెలిపారు. కాబట్టి ఇంకా అటువంటి వ్యవస్థ ఉండకూడదు. అందుచేత అణగద్రొక్కిన వారంతా ఒక క్రమంగా పైకి రావాలనే ఉద్దేశంతోనే మేము ఈ అమెండ్‌మెంట్‌ను సూచిస్తున్నాం. ఈ అమెండ్‌మెంట్‌ను దయచేసి ఆమోదించాల్సిందిగా కోరుతున్నాను. లేదంటే వారు ఒప్పుకోవడం లేదు కాబట్టి, మా అభిప్రాయాలని డివిజన్ చేయండి.

